30-10Pg1exHMNWJQE.qxd:30-10Pg1exHMNWJQE.qxd 1/1/02 7:15 AM Page 1

ఆదివారం
గత వారంతోజుల్లో నీ వెంట్రన్
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM
తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
విశాఖపట్నం
fb.com/vaartha Digital
Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
30-10-2025 గురువారం సంపుటి: 31 సంచిక: 268 పేజీలు: 10+4 వెల: 6.50

ఓట్ల కోసం డాన్స్‌కైనా మోడీ రెడీ: రాహుల్

ట్రంప్‌కు దక్షిణ కొరియా అత్యున్నత పురస్కారం 5లో



బుధవారం తుఫాన్ ప్రభావిత ప్రాంతాలను ఏరియల్ సర్వే చేస్తున్న సిఎం చంద్రబాబు

విద్యుత్ సరఫరా యుద్ధప్రాతిపదికన పునరుద్ధరణ 3లో

# ముంచేసిన మొంథా



భారీవర్షాలకు నీట మునిగిన ఒంగోలు పట్టణం

## నరసాపురం వద్ద తీరందాటిన తుఫాన్

పెనుముప్పు నుంచి బయటపడిన కోనసీమ

ధ్వంసమైన ఉప్పాడ బీచ్‌రోడ్డు

క్షేత్ర స్థాయి పరిశీలన జరిపిన సిఎం చంద్రబాబు

## ఇది పెను విపత్తు

- ముందస్తు చర్యలతో వేలకోట్ల నష్టాన్ని నివారించగలిగాం
- ముంపు ప్రాంతాలను ఏరియల్ సర్వేద్వారా పరిశీలించిన సిఎం చంద్రబాబు
- నష్టం అంచనాలు త్వరగా సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశం
- బాధితులకు తక్షణ సాయం అందించాలని సూచన
- మొత్తం 249 మండలాలు, 1434 గ్రామాలు, 48 మునిసిపాలిటీల్లో 18 లక్షల మందిపై తుఫాన్ ప్రభావం



భారీ వర్షాలకు నెల్లూరులో ఇంటిపై కూలిన చెట్టు

**విజయవాడ,అక్టోబరు 29, ప్రభాతవార్త ప్రతినిధి:** మొంథా తుపాను పెనువిపత్తు అని, రాష్ట్రానికి తీవ్రమైన నష్టం జరిగిందని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. గతంలో తుఫాన్‌ల సమయంలో పనిచేసిన అనుభవం నాకుందని తెలిపారు. ఈ మొంథా తుపానుపై ముందుగానే ప్రణాళిక సిద్ధం చేసుకున్నామని అందువల్ల ముందు జాగ్రత్తలు తీసుకుని ఎటువంటి ప్రాణనష్టం లేకుండా చూశామని అన్నారు. ఆస్తి నష్టం కూడా చాలావరకు తగ్గేలా చర్యలు తీసుకున్నామన్నారు. పలుజిల్లాల్లో వరి, ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయని వివరించారు. నెల్లూరు, ప్రకాశం, బాపట్ల జిల్లాల్లో భారీవర్షం నమోదైందని అన్నారు. ఆస్తి నష్టంపై నివేదిక వచ్చాక చర్యలు తీసుకుంటామని అలానే కౌలురైతులకు పరిహారం అందిస్తామని వెల్లడించారు. తుపాను సమయంలో అధికారులు బాగా పనిచేశారని సిఎం చంద్రబాబు కొనియాడారు. జిల్లా కలెక్టర్లు,అధికారులు,మంత్రులతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశంలో మాట్లాడుతూ ముందస్తు చర్యలతో తుఫాను ప్రభావం నుంచి రూ.వేల కోట్ల నష్టాన్ని నివారించగలిగామని తెలిపారు. గత నాలుగైదు రోజుల నుంచి >>2

## భారీగా పంటనష్టం

కోనసీమలో నేలకొరిగిన వరి, అరటి పంటలు

పలు గ్రామాల్లో తెగిన రోడ్లు, కూలిన వంతెనలు, పొంగి పొర్లుతున్న వాగులు, వంకలు

**విజయవాడ, అక్టోబరు 29 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రాన్ని వణికించిన మొంథా తీవ్ర తుపాను ఎట్టకేలకు తీరం దాటింది. మంగళవారం అర్ధరాత్రి దాటిన తరువాత నరసాపురం వద్ద తీరం దాటినట్లు భారత వాతావరణ శాఖ ప్రకటించింది. ఈ మధ్యాహ్నానికి ఇది భూభాగంపైనే బలహీనపడనుందని అధికారులు అంచనా వేస్తున్నారు. దీని ప్రభావంతో బుధవారం కూడా కోస్తాంధ్ర జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని గంటకు వంద కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని వాతావరణ శాఖ అధికారులుహెచ్చరించారు. ఇది ఉత్తర వాయ >>2



నీటమునిగిన వరిచేలు



బుధవారం కోనసీమలో పంట నష్టాన్ని పరిశీలిస్తున్న సిఎం చంద్రబాబు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబరు 29 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని మొంథా తుపాన్ గత మూడు రోజులు నుండి గడగడలాడించింది. ఎట్టకేలకు మంగళవారం రాత్రి కోనసీమ జిల్లాలోని అంతర్వేదిపాలెం వద్ద తీరాన్ని తాకి, నర్సాపురం వద్ద తీరాన్ని దాటింది. ఈ సమయంలో గంటకు 12 కిలోమీటర్ల వేగంతో కదిలి మచిలీపట్నం-కళింగపట్నం మధ్య నరసాపురం సమీపంలో తీవ్ర తుపాన్‌గా కొనసాగుతుంది. తుపాన్ కారణంగా కాకినాడ, కోనసీమ జిల్లాలో రికార్డుస్థాయిలో వర్షపాతం నమోదయింది. గాలులతీవ్రత ఇంకాకొనసాగుతుంది. గంటకు 85 నుంచి 95 కిలోమీటర్ల >>2

# రహదార్లకు తీరని నష్టం



బుధవారం తుఫాను ప్రాంతాలను పరిశీలిస్తున్న మంత్రి అచ్చెన్నాయుడు

విద్యుత్ సరఫరా పునరుద్ధరిస్తున్నాం

నేటినుంచి మళ్లీ 100% ఆర్టీసి సర్వీసులు

బియ్యం, నిత్యావసరాలకు ఎలాంటి లోటు లేదు: మంత్రి అచ్చెన్నాయుడు

**అమరావతి. అక్టోబరు 29. ప్రభాతవార్తప్రతినిధి:** మొంథా తుఫాన్ ముందుగా ఊహించినంత తీవ్రత కనబరచకపోయినా, విద్యుత్ సరఫరా మరియు రహదారి రవాణా వ్యవస్థలకు ఇబ్బందులు కలిగించిందని రాష్ట్ర వ్యవసాయ, సహకార, ఉద్యాన, మార్కెటింగ్, డైరీ, రీడెవలప్‌మెంట్ మరియు మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. ఆ మేరకు ఆయన కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది.తుఫాన్ ఈదురుగాలుల ప్రభావంతో జిల్లావ్యాప్తంగాసుమారు 300 విద్యుత్ స్తంభాలు కూలిపోయాయని, వాటి పునరుద్ధరణ పనుల్లో 80 శాతం పూర్తి అయ్యిందని, మిగిలిన 20 శాతం పనులు రాబోయే రెండు గంటల్లో పూర్తి చేసి ప్రతి ఇంటికి విద్యుత్ సరఫరా పునరుద్ధరిస్తామని తెలిపారు. ఎంఐడి పర్యవేక్షణలో యుద్ధప్రాతిపదికన పునరుద్ధరణ చర్యలు రేయింబవళ్ల కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. జిల్లావ్యాప్తంగా 54 సబ్‌స్టేషన్లు తుఫాన్ ప్రభావానికి లోనయ్యాయని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మొదటి ప్రాధాన్యతగా ప్రతి ఇంటికి విద్యుత్ సరఫరా పునరుద్ధరణ చేయాలి అని సూచించారని, ఆ దిశగా వేగవంతంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

రామచంద్రపురం, రాజమహేంద్రవరం, ముమ్మిడివరం వంటి ప్రాంతాల నుండి మానవ వనరులను తరలించి విద్యుత్‌పునరుద్ధరణ పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. జిల్లావ్యాప్తంగా 134 కిలోమీటర్లమేర రహదారులపై కూలిన వృక్షాలను తొలగించి రాకపోకలను పూర్తిగా పునరుద్ధరించామని, నేటి నుండి ఆర్టీసీ బస్సులు నూటికి నూరు శాతం రాకపోకలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మంగళవారం పునరావాస కేంద్రాలలో భోజన వసతి పొందిన వారందరికీ బుధవారం సాయంత్రం వరకు ఆశ్రయం కల్పించి, రాత్రి భోజనం అనంతరం స్వగృహాలకు పంపించేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం ప్రకటించిన రూ.3,000 ఆర్థిక సహాయాన్ని వెంటనే అందజేయాలని అధికారులు ఆదేశించారని వెల్లడిం >>2



## యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ పనులు

-డి.సిఎం పవన్

**విజయవాడ,అక్టోబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** మొంథా తుఫాను ప్రభావంతో విరిగిపడిన చెట్లు, విద్యుత్ స్థంభాలను వెంటనే తొలగించాలని డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ అధికారులను ఆదేశించారు. తుఫాను ప్రభావిత జిల్లాల కలెక్టర్‌లతో బుధవారం ఆయన సమీక్ష నిర్వహించారు. మొంథా ప్రభావంపై క్షేత్రస్థాయి నుంచిసమాచారం తెలుసుకున్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో యుద్ధప్రాతిపదికన పునరుద్ధరణ చర్యలు చేపట్టాలన్నారు. తుఫాను బలహీనపడినా భారీ వర్షాలు ఉన్నందున ప్రజలను సురక్షిత ప్రదేశాల్లోనే ఉంచాలని అధికారులను ఆదేశించారు. పునరావాస కేంద్రాల్లో ఆహారం, వసతి కల్పించాలని స్పష్టం చేశారు. వర్షాలు తగ్గుముఖం పట్టాక పారిశుద్ధ కార్యక్రమాలపై దృష్టిపెట్టాలని ఆదేశించారు. ఈదురు గాలులు,భారీ వర్షాల మూలంగా కలిగిన నష్టంపై వివరాలు తెలుసుకున్నారు. ప్రకాశం జిల్లాలో గుండ్లకమ్మ, నెల్లూరు జిల్లాలో పెన్నానది, వాగులు పొంగి ప్రవహిస్తున్నాయని, ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశించారు.పునారావాస కేంద్రాల్లో ఉన్న ఆశ్రితులందరికి సహాయక చర్యలు అందాలన్నారు. పరిస్థితులు చక్కబడిన తరువాతనే వారిని ఇంటికి పంపించాలన్నారు.తుఫాన్ ప్రభావంతో నెలకొరిగిన చెట్లు తొలిగించాలన్నారు. నేలకు ఒరిగిన విద్యుత్తు స్తంభాలను,తెగిన తీగలను సరిదిద్దాలన్నారు. ఈ కారణాలతో ఆగిన విద్యుత్తు సరఫరాను పునరుద్దరించాలన్నారు. గ్రామాల్లో వరద నీటిని తొలిగించి,దెబ్బతిన్న రోడ్లను యుద్ధ ప్రతిపదికన మరమ్మత్తులు చేయాలన్నారు. గ్రామాల్లో తుఫాన్ బాధితులకు నిత్యావసర వస్తువులు,ఇతర సహాయక చర్యలు అందించాలన్నారు.

## విహెచ్‌ఎల అర్హత ప్రక్రియ మార్చడం సబబు కాదు..

స్పష్టం చేసిన హైకోర్టు





**విజయవాడ.అక్టోబరు29,ప్రభాతవార్తప్రతినిధి:** గ్రామీణ ఉద్యాన సహాయకుల (విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్) నియామక ప్రక్రియ ప్రారంభమైన తర్వాత అర్హతలను మార్చడం సరికాదని హైకోర్టు స్పష్టం చేసింది. ఆట మొదలయ్యాక క్రీడా నిబంధనలను మార్చేందుకు వీల్లేదని సుప్రీంకోర్టు చెప్పిన విషయాన్ని గుర్తు చేసింది. గ్రామ సచివాలయాల పరిధిలో వీహెచ్ఎ ఉద్యోగాల 'అర్హత' విషయంలో కొత్త నిబంధనలను తీసుకువచ్చింది. దీన్ని పూర్వ తేదీ నుంచి (రెట్రాస్పెక్టివ్) అమలు చేసేందుకు చట్ట విరుద్ధమంది. రాత పరీక్షలో అర్హత సాధించిన పిటిషనర్లను పరిగణనలోకి తీసుకున్న తర్వాతే, తాజా మెరిట్ లిస్ట్ ప్రచురించి, ఫలితాల ప్రకటనకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది.ప్పటికే ఎంపికైన వారి కంటే కోర్టును ఆశ్రయించిన పిటిషనర్లు ఎక్కువ మెరిట్ సాధించి ఉంటే గనక భవిష్యత్తు పదోన్నతుల్లో వారికి ఎటువంటి నష్టం జరగకుండా నోషనల్ సీనియారిటీ కల్పించాలి. ఈ ప్రక్రియను 3 నెలల్లో పూర్తి చేయాలని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గన్నమనేని రామకృష్ణప్రసాద్ ఈ మేరకు కీలక తీర్పును వెలువరించారు.

**పోస్టుల నియామకానికి ప్రకటన జారీ:** 2019లో గ్రామ సచివాలయాల వ్యవస్థను ప్రవేశపెట్టిన ప్రభుత్వం ఆ సంవత్సరం జులైలో కార్యనిర్వాహక ఉత్తర్వుల ద్వారా 4 వేల వీహెచ్ఎ పోస్టుల నియామకానికి ప్రకటన జారీ చేసింది. బీఎస్సీ (హార్టికల్చర్)/(హానర్స్), హార్టికల్చర్/బీటెక్, హార్టికల్చర్ డిప్లొమా చేసిన వారు, తదితర అభ్యర్థులు అర్హులుగా పేర్కొంది. 4,000 పోస్టుల్లో 2,217మాత్రమే భర్తీఅయ్యాయి. హార్టికల్చర్‌శాఖలో పని చేస్తున్న మల్టీపర్పస్ ఎక్స్‌టెన్షన్ అధికారి (ఎంపిఇఒ), మైక్రో ఇరిగేషన్ >>2



బుధవారం నియోజకవర్గాల పునర్విభజనపై మంత్రి మండలి ఉప సంఘం సమావేశ దృశ్యం

## జిల్లాల పునర్విభజనపై వారంలో మళ్లీ చర్చలు

ప్రజా అభ్యంతరాలకు అనుగుణంగానే నిర్ణయం: మంత్రులు

**విజయవాడ,అక్టోబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** జిల్లాల పునర్విభజనపై రెండోరోజు సమావేశమైన మంత్రివర్గ ఉపసంఘం వారం రోజుల్లో మరోసారి చర్చించి సిఎం చేసిన ప్రతిపాదనలపై తుది నిర్ణయానికి రావాలని నిర్ణయించారు. మంత్రివర్గ ఉపసంఘ సభ్యులు అనగాని సత్యప్రసాదు, పి.నారాయణ, ఎన్.మనోహర్, సత్యకుమార్‌యాదవ్, నిమ్మల రామానాయుడు బుధవారం సమావేశమయ్యారు. మంగళవారం నాటి సమావేశంలో సిఎం చేసిన పలు సూచనలపై సుదీర్ఘంగా చర్చించారు. చింతూరు, రంపచోడవరం డివిజన్లలను తూర్పుగోదావరి జిల్లాలో కలపాలని, ప్రస్తుతం పోలవరం నియోజకవర్గం పరిధిలోకి వెళ్లిన పునరావాసులతోపాటు ప్రజల నుండి అభిప్రాయ సేకరణ అనంతరం వారిని ఏ జిల్లాలో ఉంచాలనే అంశంపై తుది నిర్ణయం తీసుకోవాలని అభిప్రాయపడ్డారు. జిల్లాల పునర్విభజనపై ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం నివేదికను మంగళవారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు సమర్పించింది, వాటిల్లో మార్కాపురం, మదనపల్లె కొత్త నియోజకవర్గాలతోపాటు పలు డివిజన్లకు సంబంధించి వారి భౌగోళిక స్వరూపం నేపథ్యంలో కొన్నిటిని జిల్లాలు మార్చాలని ప్రతిపాదించారు. అయితే అల్లూరి సీతారామరాజు గిరిజన జిల్లాలో రంపచోడవరం, చింతూరు రెవెన్యూ డివిజన్లను తూర్పుగోదావరి జిల్లాలో కలపాలని నిర్ణయించారు. దీనిపై సిఎం పలు సూచనలు చేశారు. ఆయా ప్రాంతాలకు చెందిన ప్రజలకు పోలవరం నియోజకవర్గం పరిధిలో పునరావాసం కల్పించామని, వారి అభిప్రాయం తీసుకుని అవసరమైతే వారిని కూడా తూర్పుగోదావరిలో కలిపే అంశాన్ని పరిశీలించాలని నిర్ణయించారు. పోలవరం ప్రాజెక్టు రెండు జిల్లాల పరిధిలో ఉన్న నేపథ్యంలో ఈ >>2

## పిపిపి విధానంపై ఉత్తర్వులు ఇవ్వలేం: హైకోర్టు 2లో



బుధవారం అమరావతిలో జస్టిస్ సుభేందు చేత ప్రమాణం చేయిస్తున్న సిజె ధీరజ్‌సింగ్ ఠాకూర్

## హైకోర్టు జడ్జిగా జస్టిస్ సుభేందు ప్రమాణం

**విజయవాడ,అక్టోబరు 28,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ సుభేందు సామంత బాధ్యతలు స్వీకరించారు. ఆ మేరకు బుధవారం నేలపాడులోని రాష్ట్ర హైకోర్టు మొదటి కోర్టు హాల్లో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, జస్టిస్ సుభేందుతో న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేయించారు. కలకత్తా హైకోర్టు నుండి జస్టిస్ సుభేందు ఎపి హైకోర్టుకు న్యాయమూర్తిగా బదిలీపై వచ్చారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తులు, అడ్వకేట్‌జనరల్ దమ్మాలపాటి >>2



భారీ వర్షాలకు ఒంగోలులో నీట మునిగిన కార్లు


బుధవారం రోడ్లపై పడిన చెట్లను తొలగిస్తున్న ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందాలు


భారీ వర్షాలకు దెబ్బతిన్న ఉప్పాడ రోడ్డు

# ఇది పెను విపత్తు

>> మొంథా తుఫాన్ విషయంలో సమర్థవంతంగా వ్యవహరించి నష్టనివారణ చర్యలు చేపట్టామన్నారు.సిఎం నుంచి సచివాలయ సిబ్బంది వరకు జిల్లా అడ్మినిస్ట్రేషన్‌తో సహా అంతా కలిసి టీంగా పనిచేశామన్నారు.కష్టకాలంలో భాధితుల కోసం పని చేసిన ప్రతి ఒక్కరికీ అభినందనలు.మరో రెండు రోజులు ఇదే విధంగా పనిచేస్తే...బాధిత ప్రజలకు మరింత ఊరట ఇవ్వగలం.తుఫాను వెలిసింది.కాబట్టి వీలైనంత త్వరగా సాధారణ పరిస్థితులు నెలకొల్పేలా అధికారులు పని చేయాలి. మంత్రులు,అధికారులు ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించాలి. ప్రభుత్వం ఏం చేసిందో చెప్పాలి. వారికేమైనా సమస్యలు ఉంటే అడిగి తెలుసుకోవాలి. మొంథా తుఫాను వల్ల వివిధ విభాగాల్లో కలిగిన నష్టాన్ని అంచనా వేయాలి. కేంద్రానికి నివేదిక అందివ్వాలి. తుఫాన్ భాధితులకు నిత్యావసర సరుకులు వెంటనే అందించాలి. నిర్వాసితులను ఆదేకోవాలి అన్నారు. ముందస్తు చర్యలు తీసుకోవడం వల్ల నష్టాన్ని చాలా వరకు నివారించగలిగాం. సచివాలయాలపై మైక్ అనౌన్స్‌మెంట్ సిస్టంను ఏర్పాటు చేసి కింది స్థాయి వరకూ ప్రభుత్వం ఇచ్చే సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందించాం. ఇదొక నూతన విధానం తీసుకొచ్చాం. తుఫాన్‌ను ఎవరూ నివారించలేరు. కానీ ముందు జాగ్రత్తలతో నష్టాలను నివారించగలుగుతాం. కలెక్టర్లు, అధికారులు కంట్రోల్ రూంలో కూర్చుని రియల్ టైం సమాచారం తెప్పించుకుని జాగ్రత్తలు తీసుకున్నారు. ఎస్డీఆర్‌ఎఫ్, పోలీస్, ఫైర్ సిబ్బంది బాగా పనిచేశారు. చెట్లు కూలినా, విద్యుత్ వైర్లు తెగిపడినా యుద్ధప్రాతిపదికన తొలగించారు. అన్ని మున్సిపాలిటీలో డ్రెయిన్లు క్లీన్ చేయడం వల్ల కాలనీలను ముంపు బారిన పడకుండా చేశామన్నారు. దెబ్బతిన్న విద్యుత్ వ్యవస్థను కూడా పునరుద్దరించేందుకు 10 వేల మందిని అందుబాటులో పెట్టుకున్నామన్నారు. నేడు మధ్యాహ్నానికి సాధారణ పరిస్థితి ఏర్పడుతుందన్నారు. తుఫాన్ కారణంగా ఇద్దరు చనిపోయారు. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు అందుబాటులో ఉంటే ప్రభుత్వంపై నమ్మకం కల్గుతుంది. మన చర్యలతో ప్రభుత్వంపై భరోసా పెరుగుతుందన్నారు.తుఫాను ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలకు నిత్యావసర సరుకులు అందించాలని చంద్రబాబు ఆదేశించారు. కలెక్టర్లు,అధికారులు,మంత్రులతో ఆయన టెలికాన్ఫరెన్స్ నిర్వహించి మాట్లాడారు. తుఫాను నష్టం అంచనాలను త్వరితగతిన సిద్ధం చేయాలని సూచించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో చేపట్టాల్సినచర్యలపై అధికారులు, మంత్రులకు సూచనలు చేశారు. ఎస్డీఆర్‌ఎఫ్, పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది బాగా పనిచేశారు. చెట్లు కూలినా,విద్యుత్ తీగలు తెగి పడినా యుద్ధ ప్రాతిపదికన తొలగించారు. మున్సిపాలిటీల్లో డ్రెయిన్‌ల శుభ్రం వల్ల ముంపుబారిన పడకుండా చేశాం. దెబ్బతిన్న విద్యుత్ వ్యవస్థ పునరుద్దరణకు 10 వేల మందిని అందుబాటులో ఉంచాం. ఇవాళ మధ్యాహ్నానికి సాధారణ స్థితి ఏర్పడుతుంది. తుఫాను కారణంగా ఇద్దరు చనిపోయారు. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు అందుబాటులో ఉంటే ప్రభుత్వంపై నమ్మకం కల్గుతుంది. మన చర్యలతో ప్రభుత్వంపై ప్రజలకు భరోసా పెరిగింది'అని చంద్రబాబు తెలిపారు.ఈ నేపథ్యంలో మొంథా తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో పర్యటన ముగించుకుని రాష్ట్ర సచివాలయానికి సిఎం చంద్రబాబు నాయుడు చేరుకున్నారు. తిరిగి తుఫాన్ వల్ల వచ్చిన నష్టంపైనా, ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులపైనా ఆర్టీజీఎస్ నుంచి అధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్షనిర్వహించారు. విద్యుత్ సరఫరా, రహదారుల పునరుద్ధరణ తక్షణం జరగాలని స్పష్టం చేసారు.ఎక్కడా వర్షం నీరు నిలిచిపోకుండా డ్రైనేజీలను పటిష్ట పరచాలని, పారిశుధ్య పనులు ముమ్మరం చేయాలని సిఎం ఆదేశించారు. తుఫాన్ తీరం దాటడంతో రాష్ట్రంలో వర్షాలు తగ్గుముఖం పట్టాయని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. రాష్ట్రంలో 1,209 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి.1.16 లక్షల మందికి ఆశ్రయం కల్పించామన్నారు.రాష్ట్రంలో మొత్తం 249మండలాలు, 1,434 గ్రామాలు, 48 మున్సిపాలిటీల్లో 18 లక్షల మందిపై తుఫాన్ ప్రభావం ఉన్నట్లు గుర్తించారు. తుఫాన్ నష్టంపై తాజా వివరాలను సీఎంకు అధికారులు వివరించారు.రాష్ట్రంలోని 304 మండలాల్లోని 1,825 గ్రామాల్లో 87 వేలహెక్టార్లలో పంటకు నష్టం జరిగిందన్నారు. 59 వేలకుపైగా హెక్టార్లలో నీటమునిగిన వరిపంట, పత్తి, మొక్కజొన్న, మినుము పంట లకు నష్టం కలిగిందన్నారు. భారీవర్షాలతో నష్టపోయిన 78,796 మంది రైతులు.రాష్ట్ర వ్యాప్తంగా చని పోయిన 42 పశువులు...రాష్ట్రంలో దెబ్బతిన్న పంచాయతీరాజ్ రోడ్లు, 14 బ్రిడ్జిలు, కల్వర్టులుదెబ్బతిన్న 2,294 కి.మీ. పొడవున ఆర్ అండ్ బీ రహదారులు.. రూ.1,424 కోట్ల నష్టం రూరల్ వాటర్ సప్లయ్‌కు సంబంధించి రూ.36 కోట్లు వరకు, ఇరిగేషన్ పనుల్లో రూ.16.45 కోట్ల మేర నష్టం కలిగిందన్నారు. సురక్షి త ప్రాంతాలకు 3,175 మంది గర్భిణీల తరలింపు.. 2,130 మెడికల్ క్యాంపుల నిర్వహణ297 రహదారులపై వరద నీరు పొంగి ప్రవహిస్తుండగా, వాటిని దారి మళ్లించేలా చర్యలురాష్ట్రంలో మొత్తం 380 చెట్లు రహదారులపై విరిగిపడగా, అన్నింటినీ తొలిగించామని ప్రభుత్వ యంత్రాంగం వివరించింది.

# నరసాపురం వద్ద తీరందాటిన తుఫాన్

>> వేగంతో గాలులు వీసాయి. వాతావరణ శాఖ అధికారులు ముందుగా ప్రకటించిన విధంగా అందరూ భావించినట్లు కాకినాడ- మచిలీపట్నం మధ్య తీరం దాటింది. తీరాన్ని తాకిన సమయంలో పెద్ద ఎత్తున ఈదురు గాలులు వీసాయి. అల్లకల్లోలంగా మారిన సముద్రం నుండి పెద్ద ఎత్తున అలలు ఎగసిపడ్డాయి. అంతర్వేది వద్ద సముద్రం ముందుకు రావడంతో ప్రజలు ఆందోళనలో ఉన్నారు. విద్యుత్ స్తంభాలు, చెట్లు నేలకూలడంతో మంగళవారం ఉదయం నుండి బుధవారం వరకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని అనేక ప్రాంతాలు అంధకారమయంగా మారాయి.మొంథా తుఫాన్ కారణంగా నష్ట వాటిల్లినప్పటికీ కోనసీమ ప్రాంతం పెను ముప్పు నుండి బయటపడింది. అందరూ కోనసీమ వద్ద తుఫాను తీరం దాటుతోందని, హెచ్చరికల నేపథ్యంలో 1996 నవంబర్ 6న హరికేన్ సృష్టించిన నష్టాన్ని జ్ఞాపకం చేసుకుంటూ కోనసీమ వాసులు వణికిపోయారు. అయితే తీరాన్ని తాకే సమయానికి సైక్లోన్ విచ్చిన్నమై క్రమేపీ బలహీనపడుతూ అంతర్వేదిపాలెం వద్ద తీరాన్ని తాకడంతో భారీ నష్టం తప్పింది. మొంథా తుపాను కోనసీమ వద్ద తీరాన్ని తాకినప్పటికీ చిన్నపాటి నష్టంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. తుపాను ప్రభావంతో సముద్రంలో అలలు ఎగసిపడుతున్నాయి. భారీ వర్షాలు కారణంగా లోతట్టు ప్రాంతాలు నీట మునిగిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉప్పాడ బీచ్ రోడ్ తుపాన్ తాకిడికి ధ్వంసం అయింది. సముద్రం నుండి రాకాసి అలలు ఎగసిపడుతూ బీభత్యాన్ని సృష్టిస్తున్నాయి.

**ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తత**

మొంథా తుపాన్ పట్ల అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. తుపాన్ ప్రభావం ఉండే ప్రాంతాల నుండి జనాలను పునరావాస కేంద్రాలకు తరలించి ప్రాణ నష్టాన్ని నివారించడంలో అధికార యంత్రాంగం చిత్తశుద్ధితో పనిచేసింది. ఎప్పటికప్పుడు సిఎం సమీక్షలు చేసి అవసరమైన ఆదేశాలు ఇచ్చారు. దీంతో ఎక్కడ ప్రాణ నష్టం జరక్కుండా అధికారులు జాగ్రత్త వహించారు.

**క్షేత్రస్థాయి పరిశీలన చేసిన సిఎం చంద్రబాబు నాయుడు**

తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో నష్టాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు బుధవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఓడలరేవుకు హెలికాప్టర్‌లో వచ్చారు. అక్కడి నుండి రోడ్డు మార్గాన తుపాన్ ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి జరిగిన నష్టాన్ని స్వయంగా పరిశీలించారు. రైతులతో ముఖాముఖిగా మాట్లాడారు. కౌలు రైతులను ఆదుకుంటామన్నారు. నష్ట పరిహారాన్ని త్వరలో అందజేస్తామన్నారు. ప్రతి రైతుకు అండగా ఉంటామని ఆయన భరోసా ఇచ్చారు. ఓడలరేవు హెలిపాడ్ వద్ద ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, ఎంపి హరీష్ మాథూర్, పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, మెట్ల రమణబాబు, జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్, అధికార యంత్రాంగం, ప్రజా ప్రతినిధులు స్వాగతం పలికారు.

# భారీగా పంటనష్టం

>> వ్యంగా తెలంగాణ మీదుగా ప్రయాణించి ఈ మధ్యాహ్నానికి చత్తీస్‌గఢ్ వద్ద మరింత బలహీన పడుతుందని వాతావరణశాఖ అధికారులు వెల్లడించారు. శ్రీకాకుళం, విశాఖపట్నం, విజయనగరం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణాజిల్లాతీరాల్లో సముద్రఅలలు 3మీటర్ల ఎత్తుకుపైగా ఎగిసిపడే ప్రమాదముందని మత్స్యకారులు గురువారం వరకు వేటకు వెళ్లొద్దని విశాఖలోని తుపాను హెచ్చరికల కేంద్రం సూచించింది. ఈ మధ్యాహ్నం వరకు తీరం వెంబడి గరిష్ఠంగా గంటకు 110 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని, మధ్యాహ్నానికి 80 కిలోమీటర్లకు, సాయంత్రానికి 65 కిలోమీటర్లకు తగ్గుతాయని అంచనా వేస్తోంది. మొంథా తీరం దాటినప్పటికీ గాలుల ప్రభావం కొనసాగుతోంది. గంటకు 85నుంచి 95, గరిష్టంగా 105 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తున్నాయి. విశాఖ, మచిలీపట్నంలోని డాప్లర్ వెదర్ రాడార్లు, ఆటోమేటిక్ వెదర్ స్టేషన్ల ద్వారా అధికారులు పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. మొంథా ప్రభావంతో ఎపిలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. తుఫాన్ ధాటికి ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాలు అల్లకల్లోలంగా మారాయి. భారీ వర్షాలు కురవటంతో వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. భారీ ఈదురు గాలులకు చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకొరగడంతో అనేక చోట్ల అంధకారం నెలకొంది.

తుఫాన్‌ప్రభావంతో గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల్లో ఉదయం నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం కురిసింది. నదులు, చెరువులు, వాగులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. ఎన్టీఆర్ జిల్లాలో అడవిరావులపాడు, తోటరావుల పాడు, చందాపురం వద్ద నల్లవాగు క్యాజ్‌వేలపై పొంగి ప్రవహించాయి. భీమవారిపాలెం, సూర్యలంక రోడ్, మూలపాలెం, కర్లపాలెం, పార్లీ, పిట్లవాని పాలెం, కొండబోట్లవారిపాలెంలో అనేకచోట్ల చెట్లు విరిగిపడ్డాయి. చెట్లు కొమ్మలు విరిగి విద్యుత్ తీగలపై పడటంతో బాపట్ల అంతా అంధకారమైంది.

బాపట్ల జిల్లా యద్దనపూడిదేగరమూడి వద్ద పర్చూరు వాగు వంతెనపై నీటి ప్రవాహం పొంగిపొర్లుతుంది.చీరాల, వేటపాలెం, చినగంజాం, పర్చూరు, కారంచేడు మండలాల్లో ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. పర్చూరు మండలం ఉప్పుటూరు, వేటపాలెం మండలం కొత్తపేటలో విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. చీరాల, పర్చూరు నియోజకవర్గాల్లోని పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోవటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

కృష్ణా జిల్లాలో తుపాను తీవ్ర ప్రభావం చూపుతోంది. గుడివాడలోని ప్రధాన మార్గాల్లో చెట్లు పడిపోయాయి. నాగాయలంక, కోడూరు, మచిలీపట్నం, కృత్తివెన్ను, గన్నవరం తదితర మండలాల్లో చెట్లు నేల కూలాయి. విద్యుత్తు తీగలు తెగిపడటంతో సరఫరా నిలిచింది. మచిలీపట్నంలోని మంగినపూడి తీరంలో సముద్రం ముందుకు చొచ్చుకొచ్చింది. నిజాంపట్నం నుంచి రేపల్లె మార్గంలో పడిన చెట్లను బృందాలు తొలగించాయి. మచిలీపట్నం మంగినపూడి రహదారిపై పడిన వృక్షాన్ని సిబ్బంది తొలగించారు. అనకాపల్లి, మచిలీపట్నంలో పడిన చెట్లను సహాయ బృందాలు తొలగించారు. నాగాయలంక, హంసలదీవి, చినగొల్లపాలెం, పెదపట్నం తదితర తీర గ్రామాల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. ముంపు, తీర గ్రామాల్లోని ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించారు.

మొంథా ప్రభావంతో నేడు భారీనుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ అంచనా వేస్తోంది. ఇవాళ శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విజయనగరం, విశాఖపట్నం, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, ఏలూరు, ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, పల్నాడు, బాపట్ల, నంద్యాల జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశముందని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. కాకినాడ, అంబేద్కర్ కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ప్రకాశం, కడప, కర్నూలు, అనంతపురం జిల్లాల్లో భారీ వర్షాలు కురవవచ్చని మిగిలిన ప్రాంతాల్లో ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. తూర్పు గోదావరి, అంబేద్కర్ కోనసీమ జిల్లాల్లో 35వేల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నట్లు అధికారులు అంచనా వేశారు. కోనసీమలో వరి, అరటి పంటల రైతులకు భారీగా పంటనష్టంవాటిల్లింది. రాజోలు, పి.గన్నవరం, రావులపాలెం, చాకలిపాలెం, కనకాయలంక గ్రాయమాల్లో ఉద్యాన పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. విజయనగరం జిల్లా జామి మండలంలో పంట చేతికి వచ్చే సమయంలో వరిపంట నేలకొరగడంతో తీవ్రంగా నష్టపోయామని రైతన్నలు వాపోతున్నారు. ప్రకాశం జిల్లాలో వేరుశనగ, పొగాకు, మిర్చి పంటలు సైతం దెబ్బతిన్నాయి. సముద్ర తీర ప్రాంతాల్లో విస్తృత పర్యటించారు.

## జస్టిస్ సుభేందు ప్రమాణం

>> శ్రీనివాస్,అడిషనల్ సొలిసిటర్ జనరల్ చల్లా ధనంజయ,హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు కె.చిదంబరం, ఎపి బార్ కౌన్సిల్ అధ్యక్షులు ఎన్. ద్వారకానాథ్‌రెడ్డి, అదనపు అడ్వకేట్ జనరల్ ఇ.సాంబశివప్రతాప్,డిప్యూటీ సొలిసిటర్ జనరల్ పొన్నారావు,పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం.లక్ష్మీ నారాయణ, హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ పార్థసారథి,పలువురు ఇతర రిజిస్ట్రార్లు, సీనియర్ న్యాయవాదులు, బార్ అసోసియేషన్, బార్ కౌన్సిల్ సభ్యులు,హైకోర్టు ఉద్యోగులు, ఎపి లీగల్ సర్వీసెస్ అథారిటీ, ఎపి జ్యుడీషియల్ అకాడమీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

30-10-2025, గురువారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయణం
శరద్ ఋతువు, శుక్లపక్షం
అష్టమి ఉ.10.03
శ్రవణ సా.6.28
వర్జ్యం : రా.10.31-12.05
దు.ఉ.9.56-10.42, 2) మ.2.34-3.20
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం :** సంఘంలో పలుకూడి కలిగిన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి.

**వృషభం:** చేపట్టిన కార్యక్రమాలలో స్వల్ప ఆటంకాలు కలిగినా ఎట్టకేలకు పూర్తి చేస్తారు.

**మిథునం:**పొదుపు పథకాలు అవలంభిస్తారు. ఓర్పు, నేర్పు, నైపుణ్యం అవసరమవుతాయి.

**కర్కాటకం :** మీ తొందరపాటుతనం వల్ల కాంట్రాక్టులు చేజారిపోయే పరిస్థితి ఏర్పడుతుంది.

**సింహం:**ముఖ్యమైన వ్యవహారాలలో ఎదురైన ఆటంకాలు తొలుగుతాయి.

**కన్య :** దూర ప్రాంతాల నుండి విలువైన సమాచారం అందుకుంటారు.

**తుల :**బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు. స్పెక్యులేషన్ లాభిస్తుంది.

**వృశ్చికం:** దైవ సంబంధ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

**ధనుస్సు:** ఒకానొక బాధ్యతను పూర్తి చేసి బరువు దించుకుంటారు.

**మకరం:** అప్పు చేయడం, అప్పు ఇవ్వడం రెండు చేయకండి. ఇంటా బయటా ప్రోత్సాహం.

**కుంభం:**కార్యాలయంలో పనిభారం పెరిగినప్పటికి సమర్ధతతో నిర్వహిస్తారు.

**మీనం :** ఆర్థికంగా లాభ పడకపోయినా మీ శ్రమను అధికారులు గుర్తిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# రహదార్లకు తీరని నష్టం

>> చారు. జిల్లా వ్యాప్తంగా 400 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి 10,150 మందికి ఆశ్రయం కల్పించామని, వీరిలో ప్రతి కుటుంబానికి రూ.3,000 చొప్పున, ఒంటరి వ్యక్తులకు రూ.1,000 చొప్పున ఆర్థిక సహాయం అందించనున్నట్లు తెలిపారు. మత్స్యకారులు, చేనేత కార్మికులు తుఫాన్ ప్రభావంతో ఐదు రోజులుగా ఉపాధి కోల్పోయినందున వారికి 50 కిలోల బియ్యం ఉచితంగా పంపిణీ చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు చెప్పారు. బియ్యం పంపిణీని రేషన్ డీలర్ల ద్వారా నేటి నుండే ప్రారంభించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీమతి నిశాంతిని ఆదేశించినట్లు తెలిపారు. జిల్లావ్యాప్తంగా సుమారు 20 వేల ఎకరాల వరి పంట తుఫాన్ ప్రభావంతో నష్టపోయిందని, అలాగే ఉద్యాన పంటలైన అరటి తదితర పంటలు కూడా నష్టానికి గురైనట్లు తెలిపారు. ఈ నష్టాలను అంచనా వేసేందుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటుచేసి పూర్తి స్థాయి నివేదిక సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు. పంటల నష్టాలను తగ్గించేందుకు విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తల సహకారంతో చర్యలు తీసుకుంటామని, ఆర్థిక సహాయం పారదర్శకంగా అందజేయాలని సూచించారు. బియ్యం, ఆర్థిక సహాయం పంపిణీ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులను భాగస్వాములుగా చేసుకోవాలని ఆదేశించారు.

మొంథా తుఫాను తీవ్ర వాయుగుండంగా బలహీనపడింది. ఆంధ్రా, తెలంగాణ, చత్తీస్‌గఢ్ భూభాగంపై ఇది కొనసాగుతోంది. దీని ప్రభావంతో తీరం వెంట 55 నుంచి 65 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తున్నాయి. 'మొంథా' క్రమంగా బలహీనపడుతోందని ఎపి విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. ఈ మేరకు ఆసంస్థ ఎండి ప్రఖర్‌జైన్ ఓ ప్రకటన విడుదలచేశారు. తుఫాను ప్రభావంతో నేడు ఎపిలో విస్తారంగా వర్షాలుకురిసే అవకాశం ఉంది. శ్రీకాకుళం, విజయనగరం,పార్వతీపురం మన్యం, అల్లూరి, విశాఖ, అనకాపల్లి, ఏలూరు, కృష్ణా,ఎన్టీఆర్,గుంటూరు,బాపట్ల,పల్నాడు జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే వీలుంది. కాకినాడ,డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ,తూర్పు గోదావరి, పశ్చిమగోదావరి, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు,నంద్యాల,అనంతపురం జిల్లాల్లో మోస్తరు నుంచి భారీవర్షాలు కురిసే అవకాశం ఉంది' అని అధికారులు తెలిపారు. కోస్తాంధ్రలో ఈదురుగాలులు వీస్తాయని...ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది.


అల్లూరు జిల్లా బొర్రా-చిమిడిపల్లి రైల్వేస్టేషన్ మధ్య ట్రాక్‌పై పడిన బండరాళ్లు


తుఫాన్ ధాటికి లంబసింగి ఘాట్‌రోడ్‌లో విరిగిపిడిన చెట్లు


భారీ వర్షాలకు నెల్లూరు జిల్లా సోమశిల రామాలయంలో విరిగిపడిన ధ్వజస్తంభం

# వెలుగొండ సొరంగంలో చేరిన వరద నీరు

### ప్రాజెక్టు రెండో సొరంగంలో చిక్కుకుపోయిన 200 మంది కార్మికులు

### కార్మికులను సురక్షితంగా కొల్లం వాగు వద్దకు తరలింపు

### అందరూ క్షేమంగా ఉన్నారని తెలిపిన అధికారులు

**పెద్దదోర్నాల, అక్టోబరు 29, ప్రభాతవార్త:** వెలిగొండ ప్రాజెక్టు సొరంగంలో పెను ప్రమాదం తప్పింది. మొంథా తుఫాన్ కారణంగా భారీ వర్షాలతో నిర్మాణంలో ఉన్న రెండో సొరంగంలోకి అకస్మాత్తుగా వరద నీరు చేరడంతో అక్కడ పని చేస్తున్న 200 మంది కార్మికులు లోపల చిక్కుకుపోయారు. నీటి ప్రవాహం వేగంగా పెరగడంతో వెంటనే సమాచారం అందుకున్న అధికారులు రక్షణ చర్యలు చేపట్టి సురక్షితంగా వెలుపలకి తీసుకొచ్చారు. ప్రకాశం జిల్లా పెద్దదోర్నాల మండలం కొత్తూరు సమీపంలో వెలుగొండ ప్రాజెక్టు రెండో సొరంగంలో లైనింగ్ పనులు జరుగుతున్నాయి. బుధవారం కార్మికులు పనిలో నిమగ్నమై ఉండగా ఒక్క సారిగా సొరంగంలోకి భారీగా వరద నీరు చేరింది. దీంతో లోపల ఉన్న 200 మంది కార్మోకులు బయటకు వచ్చే మార్గం లేక సొరంగంలో చిక్కుకుపోయారు. సమాచారం అందుకున్న ప్రాజెక్టు అధికారులు తక్షణమే సహాయక చర్యలు చేపట్టారు. సొరంగం లోపల ఉన్న వారిని గట్టిగా ధైర్యపరుస్తూ నియంత్రిత మార్గంద్వారా సొరంగంలో చిక్కుకున్న కార్మికులందరిని కృష్ణానది సమీపంలోని కొల్లంవాగువద్దకు సురక్షితంగాచేర్చారు.వారంతా క్షేమంగా ఉన్నారని, వెలిగొండ ప్రాజెక్టు ఇఇ కృష్ణారెడ్డి తెలిపారు. ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా వారిని కట్టుదిట్టంగా అక్కడ నుండి ప్రత్యేక బోట్ల ద్వారా శ్రీశైలానికి తరలించారు.

# అర్హత ప్రక్రియ మార్చడం సబబు కాదు..

>> అసిస్టెంట్ అధికారి (ఎంఐఏవో) అభ్యర్థన మేరకు అర్హతలో సవరణలు తీసుకు వచ్చింది. బీఎస్సీ (బీజెడ్‌సీ) లేదా బీఎస్‌సీ, ఎంఎస్సీలో హార్టికల్చర్‌ను ఒక సబ్జెక్ట్ చదివిన వారు, 10+2తో ఒక సంవత్సరం హార్టికల్చర్ డిప్లొమో, బీఎస్సీ (అగ్రి) చేసినవారు, తదితరులను రాత పరీక్షకు అనుమతించింది.2020 జూన్‌లో రాత పరీక్షకు 5 రోజుల ముందు ఏపీ హార్టికల్చర్ సబార్డినేట్ సర్వీసు నిబంధనలను ప్రభుత్వం సవరించింది. తద్వారా గతంలో ఇచ్చిన అర్హతల సడలింపును రద్దు చేశారు. దీని వల్ల ప్రభావితులైన అభ్యర్థులు హైకోర్టులో వ్యాజ్యాలు వేశారు. పిటిషనర్ల తరఫున న్యాయవాదులు జీవి శివాజీ, వై. మల్లికార్జునరెడ్డి, ఆర్. హరీష్‌కుమార్ వాదించగా, గ్రామ, వార్డు సచివాలయాల శాఖ తరఫున ప్రభుత్వ న్యాయవాది కల్యాణ్ చక్రవర్తి వాదనలు వినిపించారు. ఇరువైపు వాదనలూ విన్న న్యాయమూర్తి, చట్టపరమైన నిబంధనలు లేనప్పుడు ఎగ్జిక్యూటివ్ ఉత్తర్వుల ద్వారా పోస్టుల భర్తీ చేసేందుకు చర్యలు చేపట్టవచ్చని స్పష్టత నిచ్చారు. 'ప్రస్తుత వ్యాజ్యాల విషయంలో 2020 జనవరి 10న పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేశారు. అర్హతల్లో సవరణ చేస్తూ 2020 జూన్‌లో తెచ్చిన నిబంధనలను అంతకు ముందు ఇచ్చిన నోటిఫికేషన్‌కు వర్తింపచేయడం సముచితం కాదు' అని తీర్పులో పేర్కొన్నారు.

# వారంలో మళ్లీ చర్చలు

>> నిర్ణయం ద్వారా ఒక జిల్లాకు పరిమితం చేయాలనే ఆలోచన కూడా ఉన్నట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో ఆయా ప్రాంతాల్లో ఉన్న ప్రజల అభిప్రాయం తీసుకోవాలని సూచించారు. వీటిపై బుధవారం మరోసారి సమావేశమైన మంత్రివర్గ ఉపసంఘం ఇదే అంశంపై చర్చించింది. సిఎం చేసిన సూచనలను పరిగణనలోకి తీసుకుని చింతూరు, రంపచోడవరం రెవెన్యూ డివిజన్లను తూర్పుగోదావరి జిల్లాలో కలపాలని నిర్ణయించినట్లు తెలిసింది. దీనికోసం అభిప్రాయ సేకరణ తీసుకుని పూర్తి నివేదికను సమర్పించాలని అభిప్రాయపడింది. గుంటూరు జిల్లాలోని చుండూరను బాపట్లఓ విజయవాడలో కలిసిపోయిన గన్నవరం, పెనుమలూరు నియోజకవర్గాలను కృష్ణాజిల్లాలో కలపడంపట్ల ఈ సమావేశంలో అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి, అలాగే గిరిజన జిల్లా కేంద్రానికి వెళ్లేందుకు వందల కిలోమీటర్లు ప్రయాణం చేయాల్సి వస్తోందని అభిప్రాయ పడ్డారు. అలాగే బాపట్ల జిల్లాలో ఉన్న అద్దంకి, నెల్లూరు జిల్లాలో ఉన్న కందుకూరును ప్రకాశం జిల్లాలో కలపాలని మంత్రులు ప్రతిపాదించారు. బుధవారం సమావేశంలోనూ ఇదే అంశాన్ని పునరుద్ఘాటించారు. గూడూరు రెవెన్యూ డివిజన్‌ను నెల్లూరులో కలపాలని ప్రతిపాదించారు. గతంలో ఒక నియోజకవర్గంలోని మండలం పరిధిలో ఉన్న గ్రామం మరొక నియోజకవర్గంలోకి వెళ్లిందని, దీనివల్ల అభివృద్ధికి ఇబ్బందులు ఏర్పడ్డాయని భవిష్యత్‌లో అలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని నిర్ణయించినట్లు రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. మంత్రివర్గ ఉపసంఘం అనంతరం బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో అశాస్త్రీయంగా జరిగిన విభజన వల్ల తలెత్తిన ఇబ్బందులపై చర్చించి సరిదిద్దాలని నిర్ణయించామని తెలిపారు. విభజన హామీలకు అనుగుణంగా జిల్లాల పునర్విభజనపై మంత్రివర్గ ఉపసంఘం ఇచ్చిన నివేదికపై ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారని, వాటిపై చర్చించామని తెలిపారు. వచ్చేవారంలో మరోసారి సమావేశం అయిన తరువాత పూర్తిగా నివేదిక ఇస్తామని మంత్రి తెలిపారు.

## పిపిపి విధానంపై ఉత్తర్వులు ఇవ్వలేం: హైకోర్టు

**విజయవాడ,అక్టోబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** పిపిపి విధానంలో మెడికల్ కాలేజీలు నిర్మించాలనేది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విధానపరమైన నిర్ణయమని.. అది చట్టవిరుద్ధం అయితే తప్ప కోర్టులు జోక్యం చేసుకోలేవని హై కోర్టు స్పష్టం చేసింది. టెండర్ ప్రక్రియను అడ్డుకుంటూ ఈ దశలో ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వలేమని హైకోర్టు క్లారిటీ ఇచ్చింది. థర్డ్ పార్టీకి హక్కులు కల్పించకుండా అడ్డుకోవాలని పిటిషనర్ అభ్యర్థనను న్యాయస్థానం తిరస్కరించింది.కౌంటర్ దాఖలు చేసేందుకు ఏపీ ప్రభుత్వానికి మరికొంత సమయం ఇచ్చింది. హైకోర్టు. తదుపరి విచారణని నాలుగు వారాలకు న్యాయస్థానం వాయిదా వేసింది. మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరంచేస్తూ ఇచ్చిన జీవో నెంబర్ 590ని సవాల్ చేస్తూ తాడేపల్లికి చెందిన సామాజిక కార్యకర్త డాక్టర్ కొర్రా వసుంధర హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. హైకోర్టులో వేసిన పిల్‌పై ఇవాళ విచారణ జరిగింది. ఈ వ్యాజ్యంపై పిటిషన్ తరపున హైకోర్టులో సీనియర్ న్యాయవాది శ్రీరాం, మరో న్యాయవాది అశోక్ రాం వాదనలు వినిపించారు. టెండర్లు ఖరారు చేయకుండా స్టే ఇవ్వాలని న్యాయవాదులు అభ్యర్థించారు. న్యాయవాదుల అభ్యర్థనని తిరస్కరించింది హైకోర్టు.

30-10Pg3exHMNWJQEKT.qxd:30-10Pg3exHMNWJQEKT.qxd 1/1/02 6:50 AM Page 1



# అమరావతి రైతులకు ప్లాట్‌ల కేటాయింపు రిజిస్ట్రేషన్లపై అసత్య ప్రచారం చేస్తున్నారు

- తుదిదశకు చేరిన రైతులకు రిటర్నబుల్ ప్లాట్ ల కేటాయింపు, రిజిస్ట్రేషన్ల ప్రక్రియ
- రాబోయే నాలుగు నెలల్లో ప్లాట్ ల కేటాయింపు మొత్తం పూర్తి చేస్తాం
- సచివాలయంలో మీడియాతో మంత్రి నారాయణ

**విజయవాడ,అక్టోబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని రైతులకు ప్లాట్ ల కేటాయింపు,రిజిస్ట్రేషన్ల పై కొంతమంది సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేస్తున్నారని మంత్రి నారాయణ అన్నారు.. .రైతులను ,ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ గందరగోళానికి గురిచేస్తున్నారని ఆరోపించారు...రాబోయే నాలుగు నెలల్లో రైతులకు కేటాయించాల్సిన ప్లాట్ లతో పాటు రిజిస్ట్రేషన్లను కూడా పూర్తి చేస్తామని స్పష్టం చేసారు మంత్రి.. సచివాలయంలో మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు.అమరావతి విషయంలో పక్కా ప్రణాళికతో ముందుకెళ్తున్నామని అన్నారు. అమరావతిలో ల్యాండ్ పూలింగ్ ప్రక్రియ,2014 19 మధ్య కాలంలో,కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్లాట్ ల కేటాయింపు,రిజిస్ట్రేషన్ల ప్రక్రియ గురించి లెక్కలతో సహా మీడియా ముందు వివరించారు మంత్రి నారాయణ. అమరావతి కోసం భూసమీకరణ కింద మొత్తం 30,635 మంది రైతుల నుంచి 34,911.23 ఎకరాలను సీఆర్డీఏ ద్వారా తీసుకోవాలని నిర్ణయించామన్నారు.. వీటిలో ఇప్పటివరకూ 29,644 మంది రైతులకు సంబంధించిన 34,192.19 ఎకరాలకు ప్లాట్ ల కేటాయింపు పూర్తయిందన్నారు...గత టీడీపీ ప్రభుత్వంలోనే 26,197 మంది రైతులకు సంబంధించిన 31,003.38 ఎకరాలకు ప్లాట్ల కేటాయింపు పూర్తి కాగా...కూటమి ప్రభుత్వం వచ్చిన ఇప్పటివరకూ 2727 మంది రైతులకు సంబంధించిన 3188.81 ఎకరాలకు ప్లాట్ల కేటాయింపు పూర్తయిందన్నారు...ఇంకా 991 మంది రైతులకు సంబంధించిన 719.04 ఎకరాలకు ప్లాట్ల కేటాయింపు చేయాల్సి ఉందన్నారు..వీటిలో ఉండవల్లిలో లేఅవుట్ ఫైనల్ కాకపోవడం,లంక భూములు,కోర్టు కేసులు,పీఓటీ కేసులు,12 సెంట్ల లోపు ఉన్న భూములు ఉన్నాయన్నారు. ఇక రిటర్నబుల్ ప్లాట్ల రిజిస్ట్రేషన్ కూడా వేగంగా జరుగుతుందని మంత్రి తెలిపారు...మొత్తం 29,233 మంది రైతులకు 69,421 ప్లాట్ల రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉండగా....ఇప్పటివరకూ 26,732 మంది రైతులకు 60,980 ప్లాట్ లు రిజిస్ట్రేషన్ పూర్తయిందని మంత్రి నారాయణ తెలిపారు..ఇంకా 2501 మంది రైతులకు 8441 ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉందన్నారు...వీటిలో కోర్టు కేసులున్నవి 70 మంది రైతులకు చెందిన 312 ప్లాట్లు,ల్యాండ్ ఎక్విజిషన్ పెండింగ్ ప్రాంతంలో 254 మంది రైతులకు చెందిన 1170 ప్లాట్లు,వివాదాల్లో 450 మందికి చెందిన 1889 ప్లాట్లు,పీఓటీ కుసుల్లో 78 మంది రైతులకు చెందిన 208 మంది ప్లాట్లు,దేవదాయ శాఖ వివాదంలో 32 మంది రైతులకు చెందిన 69 ప్లాట్లు,లంక అసైన్డ్ భూములు 170 మంది రైతులకు చెందిన 337 ప్లాట్లు,ఎన్ ఆర్ ఐలు 210 మందికి చెందిన 444 ప్లాట్లు ఉన్నాయి...ఆయా పెండింగ్ ప్లాట్లకు సంబంధించిన రిజిస్ట్రేషన్ ల ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేసేలా ముందుకెళ్తున్నామని మంత్రి నారాయణ చెప్పారు.

# విద్యుత్ సరఫరా వ్యవస్థ యుద్ధప్రాతిపదికన పునరుద్ధరణ

## ఇపిడిసిఎల్ సిఎండి పృథ్వీతేజ్

**విశాఖపట్నం, అక్టోబర్ 29, ప్రభాతవార్త:** మొంథా తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న విద్యుత్తు సరఫరా వ్యవస్థను యుద్ధప్రాతిపదికన పునరుద్ధరిస్తున్నామని ఏపీఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి పేర్కొన్నారు. బుధవారం కోనసీమ జిల్లాలో పర్యటించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి పృథ్వీతేజ్ ఇమ్మడి విద్యుత్ పునరుద్ధరణ చర్యల పురోగతిని వివరించారు. అన్ని సెక్షన్ కార్యాలయాలకు జనరేటర్లు, పోల్ డ్రిల్లింగ్ యంత్రాలు, పవర్ సాలు, స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్లు వంటి అవసరమైన సామగ్రి, సిబ్బందిని ముందస్తుగా అందుబాటులో ఉంచడం వలన పునరుద్ధరణ పనులు వేగంగా సాగుతున్నాయని ఆయన తెలిపారు.విద్యుత్ సరఫరా పునరుద్ధరణ పనులను ఏపీఈపిడిసిఎల్ సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి స్వయంగా పరిశీలిస్తూ, తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న ప్రాంతాలన్నిటిలో పర్యటించి త్వరితగతిన విద్యుత్ పునరుద్ధరణ పూర్తిచేసేందుకు సిబ్బందికి అవసరమైన సూచనలు చేస్తున్నారు. అమలాపురం డివిజన్ పరిధిలోని ఉప్పలగుప్తం, ఐనవోలు, అమలాపురం సబ్‌స్టేషన్లను సందర్శించి, జరుగుతున్న పునరుద్ధరణ పనులను సమీక్షి ంచారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయాలపై కోనసీమ జిల్లా కలెక్టరేట్ లో వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు నిర్వహించిన సమీక్షా సమావేశంలో సీఎండీ పాల్గొని పునరుద్ధరణ చర్యల స్థితిని తెలియచేసారు.మొంథా తుఫాన్ ప్రభావానికి సంస్థ పరిధిలోని 11 సర్కిళ్లలో 10 కోట్ల 47లక్షల నష్టం సంభవించిందని సీఎండీ పృథ్వీతేజ్ తెలిపారు.7,973 మంది విద్యుత్ సిబ్బంది 523 బృందాలుగా నిరంతరం శ్రమిస్తున్నారని తెలిపారు. ఇందులో ప్రధానంగా ఎక్కువ నష్టం జరిగిన కోనసీమ, కాకినాడ, పశ్చిమ గోదావరి సర్కిళ్లలో ఇప్పటివరకు గుర్తించిన సమాచారం మేరకు 13 టౌన్లకు 13, 67 మండలాలకు 67, 1,234 గ్రామాలకు 1,059, 13,56,415 సర్వీసు కనెక్షన్లకు 13,02,948, 33కెవి సబ్ స్టేషన్లు 255 కు 255, 33కెవి ఫీడర్లు 192 కి 192, 11కెవి ఫీడర్లు 1,147 కి 1,125, 33కెవి లైన్లు 5.43 కిలోమీటర్లకు 4.43, 11కెవి లైన్లు 76.1 కిలోమీటర్లకు 43.7, ఎల్ టి లైన్లు 45.6 కిలోమీటర్లు 29.8, 33కెవి స్తంభాలు 47 కి 46, 11కెవి స్తంభాలు 1,128 కి 806, ఎల్ టి స్తంభాలు 1,226 కి 703, డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ఫార్మర్లు 25,719 కి 9,367, వ్యవసాయ సర్వీసు కనెక్షన్లు 17,700 కు 16,822 సర్వీసులను పునరుద్ధరించినట్లు వెల్లడించారు. రేపటికి విద్యుత్ పునరుద్ధరణ పనులు పూర్తి చేసే దిశగా అన్ని బృందాలు సమిష్టిగా కృషి చేస్తున్నాయని తెలిపారు.వర్షాల ప్రభావంతో తెగిపడిన విద్యుత్ వైర్లు, పడిపోయిన విద్యుత్ స్తంభాలు, పాడైపోయిన ట్రాన్స్‌ఫార్మర్ల పట్ల వినియోగదారులు అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. విద్యుత్తు అంతరాయాలకు సంబందించిన సమాచారాన్ని టోల్ ఫ్రీ నెం. 1912కు, కంట్రోలు రూమ్ ఫోన్ నెంబర్లు కార్పొరేట్ ఆఫీసు 8331018762, కాకినాడ 9490610856, పెద్దాపురం 9493178728, జగ్గంపేట 9490610097, అమలాపురం 9490610101, రామచంద్రపురం 9493178821, నరసాపురం 7382050943, నరసాపురం 9490610151, భీమవరం 9490610143, సంభందిత సెక్షన్ కార్యాలయాలకు తెలియచేసి పరిష్కారం పొందవచ్చని సీఎండీ పృథ్వీతేజ్ వినియోగదారులకు విజ్ఞప్తి చేశారు.

# ఫలించిన మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్ల న్యాయపోరాటం

**విజయవాడ,అక్టోబరు29,ప్రభాతవార్తప్రతినిధి:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో జీవోఆర్టీ నంబరు 1207 కింద నియమితులైన 1200 మంది మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్ల సుమారు 14 ఏళ్ళ న్యాయపోరాటం ఫలిచింది, వారి నియామకాలను కొనసాగించాలంటూ సుప్రీంకోర్టులో ఆదేశాలు జారీ చేసిందిజ జులై 20న జారీ చేసిన నోటిఫికేషన్ ఆధారంగా నియమితులైన వీరంతా ఆ తర్వాత కోర్టులు జారీ చేసిన ఉత్తర్వుల కారణంగా ఉద్యోగాలు కోల్పోయారు. ఈ నేపథ్యంలో దాదాపు 11 ఏళ్ళ ఉద్యోగ అనుభవం సాధించిన వీరిని రాష్ట్రప్రభుత్వం మానవతా థృక్పథంతో 2013లో మళ్ళీ కొత్తగా ఉద్యోగాల్లోకి తీసుకుంది. దీనిపై దాఖలైన పిటీషన్‌లపై విచారణ జరిపిన జస్టిస్ అరవింద్‌కుమార్ జస్టిస్ ఎన్‌వి అంజారియాలతో కూడిన ధర్మాసనం ఆ నియామకాలను ఖరారు చేస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది.ఉమ్మడి రాష్ట్రంలో 2,324 మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్ పోస్టుల భర్తీ కోసం 2002 జులై 20న అప్పటి ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. ఆ నియామకాలను సవాల్ చేస్తూ దాఖలైన కేసులను విచారించిన హైకోర్టు వాటన్నింటినీ కొట్టేస్తూ 2003 సెప్టెంబరు 111న ఉత్తర్వులు జారీ చేసింది. మళ్ళీ మెరిట్‌లిస్ట్ తయారుచేసి కొత్తగా నియామకాలు చేపట్టాలని ఆదేశించింది. ఆ ఉత్తర్వులను సవాల్ చేస్తూ భాధితులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు ఉత్తర్వులపై స్టేటస్‌కో సుప్రీంకోర్టు విధించింది తర్వాత 2011 వరకు కేసుపై విచారణ కొనసాగించింది. దాంతో 2002 నోటిఫికేషన్ ప్రకారం నియమితులైన వారు 2011 వరకు కొనసాగారు. అయితే వీరి నియామకాలను కొట్టేస్తూ 2003లో హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సమర్థిస్తూ సుప్రీంకోర్టు 2011 ఆగస్టు 9న తీర్పు వెలువరించింది. దీంతో ఈ 1200 మంది ఉద్యోగాలు కోల్పోయారు.సుదీర్ఘకాలం ఉద్యోగాల్లో పనిచేసిన అనుభవంతో పాటు ఉద్యోగార్హత వయస్సు మీరిన నేపథ్యంలో మానవతా థృక్పథంతో తమను ఉద్యోగాల్లోకి తీసుకోవాలని కోరుతూ వారు రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించుకున్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం 2013 ఆగస్టు 19న జీవోఆర్టీ నంబరు 1207 ప్రకారం మానవతా థృక్పథంతో వీరందరినీ కొత్తగా ఉద్యోగాల్లోకి తీసుకొంది. అయితే 2002 నోటిఫికేషన్ ప్రకారం నిర్వహించిన పరీక్షల్లో వీరికంటే ఎక్కువ అర్హత మార్కులు సంపాదించిన అభ్యర్థులు ఈ నియామకాలను సవాల్ చేస్తూ ఏపీ పరిపాలన ట్రిబ్యునల్ ఉమ్మడి హైకోర్టును ఆశ్రయించారు. దాంతో హైకోర్టు వీరికంటే ఎక్కువ మెరిట్ ఉన్నవారిని తీసుకొని,తక్కువ మెరిట్ ఉన్నవారిని తొలగించాలని ఆదేశించింది.దాన్ని సవాల్ చేస్తూ జీవో ఆర్టీ నంబరు 1207 కింద నియమితులైన అభ్యర్థులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా ఈ జీవో కింద జరిపిన నియామకాలను ఆమోదించాలని సుప్రీంకోర్టుకు విన్నవిస్తూ అఫిడవిట్ దాఖలు చేసింది. అలాగే 2002 నోటిఫికేషన్ ప్రకారం పరీక్ష రాసినవారు మెరిట్ ప్రాతిపదికన మళ్ళీ ఉద్యోగాలు క్లెయిమ్ చేసుకోకుండా ఉత్తర్వులు ఇవ్వాలని విన్నవించింది. ఈ విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకున్న జస్టిస్ అరవిందకుమార్, జస్టిస్ ఎన్‌వీ అంజారియాలతో కూడిన ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేస నియామకాలకు రక్షణ కల్పించింది.

## రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న వాసీం బేగ్




**విజయవాడ, అక్టోబరు 29 ,ప్రభాతవార్త** రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన డాక్టర్ హసీం బేగ్ బుధవారం భాధ్యతలను స్వీకరించారు. విజయవాడలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా ముస్తాక్ సాహెబ్,వీసీ మరియు ఎండి యాకూబ్ భాషా, ఏపీ సచివాలయం డిప్యూటీ సెక్రటరీ సుధాకర్, స్టేట్ మైనార్టీ అధికారులు,బోర్డు సభ్యులు పాల్గొన్నారు. అనంతరం 156వ బోర్డు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఎన్నికల్లో నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలపై ఎజెండాలో చర్చించి ఆమోదం తెలిపినట్లు డాక్టర్ హసీం బేగ్ పేర్కొన్నారు.

# సత్యసాయి జయంతి ఉత్సవాలను రాష్ట్ర వేడుకగా నిర్వహించడంలో తప్పేమిటి: హైకోర్టు

**విజయవాడ,అక్టోబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** పుట్టపర్తి శ్రీ సత్యసాయి బాబా జయంతి ఉత్సవాలను రాష్ట్ర వేడుకగా నిర్వహించాలని కూటమి సర్కారు ఇప్పటికే నిర్ణయించింది. ఈ ఉత్సవాలను రాష్ట్ర వేడుకగా నిర్వహించడంపై ప్రకాశం జిల్లా ఒంగోలుకు చెందిన భారత హేతువాద సంఘం అధ్యక్షుడు వెంకట సుబ్బయ్య.. ఏపీ హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని (పిల్) దాఖలు చేశారు. ప్రభుత్వ నిధులను ఇలా మతపరమైన కార్యక్రమాలకు మళ్లించడానికి వీలు లేదంటూ ఆ పిటిషన్‌లో వెంకట సుబ్బయ్య స్పష్టం చేశారు. ఈ పిల్‌పై బుధవారం ఏపీ హైకోర్టు విచారణ చేపట్టింది. సత్యసాయి జయంతి ఉత్సవాలను రాష్ట్ర వేడుకగా నిర్వహిస్తే తప్పేముందని పిటిషనర్‌ను హైకోర్టు ప్రశ్నించింది. సత్యసాయి ట్రస్ట్ ద్వారా మూడు జిల్లాలకు తాగు నీరు అందించారంటూ పిటిషనర్‌కు హైకోర్టు గుర్తు చేసింది. అంతే కాదు.. ఆసుపత్రులు, విద్యాసంస్థలు సైతం స్థాపించి ప్రజలకు సేవ చేస్తున్నారని పిటిషనర్‌కు ఈ సందర్భంగా హైకోర్ట్ వివరించింది.ఇలాంటి విశిష్ట వ్యక్తులను గౌరవించడంలో తప్పేమందంటూ పిటిషనర్‌ను హైకోర్టు సూటిగా ప్రశ్నించింది. ఈ పిల్ ఉపహరించుకోవాలని పిటిషనర్‌ను హైకోర్టు ఆదేశించింది. లేకుంటే ఖర్చులు విధిస్తామని పిటిషనర్‌ను హెచ్చరించింది. ఈ నేప థ్యంలో తన ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని పిటిషనర్ వెంకట సుబ్బయ్య వెంటనే ఉపసంహరించుకున్నారు.

## బెంగుళూరు ప్యాలెస్‌లో సేదతీరుతూ జగన్ ఫేక్ ప్రచారాలు : మంత్రి నారా లోకేష్

**విజయవాడ,అక్టోబర్29,ప్రభాతవార్తప్రతినిధి:** విపత్తుల సమయంలో మానవత్వం ఉన్న ఎవరైనా ప్రజలకు సాయం చేస్తారని వైకాపా అధ్యక్షుడు జగన్ మాత్రం ఫేక్ న్యూస్ వ్యాప్తి చేస్తూ విష రాజకీయాలు చేస్తున్నారని మంత్రి నారా లోకేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

బెంగుళూరు ప్యాలెస్‌లో సేదతీరుతూ దొంగ మీడియా ద్వారా అసత్య ప్రచారాలు వ్యాప్తి చేస్తున్నారని మండిపడ్డారు. ఈ మేరకు లోకేష్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. 'కాకినాడ జిల్లా కొత్తపల్లి జిల్లా పరిషత్ హైస్కూలు లోని పునరావాస కేంద్రంలో ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది. అక్కడ ఉన్న వారికి ఎలాంటి లోటు లేకుండా చర్యలు తీసుకున్నాం. వదంతులు నమ్మొద్దు.ఇది ప్రజల ప్రభుత్వం.



# వైఎస్సార్సీ అధినేత జగన్ మోహన్ రెడ్డికి సిబిఐ కోర్టులో ఊరట

**విజయవాడ,అక్టోబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డికి సీబీఐ కోర్టులో ఊరట లభించింది. లండన్ పర్యటనపై సీబీఐ దాఖలు చేసిన పిటిషన్ ను కోర్టు డిస్మిస్ చేసింది. తన పెద్ద కుమార్తెను చూసేందుకు ఇటీవల వైఎస్ జగన్ లండన్ వెళ్లారు. అయితే బెయిల్ షరతులను ఉల్లంఘించారని, అలాగే తన సొంత ఫోన్ నంబర్‌ను వెల్లడించలేదని సీబీఐ పిటిషన్ చేసింది. లండన్ పర్యటనలో ఉన్న సమయంలో మూడు సార్లు జగన్‌కి కాల్ చేసినా నెంబర్ పని చేయలేదని పిటిషన్‌లో తెలిపారు. ఉద్దేశ పూర్వకంగానే పని చేయని నెంబర్ ఇచ్చారని సీబీఐ వాదనలు వినిపించింది. అయితే ఈ పిటిషన్‌ను ధర్మాసనం కొట్టివేసింది. జగన్ తన కుమార్తెను కలిసేందుకు లండన్ వెళ్లారు. 10 రోజుల పాటు లండన్ టూర్ వెళ్లేందుకు సీబీఐ కోర్టు నుంచి అనుమతి కూడా తీసుకున్నారు. ఎప్పటిలాగే బెయిల్ షరతుల్లో భాగంగా తాను అందుబాటులో ఉండే మొబైల్ ఫోన్‌నంబర్‌ను కూడా సీబీఐకి ఇచ్చారు. గతంలో ఇచ్చిన మొబైల్ నంబర్, ఈసారి ఇచ్చిన నంబర్‌కూ మధ్య వ్యత్యాసం ఉండటంతో సీబీఐ దీనిపై అభ్యంతరాలు వ్యక్తం చేసింది.

# ఇసుక అక్రమ మైనింగ్ కేసు

## సుప్రీంకోర్టులో మరోసారి విచారణ వాయిదా

**విజయవాడ,అక్టోబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వ హయాంలో జరిగిన ఇసుక అక్రమ మైనింగ్‌కు సంబంధించిన కేసు విచారణను సుప్రీంకోర్టు మరోసారి వాయిదా వేసింది. ఇసుక అక్రమ తవ్వకాలకు సంబంధించి జేపీ వెంచర్స్‌కు వ్యతిరేకంగా నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ తీర్పుచ్చింది. ఈ మేరకు సదరు సంస్థపై దాదాపు రూ.18 కోట్ల జరిమానాను విధించింది. దీంతో గ్రీన్ ట్రిబ్యునల్ తీర్పును సవాలు చేస్తూ 2023 మే 15న జేపీ వెంచర్స్ దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో పిటీషన్ దాఖలు చేసింది. అయితే, మరోసారి ఆ పిటీషన్‌పై ఇవాళ జస్టిస్ సంజయ్ కరోల్,జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రాలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారణ చేపట్టింది. అయితే,ఏపీ ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ లూద్రా వాదనలు వినిపించారు. అయితే,ఇరుపక్షాల వాదనలు విన్న సుప్రీం ధర్మాసనం కేసులో తదుపరి విచారణను వచ్చే నెల 19కి వాయిదా వేసింది. కాగా,సెప్టెంబరు 3న జరిగిన విచారణలో భాగంగా జేపీ వెంచర్స్‌పై గ్రీన్ ట్రిబ్యునల్ విధించిన ఎన్జీటీ రూ.18 కోట్ల జరిమానా నగదును 2 వారాల్లో డిపాజిట్ చేయాలని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. ఎన్జీటీ జరిమానాపై గతంలో విధించిన స్టేను సుప్రీంకోర్టు ఎత్తివేసింది. నాగేంద్రకుమార్ దాఖలు చేసిన అఫిడవిట్‌ను న్యాయస్థానం పరిగణలోకి తీసుకుంది. అక్రమ ఇసుక తవ్వకాలపై కొంతకాలంగా నాగేంద్రకుమార్ న్యాయ పోరాటం చేస్తున్నారు.

# సీనియర్ సైంటిఫిక్ అధికారిపై విచారణకు ప్రభుత్వం ఆదేశం

**విజయవాడ,అక్టోబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** ఔషధ నియంత్రణ విభాగం రాష్ట్ర లేబొరేటరీలో సీనియర్ సైంటిఫిక్ అధికారిగా పనిచేస్తున్న కె.యాదగిరిపై ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. విచారణ అధికారులుగా డ్రగ్ కంట్రోల్ ప్రధాన కార్యాలయ జెడీని, మరో సీనియర్ సైంటిఫిక్ అధికారిని నియమించింది. విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించారన్న ఆరోపణలను యాదగిరి ఎదుర్కొంటున్నారు. 2021 అక్టోబరు 20న ఒంగోలుకు చెందిన కె.శ్రీనివాస్,ఇతర ఫార్మాసిస్టుల నుంచి అందిన ఫిర్యాదుల మేరకు ప్రభుత్వం శాఖాపరమైన విచారణకు ఆదేశించింది. పదోన్నతికి విచారణ అడ్డంకిగా మారుతోందని యాదగిరి న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో నిర్దేశిత సమయంలో విచారణ పూర్తి చేసి నివేదిక ఇవ్వాలని హైకోర్టు ప్రభుత్వాన్ని ఆదేశించింది.

## తుఫాను బాధితులకు రోజుకు 10వేల ఆహార పొట్లాలు

**విజయవాడ,అక్టోబరు 29, ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాలకు ఆత్మకూరు 'అక్షయపాత్ర' నుంచి రోజుకు 10 వేల ఆహారపొట్లాలు అందిస్తున్నట్లు హరేకృష్ణ మూవ్‌మెంట సెంట్రల్ రీజియన్ ఉపాధ్యక్షుడు విలాసదాస తెలిపారు.

గుంటూరు జిల్లా మంగళగిరి అక్షయపాత్రలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు ప్రభుత్వాధికారులు,హరేకృష్ణ మూవ్‌మెంట్ ఛారిటబుల్ ఫౌండేషన్,అన్న క్యాంటీన్ నెట్‌వర్క్ ద్వారా తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో ఆహార పంపిణీ ప్రారంభించినట్లు తెలిపారు.

# తిరుమల సమాచారం

## నేడు మలయప్పకు పుష్పయాగం - ఆర్జితసేవలు రద్దు



**తిరుమల,అక్టోబర్ 29ప్రభాత వార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో (నేడు) గురువారం పుష్ప యాగమహోత్సవం ఆగమోక్తంగా నిర్వహిస్తున్నారు. ఇందుకు బుధవారం సాయంత్రం అంకురార్పణ శాస్త్రోక్తంగా చేపట్టారు. నేటి ఉదయం ఆలయంలో ఉదయం రెండవ అర్చన, రెండవ గంట, నైవేద్యం అనంతరం ఉత్సవమూర్తులు శ్రీదేవిభూదేవి సమేత మలయప్పస్వామి సంపంగి ప్రాకారంలోని కల్యాణమండపానికి వేంచేపు చేస్తారు, అక్కడ విశేష స్నపనతిరుమంజనం నిర్వహిస్తారు. మధ్యాహ్నం 1గంట నుండి చామంతి, గన్నేరు, మొగలి, సంపంగి, కనకాంబరాలు, జాజి,రోజా,తామర, మల్లి, వృక్షి, బిల్వపత్రం, తులసి, పన్నీరు ఆరురకాల ఆకులతో 12రకాల పుష్పాలతో ఉత్సవమూర్తులకు పుష్పాలు, పత్రాలతో పుష్పయాగం నిర్వహిస్తారు. సాయంత్రం ఉత్సవమూర్తులు ఆలయమాడవీదుల్లో భక్తులకు దర్శనమిస్తారు. ఆలయంలో నేడు ఆర్జితసేవలు తిరుప్పావడ,కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జితబ్రహ్మోత్సవం రద్దయ్యాయి. వేకువజామున తోమాల,అర్చన సేవలు ఏకాంతంగా నిర్వహిస్తారు.

## శాస్త్రోక్తంగా కాలభైరవ హోమం



**తిరుమల,అక్టోబర్ 29ప్రభాత వార్తప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలోని ప్రముఖ శైవాలయం తిరుపతి కపిలేశ్వర ఆలయంలో కార్తీకమాస పూజల్లో భాగంగా బుధవారం కాభైరవహోమం జరిపించారు. యాగశాలలో ఉదయం నుండి మధ్యాహ్నం వరకు పూజ, అష్ట భైవరహోమం, మహాపూర్ణాహుతి, కలశ ఉద్వాసన, మహాశాంతి అభిషేకం, కలశాభిషేకం, నివేదన, హారతి నిర్వహించారు. నేటి నుండి నవంబర్ 7వతేదీ వరకు చండీహోమం జరుగుతుంది. గృహస్థ భక్తులు 500 రూపాయలు చెల్లించి హోమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ డిప్యూటీ ఇఒ నాగరత్న, ఆలయ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, అర్చకులు పాల్గొన్నారు. కార్తీకమాసాన నెలరోజులపాటు హోమాలను ఏకాంతంగా జరిపించడం సంప్రదాయం.

## ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో ఆలయాలు

### - ఆధ్యాత్మికత పెంపొందించేలా టిటిడి కార్యాచరణ



**తిరుమల,అక్టోబర్ 29ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లోని మారుమూల గ్రామీణ ప్రాంతాల ప్రజల్లో, ఎస్సీ ఎస్టీకాలనీల్లో మతమార్పిడులను అరికట్టేందుకు, ఆధ్యాత్మికభావం పెంపొందించేందుకు ఆలయాలు నిర్మించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం కార్యాచరణ రూపొందించింది. ఇందులో భాగంగా ఐదువేల ఆలయాలు నిర్మించాలని లక్ష్యంగా నిర్ధేశించుకుంది. ప్రజల్లో ఆధ్యాత్మికచింతన పెంపొందేలా,,భక్తిభావం కలిగించేలా ఆలయాలు అవసరాన్ని ప్రభుత్వం గుర్తించింది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇదే విషయంగా టిటిడికి సూచనలు చేయడంతో ఎస్సీ,ఎస్టీ ఆలయాల్లో భగవంతుని ఆలయాలను నిర్మించాలని టిటిడి ధర్మకర్తలమండలి తీర్మానించింది. శ్రీవాణి నిధులతో బాటు దాతల సహకారంతో ఈ ఆలయాల నిర్మాణం చేపట్టనుంది. ఇప్పటికే శ్రీవాణి ట్రస్ట్‌ద్వారా కూడా నిధులు రెండువేలకోట్లరూపాయలవరకు ఆదాయం చేరింది. ఈ నిధులతో దేశవ్యాప్తంగా టిటిడి ఆలయాలు నిర్మిస్తోంది. చాలావరకు కొన్ని ప్రాంతాల్లో ఆలయాలను నిర్మించి ధూపదీపనైవేద్యాలకు నిధులు కేటాయిస్తోంది. ఇప్పుడు ఎస్సీ ఎస్టీ కాలనీల్లో ఆలయాలు నిర్మించి హిందూ సనాతన ధర్మాన్ని విశ్వవ్యాప్తంచేయడమేగాక మతమార్పిడిలను పూర్తిగా అరికట్టాలనే సదుద్ధేశ్యంతో ఆలయాల నిర్మాణానికి శ్రీకారం చుడుతోంది. దేశవ్యాప్తంగా ఆలయాలు ఇప్పటికే నిర్మించింది. అన్ని రాష్ట్రాల రాజధానుల్లోనూ శ్రీవారి ఆలయాల నిర్మాణానికి టిటిడి చర్యలు చేపట్టింది.


## అలిపిరి టోల్‌రోడ్డు గుంతలమయం

### కుండపోత వర్షాలతో దెబ్బతిన్న రోడ్లు



**తిరుమల,అక్టోబర్ 29ప్రభాత వార్తప్రతినిధి:** మొంథా తుఫాన్ ప్రభావంతో నాలుగురోజులు కురిసిన భారీ వర్షాలకు తిరుమలకు వచ్చే ప్రధాన ప్రవేశద్వారం అలిపిరి టోల్‌గేట్ వద్ద రోడ్డు గుంతలమయమైంది. రోడ్డుపై కంకర తేలి వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. గుంతల్లో వాహనాలు దిగుతుండటంతో మరమ్మతులకు గురవుతున్నాయి. అలిపిరి టోల్‌గేట్‌లో 12 వరుసలు ఉన్నాయి. ఈ వరుసల్లో 9,10,11 వరుసల రోడ్లు బాగా దెబ్బతిన్నాయి. యాత్రికుల వాహనాలు వెళ్ళే ఈ మార్గంలో రోడ్లు గుంతలమయంగా మారడంతో వాటిని వెంటనే మరమ్మతులు చేయాలని భక్తులు కోరుతున్నారు.

## శేషాచలంలో 'హెమిఫిల్లోడాక్టిలస్ ఎస్పీ.ఎన్‌ఐవి' అరుదైన బల్లి



**తిరుమల,అక్టోబర్ 29ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలంఅడవులు వైవిధ్యంగా ఎన్నో రకాల జంతువులు, వృక్షజాతులు, ఔషధమొక్కలకు నిలయంగా ఉంది. ఇప్పుడు జీవావరణం పరిధిలో శాస్త్రవేత్తలు "హెమిఫిల్లోడాక్టిలస్ ఎస్పీ.ఎన్ఐవి" అరుదైన బల్లి జాతిని గుర్తించారు. జూలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా(జడ్ఎస్ఐ)కోల్‌కత్త శాస్త్రవేత్తల బృందం తిరుమలకొండపై పాపవినాశనం మార్గంలోని పార్వేటమండపం సమీపంలోని దట్టమైన శ్రీగంధం వనంలో ఈ బల్లిని కనుగొన్నారు. ఈ కొత్తబల్లిజాతి పలుచగా తొండను పోలి ఉందని పేర్కొన్నారు. చందనపు చెట్టు బెరడుక్రింద నివసిస్తున్న సమయంలో దీన్ని గుర్తించారు. జూలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా డైరెక్టర్ డాక్టర్ ధృతి బెనర్జీ ఈ జాతికి చెందిన మరో మల్లి హెచ్ అరకు యెన్సిస్ ఆంధ్రప్రదేశ్‌లో ఉందని తెలిపారు. ద్వీపకల్పంలో వీటి దగ్గరి జాతులతో పోల్చినపుడు జన్యువైవిధ్యం కలిగిఉంటాయని వివరించారు.

### రెండోఘాట్‌లో ద్విచక్రవాహనాలు ఢీ!

**తిరుమల,అక్టోబర్ 29ప్రభాతవార్తప్రతినిధి:** అసలే బలమైన వర్షాలు కురిసి రోడ్డు పటిష్టత లేకపోయినసమయంలో తిరుపతి నుండి తిరుమలకు వచ్చే రెండోఘాట్‌లో బుధవారం ఉదయం ద్విచక్రవాహనాలు అదుపుతప్పి ఒకదానికొకటి ఢీ కొన్నాయి. ఈ ప్రమాదంలో నలుగురు ద్విచక్రవాహనదారులు గాయపడ్డారు. తిరుపతికి చెందిన చంద్రమౌళి, చంద్ర ఇద్దరూ తిరుమలలో వ్యాపారాలు చేసుకుని జీవనంసాగిస్తున్నారు. బుధవారం ఉదయం తిరుమలకు వస్తుండగా వినాయకుని గుడి దాటిన తరువాత ఘాట్‌లో మలుపువద్ద అదుపుతప్పి తొలుత చంద్రమౌళి పడ్డాడు. ఆ వెనుకనే వచ్చిన చంద్ర ద్విచక్రవాహనాన్ని ఢీ కొని క్రిందపడ్డాడు. వెనుక వచ్చిన వాహనదారులు పరిస్థితిని గమనించి వెంటనే అంబులెన్స్‌లో తిరుపతి రుయాకు తరలించారు.

వార్త

మనం స్వీకరించే ఆనందం కన్నా మరొకరికి ఆనందం పంచడం వల్ల మనకు మరింత ఆనందం లభిస్తుంది.

-ఎ.బెర్గ్

# మరో అగ్ని పరీక్ష!


ప్రత్యేక ఓటర్ల ముమ్మర సవరణ అంశంల అపప్రధ మూటగట్టుకున్న ఎన్నికల సంఘంఅన్ని ఆటంకాలు, అనుమానాలను, అవమానాలను తట్టుకొని తాము నడిచే దారే అన్ని రాష్ట్రాలకు శ్రీరామరక్షగా నిరూపించుకోబోతోంది. దీనిపై విపక్షాలు సుప్రీంకోర్టు కెక్కడం, దానాదీనా అన్ని సలహాలు సూచనలను మార్గదర్శకాలను అనుసంధానం చేసుకుంటూ బీహార్‌లో 65 లక్షల మంది అన్య ఓటర్లను జాబితా నుంచి తొలగించడంలో ఎన్నికల సంఘం కృతకృత్యురాలైంది. నవంబరు 4 నుంచి దేశంలోని 12 రాష్ట్రాలు, కేంద్రపాలిత రాష్ట్రాల్లో ఓటర్ల ముమ్మర జాబితా సవరణ (ఎస్ఐఆర్) చేయనున్నట్లు ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్‌కుమార్ వెల్లడించారు. ఆయన నేతృత్వంలో ఇది అతికీలక నిర్ణయం తీసుకున్నారు. ఇలా జాబితా సర్వే వెనుక ప్రత్యేక అజెండా ఉంటుంది. కనుక అలాంటి సర్వేను తాము అంగీకరించబోమని, కాంగ్రెస్ తృణమూల్ కాంగ్రెస్ తమిళనాడులోని డిఎంకె పార్టీలు పూర్తిగా నిషేధించాయి. ఇప్పటికిప్పుడు అత్యవసరంగా ప్రత్యేక ముమ్మర సర్వే చేపట్టాల్సిన అవశ్యకత ఏముందని విపక్షాలు ప్రశ్నిస్తున్నాయి. ప్రజల హక్కులను దోపిడీ చేసే ప్రయత్నమే ఇదని, ఇప్పటికే బీహార్‌లో విస్తృత జాబితా సవరణ కార్యక్రమాన్ని అసంబద్ధంగా చేసిందని వాపోయింది. తుది జాబితా కూర్పులో పారదర్శకత పాటించలేకపోయిందని విపక్షాలు ఎద్దేవా చేశాయి. ఎన్నికల కమిషన్ ఈ కార్యక్రమాన్ని చేపట్టే ముందు రాజకీయ పార్టీలను చర్చలకు పిలవాల్సి ఉందని అలా చేయకపోవడం వల్లనే అపోహలు తలెత్తాయని సుప్రీంకోర్టు కూడా గట్టిగాచెప్పిచూసింది. అనంతరం సజావుగానే జరిగిందని చెప్పాలి. విమర్శల దాడినుంచి బయటపడిన ఎన్నికల కమిషనర్‘ఎస్ఐఆర్-2’ కార్యక్రమాన్ని ఛత్తీస్‌గఢ్, గోవా, గుజరాత్, కేరళ, మధ్యప్రదేశ్, రాజస్థాన్, తమిళనాడు పుదుచ్చేరి, ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్ రాష్ట్రాలే కాకుండా అండమాన్ నికోబార్ దీవులలో కూడా ఓటర్ల ముమ్మర సవరణ చేపట్టనున్నారు. ఈసారి గతంలో ఉన్నటువంటి గత అనుభవాలతో ముందుకెళ్లేందుకు ఇ.సి సిద్ధమైంది. మునుపటి మాటేమో కాని సుప్రీంకోర్టు మందలింపులు విన్నాకఎన్నికల కమిషన్ మరింత జాగ్రత్తగా వ్యవహరించినట్లు నిరూపితమైంది. అయినా ఎందుకో విపక్షాలకు శంక వదల్లేదు. ప్రధానంగా బిజెపియేతర పార్టీల పాలనలో ఉన్నతమిళనాడు, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలు ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాన్ని అంగీకరించే పరిస్థితిలో లేవు. రెండో విడత సజావుగా జరిపేందుకు ఎన్నికల కమిషన్ ప్రతి ఇంటికీ తనిఖీకి బూత్ లెవెల్ అధికారులను ప్రత్యేకంగా ఏర్పాటుచేసింది. కనీసం మూడుసార్లు ఈ పరిశీలన ఉంటుంది కనుక సందేహించాల్సిన అవసరం ఉండదు. నవంబరు, డిసెంబరులలో నిర్ణీత కాలపరిమితిలో పూర్తి చేసేందుకు యంత్రాంగాన్ని సన్నద్ధం చేశారు. తమిళనాడు, కేరళ, పుదుచ్చేరి, పశ్చిమ బెంగాల్, అసోంలలో వచ్చే యేడాది శాసన సభ ఎన్నికల జరగుతున్నాయి. ఇదే సమయంలో అసోంలో విడిగా జాబితాల ముమ్మర సవరణ కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు ఇసి ప్రకటించడాన్ని చూసే మరోకొత్త అనుమానం రాకతప్పదు. ఎందుకంటే దక్షిణాది రాష్ట్రాలు పశ్చిమ బెంగాల్‌లో కేంద్రంలోని ఎన్డీయేయేతర పార్టీల పాలనలో ఉన్నాయి. ఆది నుంచి కేంద్రప్రభుత్వం ఏకార్యక్రమాన్ని చేపట్టినా సహకరించని రాష్ట్రాలుగాపేరుబడ్డాయి. అదే విధంగా కేంద్రం కూడా ఆయా రాష్ట్రాలమాట వినేందుకు సిద్ధంగా లేదనే ఆరోపణలున్నాయి. ప్రధానంగా తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ హిందీని తమ విద్యా విధానంలో చూపిస్తున్నారనే ఆరోపణతో కేంద్రం చర్యలను వ్యతిరేకిస్తున్నారు. ఇక అసోం విషయంలోపౌరసత్వం వంటి సమస్యలు ఉన్నాయి. అయినప్పటికీ ఆ విషయాన్ని ఇ.సి తమ తలకెత్తుకోవడం లేదు. పౌరసత్వం చట్టంలో విడిగాఉండే నిబంధనమాత్రమే అసోం రాష్ట్రానికి వర్తింపు చేయనున్నట్లు ప్రధాన ఎన్నికల కమిషనర్ వివరించారు. కనుక ఈ అంశంలో పెద్ద అపోహలు తలెత్తారు. అసోం ఎన్డీఏ పాలనలో ఉన్నా అక్కడున్న పౌరసత్వ సమస్యలు వేరు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక ఇంతవరకు 8సార్లు ఎస్ఐఆర్ చేపట్టగా ప్రస్తుతం9సవరణ జరుగుతోంది. ఇంత క్రితం బీహార్ జాబితా విషయంలో తప్పులు, లోపాలులేని జాబితాను రూపొందించగలిగామన్న సంతృప్తిని కమిషన్ వ్యక్తంచేసింది. అర్హుడైన ఏ ఒక్క ఓటరునూ వదులుకోమనీ, అనర్హులైన వారిని వదిలిపెట్టబోమని ఎన్నికల కమిషన్ నిర్ధారిత లక్ష్యంతో ముందుకు కదలడం ఇకపై ఎలాంటి బేషజాలకు పోకుండా వ్యహరించడం వలనఎన్నికల కమిషన్‌కు అభినందనలు పొందే అవకాశం ఉంది. ఎస్ఐఆర్ నిర్ణయం ప్రజాస్వామ్యానికి వ్యతిరేక కుట్రగా తమిలనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ అభివర్ణించారు. ఎన్నో మార్పులు చేర్పులతో చేప్టిన జాబితా సవరణను కూడా ఆయన అంగీకరించినట్లు లేదు. కేవలం పరస్పర అనుమానాల కారణంగానే విపక్షాలు, ఎన్నికల కమిషన్ ఏకాభిప్రాయానికి రావడం లేదని సుప్రీంకోర్టు ఏనాడో అభిప్రాయపడింది. ఇంతపెద్ద కార్యక్రమాన్ని నిర్వహించదలచినప్పుడు విపక్షాలను విశ్వాసంలోఎకి తీసుకోవాల్సిన ఆవశ్యకత, బాధ్యతను ఎన్నికల కమిషన్ గుర్తించాలి. రాజ్యాంగ బద్ధమైన బాటలో తమవిధులు తాము నిర్వహిస్తున్నట్లు ఎన్నికల కమిషనర్ ఆత్మ విశాసాన్ని వ్యక్తం చేస్తున్నారు. లోపభూయిష్ట విధానాలుంటే సరైన సమయంలో సరైన విధానంలో ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్లడంలో విపక్షాలు చొరవతీసుకోవాలే తప్ప అయినదానికీ, కాని దానికీ ఒంటికాలి మీదలేవటం సరైనపద్ధతికాదని తెలుసుకోవాలి.

ఎక్కువ గమనించడం, ఎక్కువ బాధలను అనుభవించడం, ఎక్కువ అధ్యయనం చేయడం ఇవి అభ్యాసనకు మూడు ముఖ్య స్తంభాలు.



ఎమర్సన్

ఇతరుల్ని కష్టపెడుతూ నువ్వు కష్టపడకపోవచ్చు. కానీ సంతోష పెట్టేటప్పుడు మాత్రం నువ్వు తప్పక సంతోషంగా ఉంటావు.



సిసిరో

## ప్రజావాక్కు



### డిఏ బకాయిల ఉత్తర్వులను సవరించాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం ఉద్యోగులకు 2024 జనవరి 1 నుంచి ఇవ్వాల్సిన డిఏను మంజూరు చేస్తూ ప్రభుత్వం ఈరోజు ఉత్తర్వులు జి.వో.ఎంఎస్.నెం.60జారీ చేసింది. అయితే ఈ ఉత్తర్వుల్లో పెరిగిన 3.64శాతం కొత్త డిఏను అక్టోబర్ 2025 జీతంతో కలిపి చెల్లిస్తారు. జనవరి 2024 నుంచి సెప్టెంబర్ 2025 వరకు ఇవ్వాల్సిన డిఏ బకాయిలను సదరు ఉద్యోగిపదవీ విరమణ సమయంలో చెల్లిస్తారు. ఈ కొత్త డిఏతో కలిపి ఉద్యోగుల మొత్తం డిఏ 37.31శాతం అవుతుంది. మొత్తం నాలుగు డిఏ బకాయిలు ఉండగా ప్రభుత్వం ఒక్క డిఏ మాత్రమే ఇచ్చింది. ఆ ఒక్క డిఏ బకాయిలు జనవరి 24 నుంచి సెప్టెంబర్ 25 వరకు చెల్లించాల్సినవి పదవీవిరమణ అనంతరం చెల్లిస్తామని చెప్పడందారుణం. చనిపోయినఉద్యోగికిఅయితే వారసులకు ఇస్తామని ఉత్తర్వుల్లో పేర్కొనడం మరీ దారుణం.

- వాసిలి సురేష్, నెల్లూరు జిల్లా

### యువతకు రాజకీయ అవకాశాలు

ఎంఎల్ఏ ఎన్నికల్లో పోటీ చేయడానికి కనీస వయసు పరిమితిని 25నుండి 21సంవత్సరాలకు తగ్గించే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రతిపాదన ఎంతో సరికొత్త ఆలోచన. ఇది యువతను రాజకీయాల్లోకి ఆహ్వానించే దిశగా తీసుకున్న ప్రగతిశీలమైన అడుగు. నేటి యువత సమాజంపై అవగాహన కలిగిన వారు, సాంకేతికంగా నైపుణ్యం ఉన్న వారు. వారికి ప్రజాప్రాతినిధ్యం లభిస్తే, ప్రభుత్వ వ్యవస్థలో కొత్త ఉత్సాహం, సృజనాత్మకత, పారదర్శకతను తీసుకురాగలరు. ఈప్రతిపాదన అమలులోకి వస్తే, భారత దేశ రాజకీయ వ్యవస్థలో యువతకు విస్తృత అవకాశాలు లభిస్తాయి. ఇప్పటికే అనేక దేశాల్లో యువతను శాసనసభల్లోకి ప్రవేశపెట్టే విధానాలు ఉన్నాయి.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

### రక్షణ మార్గాలను ఏర్పాటు చేయాలి

తిరుపతి తిరుమల ఘాట్ రోడ్‌లో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా పైనుండి పెద్ద బండ రాళ్ళు కిందికి పడినవి. ఈఘాట్ రోడ్‌లో రోజూ బస్సులు లక్షల ప్రయాణీకుల్నితీసుకువెళ్తాయి. ఏడాది పాటు ట్రాఫిక్ ఉంటుంది. దేశంలోని అత్యంత ప్రతిష్టాత్మక సాంకేతిక పరిజ్ఞానం ఉన్న నిపుణుల అభిప్రాయం ప్రకారం చర్యలు చేపట్టాలి.

- బొల్లోజు మేఘానథం, విశాఖపట్నం

### ట్రంప్‌కు వ్యతిరేకంగా నిరసనలు

అమెరికాలో నున్న 50రాష్ట్రాలలో అక్కడిప్రజలు లక్షల సంఖ్యలో వీధులలోకి వచ్చి అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను విమర్శిస్తూ తమ నిరసనను తెలియజేయడం బహుశ అమెరికాచరిత్రలో ఇంతకు ముందెప్పుడు జరిగి ఉండదేమో. దాదాపు ఏడినిమిది యుద్ధాలను నివారించి శాంతిని నెలకొల్పానని తనకు తానే ప్రశంసలు చేసుకుంటున్న ఆ పెద్దమనిషి తన దేశంలో తనకు వ్యతిరేకంగా జరుగుతున్న అలజడులను నివారించక లేకపోవడం ఆశ్చర్యకరం. ఇజ్రాయెల్ గాజా, ఉక్రెయిన్ రష్యాల మధ్య యుద్ధాలు ఇంకా జరుగుతూనే ఉన్నాయి. రష్యా నుండి భారత్‌కు వచ్చే చమురు దిగుమతులనుఆపేశానన్నాడు. దీనిని భారత్ ధృవీకరించలేదు. ఇదొక అబద్ధం. అమెరికన్ కాంగ్రెసులో ఆయనపై అభిశంసన తీర్మానం పెట్టవచ్చును కదా. తగినంత సంఖ్యాబలం కన్సర్వేటివ్ పార్టీకి ఉన్నదేమో. చరిత్రలో నిలచిపోయేది చరిత్రకారులే కాదు, చరిత్ర హీనులు కూడా ఉంటారు.

- డా. ఎన్.ఎస్.ఆర్. మూర్తి, సికింద్రాబాద్

### సాదాబైనామా వర్తింప చెయ్యాలి

2015లో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని 42 గ్రామాలను కార్పొరేషన్‌లో విలీనంచేయడం జరిగింది. 2020 అక్టోబర్, నవంబర్ నెలలో భూమి పాస్ బుక్ కానీ రైతులు, సదబైనామా ద్వారా కొనుగోలు చేసిన వారికీ, పాస్‌బుక్‌ల కోసం అప్లై చేసుకోమని అప్పటి ప్రభుత్వం చెపితే, మీ సేవలో కొన్నివేలమంది రైతులు, కొన్ని వేలఎకరాల భూమి పాస్‌బుక్‌లకోసం అప్లై చేసుకున్నారు. భూ భారతి వెబ్సైటులో అట్టి వివరాలు కూడా, ల్యాండ్ స్టేటస్‌లో నమోదు అయి ఉన్నవి. ఇప్పుడు కోర్టు స్టే ఎత్తి వేసిన పిదపెమో 42 గ్రామాల రైతులకు వర్తించదు, అని రెవిన్యూ అధికారులు చెప్పుతున్నారు. విలీనం ఐనా 42 గ్రామాలలోని, రైతుల వ్యవసాయ భూములకు కూడా సాధాబైనామా వర్తింపా చేయాలి.

-బీరం రాములు, వరంగల్

### నిప్పులేనిదే పొగ రాదు

నేపాల్, బంగ్లా, శ్రీలంకలో ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించిన ప్రజలు ప్రధాని రాజీనామా దాకా తీసుకొచ్చారు. నిప్పు లేనిదే పొగ రాదు అన్నట్టు ప్రభుత్వం అనుసరించిన అవినీతి విధానాలు ఒకవైపు వలసీకరణ ఒకవైపు విద్యార్థుల ఉద్యమం ఒకవైపు ఈజెన్‌జీ ఉద్యమాన్ని ఫలవంతం చేసాయి.

- భారత అవినాష్, జనగామ

మన వి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్


(e-mail: editpage@vaartha.com)

# ప్రమాదపు అంచున ప్రభుత్వ విద్య!

**తనిఖీ కమిటీల ఏర్పాటుకై ఆసక్తి గల పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయులు, డైట్‌అధ్యాపకుల సేవలను వినియోగించుకుంటే పాఠశాలల్లో బోధనకుంటు పడదు. అందువల్ల కొంతమంది మనోభావాలు కూడా దెబ్బ తినవచ్చు. తనిఖీ చేసే ఉపాధ్యాయుల బోధనవారి సొంత బడులలో దెబ్బతింటుంది. అక్కడి విద్యార్థులకు అన్యాయం జరుగుతుంది. బోధన క్రమం తప్పుతుంది. పర్యవేక్షణకు తని ఖీలకుతగిన ప్రత్యేక సిబ్బందిని నియమించుకోవడం శ్రేయస్కరం. ప్రభుత్వపాఠశాలల్లో చదివే విద్యార్థిని విద్యార్థులకు ఉచితరవాణా సౌకర్యం కల్పించాలి. గతంలో మాదిరిగా అల్పాహార పథకం మళ్లీ ప్రవేశపెట్టాలి. వారికి, వారి తల్లిదండ్రులకు ప్రభుత్వపరంగా అనేకరకాలైన ప్రోత్సాహకాలు కల్పిం చాలి. సాధ్యమైతే ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులకు ఉద్యోగాలలో కూడా రిజర్వేషన్ కల్పించవచ్చు. విద్యార్థుల ఆరోగ్యానికి ప్రభుత్వమే బాధ్యత తీసుకోవాలి. ఉపా ధ్యాయులను పూర్తిగా బోధనకు పరిమితం చేయాలి.**

శ్రీశ్రీ కుమార్

ఒకప్పుడు బడి అంటే ప్రభుత్వ బడి, చదువు అంటే ప్రభుత్వ బడులలో చెప్పేదే చదువు. గత నాలుగు దశాబ్దాలలో ప్రభుత్వ రంగానికి సమాంతరంగా ప్రైవేట్, కార్పొరేట్ రంగాలలో పాఠశాలలు వెలిశాయి. అంతకు ముందు ప్రైవేటు పాఠశాలలను సేవా భావంతో నెలకొల్పితే తర్వాత రోజుల్లో స్థాపించడం వ్యాపారాత్మకమైనది. నేడు అది లాభసాటి వ్యాపారాల్లో ఒకటిగా వెలుగొందుతున్నది. దినదిన ప్రవర్ధమానమై ప్రభుత్వం ఇచ్చే ఉచిత చదువును కబళించింది. సంఖ్యాపరంగా చూస్తే ప్రభుత్వ బడుల సంఖ్యలో (24997) ప్రైవేట్ పాఠశాలలు సగానికి కూడా తక్కువ (11407) కానీ అడ్మిషన్ల పరంగా ప్రైవేటులో 60 శాతం విద్యార్థులు చదువుకొంటుండగా, ప్రభుత్వ బడులలో కేవలం 31 శాతం మంది చదువు నేర్చుకోవడం ప్రమాదకర సంకేతాలను ఇస్తున్నది. గురుకులాలు, కేజీబీవీలు, మోడల్ స్కూల్స్‌లో మిగిలిన శాతం విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్ల పరిస్థితి నానాటికి తీసికట్టు నాగంబొట్టు లాగుంది. ప్రభుత్వ పాఠశాలల ఉనికికి, మనుగడకు వాటి భవిష్యత్తుకు ప్రమాద ఘంటికలు మోగిస్తున్న పరిస్థితి నెలకొన్నది. అసలు జీరో అడ్మిషన్లున్న 1897 పాఠశాలలను గుర్తిందారు. పదిమందికన్నా తక్కువ విద్యార్థులను పాఠశాలలు 4325 ఉన్నట్లు విద్యాశాఖ ప్రకటించింది. 250 నుండి 1000 లోపు విద్యార్థులు అడ్మిషన్ పొందిన పాఠశాలలు 2261 ఉండటం, వెయ్యికిపైగా విద్యార్థులున్న బడులు 26 ఉండడం ప్రభుత్వ విద్యకు ఆశా కిరణాలుగా ఉన్నాయి. ఒక రకంగా చెప్తే ఇవి ప్రభుత్వ విద్యకు ప్రాణం పోస్తున్నాయి అనవచ్చు. దాదాపు మూడున్నర లక్షలకు పైగా ప్రభుత్వ ప్రైవేటు ఉపాధ్యాయులు పనిచేస్తుండగా ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి సమర్పించే న్యాస్ (నేషనల్ అచీవ్మెంట్స్ సర్వే) నివేదిక ప్రకారం 2021 లో 36వ స్థానంలో ఉండగా 2024లో అది 26వ స్థానానికి చేరింది. అంటే కొంత పురోగతి సాధించింది. అది విద్యార్థుల అభ్యసన స్థాయికి సంబంధించినవి. అంటే ఇంకా విద్యార్థుల్లో చదవడం రాయడం మామూలు లెక్కలు సాధించే స్థాయికి చేరలేకపోతున్నారు. చాలా దురదృష్టం ఏమంటే విద్యాశాఖ మంత్రులు కానీ సంబంధిత అధికారులు కానీ రాష్ట్రస్థాయిలో ఈ విషయమై సమీక్ష జరిపిన దాఖలాలు లేవు. చాలా తరచుగా డీఎస్సీలు, మెగా డీఎస్సీలు నిర్వహించి ఉపాధ్యాయుల నియామకాలు చేస్తున్నామని ప్రభుత్వం గర్వంగా ప్రకటిస్తున్నా క్షేత్రస్థాయిలో ఆశించిన ఫలితాలు కాదు కదా కనీస స్థాయిలో కూడా లేకపోవడం దారుణం. ఇంకా 20 వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు ఉపాధ్యాయ సంఘాలు చెబుతున్నాయి. ప్రతి సంవత్సరం వేల మంది టీచర్ల పదవీ విరమణ జరుగుతుండగా వారి స్థానాల్లో తిరిగి నియామకాలు జరగడం లేదు. దీంతో విద్యార్థులకు ఎంతో అన్యాయం జరుగుతున్నది. అదే ప్రైవేటు వ్యవస్థలో లేదా కార్పొరేట్ పాఠశాలల్లో ఎవరైనా రాజీనామా చేసినా మరి ఏ ఇతర కారణాలకైనా పాఠశాలకు హాజరు కాకపోతే వారి స్థానంలో కొత్తగా టీచర్లను తక్షణమే నియమించుకుంటారు. తద్వారా విద్యార్థులు ఆ సబ్జెక్టులో వెనుకపడకుండా యాజమాన్యాలు జాగ్రత్త వహిస్తాయి. ప్రభుత్వాలు ఈవిషయమై తమ క్యాలెండర్ లేదా తమప్రణాళిక, రాబోయే ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని నియామకాలు చేస్తాయి. అయ్యవార్ల కోసం అమావాస్య ఆగదు. జరగవలసిన నష్టం అధికారులు అరికట్టలేరు. ఉచితంగా పుస్తకాలు అందజేసినా, యూనిఫామ్స్ ఇచ్చినా, మధ్యాహ్న భోజనం కల్పించినా ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు పెరగడంలేదు. అభ్యసన స్థాయిలు కూడా రోజు రోజుకు తీసికట్టుగానే ఉంటున్నాయి. వీటిలో చదివే విద్యార్థులు బడుగు బలహీన వర్గాలకు చెందిన వారు.



వారికి మరింత చేయూతనివ్వవలసిన బాధ్యత అందరి మీదఉంది. మొదట్లో సర్వశిక్ష అభియాన్, ఆ తర్వాత రాజీవ్ విద్యా మిషన్ ద్వారా చాలా బడులకు భవనాలు సమకూరినాయి. కానీ మరుగుదొడ్లు, మంచినీరు, విద్యుత్ సరఫరా నేడు అత్యవసరమైనాయి. ప్రభుత్వాలు ఎప్పుడు విద్య గురించి మాట్లాడినా ఒకాయన కంప్యూటర్ లిటరసీ, మరొకాయన డిజిటల్ ఎడ్యుకేషన్, ఇంకొకరు స్మార్ట్ బోర్డులు స్మార్ట్ తరగతి గదులు అంటూ ఊదరగొడుతున్నారు. కానీ క్షేత్రస్థాయిలో విద్యుత్ సరఫరాలేని పాఠశాలలు ఎన్నో ఉన్నాయి. వీటి గురించి ఎవరూ పట్టించుకోరు. డిజిటల్ విద్య గురించి పెద్ద పెద్ద కంపెనీలతో ఎంఒయూలు కుదుర్చుకుంటున్నారు. మౌలిక వసతుల గురించి ఎట్టి ఎంఒయూలు ఉండవు. అంటే ఇవన్నీ కేవలంప్రచార ఆర్భాటాలు మాత్రమే అనేది స్పష్టం. ఇక మూడవ తరగతినుండి ఏఐ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లేదా కృత్రిమ మేధ నేర్పుతామంటున్నారు. ఎందుకు దానిపై ఇంత మోజు? కేవలం సాంకేతికత మీదనే ఆధారపడతారా? భవిష్యత్తులో సాంకేతికత అవసరబోయే సవాళ్లను ఎదుర్కోవడానికి విద్యాశాఖ సిద్ధంగా ఉందా అనేది చర్చించుకోవాలి, సమీక్షించుకోవాలి. అందుకు తగిన వనరులను ఏర్పాటు చేసుకోవాలి. అదే నిజమైతే ఉపాధ్యాయ నియామకాలు ఎందుకుజరుపుతున్నట్లు? సిలబస్ పూర్తి చేయాల్సిన సమయంలో ఉపాధ్యాయులకు శిక్షణల శిక్ష ఎందుకు? మంచి విద్యార్హతలు కలిగివున్న ఉపాధ్యాయులు పనిచేస్తున్న ప్రభుత్వ పాఠశాలల్లో పరిస్థితి రోజురోజుకు విషమించడంపై తగిన సమీక్ష జరిగిదిద్దుబాటు చర్యలకు ఉపక్రమించాలి. రోబోలు తరగతి గదిని నియంత్రించలేవు. కంప్యూటర్లు పాఠం బోధించలేవు. అవి కేవలం బోధనోపకరణాలు మాత్రమేనని గుర్తించనంతకాలం మన విద్యా విధానం మెరుగుపడదు. సాంకేతికతను విచక్షణతో ఉపయోగించుకోవాలి. అంతేకానీ దానికి బానిస కాకూడదు. దానిపైనే పూర్తిగా ఆధారపడితే ఉపయోగం శూన్యం. సాంకేతిక పరిజ్ఞానం కేవలం సమాచార సేకరణకు సమీక్షలకు పనికి వస్తుంది కానీ తరగతి గదిలో ఉపాధ్యాయుడి బోధనను ప్రభావితం చేయలేదు. సాంకేతిక పరికరాల కొనుగోళ్ల మీద చేసే ఖర్చుపాఠశాలల్లో ప్రయోగశాలలు, గ్రంథాలయాలపై చేస్తే విద్యార్థులకు మరింత ప్రయోజనంచేకూరుతుంది. ఇక అనేక జిల్లాల్లో విద్యాశాఖ అధికారులు లేరు. మండల శాఖ అధికారి పోస్టులు ఖాళీగా ఉన్నాయి. డైట్ కళాశాలలో అనేక పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇవన్నీ పదోన్నతి ద్వారా నింపితే ఉపాధ్యాయులు మరింత బాధ్యతతో ఉత్సాహంగా పనిచేసే అవకాశం ఉంది. పాఠశాలల పైన ఆజమాయిషి లోపించింది. తనిఖీలు జరగడం లేదు. వృత్యంతర శిక్షణలు మొక్కుబడిగా సాగుతున్నాయి. నూతన విద్యా విదానంలో చేరుతున్నామో లేదో స్పష్టం చేయకపోగా మనకు ఒక విలక్షణమైన విద్యా విధానాన్ని రూపొందించబోతున్నట్లు ప్రకటించి ఉపాధ్యాయ లోకాన్ని ప్రభుత్వం మరింత గందరగోళంలో పడవేయడం జరిగింది. బోధన ప్రభావవంతంగా జరగడంలేదని, అరకొరగా సాగుతున్నదని అధికారుల అభిప్రాయం. అందుకు ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఆశ్చర్యం కలిగిస్తాయి. 20 వేల పోస్టులు ఖాళీగా ఉండగా, ఉన్న వారిలో చాలామందిని తనిఖీల పేరుతో కమిటీల ఏర్పాటు చేసి వారిని బోధనకు దూరం చేస్తున్నారు. 168 కమిటీలు రాష్ట్రంలోని 16,474ప్రాథమిక పాఠశాలలో తనిఖీలుచేయాలట. అదేవిధంగా 300ప్రాథమిక ఉన్నత పాఠశాలల తనిఖీకి 35కమిటీలు, 4672 సెకండరీ పాఠశాలలకు 96 కమిటీలు తనిఖీలు నిర్వహించాలని ఆదేశాలు జారీ అయినాయి. ఈ కమిటీలలో ముగ్గురు లేదా నలుగురు ఉపాధ్యాయ సభ్యులుంటారు. ఈ కమిటీల ఏర్పాటులో జూనియర్లు కొన్నిచోట్ల సీనియర్ల బోధనను పరిశీలించడం, సలహాలు సూచనలు ఇచ్చి నివేదిక సమర్పించడం ఏమాత్రంఆమోదయోగ్యంకాదు. అసంబద్ధంగా ఉంటుంది. తనిఖీ కమిటీల ఏర్పాటుకై ఆసక్తి గల పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయులు, డైట్‌అధ్యాపకుల సేవలను వినియోగించుకుంటే పాఠశాలల్లో బోధనకుంటు పడదు. అందువల్ల కొంతమంది మనోభావాలు కూడా దెబ్బ తినవచ్చు. తనిఖీ చేసే ఉపాధ్యాయుల బోధనవారి సొంత బడులలో దెబ్బతింటుంది. అక్కడి విద్యార్థులకు అన్యాయం జరుగుతుంది. బోధన క్రమం తప్పుతుంది. పర్యవేక్షణకు తనిఖీలకుతగిన ప్రత్యేక సిబ్బందిని నియమించుకోవడం శ్రేయస్కరం. ప్రభుత్వపాఠశాలల్లో చదివే విద్యార్థిని విద్యార్థులకు ఉచితరవాణా సౌకర్యంకల్పించాలి. గతంలో మాదిరిగా అల్పాహార పథకం మళ్లీ ప్రవేశపెట్టాలి. వారికి, వారి తల్లిదండ్రులకు ప్రభుత్వపరంగా అనేకరకాలైన ప్రోత్సాహకాలు కల్పించాలి. సాధ్యమైతే ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులకు ఉద్యోగాలలో కూడా రిజర్వేషన్ కల్పించవచ్చు. విద్యార్థుల ఆరోగ్యానికి ప్రభుత్వమే బాధ్యత తీసుకోవాలి. ఉపాధ్యాయులను పూర్తిగా బోధనకు పరిమితం చేయాలి. ●

# అప్పులతోనే అభివృద్ధి.. ఆనందమెలా?

ప్రసాద రావు

ఒకప్పుడు అప్పు అంటే భయం. నేడు ప్రియంగా మారింది అంటే అతిశయోక్తికాదు. దేశ జి.డి.పి 2023 24లో 173.82 లక్షల కోట్లు కాగా, దాదాపు దీంట్లో సగ సమానమైన మొత్తం అప్పులు రూపంలోవివిధ బ్యాంకులు, వాణిజ్య సంస్థలు, ఫైనాన్స్ సంస్థలు నుంచి మనదేశ ప్రజలు వ్యక్తిగతంగా అప్పులు తీసుకున్నట్లు కేంద్ర గణాంక శాఖ నివేదిక పేర్కొంది. ఈ అప్పుల్లో మన తెలుగు రాష్ట్రాలు మొదటి రెండు స్థానాల్లో నిలువుగా, ఒక అడుగు ముందుకేసి ఆంధ్రప్రదేశ్ 43.7 శాతంతో మొదటి వరుసలో నిలబడింది. రెండో స్థానంలో 37.2 శాతంతో తెలంగాణా ఉంది. పూర్వం అనగా ఒక రెండు దశాబ్దాల క్రితం వరకూ, డబ్బులు ఉంటేనే ఏవస్తువు అయినా కొనడం, ఇల్లు కట్టుకోవడం వంటి కార్యక్రమాలు చేపట్టడం జరిగేది. అయితే ఇటీవల కాలంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకున్న ముఖ్యంగా మధ్యతరగతి ప్రజలు వచ్చే ఆదాయం కన్నా ఎక్కువ ఖర్చు చేయడానికి అలవాటు పడ్డారు. దీనికి తోడు, బ్యాంకులు, ఇతర ఫైనాన్స్ సంస్థలు అప్పులు ఇవ్వడానికి ముందుకు వచ్చాయి. ఇక ప్రైవేటు బ్యాంకులు, సంస్థలు నియమనిబంధనలు సరళీకృతం చేసి మరీ ఇంటి వద్దకే అప్పులు ఇచ్చే సదావకాశం కల్పించాయి. ఆన్లైన్ సిస్టం ద్వారా, వ్యక్తిగత గ్యారంటీ ద్వారా ఋణాలు ఇవ్వడం ద్వారా అప్పులేని వ్యక్తి లేడు అన్నట్లు అయిపోయింది. గృహాలు, కార్లు, స్థలాలు, పొలాలు, గ్రహోపకరణాలు, గోల్డ్ వంటివి కొనడానికి సుముఖంగా ఉంటే చాలు. ఋణాలు సులభంగా అందిస్తున్నారు. కొంతమంది వాస్తవంగా ఈ ఋణాలు ద్వారా అభివృద్ధి చెందుతుంటే, మరెందరో ఋణగ్రస్థులుగా మారిపోతున్నారు. ఆదాయానికి మించి అప్పులు చేయడంతో చాలా మంది ఆర్థిక ఇబ్బందులతో సతమతం అవుతున్నారు. ఇక పెళ్ళిల్లు, బర్తడే వేడుకలు, ఇంట్లో జరిగే అనేక వేడుకలు, విందులు వినోదాలు కోసం అప్పులు చేయడంతో చాలా కుటుంబాల్లో చీకటి అలుముకుంటున్న పరిస్థితి. ‘క్రెడిట్ కార్డు’ అందుబాటులోకి రావడంతో ఎక్కువ మంది అనవసరమైన ఖర్చులు చేయడం జరుగుతుంది. ఇక జీవితం అంతా అప్పులు, వడ్డీలు కట్టడం సరిపోతుంది. ఆన్లైన్ షాపింగ్, అమెజాన్, ఫ్లిప్ కార్ట్, మీసో, జొమోటో, స్విగ్గీ, బ్లింకిట్ ఇలా వివిధ రకాల సంస్థలు ఆన్లైన్ ద్వారా వస్తువులు, సరుకులు ఇంటి వద్దకే అందిస్తుంటే, చాలా మంది సుఖజీవులుగా మారి అనవసరమైన ఖర్చులు చేయడం జరుగుతుంది. అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. తద్వారా ఆర్థికంగా, ఆరోగ్య పరంగా నశిస్తున్న పరిస్థితి. “ వినిమయతత్వం ( కన్జురిజం) నిత్యజీవితంలో భాగం అయింది. దీంతో ఎంత సంపాదించినా, సరిపోని పరిస్థితి నెలకొంది. విలాసాలు, వినోదాలు, పార్టీలు, గెట్ టుగెదర్, వీకెండ్ పార్టీలు, రకరకాల టూరిజం పర్యటనలు చేస్తూ అనవసరమైన ఖర్చులతో అప్పుల ఊబిలో చిక్కుకుంటున్న పరిస్థితి. మరోవైపు పెద్ద పెద్ద షాపింగ్ మాల్స్, డి మార్ట్, రిలయన్స్, విజేత, మోర్, విశాల్, డిపార్ట్మెంట్ స్టోర్స్, వస్త్ర వ్యాపార సంస్థలు, లూలు మాల్స్, రెడిమేడ్ వస్త్రాలు, అలంకరణలు, లగ్జరీ బైక్, కార్లు, పెర్ఫ్యూమ్ అందుబాటులోకి రావడంతో అవసరానికి మించి కొనడం, అన్నిటికీ మించి ‘ సెల్‌ఫోన్లు, టీ.వీలు, ఫ్రిజ్, ఏ.సిలు’ ఇలా అనేక వస్తువులపై ఆకర్షణ ఏర్పడి, ఆదాయంతో సంబంధం లేకుండా ఖర్చు చేసికొనడంతో దాదాపు అన్ని కుటుంబాలు అప్పులు ఊబిలో కూరుకు పోతున్నారు. ఉత్తరాది రాష్ట్రాల కంటే దక్షిణాది రాష్ట్రాల ప్రజలు అప్పుల్లో మునిగి తేలుతున్న వైనం పట్టణ ప్రజలు కంటే గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎక్కువ అప్పుల్లో ఉన్నట్లు సర్వేతెలిపింది. ‘జెన్‌జెడ్‌యువత, ప్రజలు’ అప్పుల్లో ఎక్కువగా ఉంటున్నారు. వివిధ రకాల లగ్జరీ అలవాట్లు కలిగి ఉండటం వల్ల అప్పులు కుప్పలుగా చేయడం జరుగుతుంది. మరి కొందరు‘స్టాక్ మార్కెట్’లో పెట్టుబడులు పెట్టేందుకు అప్పులు చేసిమరీ పెట్టుబడి పెడుతున్న పరిస్థితి.. ఆన్లైన్ గేమ్స్, విలాసవంతమైన ఇళ్లు నిర్మాణాలు, రియల్ ఎస్టేట్ వ్యాపారం, విలాసవంతమైన జీవితం కోసం ఆదాయానికి మించి ఖర్చు చేయడం, అప్పులు చేయడంతో జీవితాన్ని నరకప్రాయం చేసుకోవడం జరుగుతుంది. దేశ రాజధాని న్యూఢిల్లీలో అప్పు తక్కువ ఉన్న ప్రజలు ఎక్కువగా ఉండుట గమనించదగిన విషయం. ●

# ప్రజాస్వామ్య ప్రగతికి ప్రశ్నలే పట్టుకొమ్మలు

మేకిరి దామోదర్

సత్యం, అసత్యం మధ్య తేడా మసకబారిన యుగంలో మన ఆలోచన స్వేచ్ఛే అత్యంత విలువైనదిగా మారింది. అబద్ధాలకు శబ్దం ఎక్కువ, కానీ సత్యానికి శక్తి అపారమని తెలుసుకునే బుద్ధి అవసరం. ప్రజాస్వామ్యం కేవలం ఓటు వేయడమే కాదు, ప్రశ్నించే హక్కును వినియోగించడం కూడా. మన ఆలోచనా స్వాతంత్ర్యం క్షీణిస్తే, ప్రజాస్వామ్యం శ్వాస ఆగిపోతుంది. ప్రస్తుత కాలంలో మనం సత్యానంతర సమాజంలో జీవిస్తున్నాం. రాజకీయ, సాంస్కృతిక, చారిత్రక వక్రీకరణలు దైనందిన జీవితంలో మమేకమైపోతున్నాయి. నకిలీ వార్తలు, అబద్ధాలు, పాక్షిక వాస్తవాలు ఇప్పుడు సమాచారం కంటే వేగంగా వ్యాపిస్తున్నాయి. ఒకప్పుడు దౌర్జన్యాలు దైవలీలల పేరుతో జరిగేవి; ఇప్పుడు అవే ‘ఇదే మీకు మంచిది” అంటూ సాంకేతిక ముసుగులో సోషల్ మీడియా ద్వారా ప్రజల మనసుల్లోకి చొరబడుతున్నాయి. ప్రశ్నించని సమాజం మౌనంలో మునిగిపోతుంది. ఆ మౌనం మన ఆలోచనా శక్తిని మంటించిన మంటల్లా దహిస్తుంది. సగటు మనిషి స్వతంత్రంగా ఆలోచించే, వాస్తవాలను విచారించే సామర్థ్యాన్ని కోల్పోతున్నాడు. హేతుబద్ధతకు బదులు భావోద్వేగాలు, శాస్త్రీయ దృష్టికి బదులు ఆరాధనాత్మక దృష్టి చోటు దక్కుతోంది. ఫలితంగా, విలువల వ్యవస్థ పతనమవుతోంది. నీతి, నిజాయితీ, మర్యాదలు అన్నవి ఇప్పుడు ప్రదర్శనాత్మక పదాలుగా మారాయి. సత్యానికి విలువ లేని దేశంలో సత్యవంతుడు సులభంగా దోషిగా మారుతాడు. ఇలాంటి స్థితినే పాశ్చాత్య సమాజంలో ‘పోస్ట్ ట్రూత్” అని పిలుస్తారు. ఇక్కడ వాస్తవాల కంటే వ్యక్తిగత నమ్మకాలు, భావోద్వేగాలే ప్రజాభిప్రాయాన్ని ప్రభావితం చేస్తాయి. నకిలీ వార్తల ప్రభావం వల్ల ప్రజలు తమకు నచ్చినది నిజమని నమ్ముతున్నారు. వాస్తవాలను నిర్లక్ష్యం చేయడం అలవాటైపోతోంది. ఫలితంగా సమాజంలో తప్పుడు సమాచారమే ‘ప్రజాజ్ఞానం’ గా మారుతోంది. సోషల్ మీడియా వేదికలపై అబద్ధాలకు లైకులు ఎక్కువ, సత్యానికి నిశ్శబ్దం ఎక్కువ. ఆ పరిస్థితి ప్రజాస్వామ్యాన్ని సున్నితంగా, కానీ ఘోరంగా దెబ్బ తీస్తోంది. ప్రశ్నే ప్రగతికి పునాది. ఏ వైజ్ఞానిక ఆవిష్కరణైనా, సామాజిక సంస్కరణైనా, ఆధ్యాత్మిక అన్వేషణైనా ఒక ప్రశ్నతోనే మొదలవుతుంది. కానీ ఆధునిక సమాజంలో విమర్శనాత్మక ఆలోచన శక్తి తగ్గిపోతోంది. విశ్లేషణకు బదులు నమ్మకాలు, విచారణకు బదులు మూస భావాలు, ఆలోచనకు బదులు వ్యక్తి ఆరాధన పెరుగుతోంది.



విమర్శను విరోధంగా చూడటం, భిన్నాభిప్రాయాలను ద్రోహంగా పరిగణించడం - ఇవి ప్రమాదకరమైన ధోరణులు. ప్రభుత్వాల నుండి మీడియా వరకు అన్నీ భావోద్వేగాల ఆధారంగా నడుస్తున్నట్లున్నాయి. సమాచార హక్కు కోసం పోరాడిన ఉద్యమకారులపై దాడులు, వారి హత్యలు - ఇవన్నీ ప్రజాస్వామ్యపు ఆత్మను గాయపరుస్తున్న దృశ్యాలు. సోషల్ మీడియా, యూట్యూబ్, ఫేక్‌న్యూస్ ఛానెల్స్ వల్ల ప్రజల్లో ఆలోచనకంటే ప్రతిస్పందన వేగం పెరిగింది. ఆలోచన తగ్గి, ఆక్రోశం పెరిగింది. భిన్న అభిప్రాయాలపై అసహనం రోజురోజుకూ పెరుగుతోంది. ‘నేను అనుకున్నదే సత్యం’ అనే భావం మన సామాజిక సంభాషణలను విషపూరితం చేస్తోంది. రాజకీయాల్లో వ్యక్తి పూజ పరాకాష్టకు చేరింది. నాయకుడు తప్పుడు నిర్ణయం తీసుకున్నా, ఆయన అభిమానులు దానిని సమర్థించడమే కాదు, దానిని సత్యంగా నిలబెట్టడానికి ప్రయత్నిస్తున్నారు. విధానాలపై విమర్శలు చేయడం ప్రమాదకరమని భావించే వాతావరణం నెలకొంది. ఈధోరణి ప్రజాస్వామ్య ఆత్మను మెల్లగా హరింపచేస్తోంది. విద్యా వ్యవస్థ కూడా విచారణాత్మక దృష్టిని పెంపొందించడంలో విఫలమవుతోంది. ఎలా ఆలోచించాలి? అన్న ప్రశ్నను ప్రాధాన్యంగా బోధించాల్సిన చోట, కేవలం మార్కులు సాధించే విద్యకే ప్రాధాన్యం ఇచ్చింది. ఐన్‌స్టీన్ చెప్పినట్లుగా విద్య అంటే విషయాలు తెలుసుకోవడం కాదు, ఆలోచించడం నేర్చుకోవడం. అందుకే పాఠశాలల నుంచే “క్రిటికల్ థింకింగ్” అనే అంశాన్ని బోధించాలి. పిల్లలు ప్రశ్నించడానికి, విశ్లేషించడానికి, వాస్తవాలను పరిశీలించడానికి ప్రోత్సహించాలి. మూఢనమ్మకాల నిరోధక చట్టాలు, సోషల్ మీడియా నియంత్రణ చట్టాలు వంటి సంస్కరణలు కూడా అవసరం. సమాజంలో ఆలోచనాత్మక దిశను బలోపేతం చేయడం అత్యవసరం. సత్యం కోసం నిలబడే ధైర్యం ప్రజాస్వామ్యానికి ఇప్పుడు అనువార్యం. 2+2=5” అని బలవంతం చేసే ఉపాధ్యాయుడి ముందు నిలబడి ‘అది నాలుగు” అని రాసే విద్యార్థి ధైర్యం అదే విమర్శనాత్మక ఆలోచన జీవచిహ్నం. నియంతృత్వం తుపాకీతో భయపెట్టినా, సత్యం కోసం లేచిన ఆ విద్యార్థి మనసు ప్రతి మనిషిలో ఉండాలి. ఆ ధైర్యం సత్యానికి, ప్రజాస్వామ్యానికి ఆధారం. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించని మనిషి ఓ నిష్క్రియ పౌరుడుమాత్రమే. ఆలోచించని విద్యార్థి భవిష్యత్తుకే ప్రమాదం. విమర్శించని మేధావి జాతి దురదృష్టం. ప్రజాస్వామ్యం అంటే కేవలం పాలకులను ఎంచుకోవడం కాదు, వారి పనిని ప్రశ్నించడం, విశ్లేషించడం, తప్పు అయితే సరిదిద్దమని చెప్పడం కూడా పౌరుని బాధ్యత. సత్యాన్ని తెలుసుకోవడమే కాదు, దాన్ని నిలబెట్టే ధైర్యం చూపడమే ప్రజాస్వామ్యానికి అసలైన గౌరవం. మన సమాజం ప్రగతిపథంలో కొనసాగాలంటే విమర్శనాత్మక ఆలోచన సజీవంగా ఉండాలి. ఎందుకంటే ప్రజాస్వామ్యానికి, ప్రగతికి ప్రశ్నలే పట్టుకొమ్మలు, ఆలోచనే దారి చూపులు, సత్యమే శాశ్వతం. ●

# ఓట్ల కోసం డాన్స్‌కైనా మోడీ రెడీ!

**- ట్రంప్ బెదరింపులవల్లే నోరుమెదపడంలేదు**
**- బిజెపి రిమోట్ కంట్రోల్‌లో నితీశ్ సర్కార్**
**- బీహార్ ఎన్నికల సభలో రాహుల్**



**ముజఫర్‌పూర్, అక్టోబరు 29:** ఓట్ల కోసం ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఏదైనా చేస్తారు, బీహార్‌లోని ప్రజలు అతడిని డ్యాన్స్ చేయమని అడిగితే, ఖచ్చితంగా డ్యాన్స్ చేస్తారని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ ఎద్దేవా చేశారు. బీహార్‌లో నితీశ్ కుమార్ ప్రభుత్వాన్ని బిజెపి రిమోట్ కంట్రోల్ ద్వారా నడుపుతోందని ఆరోపణలు గుప్పించారు. బుధవారం ముజఫరపూర్‌లో నిర్వహించిన ఎన్నికల సభలో కూటమి సిఎం అభ్యర్థి తేజస్వి యాదవ్‌తో కలిసి రాహుల్‌గాంధీ పాల్గొని ప్రసంగించారు. "నరేంద్రమోడీ అన్ని రకాల డ్రామాలు చేయడానికి సిద్ధంగా ఉన్నారు. మిస్టర్ ప్రైమ్ మినిస్టర్ మీరు డ్యాన్స్ చేస్తే తాము మీకు ఓటేస్తామనండి. ఆ మరుక్షణమే భరత నాట్యం ప్రదర్శిస్తారు" అని ప్రధానిపై రాహుల్ విమర్శలు గుప్పించారు. బీహార్ ప్రజలు ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ ప్రభుత్వాన్ని నడుపుతున్నారనే భ్రమలో ఉన్నారు, అదంతా తప్పు బిజెపి రిమోట్ కంట్రోల్‌లో నితీశ్ ఉన్నారనే విషయాన్ని గుర్తించాలన్నారు. నితీశ్ నాయకత్వం కేవలం ఒక ముసుగు మాత్రమే, నిజమైన అధికారం బిజెపి వద్ద ఉందని, అది కూడా ముగ్గురు నలుగురు వ్యక్తుల వద్దే ఉందన్నారు. పాలక ఎన్‌డిఏకు సామాజిక సమానత్వం పట్ల నిబద్ధత లేదని ఆరోపణలను పునరుద్ఘాటించారు. "ట్రంప్‌ను చూసి ప్రధాని మోడీ భయపడుతున్నారు. అమెరికా ఒత్తిడితో ఆపరేషన్ సిందూర్ ఆగిపోయిందన్న ట్రంప్ వాదనపై మోడీ ఇంత వరకు నోరు మెదపలేదు. ఈసారి ఆయన బీహార్ వచ్చినప్పుడు అమెరికా అధ్యక్షుడు భారత్ – పాక్ వివాదాన్ని ఆపడం గురించి ట్రంప్ అబద్ధం చెబుతున్నారని మోడీ చెప్పాలి" అని రాహుల్ గాంధీ ప్రధానికి సవాల్ విసిరారు. 11ఏళ్లలో మోడీ సర్కార్ నోట్ల రద్దు, లోపభూయిష్ట జిఎస్‌టి వంటి ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తోందని రాహుల్ దుయ్యబట్టారు. దేశంలో నిరుద్యోగం పెరిగిపోతోందని ఆందోళన వ్యక్తంచేశారు. కాంగ్రెస్ పట్టుబట్టడంతోనే మోడీ ప్రభుత్వం కుల గణనకు అంగీకరించిందన్నారు. మోడీ– నితీశ్ ప్రభుత్వాల దమననీతిని గుర్తెరిగి బీహార్ ప్రజలు ఈసారి స్పష్టమైన తీర్పు ఇవ్వాలని రాహుల్‌గాంధీ పిలుపునిచ్చారు.

# కచ్చాతీవును రాజకీయం చేయొద్దు!

## శ్రీలంక మంత్రి సుందరలింగం ప్రదీప్



**న్యూఢిల్లీ, అక్టోబరు 29:** కచ్చతీవు సమస్యను రాజకీయాలకు అతీతంగా చూడాలని శ్రీలంక మంత్రి సుందరలింగం ప్రదీప్ కోరారు. 1974లో భారత్, శ్రీలంక మధ్య జరిగిన ద్వైపాక్షిక ఒప్పందం ప్రకారం కచ్చతీవును తమ దేశానికి అప్పగించారని గుర్తు చేసుకున్నారు. అంతర్జాతీయ ఒప్పందం ద్వారా చట్టపరంగానే భారత్ తమ దేశానికి కచ్చతీవును అప్పగించిందని పేర్కొన్నారు. భారత్ నుంచి శ్రీలంక కచ్చతీవును బలవంతంగా లాక్కోలేదని వెల్లడించారు. ఎన్నికల సమయంలో కచ్చతీవు సమస్య గురించి మాట్లాడే రాజకీయ నాయకుల ప్రకటనలను ప్రజలు గ్రహించాలని కోరారు. భారత్, శ్రీలంక మధ్య సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. కచ్చతీవు వంటి సమస్యలు ఇరుదేశాల మధ్య సంబంధాలను దెబ్బతీయకూడదని రెండు దేశాల మత్స్యకారులపై సముద్ర వనరులను కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. మత్స్యకారుల సమస్యను శాశ్వతంగా పరిష్కరించడానికి భారత్, శ్రీలంక ప్రభుత్వాలు కూర్చొని మాట్లాడుకోవడం ఉత్తమం. మత్స్యకారుల సమస్యను సోదర సమస్యలా చర్చల ద్వారా పరిష్కరించుకోవాలి. శ్రీలంక ఇబ్బందుల్లో ఉన్నప్పుడు తమకు సహాయం చేసిన తొలి దేశం భారత్. తమ దేశ ఆర్థిక వ్యవస్థ దెబ్బతిన్నప్పుడు కూడా భారత్ అండగా నిలిచింది. అందుకు భారత్‌కు మేం ఇప్పటికీ కృతజ్ఞులం. చర్చల ద్వారా మనం ఏ సమస్యనైనా పరిష్కరించుకోవచ్చని ప్రదీప్ అన్నారు. తమిళనాడు మత్స్యకారులపై దాడులు, వారి అరెస్టుల గురించి అడిగిన ప్రశ్నకు ప్రదీప్ సమాధానం ఇచ్చారు. రెండు దేశాలు చర్చలు జరిపితేనే ఈ సమస్య పరిష్కారం అవుతుందన్నారు. భారత్, శ్రీలంక ప్రభుత్వాలు చాలా కాలంగా సరిహద్దు దాటి చేపలు పడుతున్న మత్స్యకారులను అరెస్టు చేస్తున్నాయని గుర్తు చేసుకున్నారు. భారత్, శ్రీలంక మత్స్యకారులు తమ మధ్య అవగాహన కుర్చుకోవాలని వెల్లడించారు.

'రాజకీయ లబ్ధి, ఎన్నికల కోసం మాట్లాడకుండా మత్స్యకారుల సమస్యను శాశ్వతంగా పరిష్కరించడానికి ఏకైక మార్గం రెండు దేశాల ప్రభుత్వాలు చర్చలు జరపడమే. భారత్, శ్రీలంక మధ్య ప్రస్తుతం సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. చర్చల ద్వారా మాత్రమే మత్స్యకారుల సమస్యను పరిష్కరించవచ్చు. సోదరసోదరి సమస్యలానే మత్స్యకారుల సమస్యను కూడా కూర్చుని మాట్లాడుకోవడం ద్వారా పరిష్కరించాలి. బదులుగా, మనం రాజకీయాల కోసం ఏదైనా మాట్లాడితే, అది సమస్యను మరింత జటిలం చేస్తుంది. "అని ప్రదీప్ పేర్కొన్నారు. తాము అధికారంలోకి వచ్చిన ఎనిమిది నెలల్లోపే శబరిమల యాత్రను పవిత్ర యాత్రగా ప్రకటించాం. శబరిమల యాత్రను పవిత్ర యాత్రగా ప్రకటించిన ప్రపంచంలోని ఏకైక దేశం శ్రీలంక. అంతే కాదు, తమిళ ముస్లింల సంస్కృతి, మత స్వేచ్ఛకు ప్రాముఖ్యత ఇస్తున్నామని శ్రీలంక మంత్రి పదీప్ అన్నారు.

# ట్రంప్‌కు దక్షిణకొరియా అత్యున్నత పురస్కారం

**సిల్లా చరిత్రకు ప్రతీకగా నిలిచిన బంగారు కిరీటం బహూకరణ**



**సియోల్, అక్టోబరు 29:** స్వదేశంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ వ్యతిరేక పవనాలు ఎదుర్కొంటుంటే విదేశాల్లో మాత్రం ఆయనకు పట్టం కడుతున్నారు. నోకింగ్స్ ఏరిట అమెరికాలో ట్రంప్ నిరసనలు ఎదుర్కొన్న సంగతి తెలిసిందే. అయితే ఆసియా పసిఫిక్ ఆర్థికసహకార సంఘ సమావేశాల్లో పాల్గొనేందుకు దక్షిణకొరియాకు వచ్చిన అమెరికా అధ్యక్షుడికి ఆదేశ అత్యున్నత పురస్కారం అందించింది. దేశ అధ్యక్షుడు లీజాయ్ మ్యూంగ్ అమెరికాతో 350 బిలియన్ డాలర్ల వాణిజ్య డీల్ సక్సెస్ అయిన సందర్భంగా దక్షిణకొరియానేత ఈ అత్యున్నత పురస్కారం అందించారు. అమెరికా, దక్షిణకొరియాలమధ్య సుదీర్ఘ పెట్టుబడులతోకూడిన వాణిజ్య ఒప్పందం కుదిరిందని, పెట్టుబడులు, నౌకా నిర్మాణాలకు డీల్ కుదిరినట్లు దక్షిణకొరియా ప్రకటించింది. అలాగే అమెరికాకు దక్షిణకొరియా ఆర్థికపరంగా 350 బిలియన్ డాలర్లమేర పెట్టాలని నిర్ణయించింది. 200 బిలియన్ డాలర్లునగదు పెట్టుబడులు, 150 బిలియన్ డాలర్లు నౌకా నిర్మాణంలో సహకారం అందిస్తుందని కిమ్‌జాయే మ్యూన్ తెలిపారు. ప్రస్తుతంఅమెరికా అధ్యక్షుడికి బహూకరించిన కిరీటం గతంలో ప్రాచీన సిల్లా సామ్రాజ్యంలో శాంతిస్థాపనకు బహూకరించిన కిరీటానికి ప్రతిరూపంగా ఉంటుంది. ప్రాచీనకాలంలో గ్యాయంగ్‌ఝు రాజధానిగా సిల్లా సామ్రాజ్యం నడిచింది. ఈ కిరీటాన్ని 'గ్రాండ్ ఆర్డర్ ఆఫ్ ముగుంగ్వా'గా అందిస్తారు. కొరియాకు సంబంధించి అత్యున్నత పురస్కారంగా భావిస్తారు. కొరియా అధికారిక పుష్పం ఎర్ర మందారంకూడా ఈ పురస్కారంపై చెక్కుతారు. కొరియా ద్వీపకల్పంలో శాంతిని నెలకొల్పినందుకుగాను సిల్లా సామ్రాజ్య చరిత్రకాలంలో ఈ పురస్కారం ప్రధానంచేసేవారు. ఎనిమిదియ యుద్ధాలు నివారించానని చెపుతున్న ట్రంప్ శాంతిస్థాపనకు విశేష కృషిచేసారని గుర్తింపుగా ఈ అత్యున్నత కిరీట పురస్కారం ప్రధానంచేస్తున్నట్లు దక్షిణకొరియా ప్రకటించింది. అలాగే అమెరికా అధ్యక్షుడి పర్యటన సందర్భంగా భారీ ఎత్తున విందును కూడా ఏర్పాటుచేసింది.

ఈ విందుకు వియత్నాం, ఆస్ట్రే లియా, న్యూజిలాండ్, కెనడా, థాయిలాండ్, సింగపూర్‌నేతలు కూడా హాజరవుతున్నారు.

# సిఎం, పిఎం పోస్టులు ఖాళీ లేవు

**- సోనియా, లాలూపై అమిత్ షా సెటైర్లు**



**దర్భంగా, అక్టోబరు 29:** ఆర్‌జెడి అధినేత లాలూప్రసాద్ యాదవ్, కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ తమ కుమారులను బీహార్ ముఖ్యమంత్రి, ప్రధానమంత్రిని చేయాలని కలలు కంటున్నారని, కానీ ఆ పదవులు ఖాళీగా లేవని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఎద్దేవా చేశారు. రాజకీయాల్లో ప్రస్తుతం ఏ సీటు ఖాళీగా లేదని ఆయన స్పష్టం చేశారు. నితీశ్ కుమార్ బీహార్ ముఖ్యమంత్రిగా కొనసాగుతారని, కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రధానమంత్రిగా ఉంటారని తేల్చి చెప్పారు. బీహార్‌లోని దర్భంగాలో బుధవారం నిర్వహించిన ఎన్నికల సభలో అమిత్ షా మాట్లాడుతూ, ఆర్‌జెడి, కాంగ్రెస్ పార్టీలు వారసత్వ రాజకీయాలు చేస్తున్నాయని విమర్శించారు. లాలూ ప్రసాద్ యాదవ్ తన తనయుడిని ముఖ్యమంత్రిగా చేయాలని చూస్తే, సోనియా గాంధీ తన కొడుకును ప్రధాన మంత్రిని చేయాలనుకుంటున్నారని ఎద్దేవా చేశారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి చాలా మంది యువకులకు టిక్కెట్లు ఇచ్చింది, కానీ ఆర్‌జెడి, కాంగ్రెస్ ఇవ్వలేదని విమర్శలు గుప్పించారు. అది మహాఘట్ బంధన్ కాదు దొంగ బంధన్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం అరెస్ట్ చేసిన పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా (పిఎఫ్ఐ) సంస్థకు చెందిన కార్యకర్తలను మహాగర్ బంధన్ బీహార్‌లో అధికారంలోకి వస్తే జైలులోనే ఉంటారా? అని ప్రశ్నించారు. పట్నాలోని ఫుల్వారీ షరీఫ్‌లో పిఎఫ్ఐ కార్యకర్తలు చురుకుగా ఉన్నారని ఆరోపించారు. తేజస్వి, రాహుల్ బీహార్‌లో జంగిల్ రాజ్ తిరిగి తీసుకురావడానికి యత్నిస్తున్నారని, ఆ అవకాశం ఇవ్వొద్దని అమిత్ షా పిలుపునిచ్చారు. ఎన్‌డిఏ ప్రభుత్వం బీహార్‌లోని 8.52 కోట్ల మందికి ఉచిత రేషన్ ఇస్తున్నదని, మఖానా బోర్డును ఏర్పాటు చేసిందని అమిత్ షా తెలిపారు. గృహ వినియోగదారులకు 125 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను అందిస్తోందని గుర్తు చేశారు. దర్భాంగాకు త్వరలో మెట్రో రైలు వస్తుందని, ఇప్పటికే విమానాశ్రయం నిర్మితమైందని పేర్కొన్నారు. ఎయిమ్స్ నిర్మాణ దశలో ఉందని వెల్లడించారు. మిథిలాలో సీతాదేవి ఆలయం నిర్మిస్తున్నామని, ఆమె సందర్శించిన అన్ని ప్రదేశాలు రామ్ సర్క్యూట్‌కు అనుసంధానిస్తామని హామీ ఇచ్చారు.

# మాకు డబ్బు ముఖ్యం కాదు

## విజయ్‌కు సొమ్ము తిప్పిపంపిన మృతుని భార్య



**కరూర్, అక్టోబరు 29:** కరూర్ తొక్కిసలాటలో భర్తను కోల్పోయిన ఓ మహిళ టీవీకే అధినేత, నటుడు విజయ్ తీరును తీవ్రంగా తప్పుబట్టింది. తమకు డబ్బు ముఖ్యం కాదని చెబుతూ విజయ్ తమ ఖాతాలో జమ చేసిన రూ.20 లక్షలను తిప్పి పంపించింది. విజయ్ నుంచి తాము ఓదార్పు కోరుకున్నాం తప్ప డబ్బు కాదని చెప్పారు. బాధిత కుటుంబం తెలిపిన వివరాల ప్రకారం సెప్టెంబర్ 27న కరూర్ లో నిర్వహించిన విజయ్ ర్యాలీలో తొక్కిసలాట జరిగి 41 మంది చనిపోయిన విషయం తెలిసిందే. మరణించిన వారిలో రమేశ్ కూడా ఒకరు. తొక్కిసలాట జరిగిన కొద్ది రోజులకు విజయ్ తమతో వీడియో కాల్ లో మాట్లాడారని రమేశ్ భార్య సంఘవి తెలిపారు. నేరుగా వచ్చి పరామర్శిస్తానని, ముందుగా పరిహారం తీసుకోవాలని విజయ్ కోరారన్నారు. ఈ నెల 18న తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీ తరఫున తమ బ్యాంకు ఖాతాలో రూ.20 లక్షలు జమ అయిందని వివరించారు. అయితే, తమకు డబ్బు ముఖ్యం కాదని, విజయ్ పరామర్శ కోసం ఎదురుచూశామని సంఘవి చెప్పారు. తాజాగా కరూర్ తొక్కిసలాట బాధిత కుటుంబాలను విజయ్ చెన్నైకి పిలిపించుకుని ఓ రిసార్ట్ లో సమావేశమయ్యారని సంఘవి గుర్తుచేశారు. ఆ సమావేశానికి తాము వెళ్లలేదని, తమ పేరు చెప్పుకుని తమ బంధువులు వెళ్లారని సంఘవి ఆరోపించారు. విజయ్ పరామర్శిస్తారని భావిస్తే డబ్బు పంపారని, ఆ డబ్బు తమకు అక్కర్లేదని తిప్పి పంపామని సంఘవి వివరించారు. డబ్బు తిప్పి పంపిన రశీదును ఆమె మీడియాకు చూపించారు.

# అబూదాబి లాటరీలో భారతీయుడికి రూ.240 కోట్లు




**అబూదాబి, అక్టోబరు 29:** అబుదాబిలో నివసిస్తున్న ఏపీకి చెందిన ఓ తెలుగు యువకుడిని అదృష్టం వరించింది. అమ్మపై ఉన్న ప్రేమ అతడిని రాత్రికి రాత్రే కోటీశ్వరుణ్ని చేసింది. యూఏఈ లాటరీ చరిత్రలోనే అతిపెద్ద జాక్‌పాట్‌గా నిలిచిన 100 మిలియన్ దిర్హామ్‌లను (సుమారు రూ. 240 కోట్లు) గెలుచుకుని వార్తల్లో నిలిచారు. ఆ అదృష్టవంతుడి పేరు అనిల్‌కుమార్ బోళ్ల (29). చాలాకాలంగా అబుదాబిలో ఉంటున్న అనిల్‌కుమార్‌కు లాటరీ టికెట్లు కొనే అలవాటు ఉంది. ఈ క్రమంలోనే ఈ నెల 18న జరిగిన లక్కీ డే డ్రాలో ఆయన విజేతగా నిలిచారు. తనకు జాక్‌పాట్ తగిలిన విషయాన్ని మొదట నమ్మలేకపోయానని ఆయన తెలిపారు. జాక్‌పాట్ గెలిచారంటూ కాల్ వచ్చినప్పుడు వెంటనే నమ్మలేకపోయాను. ఈ రోజుకూ ఇది నిజమా కాదా అనిపిస్తోంది అని అనిల్ తన ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు. తన విజయ రహస్యాన్ని పంచుకుంటూ, ఇందులో నా ప్రత్యేకత ఏమీ లేదు. అందరిలానే టికెట్ కొన్నాను. కానీ, అందులో ఆఖరి నంబరు చాలా ప్రత్యేకం. మా అమ్మ పుట్టినరోజునే ఆ నంబరుగా ఎంచుకున్నాను అని చెక్కు అందుకున్న సందర్భంగా అనిల్ వివరించారు. ఈ భారీ మొత్తాన్ని ఏం చేయబోతున్నారని అడగ్గా, తెలివైన పెట్టుబడులు పెట్టడంతో పాటు తన చిరకాల కోరికైన సూపర్ కారు కొంటానని చెప్పారు. కుటుంబసభ్యులను యూఏఈకి తీసుకొచ్చి వారితో కలిసి ఇక్కడే స్థిరపడతానని, వారి కోరికలు తీరుస్తానని తెలిపారు.

అలాగే, గెలిచిన డబ్బులో కొంత భాగాన్ని ఛారిటీలకు విరాళంగా ఇస్తానని తన దాతృత్వాన్ని చాటుకున్నారు. యూఏఈలో లాటరీపై ఎలాంటి ఆదాయపు పన్ను ఉండదు. దీంతో అనిల్ పూర్తి మొత్తాన్ని, అంటే రూ. 240 కోట్లను పన్ను చెల్లించకుండానే అందుకుంటారు. అదే భారత్‌లో ఎవరైనా ఇంత పెద్ద మొత్తం గెలిస్తే, దాదాపు 30 శాతం ఫ్లాట్ పన్ను, సర్‌చార్జ్, సెస్ రూపంలో సుమారు రూ. 86 కోట్లకు పైగా ప్రభుత్వానికి చెల్లించాల్సి వచ్చేది. పన్నులన్నీ పోగా, విజేతకు దాదాపు రూ. 154 కోట్లు మాత్రమే చేతికి అందేవి. కాగా, ఇదే డ్రాలో మరో 10 మంది కూడా తలా 10 వేల దిర్హామ్‌లు (రూ. 24 లక్షలు) గెలుచుకోవడం విశేషం.

# ప్రపంచశాంతికి భారత్, జపాన్ సంబంధాలు కీలకం

**- జపాన్ కొత్త ప్రధాని తకైచితోఫోన్‌లో అభినందనలు తెలిపిన ప్రధాని మోడీ**





**న్యూఢిల్లీ, అక్టోబరు 29:** భారత్ –జపాన్ మధ్య ద్వైపాక్షిక సంబంధాలు, వ్యూహాత్మక భాగస్వామ్యం మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని ప్రధాని మోడీ స్పష్టం చేశారు. ఇరు దేశాల మధ్య వాణిజ్య, రక్షణ రంగంలో సహకార సంబంధాలను మెరుగుపరుచుకోవడంపై దృష్టి సారిస్తామని తెలిపారు. భారత్–జపాన్ సంబంధాలు ప్రపంచ శాంతి, స్థిరత్వం, సమృద్ధికి కీలకంగా వ్యవహరిస్తాయని పేర్కొన్నారు. ఈ మేరకు జపాన్ ప్రధాని సనాయి తకైచితో జరిగిన సంభాషణను ఎక్స్ వేదికగా మోడీ పంచుకున్నారు. జపాన్ తొలి మహిళా ప్రధానిగా ఎన్నికై పదవీ బాధ్యతలు చేపట్టిన తకైచికి అభినందనలు తెలియజేశారు. "జపాన్ ప్రధాని సనాయె తకైచితో ఆత్మీయ సంభాషణ జరిగింది. దేశంలో అత్యుననత పదవిని చేపట్టిన తొలి మహిళగా ఆమెకు అభినందనలు తెలియజేశాను. న్యూఢిల్లీ– టోక్యో మధ్య లోతైన భాగస్వామ్యాన్ని నొక్కిచెప్పిన ఈ చర్చ, ఆర్థిక భద్రత, రక్షణ సహకారంపై సాగింది. ప్రపంచ శాంతి, స్థిరత్వం, సమృద్ధి కోసం ఇరుదేశాల సంబంధాలు చాలా ముఖ్యమని అంగీకరించాం" అని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఎక్స్‌లో రాసుకొచ్చారు. మరోవైపు "జపాన్– భారత్ ప్రత్యేక వ్యూహాత్మక, ప్రపంచ భాగస్వామ్యాన్ని మరింతగా ప్రోత్సహించడం కోసం మీతో కలిసి పని చేయాలని కోరుకుంటున్నాం" అని సనాయె తకైచి పోస్ట్ చేశారు. "భారత ప్రధానమంత్రితో ఆహ్లాదకరమైన సంభాషణ జరిగింది. జపాన్ ప్రధానమంత్రిగా నా నియామకంపై ఆయన అభినందన సందేశానికి చాలా కృతజ్ఞుడను. ఆయనతో కలిసి జపాన్– భారత్ ప్రత్యేక వ్యూహాత్మక, ప్రపంచ బాగస్వామ్యంలో ఒక కొత్త సువర్ణ అధ్యాయాన్ని ప్రారంభించాలని అనుకుంటున్నా" అంటూ తకైసి రాసుకొచ్చారు.

# తప్పుడు అభియోగాలతో శిక్ష అనుభవిస్తే నిర్దోషులకు ప్రభుత్వ పరిహారం

## పరిశీలిస్తున్న సుప్రీం



**న్యూఢిల్లీ, అక్టోబరు 29:** తప్పుడు అభియోగాలతో అన్యాయంగా జైలు శిక్ష అనుభవించిన నిర్దోషులకు నష్టపరిహారం చెల్లించే అంశంపై సుప్రీంకోర్టు తీవ్రంగా దృష్టి సారించింది. వ్యవస్థ తప్పిదాల వల్ల బలిపశువుగా మారిన వ్యక్తి, విలువైన జీవితాన్ని కోల్పోయినప్పుడు పరిహారం అందించేందుకు ఒక పటిష్ఠమైన విధానాన్ని రూపొందించే అవకాశాలను పరిశీలిస్తోంది. ఈ ప్రక్రియలో ఉన్న చట్టపరమైన సంక్లిష్టతలను అధిగమించేందుకు తమకు సహాయం చేయాల్సిందిగా అటార్నీ జనరల్, సొలిసిటర్ జనరల్‌లను కోరింది.

జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. మైనర్ బాలికపై అత్యాచారం, హత్య కేసులో తప్పుడు ఆరోపణలతో 12 ఏళ్ల జైలు జీవితం గడిపిన ఓ నిరుపేద వ్యక్తి దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా ఈ అంశం చర్చకు వచ్చింది. ఈ కేసులో థానే కోర్టు అతనికి 2019లో మరణశిక్ష విధించింది. అయితే, సుదీర్ఘ విచారణ అనంతరం సుప్రీంకోర్టు అతన్ని నిర్దోషిగా తేల్చి ఇటీవల విడుదల చేసింది. ఈ నేపథ్యంలో తాను కోల్పోయిన 12 ఏళ్ల జీవితానికి పరిహారం ఇప్పించాలని కోరుతూ బాధితుడు సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించాడు. బాధితుడి తరఫున సీనియర్ న్యాయవాది గోపాల్ సుబ్రహ్మణ్యం వాదనలు వినిపించారు. ఇలాంటి కేసుల్లో బాధితులకు నష్టపరిహారం చెల్లించాల్సిన అవసరం ఉంది. జైలు జీవితం వారి ప్రాథమిక హక్కులను కాలరాయడమే. దీనిపై కోర్టు స్పష్టమైన మార్గదర్శకాలు రూపొందించాలని ఆయన కోరారు. ఈ అంశంపై ఒక స్థిరమైన ఏర్పాటు అవసరమని గతంలో లా కమిషన్ కూడా సిఫార్సు చేసిందని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు.

ఈ సందర్భంగా ధర్మాసనం దేశంలో శిక్షలు పడుతున్న కేసుల శాతం కేవలం 54గా ఉండటాన్ని గుర్తుచేసింది.

తప్పుడు సాక్ష్యాలు సృష్టించడం లేదా వ్యవస్థ బాధితుడిని బలిపశువును చేయడం వంటి సందర్భాల్లో పరిహారం అంశాన్ని పరిగణించాలని భావిస్తున్నట్లు ధర్మాసనం సూచనప్రాయంగా తెలిపింది.

ఇదే ధర్మాసనం, మానసిక వైద్య చట్టం 2017 అమలుపై దాఖలైన మరో ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్‌సీ)కి బదిలీ చేసింది.

## సంక్షిప్తంగా..

### కర్ణాటక పోలీసులకు కొత్త టోపీలు



**బెంగళూరు, అక్టోబరు 29:** రాష్ట్రంలో పోలీసులు వాడుతున్న క్యాప్‌ను మార్చాలని నేనే సూచించానని సీఎం సిద్ధరామయ్య అన్నారు. విధానసౌధలో కానిస్టేబుళ్లు, హెడ్ కానిస్టేబుళ్లకు కొత్త టోపీల పంపిణీకి ఆయన శ్రీకారం చుట్టారు. పీక్ క్యాప్‌ను కానిస్టేబుళ్లకు ధరింపచేసి ఎలా ఉన్నాయంటూ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ 1956 నుంచి స్లోచ్ క్యాప్‌లను వాడుతున్నారన్నారు. 70ఏళ్లుగా ఉన్న విధానంలో మార్పు తీసుకొచ్చామన్నారు. అధికారులు, పోలీసులు ఒకే విధమైన క్యాప్ ధరించడం సంతోషంగా ఉందని చెప్పారు. రాష్ట్రాన్ని డ్రగ్స్ రహితంగా మార్చాలనేది తన ఆశయమని సీఎం సిద్ధరామయ్య అన్నారు.

### బిజెపి నేత హత్యకేసులో నిందితుల అరెస్టు

**భోపాల్, అక్టోబర్ 29:** బీజేపీ నేతను హత్య చేసిన నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. నాటకీయ ఎన్‌కౌంటర్ తర్వాత వారిని అదుపులోకి తీసుకున్నారు. పోలీస్ కాల్పుల్లో గాయపడిన హంతకులను హాస్పిటల్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు. మధ్యప్రదేశ్‌లో కాట్ని జిల్లాలో ఈ సంఘటన జరిగింది. బీజేపీ జిల్లా పిచ్డా మోర్చా మండల అధ్యక్షుడు నీలేష్ రజక్ మంగళవారం హత్యకు గురయ్యారు. కైమోర్‌లోని మార్కెట్ వద్ద బైక్‌పై వెళ్తుండగా ఈ సంఘటన జరిగింది. బైక్‌పై వచ్చిన ముసుగు ధరించిన ఇద్దరు వ్యక్తులు గన్‌తో కాల్పులు జరిపి రజక్‌ను హత్య చేశారు. ఆ తర్వాత అక్కడి నుంచి పారిపోయారు. ఆ ప్రాంతంలోని సీసీటీవీ ఫుటేజ్‌ను పోలీసులు పరిశీలించారు. అక్రమ్ ఖాన్, ప్రిన్స్ జోసెఫ్‌లను నిందితులుగా గుర్తించారు. కాట్నిలోని కజ్రావారా సమీపంలో హైస్పీడ్ ఛేజింగ్ తర్వాత పోలీసులు వారిని చుట్టుముట్టారు. నిందితులు కాల్పులు జరుపగా ప్రతిగా కాల్పులు జరిపారు.

### భారత్, పాక్ ఘర్షణల్లో కూలిపోయిన ఏడు కొత్త విమానాలు

**టోక్యో, అక్టోబరు 29:** భారత్, పాకిస్థాన్ మధ్య ఘర్షణల్లో ఏడు కొత్త విమానాలు కూలిపోయినట్లు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. అయితే ఆ విమానాలు ఏ దేశానికి చెందినవో ఆయన స్పష్టం చేయలేదు. రెండు న్యూక్లియర్ పవర్ దేశాల మధ్య రగిలిన చిచ్చును వాణిజ్యంతో ఆపేసినట్లు ట్రంప్ మరో సారి పేర్కొన్నారు. టోక్యోలో వ్యాపారవేత్తలతో జరిగిన డిన్నర్ పార్టీలో ట్రంప్ ప్రసంగిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఏడు విమానాలను కూల్చేశారని, ఏడు విమానాలు కొత్తవే అని, అందమైన ఆ విమానాలను నేలకూల్చారని, రెండు అణ్వాయుధ దేశాలు ఆ ఫైట్‌లో నిమగ్నమైనట్లు ట్రంప్ చెప్పారు. అయితే పాకిస్థాన్, భారత్ మధ్య మొదలైన యుద్ధానికి వాణిజ్యంతో బ్రేక్ వేసినట్లు ట్రంప్ తెలిపారు. భారత్‌తో ట్రేడ్ డీల్ చేస్తున్నానని, ప్రధాని మోదీ పట్ల తనకు ప్రేమ, గౌరవం ఉందన్నారు. తమ మధ్య మంచి రిలేషన్ ఉందన్నారు.

### రజనీకాంత్ రిటైర్మెంట్ ప్రకటిస్తున్నారా?



**చెన్నై, అక్టోబరు 29:** భారతీయ సినీ పరిశ్రమలో సూపర్‌స్టార్ అనే పదానికి చిరునామాగా నిలిచిన రజనీకాంత్ సినిమాల నుంచి తప్పుకోనున్నారంటూ ఆయన రిటైర్మెంట్‌పై కోలీవుడ్ వర్గాల్లో మరోసారి జోరుగా చర్చ జరుగుతోంది.

75 ఏళ్ల వయసులోనూ యువ హీరోలతో పోటీపడుతూ బాక్సాఫీస్‌ను షేక్ చేస్తున్న తలైవా, త్వరలోనే నటనకు స్వస్తి పలకనున్నారనే వార్తలు ఆయన అభిమానులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి. ప్రస్తుతం రజినీకాంత్ జైలర్ చిత్రానికి సీక్వెల్‌గా వస్తున్న జైలర్ 2 షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. ఈ సినిమా తర్వాత గతంలో అరుణాచలం వంటి బ్లాక్‌బస్టర్ అందించిన దర్శకుడు సుందర్ సి దర్శకత్వంలో ఓ ప్రాజెక్టుకు అంగీకరించినట్లు సమాచారం.

### కాంగ్రెస్ సమావేశంలో బంగ్లా జాతీయ గీతం ఆలాపన!

**గువాహతి, అక్టోబరు 29:** అసోంలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన ఒక కార్యక్రమంలో ఆ పార్టీ నేత బంగ్లాదేశ్ జాతీయ గీతాన్ని ఆలపించడం తీవ్ర రాజకీయ దుమారానికి దారితీసింది. కరీంగంజ్ జిల్లాలో జరిగిన ఈ ఘటనకు సంబంధించిన వీడియో వైరల్ కావడంతో, భారతీయ జనతా పార్టీ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పిస్తోంది. కరీంగంజ్‌లో జరిగిన కాంగ్రెస్ సేవాదళ్ సమావేశంలో పార్టీ నేత బిదు భూషణ్ దాస్ బంగ్లాదేశ్ జాతీయ గీతమైన అమర్ సోనార్ బంగ్లాను పాడారు. ఈ దృశ్యాలు వీడియో రూపంలో సోషల్ మీడియాలో విస్తృతంగా వ్యాపించాయి. దీనిపై బీజేపీ తీవ్రంగా స్పందించింది. ఇది చొరబాటుదారుల పట్ల కాంగ్రెస్ పార్టీకి ఉన్న ప్రేమను తెలియజేస్తోందని ఘాటుగా విమర్శించింది. ఈ ఘటనపై అసోం మంత్రి కృష్ణేందు పాల్ స్పందిస్తూ, ఇది చాలా వింతైన సంఘటన అన్నారు.



# అన్నదాత... గుండెకోత

## పంటల సాగుపై మొంథా తుపాను ప్రభావం



## అన్నదాతలకు అపారనష్టం

### వేల హెక్టార్లలో దెబ్బతిన్న పంటలు

శ్రీకాకుళం, అక్టోబరు 29 ప్రభాతవార్త: మొంథా తుపాను కారణంగా జిల్లా వ్యాప్తంగా వరి పంటకు భారీ నష్టం వాటిల్లింది. తుపాను వల్ల పొలాల్లో నీరు నిలవడం, ఈదురు గాలుల కారణంగా మొత్తం 2,025 హెక్టార్లలోని పంట దెబ్బతింది. ఈ విపత్తు కారణంగా సుమారు 4,801 మంది రైతులు ప్రభావితమైనట్లు వ్యవసాయ శాఖ ప్రాథమిక అంచనా నివేదికలో వెల్లడించింది. ఈ మేరకు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కోరాడ త్రినాథ స్వామి వివరాలు వెల్లడించారు. ప్రాథమిక నివేదిక ప్రకారం, జిల్లాలోని 13 మండలాల్లోని 120 గ్రామాల్లో పంట నష్టం సంభవించింది. నీట మునిగిన/దెబ్బతిన్న పంటల్లో ప్రధానంగా వరి పంటకే అధిక నష్టం జరిగింది. మొత్తం దెబ్బతిన్న 2,025 హెక్టార్లలో 2,021 హెక్టార్లు వరి పంట కాగా, కేవలం 5 హెక్టార్లు మాత్రమే ఇతర పంటలు ఉన్నాయి. ఇచ్ఛాపురం మండలంలో 1,118 హెక్టార్లలో పంట నష్టం జరిగింది. పాతపట్నంలో 168 హెక్టార్లలో పంట నష్టం జరిగి, 320 మంది రైతులు ప్రభావితమయ్యారు. నందిగాంలో 150 హెక్టార్లలో పంట నష్టం జరిగి 302 మంది రైతులు ప్రభావితమయ్యారు. వజ్రపుకొత్తూరులో 213 హెక్టార్లలో పంట దెబ్బతిని, 372 మంది రైతులు నష్టపోయారు. ఎచ్చెర్లలో 6 హెక్టార్లలో పంట నష్టం జరిగింది. దెబ్బతిన్న పంటల్లో అధిక శాతం గింజ పడుతున్న దశలో ఉండడం వలన రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఈ ప్రాథమిక నివేదికను ఉన్నతాధికారులకు పంపినట్లు, తుది నష్ట అంచనా తర్వాత రైతులను ఆదుకునేందుకు అవసరమైన సహాయక చర్యలు చేపడతామని వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. అలాగే జిల్లాలో ఉద్యాన పంటలకు స్వల్పంగా నష్టం వాటిల్లింది. జిల్లా ఉద్యానవన శాఖాధికారి రత్నాల వి. వరప్రసాద్ అందించిన నివేదిక ప్రకారం, ప్రధానంగా వాణిజ్య పంటలు దెబ్బతిన్నాయి. మొత్తం 11.39 హెక్టార్లలోని జీడి మామిడి పంట, 0.40 హెక్టార్లలోని బొప్పాయి, 0.45 హెక్టార్లలోని అరటి తోటలు, 2 హెక్టార్లలోని కూర గాయల సాగుకు నష్టం వాటిల్లింది. ముఖ్యంగా మందస, వజ్రపుకొత్తూరు మండలాల్లో జీడి మామిడి, పలాసలో కూరగాయల సాగు తీవ్రంగా ప్రభావితమైంది. కవిటి, కంచిలి, వజ్రపుకొత్తూరు మండలాల్లో కలిపి సుమారు 278 కొబ్బరి మొక్కలు నేలకూలి దెబ్బతిన్నాయి. తుపాను ప్రభావం జిల్లాలోని 10 మండలాల్లోని 53 గ్రామాల్లో తీవ్రంగా ఉంది.

## నేలనంటిన వరి పంట

### రూ.90 కోట్ల మేర నష్టం రైతుల్లో కలవరం

తణుకు, అక్టోబరు 29 ప్రభాతవార్త: మొంథా తుపాను తీరం దాటింది... తీరం దాటిన సమయంలో భారీ ఎత్తున గాలులు వీచాయి... ఇదే సమయంలో వరి పంటపై విరుచుకుపడిన తుపాను ఇప్పుడు రైతులను కలవరపాటుకు గురిచేస్తోంది. తణుకు పరిసర ప్రాంతాల్లో ఖరీఫ్ పంట ప్రస్తుతం చివరి దశకు చేరింది. మరో వారం పది రోజుల్లో కోతకు వచ్చే దశలో తుపాను ప్రభావంతో నేలనంటింది. ఎకరాకు రూ.20 నుంచి రూ.25 వేలు వరకు పెట్టుబడి పెట్టిన రైతులు చేతికి అందివచ్చిన పంట వర్షార్పణం కావడంతో అన్నదాత కన్నీటి పర్యంతమవుతున్నాడు. తణుకు నియోజకవర్గ పరిధిలోని ఆయకట్టుపై ఇప్పటికే సుమారు రూ.90 కోట్ల మేర పెట్టుబడి పెట్టారు.

తణుకు నియోజకవర్గ పరిధిలోని ఇరగవరం, అత్తిలి, తణుకు మండలాల్లో 40,100 ఎకరాల విస్తీర్ణంలో 22,500 మంది రైతులు ఖరీఫ్ సాగు చేపట్టారు. సాధారణంగా 145 రోజులకు పంట కోతకు వస్తుంది. ఈదురు గాలులకు తట్టుకుంటుందనే ఉద్దేశంతో ఎక్కువ ఆయకట్టు పరిధిలో స్వర్ణ రకం విత్తనం సాగు చేశారు. ప్రస్తుతం పంట పాలు పోసుకునే దశలో, కొంత మేర గింజ గట్టిపడే దశలో ఉంది. ఇప్పటి వరకు సగటున ఎకరాకు రూ.20 నుంచి రూ.25 వేల వరకు ఖర్చు చేసినట్లు రైతులు చెబుతున్నారు. ఇప్పటికే బలమైన ఈదురు గాలులకు చేలలో కొంత భాగం వరి నేలకొరిగింది. దీంతోపాటు చేలల్లో నీరు వచ్చి చేరింది. 10 సెంట్ల భూమిలో పడిన వరిని నిలబెట్టి కట్టాలంటే నలుగురు కూలీలు అవసరమవుతున్నారని, రూ.3 వేలకు పైగా అదనపు ఖర్చు అవుతుందని రైతులు చెబుతున్నారు. గింజ పాలు పోసుకొనే దశలో పడిన వరిని అంచనా ప్రకారం నిలబెట్టి కట్టలు కట్టినా పెద్దగా ప్రయోజనం ఉండదని పైగా వాపోతున్నారు. గింజ నాణ్యత కోల్పోవడం, తాలు గింజలు వంటి సమస్యల కారణంగా దిగుబడి బాగా తగ్గుతుందని ఈ చెబుతున్నారు. సొంత భూమి కొంత ఉంటే మరో నాలుగైదు ఎకరాలు కౌలుకి తీసుకొని సాగు చేస్తున్న రైతులే 80 శాతం మంది ఉన్నారు. అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టారు. తుపాను ప్రభావం చూపితే ఇప్పటికే చర్యలతో పెట్టిన పెట్టుబడితో పాటు కౌలు చెల్లింపు మరింత భారమవుతుందని రైతులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు.

## నీళ్లలో టిడ్కో అపార్ట్మెంట్ ఇళ్లు

కావలి (నెల్లూరు), అక్టోబరు 29 ప్రభాతవార్త: ఇటీవల వారం రోజులుగా కురుస్తున్న వర్షాలు ముంధా తుఫాను వలన భారీ వర్షాలు కురవడంతో కావలి పట్టణంలో ఉన్న టిట్కో ఇళ్ల చుట్టూ నీళ్లు చేరి నందున అక్కడ ప్రజలు పడుతున్న ఇబ్బందులను తెలుసుకునేందుకు బుధవారం సిపిఎం పార్టీ నాయకులు అక్కడ పర్యటించి ప్రజల ఇబ్బందులను తెలుసుకోవడం జరిగింది. అనంతరం వారు మాట్లాడారు ఇళ్ల చుట్టూ నీళ్లు చేరడంతో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలియజేశారు. ఇళ్ల నుంచి రోడ్లలో నడవలేని పరిస్థితి ఉన్నదని ఇళ్లలోనే ఉన్నందున జనజీవన పరిస్థితుల్లో కూడా ఇబ్బందిగా ఉన్నదని తెలియజేశారు. ఇప్పటికీ సుమారు వారం రోజుల నుండి వర్షాలు కురుస్తున్నందున తుఫాను వలన పనులు చేసుకునేటువంటి పేదలు పనులు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే సహాయాన్ని అందించి ఆదుకోవాలని వర్షపు నీళ్లు బయటకు వెళ్లేందుకు తగు చర్యలు చేపట్టాలని కోరారు. ప్రతి సంవత్సరం వర్షాలు కురిసినప్పుడు ఇదే పరిస్థితి ప్రజలు ఎదుర్కొంటున్నారని, ఇది చాలా అన్యాయమని ఎంతోమంది పేదలు ఈ నీళ్లల్లో ఇబ్బందులు పడుతున్నారని వెంటనే టిట్కో ఇళ్ల చుట్టూ రిటర్నింగ్ వాల్ నిర్మాణం చేపట్టాలని కోరారు. అక్కడ నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య, నాయకులు వై. కృష్ణమోహన్, భోగిశెట్టి కృష్ణయ్య, కె. చెన్నయ్య, ఎస్ కే ఖాదర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదపుటంచున చెరువులు



వింజమూరు (నెల్లూరు), అక్టోబర్ 29, ప్రభాతవార్త: మొంథా తుపాన్ ప్రభావంతో వింజమూరు మండలంలో ఉన్న 31 చెరువులకు గాను 17 చెరువులు పూర్తిగా నిండినట్లు 12 చెరువులకు 75 శాతం నీరు చేరినట్లు, మరో రెండు చెరువులకు 25 శాతం నీరు చేరినట్లు ఇరిగేషన్ డీఈ రమణారావు తెలిపారు. బుధవారం ఇరిగేషన్ డీఈ రమణారావు, ఏఈలు మహేంద్ర, శ్రీనివాసరావు, మండల కన్వీనర్ గూడా నరసారెడ్డితో కలిసి చెరువులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఊటుకూరు, జువ్విగుంటపాలెం చెరువులు, ప్రమాదపుటంచున ఉన్నాయని, జువ్విగుంటపాలెం చెరువు అలుగు సమీపంలో బండ్ల బాట వద్ద నీరు బయటకు వస్తుందన్నారు. యుద్ధ ప్రాతిపదికన చెరువు కట్టకు మరమ్మత్తులు చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఊటుకూరు చెరువు కట్ట బలహీనంగా ఉందని తొమ్మిది లక్షల రూపాయలతో ప్రతిపాదనలను పంపించడం జరిగిందన్నారు. ప్రస్తుతానికి కట్ట బలహీనంగా ఉన్న ప్రాంతంలో మట్టిని తోలి చదును చేసేందుకు ప్రయత్నం చేస్తామన్నారు. నల్లగొండ బొడ్డు వాగు చెరువు, చంద్రపడియ చెరువు, బుక్కాపురం చెరువు, మలపరాజు వాగు చెరువు, శంఖవరం చెరువు, ఊటుకూరు ఊర చెరువు, తక్కెళ్ళపాడు చెరువు, రావిపాడు పెద్ద చెరువు, కాటేపల్లి పెద్ద చెరువు, తమీద పాడు వద్ద చెరువు, బాడవ చెరువు, ఇర్ల చెరువు, నల్లగొండ ఊర చెరువు, కాటేపల్లి ఊర చెరువు, రావిపాడు ఊర చెరువు, బత్తిన వారిపల్లి పెద్ద చెరువు, బొమ్మరాజు చెరువులు పూర్తిగా నిండాయన్నారు. ఎర్రబల్లి పాలెం పెద్ద చెరువు, వింజమూరు పాత చెరువు, రామలింగారెడ్డి పెద్ద చెరువు, ఎర్ర చెరువు, అంకాలమ్మ చెరువు, గుండె మడగల, ఏకమ్మ చెరువు, జువ్వగుంటపాలెం, మిట్ట చెరువు నంది గుంట, ఏకిస్తిపురం పెద్ద చెరువు, ఏకిస్తీపురం గ్రామ చెరువు, నందిగుడి వాగు ఊటుకూరు పెద్ద చెరువు, చింతలపాలెం చెరువు, చాకలి కొండ చెరువులు 75 శాతం నిండాయని తెలిపారు. మోట చింతలపాలెం చెరువు, ఓబులమ్మ చెరువులకు 25శాతం నీరు చేరినట్లు ఇరిగేషన్ శాఖ అధికారులు తెలిపారు. వారి వెంట ఏగినేని శ్రీనివాసులు రైతులు ఉన్నారు.



## ప్రమాదకరంగా కలుజులు

నెల్లూరు అగ్రికల్చర్, అక్టోబరు 29 ప్రభాతవార్త: పాలకుల అశ్రద్ధ ప్రజలకు శాపంగా మారింది. తుఫాన్లు భారీ వర్షాలు సంభవించిన ప్రతి ఏటా కలుజుల్లో రాకపోకలు సాగించలేక ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఇది ఎక్కడో కాదు నెల్లూరు- తాటిపర్తి మార్గంలో ఉన్న పొట్టేపాలెం కలుజు, ములుమూడి చెరవుఉ కలుజు. ఈ రెండు కలుజుల్లో వర్షాల సీజన్లో రాకపోకలు సాగించే ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రజలు, వామపక్ష పార్టీలు ఈ కలుజులపై బ్రిడ్జిలు నిర్మించమని ధర్నాలు కూడా చేపట్టారు. అయినా పాలకులకు కనువిప్పు కలగలేదు. ప్రతి సంవత్సరం లాగే ఈ ఏడాది కూడా మొంథా తుఫాన్ నేపథ్యంలో ప్రజలకు మరో సారి అవస్థలు ఏర్పడ్డాయి. రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడ్డ సందర్భాల్లో అధికారంలో ఉన్న నేతలు కలుజు వద్దకు వచ్చి మట్టి కట్టను మరో మారు పటిష్టం చేసి చేతులు దులుపుకుంటున్నారే తప్ప శాశ్వత పరిష్కారానికి మార్గం చూపలేకపోతున్నారు. ఈ మార్గంలో రెండు పుణ్య క్షేత్రాలను వేలాదిగా ప్రజలు నిత్యం సందర్శిస్తుంటారు. ఒకటి వేదగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం కాగా, రెండోది జొన్నవాడ కామాక్షితాయి ఆలయం ఉన్నాయి. అంతే కాక ఈ మార్గంలో ఉండే అనేక గ్రామాల నుంచి వేలాదిగా ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారు. అనేక మంది నెల్లూరులో చిరు ఉద్యోగాలు చేసుకునే వారు సైతం ప్రతి రోజు ద్విచక్ర వాహనాల్లో ప్రయాణాలు సాగిస్తుంటారు. వీరందరికి వర్షాకాలం వచ్చిందంటే గుండెల్లో గుబులు పుట్టుకుంటుంది. నీళ్లు దాటే క్రమంలో ఏమవుతుందో ఏమో నన్న బెంగతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణాలు సాగిస్తుంటారు. ఇకనైనా అధికారులు, నేతలు ఈ ప్రాంతాలను మరో మారు పరిశీలించి ఈ రెండు కలుజులపై శాశ్వతంగా బ్రిడ్జిలు నిర్మించి వాహనాల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఆ ప్రాంత ప్రజలంతా కోరుతున్నారు.



## నష్టం కలిగించిన మొంథా



తిరుపతి (జిల్లా డెస్క్), అక్టోబరు 29 ప్రభాతవార్త: మొంథా తుపాన్ బలహీనపడి తీరం దాటినా తిరుపతి జిల్లాలో భారీ నష్టం కలిగించింది. మొంథా తుఫాన్‌తో గత మూడురోజులు విడవకుండా భారీ వర్షాలు కురిశాయి. ఈ వర్షాలకు తిరుపతిజిల్లాలో తిరుపతి రూరల్ మండలం, చంద్రగిరి, రామచంద్రాపురం, రేణిగుంట, ఏర్పేడు ,శ్రీకాళహస్తి, వెంకటగిరి, నారాయణవనం, తుంబూరు, సత్యవేడు, బిఎన్ కండ్రిగ, గూడూరు, తడ, సూళ్ళూరుపేట మండలాల్లో పంటలు నీటమునిగాయి. ప్రధాన రహదారులపై వరదనీరు నిలిచి దెబ్బతిన్నాయి. బుధవారం ఉదయం వాన ఆగడంతో అనేక మండలాల్లో వరద పరిస్థితులు, పంట నష్టంపై

### నీటమునిగిన పంటలు... బాధితులకు సహాయం

జిల్లా కలెక్టర్ డాక్టర్ సలిజామల వెంకటేశ్వర్, డిఆర్ఓ నరసింహులు, ఆర్‌డిఓ రామ్మోహన్, జిల్లా సిఎస్ఓ శేషాచలంరాజుతో కలసి పర్యటించారు. ఆయా ప్రాంతాల్లో వరదలకు నిరాశ్రయులైన, పునరావాస కేంద్రాల్లో ఉన్న ప్రజలతో మాట్లాడారు. వారికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ఒక్కో కుటుంబానికి 3వేల రూపాయలు నగదు, 25 కిలోల బియ్యం, కేజీ కందిపప్పు, చక్కెర, నూనెలు, ఉల్లిగడ్డలు, ఉల్లిపాయలు అందజేశారు. పునరావాస కేంద్రాల నుండి వారి నివాసానికి వెళ్ళే వారికి ప్రతికుటుంబానికి నగదు సాయం అందించారు. ప్రతి అధికారి క్షేత్రస్థాయిలో పర్యటించి నష్టాన్ని యుద్ధప్రాతిపదికన అంచనా వేయాలని కలెక్టర్ ఆదేశించారు. బుధవారం కలెక్టర్ వెంకటేశ్వరు నారాయణవనం మండలం తుంబూరు. శ్రీకాళహస్తి, బిఎన్‌కండ్రిగ, కారనిమిట్టరప్రాంతాల్లో వద్ద కాజ్‌వేలను తనిఖీ చేశారు. ప్రజలు చెరువులు, నదీకాలువల వద్ద జాగ్రత్తగా ఉండాలని సూచించారు. భారీ వరదలతో పంటపొలాల్లోకి నీరు చేరిందని, నీరు పొలాలకు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రైతులందరికీ సకాలంలో యూరియా సరఫరా చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.



## తాటిచెట్టు పడి మహిళ మృతి

మామిడికుదురు, అక్టోబరు 29 ప్రభాతవార్త: మొంథా తుపాను ప్రభావంతో వీచిన పెనుగాలుల కారణంగా తాటిచెట్టు మీద పడడంతో మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. మామిడికుదురు మండలం మాకనపాలెం గ్రామానికి చెందిన గూడపల్లి వీరవేణి (49) అనే మహిళపై తాటిచెట్టు పడి మృత్యువాత పడింది. సమాచారం తెలిసిన వెంటనే పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అప్పటి వరకు కళ్లముందు తిరిగిన వీరవేణి ఆకస్మాతుగా విగతజీవిగా మారడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలేపిస్తున్న తీరు చూపరులను కంటతడి పెట్టించింది.

## ఆర్టిజిఎస్ కేంద్రం నుంచి మంత్రి లోకేష్ సమీక్ష



సచివాలయం, అక్టోబరు 29 ప్రభాతవార్త: వివిధ జిల్లాల్లో మొంథా తుఫాను తీవ్రత, ఇప్పటివరకు జరిగిన నష్టంపై ఉన్నతాధికారులతో ఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సమీక్షించారు. మొంథా తుఫాన్ వల్ల కలిగిన నష్టంపై ప్రాథమిక అంచనాలు త్వరితగతిన రూపొందించాలని అదికారులను ఆదేశించారు. తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా పునరుద్ధరణపై అధికారులను ఆరా తీశారు. ప్రధానంగా కోనసీమ, కృష్ణా, బాపట్ల, ఎన్టీఆర్, ప్రకాశం జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అందుబాటులో ఉండి బాధితులకు అవసరమైన సహాయక చర్యలు చేట్టాలని అది పార్టీ కర్తవ్యంగా ప్రతి ఒక్కరూ భావించాలని కోరారు. నష్టపరిహారం అంచనా తర్వాత కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి పూర్తిగా పరిహారం అందేలా కృషిచేస్తామన్నారు. నష్టపోయిన ప్రతి ఒక్కరిని గుర్తించేలా అధికారులు క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలని కోరారు. త్రాగునీరు వైద్యసేవలు అందరికి సకాలంలో అందాలని అధికారులను ఆదేశించారు.

కోత గురైన రోడ్డును పరిశీలిస్తున్న అధికారులు, టిడిపి నాయకులు

## ధ్వంసమైన రోడ్లు... రాకపోకలు బంద్

వెంకటగిరి, అక్టోబరు 29 ప్రభాతవార్త: మొంథా తుఫాన్ ప్రభావం కారణంగా వెంకటగిరి మండల పరిధిలోని పలు రహదారులు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఈ పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించేందుకు ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ఆదేశాల మేరకు, మండల పార్టీ అధ్యక్షులు పప్పు చంద్రమోళి రెడ్డి ఆధ్వర్యంలో బృందం మంగళవారం పలు ప్రాంతాలను సందర్శించింది. మొదటగా పాలకొండ సత్రం వరవ కాలువ సమీపంలోని టీబీ పల్లి రహదారిని పరిశీలించారు. వరద నీరు ఎక్కువగా రావడంతో రహదారి పూర్తిగా అధ్వానస్థితికి చేరిందని, తక్షణమే మరమ్మతు పనులు చేపట్టాల్సిన అవసరముందని చంద్రమోళి రెడ్డి తెలిపారు. తదుపరి పాలెంకోట కల్వర్టును పరిశీలించి, డ్యామ్‌లోని వరద నీటి స్థితిగతులను సమీక్షించారు. డ్యామ్ గేట్ల వద్ద వాల్వులు తుప్పు పట్టి పనిచేయకుండా స్టక్ అయినట్లు గుర్తించడంతో, వెంటనే మరమ్మతులు చేయాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. ఈ పరిశీలనలో ఏఎంసీ చైర్మన్ పునుగోటి విశ్వనాథం, పట్టణ అధ్యక్షులు అవ్వారు సత్యనారాయణ, ఏఎంసీ వైస్ చైర్మన్ సూరి, లాలాపేట సొసైటీ అధ్యక్షులు గొల్లగుంట వెంకటముని, యాతులూరి సొసైటీ అధ్యక్షులు గుత్తికొండ బాబురావు, యూనిట్ ఇంచార్జ్ చాట్ల రాజా, ఆయకట్ట అధ్యక్షులు శ్రీనివాసులు, మండల తెలుగుయువత అధ్యక్షులు పి.ఎం.శివనారాయణ, బూత్ కన్వీనర్ చాట శేఖర్, అక్కుపల్లి వెంకటేశ్వర్లు, తిరుపతి పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆవుల మురళి, పాలెంకోట ఆయకట్ట అధ్యక్షులు ముదిముక్కల దనయ్య, పార్టీ నాయకులు, రైతులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



నీట మునిగిన పంట పొలాలను పరిశీలిస్తున్న సత్యవేడు టీడీపీ పార్టీ కో-ఆర్డినేటర్ శంకర్‌రెడ్డి

## వరద బాధిత రైతులకు పరామర్శ

బుచ్చినాయుడు కండ్రిగ, అక్టోబరు 29 ప్రభాతవార్త: మొంథా తుఫాను ప్రభావంతో పంటలు నష్టపోయిన వరద బాధిత రైతులను సత్యవేడు టీడీపీ పార్టీ కో-ఆర్డినేటర్ శంకర్‌రెడ్డి పరామర్శించి అన్ని విధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు, వెంటనే మొంథా తుఫాను ప్రభావం వలన మండలంలో వివిధ ప్రాంతాల్లో దెబ్బతిన్న పంట పొలాలను, బొగడలు పడిన చెరువు కట్టలను, కాజ్‌వేలను పరిశీలించారు. కుక్కంబాకం పంచాయతీ బైరవారిగుంట తూముకి బొగడపడి గ్రామంపైకి వస్తున్న నీటి ప్రవాహాన్ని గమనించి గ్రామస్తుల సమక్షంలోనే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి పునరుద్ధరణ చర్యలు చేపట్టామని ఆదేశించారు. కారణి పంచాయతీలో దెబ్బతిన్న పంట పొలాలను సందర్శించి నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తరపున తక్షణ సహాయం అందేలా చూస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ గ్రంథాలయ సంస్థ చైర్మన్ తుమ్మల కన్నయ్య నాయుడు, మునిచంద్రనాయుడు, మధు నాయుడు, కార్తీక్‌చౌదరి, మనోహర్‌నాయుడు, రవి నాయుడు, పీఏసీఎస్ చైర్మన్ భాస్కర్ యాదవ్, మండల ఐటీడీపీ రమేష్, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పంప్‌హౌస్‌లో ఇరుక్కుపోయిన ముగ్గురు సిబ్బంది

### సురక్షితంగా బయటకు తెచ్చిన యంత్రాంగం

అద్దంకి, అక్టోబరు 29 ప్రభాతవార్త: గుండ్లకమ్మ నీటిలో చిక్కుకున్న ముగ్గురు రక్షిత మంచినీటి పథక విభాగంలో పనిచేస్తున్న కార్మికులను ఎట్టకేలకు అధికారులు బుధవారం సాయంత్రం బయటకు తీసుకొచ్చారు. అందిన వివరాలు ప్రకారం గుండ్లకమ్మ నది ప్రక్కన ఫారెస్టు సమీపంలో రక్షిత మంచినీటి పథకం పంప్‌హౌస్‌లో మంగళవారం రాత్రి విధులు నిర్వహించేందుకు ఇరువురు సిబ్బంది, నరేంద్ర, బాబురావులను ఊటబావి వద్దకు వెళ్ళారు. కరెంటు లేకపోవడంతో మోటార్ సహాయంతో పంప్‌హౌస్‌ను రన్ చేశారు. ఉదయం డ్యూటీలు మారే సమయంలో వీరి వద్దకు మరో కార్మికుడు చేరుకున్నారు. అయితే కొద్ది సమయానికే గుండ్లకమ్మ నదిలోనే వరద ఉధృతి పెరిగి, పంప్‌హౌస్ చుట్టూ వరదనీరు చేరి, వీరు బయటకు రాలేక పోయారు. ఫోన్ ద్వారా వీరు మున్సిపల్ అధికారులకు సమాచారం ఇచ్చారు. ఫైర్ సిబ్బంది సహాయంతో పడవ తీసుకొని, అక్కడికి చేరుకున్నారు. అయితే పడవలో వీరిని తీసుకొని ప్రయాణించే సమయంలో బరువు ఎక్కువై పడవ ఒరిగిపోవడంతో చెట్లను పట్టుకొని వదరలో వుండిపోయారు. వెంటనే ఫిష్ రీస్ యూనియన్ నాయకుడు కుమార్‌కు సమాచారం ఇవ్వడంతో కొందరు జాలర్లు తీసుకొని పడవతో అక్కడికి చేరుకున్నారు. ఆ పడవ సహాయంతో జాలర్లు వీరిని క్షేమంగా ఒడ్డుకు చేర్చినట్లు చీరాల డిఎస్‌పి ఎండి మొయిన్ వెల్లడించారు. ఈ రిస్క్ ఆపరేషన్‌లో మున్సిపల్ కమీషనర్ రవీంద్ర, సి.ఐ. సుబ్బారావు, ఫైర్ ఇన్‌స్పెక్టర్ వెంకటరావు, తహశీల్దార్ శ్రీచరణ్, పట్టణ టిడిపి నేతలు ఆయా శాఖల అధికారులు పాల్గొన్ని సిబ్బందిని క్షేమంగా బయటకు తేవడంపై డిఎస్‌పి అభినందించారు. జాలర్ల యూనియన్ నాయకుడు కుమార్‌ను జాలర్లను డిఎస్‌పి ప్రత్యేకంగా అభినందించారు. ఈ రిస్క్ ఆపరేషన్‌లో సహకరించిన ప్రతి ఒక్కరిని డిఎస్‌పి అభినందించారు.

30-10P g9exHMNWJQE.qxd:30-10P g9exHMNWJQE.qxd 1/1/02 7:19 AM Page 1



# కార్టూన్ల ద్వారా తెలుగు వికాసం

అమరావతి, అక్టోబరు 29 ప్రభాతవార్త ప్రతినిధి: సమకాలీన సామాజిక వ్యవస్థ సారమంతా ఒక కార్టున్ ద్వారా చెప్పే వచ్చు. హాస్యం, వ్యంగ్యం, నిగ్గదీయడం అన్నింటి ఒక్క సారే కార్టున్ ద్వారా వెల్లడించవచ్చు. అటువంటి కార్టూన్ల ద్వారా తెలుగు భాషా వికాసాన్ని వృద్ధి చేయాలనే కీలక సంకల్పంతో ఆంధ్ర సారస్వత పరిషత్తు, ఆంధ్ర ప్రదేశ్ ఆధ్వర్యంలో కార్టూన్ల పోటీలు నిర్వహించారు. శ్రీ సత్యసాయి స్పిరిచువల్ సిటీ, అమరావతి, గుంటూరు హైవేలో 2026 జనవరి 3, 4, 5 తేదీలలో నిర్వహించబడనున్న మూడవ ప్రపంచ తెలుగు మహాసభల సన్నాహాల్లో భాగంగా నిర్వహించిన "కార్టూన్ల ద్వారా తెలుగు వికాసం" పోటీల విజేతలను పరిషత్తు అధ్యక్షుడు డాక్టర్ గజల్ శ్రీనివాస్ ప్రకటించారు. శ్రీరామ్‌శేషు (నెల్లూరు), సునీల్(అమలాపురం), శ్రీసరస (హైదారాబాద్) ప్రథమ. ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించారు. బొమ్మన్(విజయవాడ). పర్శి నాయుడు (మన్యం జిల్లా). కోరాడ రాంబాబుకు ప్రోత్సాహక బహుతులు లభించాయి. వీరందరికి సభలో వాటిని అందజేస్తారు. ఈ పోటీలు తెలుగు భాషా, సంస్కృతి, భావప్రకటనల అభివృద్ధికి కార్టూన్ కళాకారులు అందిస్తున్న సేవలను వెలుగులోకి తెచ్చే ప్రయత్నంగా ఉన్నాయని డా. గజల్ శ్రీనివాస్ అన్నారు.



# గ్యాస్ సిలిండర్ పేలి ఇల్లు ధ్వంసం

కాణిపాకం, అక్టోబరు 29 ప్రభాతవార్త: కాణిపాకంలో ప్రమాదవశాత్తు గ్యాస్ సిలిండర్ పేలడంతో ఇల్లు పూర్తిగా ధ్వంసం కాగా మహిళలకు తీవ్ర గాయాలైన సంఘటన బుధవారం ఉదయం చోటుచేసుకుంది. సంఘటనకు సంబంధించి వివరాలిలావున్నాయి. కాణిపాకం ఎస్సీ వాడకు చెందిన చిన పాపమ్మ అనే మహిళ బుధవారం ఉదయం వంటగదిలో టీ తయారు చేసుకోవడానికి వెళ్లి స్టవ్ వెలిగించింది. దీనితో ఉన్నట్టుండి మంటలు చెలరేగి సిలిండర్ పేలడంతో ఆమెకు నిప్పంటుకొని తీవ్ర గాయాలయ్యాయి. సిలండర్ పేలుడు దాటికి ఇల్లు పూర్తిగా ధ్వంసమైంది. గాయపడిన చిన్న పాపమ్మను 108 అంబులెన్స్ ద్వారా చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే ఆమె పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం రాణిపేట సిఎంసి ఆసుపత్రికి తరలించారు. ఘటనా స్థలాన్ని కాణిపాకం ఎస్ఐ నరసింహులు తమ సిబ్బందితో కలసి సందర్శించి సిలెండర్ పేలుడుకు సంబంధించి కారణాలను పరిశీలించారు.



లోకోషెడ్ సీనియర్ డిఇగా నియమితులైన సి.వీరయ్య

# రైల్వే విద్యుత్ అధికారులకు స్థానచలనం

గుంతకల్లు రైల్వే, అక్టోబరు 29 ప్రభాతవార్త; దక్షి ణ మధ్య రైల్వే గుంతకల్లులో పనిచేస్తున్న విద్యుత్ విభాగం అధికారులకు స్థానచలనం కల్పిస్తూ సంబంధిత ఉన్నత అధికారులు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం గుంతకల్లు సీనియర్ డిఇ టిఆర్ఎస్ఓగా పనిచేస్తున సి వీరయ్యను స్థానిక విద్యుత్ లోకోషెడ్‌కు సీనియర్ డిఇ టిఆర్ఎస్‌గా బదిలీ చేశారు. ఆయన స్థానంలో గుంతకల్లు విద్యుత్ లోకోషెడ్ టీఆర్ఎస్ డిఇగా పనిచేస్తున ఆర్ నాగేశ్వరరావును గుంతకల్లు డివిజనల్ టిఆర్ఎస్ఓ డిఇగా నియమించారు.

## తమిళనాడులో భారీ జాబ్‌స్కామ్

### దర్యాప్తుచేయాలని చెన్నై పోలీసులకు ఇడి లేఖలు

చెన్నై అక్టోబరు 29: తమిళనాడు భారీ జాబ్ స్కామ్ బయటపడింది. రూ.35 లక్షలు లంచం చొప్పున తీసుకుని ప్రభుత్వ ఉద్యోగాలు అమ్మేస్తున్న వైనం తాజాగా వెలుగుచూసింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ చేపట్టిన సోదాల్లో ఈ భారీ కుంభకోణం బట్టబయలు అయ్యింది. తమిళనాడు రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ వాటర్ సప్లై విభాగంలో ఉద్యోగాల కోసం రూ.25 లక్షల నుంచి రూ.35 లక్షలు వరకు ముడుపులు తీసుకుంటున్నారు. ఓ మనీలాం దరింగ్ కేసుకు సంబంధించి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ చేపట్టిన సోదాల్లో ఈ జాబ్ స్కామ్ బయటపడింది. తమిళనాడు రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ వాటర్ సప్లై విభాగానికి సంబంధించి 2024లో రిక్రూట్‌మెంట్ చేపట్టారు. ఇందులో అసిస్టెంట్ ఇంజినీర్లు, టౌన్ ప్లానింగ్ అధికారులు, జూనియర్ ఇంజినీర్లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు తదితర పోస్టులు ఉన్నాయి. ఈ ఏడాది ఆగస్టులో తమిళనాడు ముఖ్య మంత్రి ఎంకే స్టాలిన్ స్వయంగా వీరికి నియామక పత్రాలు అందజేశారు. దాదాపు 150 మంది అభ్య ర్థులకు అనుకూలంగా పరీక్షల్లో రిగ్గింగ్ జరిగిందని తెలి పింది. ఇందు కోసం ఆయా అభ్యర్థుల నుంచి ఏకంగా రూ.25 లక్షల నుంచి రూ.35 లక్షలు చొప్పున లంచాలు తీసుకున్నట్లు గుర్తించామని చెప్పింది. దీనిపై దర్యాప్తు చేయాలని కోరుతూ తమిళనాడు పోలీస్‌లకు ఈడీ లేఖ రాసింది.





# నష్టపోయిన ప్రతి ఎకరాకు సాయం

## ధాన్యం కొనుగోలు చేస్తాం: మంత్రి నాదెండ్ల మనోహర్

ఏలూరు/ పెదపాడు, అక్టోబరు 29 ప్రభాతవార్త: ఏలూరు జిల్లా పెదపాడు మండలం వట్లూరు గ్రామంలో నేలకొరిగిన వరిచేలను రాష్ట్ర పౌరసరఫరాలు శాఖ మంత్రి మరియు ఇన్‌చార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్, జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు, వడ్డీలు కార్పొరేషన్ చైర్ పర్సన్ ఘంటసాల వెంకటలక్ష్మి మ్మ, ఆర్టీసీ విజయవాడ జోన్ 2 చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు లు కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు వరిదుబ్బులను చూపించి, తమ బాధలను వ్యక్తం చేశారు. 1318 వరి రకం వేశామని ఒక ఏకరాకు 42 నుండి 44 బస్తాలు దిగుబడి వస్తాయని, గడ్డి కూడా ఎక్కువ వస్తుందని, పశువులకు పనిచేస్తుందని ఆశించామని తెలిపారు. విపత్తులను తట్టుకునే శక్తి 1318 రకానికి ఉందని అయితే రాత్రి కురిసిన భారీ వర్షాలు, భారీ ఈదురు గాలితో వరి పంటలు నేలకొరిగాయని రైతులను ఆదుకోవాలని కోరారు. స్పందించిన ఇన్‌చార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ నష్టపోయిన ప్రతి ఎకరాను పారదర్శంగా నష్టం అంచనాలు వేసి ప్రభుత్వపరంగా ఆదుకుంటామని, ఆందోళన చెందవద్దని రైతులకు భరోసానిచ్చారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తామని, కూటమి ప్రభుత్వం రైతులు ప్రభుత్వం అని మీకు అండగా ఉంటామన్నారు. ధాన్యం సేకరించిన 48 గంటల్లోగా రైతులు ఖాతాలో నగదు జమ చేస్తామని, ఆరుగాలం శ్రమించి కష్టపడి పండించిన వరి పంటలకు గిట్టుబాటు ధర అందించటమే మా ప్రధమ కర్తవ్యం అన్నారు. నేలకొరిగిన వరిపంటను దుబ్బులుగా కట్టుకుని వ్యవసాయ శాఖ అధికారులు సూచించిన మందులను డ్రోన్ల ద్వారా స్ప్రే చేసుకోవాలని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు సలహాలు, సూచనలు పాటించి పంటలను చేతికి వచ్చేలా చూసుకోవాలని రైతులకు సూచించారు. దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ 1318 వరి రకం ఎటువంటి విపత్తులను తట్టుకునే శక్తి ఉందని ఇక్కడ ఎక్కువ మంది రైతులు 1318 వరి రకం వేసుకున్నారని తెలిపారు. తుపాన్ ప్రభావంతో అధిక వర్షాలు, అధిక గాలులు వీచుటవలన రాత్రికి నేలకొరిగాయని తెలిపారు. ఈ ప్రాంత రైతులను ఆయిల్ పామ్ సాగు వైపు ప్రోత్సహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ జెడి షేక్ హబీబ్ బాషా, ఎడిఇ ఇ.అనిత కుమారి, మండల వ్యవసాయ శాఖ అధికారి షేక్ ఖాసీమ్, గ్రామ సచివాలయ సిబ్బంది, రైతులు, కూటమి నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# దుర్గమ్మ ఆలయంలో వేదోక్తంగా కార్తీకమాస పూజలు

ఇంద్రకీలాద్రి, అక్టోబరు 29 ప్రభాతవార్త: దుర్గమ్మవారి ఆలయంలో బుధవారం కార్తీకమాస పూజలు వేదోక్తంగా నిర్వహించారు. ఇఓ, చైర్మన్లు కార్యక్రమంలో పాల్గొనగా వేదపండితులు అర్చనలు చేశారు. కార్తీకమాస పూజల్లో భక్తులు పాల్గొనాలని ఇఓ చైర్మన్లు తెలిపారు. సహస్ర దీపకాంతులతో శ్రీ స్వామి అమ్మవార్లు భక్తులను ఊంజల్ సేవలందుకుని అనుగ్రహించారు. పవిత్ర కార్తీకమాసం సందర్భంగా సహస్ర లింగార్చన సేవలో పాల్గొనాలని భక్తులకు ఇఓ వికె శీనా నాయక్, చైర్మన్ బొర్రా రాధాకృష్ణలు తెలిపారు. అర్చకస్వాములు వేదమంత్ర పఠనాలతో శ్రీ స్వామివారికి సేవలు నిర్వహించి ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు. సాయంసంధ్యాకాలంలో శ్రీ స్వామి అమ్మవార్లు ఊంజల్‌పై భక్తుల సేవలందుకుని అనుగ్రహించారు. ఈ సందర్భంగా చతుర్వేద పఠనాలు పండితులు చేశారు. దుర్గమ్మవారిని బుధవారం హైకోర్టు నూతన నా ్యయమూర్తి సుభేందు సమేత దంపతులు దర్శించుకున్నారు. వారికి ఇఓ దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు. దుర్గమ్మవారి ఆలయంలో శ్రీ అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులతో చైర్మన్ బొర్రా రాధాకృష్ణ ముచ్చటించారు.



# నచ్చనేరిలో గిరిజనులతో మమేకమై...

శ్రీకాళహస్తి రూరల్, అక్టోబరు 29 ప్రభాతవార్త: మొంథా తుపానుతో శ్రీకాళహస్తి నియోజకవర్గంలో నష్టపోయిన బాధితులను పరామర్శించుకుంటూ, ప్రభుత్వం ప్రకటించిన సహాయాన్ని అందిస్తూ, భారీ వర్షాలతో మత్యువు పాలైన వారి కుటుంబాలను పరామర్శించుకుంటూ బుధవారం శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి పర్యటించారు. ఏర్పేడు మండలంలోని నచ్చనేరి గిరిజన కాలనీలో తీవ్ర నష్టం వాటిల్లింది. ఇక్కడ సుమారు 60కుటుంబాలు నివాసముండగా 25 గుడిసెలు నేలకొరిగాయి. మంగళవారం ఉదయం సమాచారం అందటంతో మహిళా అధికారులైన సకాలంలో స్పందించారు. తహశీల్దార్ భార్గవి, ఎంపిడిఓ డాక్టర్ సౌభాగ్యం కాలనీకి చేరుకొని పరిస్థితులను సమీక్షించారు. వెంటనే గుడిసెలు కూలిన వారిని 'పునరావస కేంద్రానికి' చేర్చారు. వారికి భోజన సదుపాయాలు కల్పించారు. శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి అధికార, రాజకీయనాయకులతో నచ్చనేరి చేరుకున్నారు. అక్కడ గిరిజనుల సమస్యలను సావధానంగా విన్నారు. ఓ సాదాసీదా వ్యక్తిగా వారితో కలసి నేలపై కూర్చున్నారు. గిరిజనుల గోడును విన్నారు. మీ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి ప్రతి ఒక్కరికి పక్కాగృహాలు నిర్మాణం చేపడతామన్నారు. మీకు ఆదుకోవటానికి ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగా ఉందన్నారు. అలాగే మీకు సహాయ సహకారాలు అందించుటకు ఎల్లవేళల్లో నేనున్నానని వివరించారు. నిరాశ్రయులైన వారికి ప్రభుత్వం ప్రకటించిన 25కిలోల బస్తా బియ్యంతో పాటు నిత్యావసర సరకులను శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి అందించారు. ఎంఎల్‌ఏతో పాటు తహశీల్దార్ భార్గవి మండల అధికారులు, గ్రామ కార్యదర్శులు, మండల పార్టీ అధ్యక్షుడు పేరం నాగరాజు నాయుడు, మాజీ జడ్‌పిటిసి పేరం ధనంజయులు నాయుడు, మాజీ మండల అధ్యక్షుడు పొన్నారావు తదితరులున్నారు.

# ఆంధ్రప్రదేశ్ మహిళా కాంగ్రెస్ జాతీయ పరిశీలకురాలిగా అదితా స్వప్న



హైదరాబాద్,అక్టోబరు 29,ప్రభాతవార్త: ఆం ధ్రప్రదేశ్ మహిళా కాంగ్రెస్ జాతీయ పరిశీల కురాలిగా అదితా స్వప్న నియమితుల య్యారు. ఈమేరకు అఖిల భారత మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కా లాంబా ఆంధ్రప్రదేశ్ మహిళా కాంగ్రెస్ జాతీయ పరిశీ లకురాలిగా బి.అదితా స్వప్నను నియమిస్తూ బుధవారం ఉత్త ర్వులు అందించారు.గతంలో అదితా స్వప్న బీహార్, పుదుచ్చేరి ,అండమాన్,నికోబార్ దీవులకు జాతీయ పరిశీలకురాలిగా విజయవం తంగా పని చేశారు. ఆమె అంకిత భావం, సామర్థ్యంను కాంగ్రెస్ అగ్రనేతల రాహుల్ గాంధీ గుర్తించి, ఆంధ్రప్రదేశ్ బాధ్యతను ఇప్పుడు ఆమెకు అదనంగా అప్పగిం చాలని సూచించడంతో ఈ నియామకం జరిగింది. అదితా స్వప్న మాట్లాడుతూ నాపై విశ్వాసం ఉంచి నూతన బాధ్యతను అప్పగించినందుకు రాహుల్ గాంధీకి, అల్కా లాంబాకు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలి పారు. ఆమె నాయకత్వంలో, ఆంధ్రప్రదేశ్‌లో మహిళా కాంగ్రెస్‌ను బలోపేతం చేయడానికి, రాహుల్ గాంధీ దార్శనికత, నాయకత్వాన్ని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తానని అన్నారు.

# కసాపురం శ్రీనెట్టికంటి ఆంజనేయస్వామి దేవాలయంలో రాజగోపురముల శిఖర ప్రతిష్ఠ మహోత్సవాలు

గుంతకల్లు, అక్టోబరు 29 ప్రభాతవార్త: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కసాపురం శ్రీనెట్టికంటి ఆంజనేయస్వామి దేవాలయంలో రాజగోపురముల శిఖర ప్రతిష్ఠ మహోత్సవాలు బుధవారం భక్తి శ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. శిఖర కలశాలకు నిర్వహించిన ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, ఆయన సోదరుడు గుమ్మనూరు నారాయణస్వామి పాల్గొన్నారు. ఉదయం వేదపండితులు శ్రీసీతారామ లక్ష్మణ సహిత నెట్టికంటి ఆంజనేయస్వామి ఉత్సవ మూర్తులకు పూజలు నిర్వహించారు. ప్రాతఃకాల ఆరాధన, పరిషత్ విజ్ఞాపన, రక్షాబంధనం, మృత్సంగ్రహణ, యాగశాల ప్రవేశం, గోపూజ, అగ్ని ప్రతిష్ఠ, రామాయణ, చతుర్వేద పారాయణములు, 18 కలశములకు పంచగవ్య స్వపనం, అర్చన, పూర్ణాహుతి, మంగళా శాసనంతో పాటు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

### కన్నుల పండువగా సాగిన నగర శోభాయాత్ర

పాత గుంతకల్లు వద్ద వెలసిన ఆంజనేయస్వామి దేవాలయం నుండి నిర్వహించిన హనుమాన్ నగర శోభాయాత్ర కన్నుల పండువగా సాగింది. శ్రీవిష్ణు సహస్రనామ స్తోత్ర, రామాయణ, చతుర్వేద పారాయణములు, మహా కుంభ స్థాపన, ద్వారా తోరణ ధ్వజ కుంభారాధన, ఉప కుంభారాధనలు నిర్వహించారు. అగ్నిముఖము దిశగా 18 కలశాలు, ఉత్సవ మూర్తులను అశేష భక్త జనసంద్రం మధ్య ఊరేగించారు. చిన్నారుల వేషధారణ, మహిళల కోలాటం, గొరవయ్యల నృత్య ప్రదర్శన ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, ఆయన సోదరులు గుమ్మనూరు నారాయణస్వామి, గుమ్మనూరు శ్రీనివాసులు, తహశీల్దార్ రమాదేవి, అనువంశక ధర్మకర్త సుగుణమ్మ, కార్యనిర్వాహక అధికారి మేడేపల్లి విజయరాజు, ఆలయ అధికారులు వెంకటేశ్వర్లు, టిడిపి పట్టణ అధ్యక్షుడు గుణశేఖర్, మండల కన్వీనర్ రామన్నచౌదరి, నాయకులు బండారు ఆనంద్, తలారి మస్తానప్ప, బిజెపి నాయకులు శేఖన్న, కొలిమి రామాంజనేయులు, భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.






బైక్‌రైడ్‌ను ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ డా॥ కంచర్లశ్రీకాంత్

# సామాజిక సేవలో యువత భాగస్వామ్యం

### - ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్

కుప్పం, అక్టోబరు 29 ప్రభాతవార్త: యువత సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాల్సిన అవసరం ఉందని ప్రభుత్వ విప్, కడ పిఎసి ఛైర్మన్ డా॥ కంచర్లశ్రీకాంత్ పేర్కొన్నారు. బుధవారం కుప్పంకు చెందిన ముగ్గురు యువకులు కుప్పం నుంచి శ్రీకాకుళం దాకా చేపట్టిన గ్రేట్ ఆంధ్రా రైడ్ కార్యక్రమాన్ని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. కుప్పం యువకులు తమ పర్యటనలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలకు ప్లాస్టిక్ ఫ్రీ లక్ష్యంతో అవగాహన కల్పిస్తారని ఇది మంచి కార్యక్రమం అన్నారు. యువకుల యాత్ర విజయవంతం కావాలని ఆయన ఆకాంక్షించారు.కార్యక్రమంలో ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం,పికెఎం ఉడా ఛైర్మన్ డా॥ బిఆర్‌సురేష్‌బాబు, కడ సభ్యులు రాజ్‌కుమార్, సుగుణమ్మ, మున్సిపల్ ఛైర్మన్ సెల్వరాజ్, మున్సిపల్ టిడిపి అధ్యక్షుడు కాణిపాకం వెంకటేష్, క్లస్టర్ ఇన్‌చార్జ్ కన్నన్, కార్పోరేషన్ డైరెక్టర్లు వేణుగోపాల్,తిరుమగళ్,రెస్కో డైరెక్టర్ ఆర్ముగం,మాజీ ఎంపిపి డా॥ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో స్వేచ్ఛగా జీవిస్తున్నా

### బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా

న్యూఢిల్లీ, అక్టోబరు 29: భారత్‌లో స్వేచ్ఛగా ఉండగలుగుతున్నానని, అయితే తన కుటుంబానికి ఎదురయ్యే హింసాత్మక ఘటనల చరిత్రకారణంగా కొంత అప్రమత్తంగా ఉంటున్నట్లు బంగ్లాదేశ్ మాజీ ప్రధానమంత్రి షేక్ హసీనా అన్నారు. బంగ్లదేశ్‌లో జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో తన పార్టీని నిషేధిస్తే మిలియన్లకొద్దీ బంగ్లాజనాభా ఎన్నికలను బహిష్కరిస్తారని ఆమె హెచ్చరించారు. అంతర్జాతీయ మీడియా సంస్థలకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె మాట్లా డుతూ తనవల్లనే బంగ్లాదేశ్‌లో అశాంతి పెరిగిందన్న ఆరోపణలను కొట్టిపారేసారు. 2024 జులై, ఆగస్టునెలల్లో ఎగిసిన నిరసనలకు క్షమాపణలు చెప్పాల్సిన పనిలేదని, ఇదంతా జాతివ్యతిరేక కుట్రలని ఆమె ఆరోపించారు. ఢిల్లీలో తాను స్వేచ్ఛగా నివసిస్తున్నానని, కుటుంబ గత ఘటనల చరిత్రకారణంగా బయటకు వెళ్లలేకపోతున్నట్లు చెప్పారు. ఆనాటి బంగ్లాదేశ్ ఆర్మీచీఫ్ వకార్‌ఉజ్‌జమాన్ సలహా మేరకు షేక్ హసీనా బంగ్లాను వీడి భారత్‌కు వచ్చేసారు. తాను బంగ్లాదేశ్‌కు వెళ్లబోనని, తన పార్టీని నిషేధించి అధికారంలోకి వచ్చిన ఏపా లనలో అయినా కూడా తాను బంగ్లాదేశ్‌కువెళ్లనని భారత్‌లోనే ఉంటానని ఆమె స్పష్టంచేసారు. అయితే తాను స్వదేశానికి వెళ్లాలని ఎంతగానో తపిస్తున్నట్లు ఆమె చెప్పారు. సహేతుకమైన ప్రభుత్వం అన్ని పార్టీలను గౌరవించేప్రభుత్వం, రాజ్యాంగ నిబద్ధతను కాపాడే ప్రభుత్వం ఉన్నట్లయితే కచ్చితంగా తాను బంగ్లాదేశ్‌కు వెళతానని చెప్పారు.

# తెలుగు వర్సిటీ విస్తృతదిశగా ముందడుగు

### పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఎపి ఉపాధ్యక్షుడు ఆచార్య డా. మునిరత్నంనాయుడు

ఉత్తమ గ్రంథాలకు సాహితీ పురస్కారాల ప్రదానం




హైదరాబాద్ (నాంపల్లి), అక్టోబరు 29 ప్రభాతవార్త : తెలుగు విశ్వవిద్యాలయం కేవలం ఇరు తెలుగు రాష్ట్రాలకే పరిమితం కాకుండా విశ్వవ్యాప్త విస్తృ తదిశగా అడుగులు వేసేందుకు కృషిచేస్తున్నట్లు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, రాజమహేంద్రవరం, ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యక్షుడు ఆచార్య డి.మునిరత్నం నాయుడు అన్నారు. సమైక్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన తర్వాత విభజన చట్టం ప్రకారం ఉభయ తెలుగురాష్ట్రాల్లో వేర్వేరు పేర్లతో తెలుగు విశ్వవిద్యాలయం పూర్తిస్థాయిలో ఏర్పడడం శుభసూచక మన్నారు. సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాల యంలో బుధవారం సాయంత్రం 2023 సంవత్సరానికిగాను తెలుగు సాహిత్యంలోని వివిధ ప్రక్రియల్లో ఉత్తమ గ్రంథాలకు సాహితీ పుర స్కారాల ప్రదానోత్సవం జరిగింది. విశ్వవిద్యాల యం ఉపాధ్యక్షుడు ఆచార్య వెలుదండ నిత్యానందరావు సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఆచార్య డి.మునిరత్నం నాయుడు ముఖ్యఅతిథిగా విచ్చేసి విశిష్ట అతిథులు ఎస్. రమేష్, విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య కోట్ల హనుమంతరావు, విస్తరణ సేవావిభాగం అసిస్టెంట్ డైరెక్టర్ రింగు రామమూర్తి తదితరులతో కలిసి 2023 సంవత్సరానికిగాను తెలుగు సాహిత్యంలోని వివిధ ప్రక్రియల్లో ఎంపికైన ఉత్తమ గ్రంథ రచయితలను ఘనంగా సత్కరించి సాహితీ పురస్కారాలు, ఒక్కొక్కరికి రూ.20,116 నగదు పారితోషికం ప్రదానంచేసి అభినందించి ప్రసంగించారు. ముందుగా హను మంతరావు పురస్కార గ్రహీతలను సభకు పరిచయం చేయగా రామమూర్తి సమన్వయకర్తగా వ్యవహరించారు.

చివరిగా ఈ నెల 31న ఉద్యోగ విరమణ పొందుతున్న రింగు రామమూర్తిని ఉపాధ్యక్షుడు ఘనంగా సత్క రించారు.సాహితీ పురస్కార గ్రహీతలలో పద్యకవిత ప్రక్రియలోని ఉత్తమ గ్రంథం ధర్మపురీ వైభవం రచయిత ఒజ్జల నరహరిశర్మ; వచన కవిత నేను యౌగిక కావ్యం విశ్వర్షి వాసిలి; గేయకవిత తెలంగాణ రుబాయిలు డా. ఏనుగు నరసింహారెడ్డి; బాలసాహిత్యం చందమామ చెప్పిన కథలు డా. ఎం.హరికిషన్; కథ నా నుండి మన వరకు డా. టి.సం పత్‌కు మార్; నవల మాదిగ కొలుపు ఆచార్య పులికొండ సుబ్బాంచారి; సాహిత్య విమర్శ ద్విక్చక్రం ఆదెపు లక్ష్మీపతి; నాటకం రచ్చబండ రావుల పుల్లాచారి; అనువాదం మృత్యుంజయుడు డా. టి.సి.వసంత; వచన రచన తిరుపతి కథలు ఆచార్య వేట శ్రీనివాసులురెడ్డి; రచయిత్రి ఉత్తమ గ్రంథం స్వతంత్రత నుండి స్వాతంత్ర్యానికి డా. జంధ్యాల కనకదుర్గలు ఉన్నారు.

30-10pg10.qxd:30-10pg10.qxd 1/1/02 6:43 AM Page 1



# మహిళల వన్డే వరల్డ్ కప్‌లో భారత్ ఫైనల్ చేరేనా?

## వర్షం ఎఫెక్ట్: ఆసిస్‌తో నేటి సెమీస్ సందిగ్ధం!





**న్యూఢిల్లీ:** మహిళల వన్డే వరల్డ్ కప్-2025 ఫైనల్‌కు చేరుకునే విషయంలో టీమిండియా క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటోంది. నేడు ఆస్ట్రేలియాతో సెమీఫైనల్ మ్యాచ్ జరగాల్సి ఉండగా, వర్షం కారణంగా అది జరగడంపై సందిగ్ధత నెలకొంది. మర్నాడు రిజర్వ్ డే రోజున కూడా వర్షం పడే ఛాన్స్ ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. మహిళల వన్డే ప్రపంచ కప్‌లో భారత్ వర్సెస్ ఆస్ట్రేలియా మధ్య రెండవ సెమీఫైనల్ మ్యాచ్ ఈ నెల 30న జరుగుతుంది. నవీ ముంబైలోని డీవై పాటిల్ స్పోర్ట్స్ అకాడమీలో జరిగే ఈ మ్యాచ్ కోసం రెండు జట్లు మైదానంలో తీవ్రంగా కృషి చేస్తున్నాయి. ఇంతలో, ఈ మ్యాచ్ గురించి వాతావరణ శాఖ కీలక సమాచారం అందించింది. వర్షం మ్యాచ్‌కు అంతరాయం కలిగించే అవకాశాలు ఉన్నట్లు సంకేతాలు ఇచ్చింది. కొంకణ్‌కు దక్షిణంగా ఉన్న అల్పపీడన ప్రాంతం కారణంగా ముంబైలో అడపాదడపా వర్షాలు కురుస్తున్నాయి. రాబోయే 48-72 గంటల్లో ముంబైలో బలమైన గాలులతో కూడిన భారీ వర్షం కురిసే అవకాశం ఉంది. ఇది భారత్ వర్సెస్ ఆస్ట్రేలియా మధ్య జరిగే రెండవ సెమీఫైనల్‌ను ప్రభావితం చేసే వీలుంది. ఈ నెల 30న మ్యాచ్ జరిగే సమయంలో నవీ ముంబైలో మధ్యాహ్నం వర్షం పడే అవకాశం 69 శాతం ఉంది. ఈ రోజు మొత్తం 3.8 మి.మీ. వర్షం పడే వీలుంది. అయితే సెమీఫైనల్స్, ఫైనల్స్ కోసం నిర్వాహకులు రిజర్వ్ డేలు కేటాయించారు. కానీ, అక్టోబర్ 31న నవీ ముంబైలో కూడా వర్షం పడే అవకాశం ఉంది. దీని వలన మ్యాచ్‌రద్దు అయ్యే అవకాశం ఉంది. రిజర్వ్‌డే రోజున వర్షం కారణంగా భారత్, ఆస్ట్రేలియా మధ్య మ్యాచ్ జరగకపోతే, అది ఆస్ట్రేలియాకు ప్రత్యక్ష ప్రయోజనం చేకూరుస్తుంది. ఎందుకంటే, ఈ టోర్నమెంట్‌లో ఇప్పటివరకు వారు ఒక్క మ్యాచ్‌కూడా ఓడిపోలేదు. వర్షంకారణంగా మ్యాచ్‌రద్దు అయితే, పాయింట్ల పట్టిక ఆధారంగా ఫైనల్ నిర్ణయించబడుతుంది. అంటే, అత్యధిక పాయింట్లు సాధించిన జట్టు ఫైనల్‌కు చేరుకుంటుంది. ఈ విధంగా, ఆస్ట్రేలియా 13 పాయింట్లతో పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో ఉండగా, భారతదేశం 6 పాయింట్లతో నాల్గవ స్థానంలో ఉంది. ఈ సందర్భంలో, ఆస్ట్రేలియా ఫైనల్‌కు చేరుకుంటుంది. ఈ నేపథ్యంలో సెమీఫైనల్ జరిగే రోజున వర్షం రాకుండా ఉండాలని క్రికెట్ అభిమానులు కోరుకుంటున్నారు.



# పారిస్ మాస్టర్స్‌లో అల్కరాజ్ ఘోర ఓటమి



**న్యూఢిల్లీ:** పారిస్ మాస్టర్స్‌లో ప్రపంచ నంబర్ 1 కార్లోస్ అల్కరాజ్ ఓటమిపాలయ్యాడు. కామెరాన్ నోరీ చేతిలో ఘోర పరాజయం చెందాడు. బ్రిటన్‌కు చెందిన కామెరాన్ వరల్డ్ టాప్ సీడ్ కార్లోస్ అల్కరాజ్‌ను 4-6, 6-3, 6-4 తేడాతో ఓడించి మూడో రౌండ్‌కు చేరుకుని ఎటిపి మాస్టర్స్ 1000 స్థాయిలో స్పెయిన్ ఆటగాడు 17 మ్యాచ్‌ల విజయ పరంపరకు ముగింపు పలికాడు. టోక్యోలో సీజన్‌లో తన ఎనిమిదో టైటిల్‌ను గెలుచుకున్న తర్వాత, ఆరుసార్లు గ్రాండ్‌స్లామ్ ఛాంపియన్ అయిన అల్కరాజ్ తన ఆటకు దూరంగా ఉన్నాడు. తదుపరి పారిస్ మాస్టర్స్‌లో కామెరాన్‌తో జరిగిన మ్యాచ్‌లో 54 అనవసర తప్పిదాలు చేశాడు. మొదటి సెట్ గెలిచిన తర్వాత, అల్కరాజ్ జోరును కొనసాగించడంలో విఫలమయ్యాడు. అయితే నోరీ క్రమంగా ఆత్మవిశ్వాసాన్ని పెంచుకున్నాడు. ప్రపంచ 31వ ర్యాంక్ ఆటగాడైన కామెరాన్ చివరి సెట్‌లోని ఏడవ గేమ్‌లో రెండు బ్రేక్ పాయింట్లను కాపాడుకున్నాడు మరియు రెండు గంటల 22 నిమిషాల తర్వాత మ్యాచ్‌ను కైవసం చేసుకోవడానికి సర్వ్‌ను పట్టుకున్నాడు. మార్చి తర్వాత ఫైనల్‌కు ముందు అల్కరాజ్ ఓటమి మొదటిసారి. మయామి ఓపెన్ వరకు సాగిన అతని ఆధిపత్యం మాస్టర్స్ 1000 టోర్నమెంట్‌తో నిలిపివేసాడు, ఈ సమయంలో అతను మోంటే కార్లో, రోమ్ మరియు సిన్సినాటి టైటిళ్లను గెలుచుకున్నాడు. ఈ వారం ఇటలీకి చెందిన జానిక్ సిన్నర్ పారిస్ టైటిల్‌ను కైవసం చేసుకుంటే అల్కరాజ్ సంవత్సరాంతపు ప్రపంచ నంబర్ వన్ స్థానాన్ని కోల్పోయే ప్రమాదం ఉంది.

ఆట

## కెనడియన్ మహిళల ఓపెన్

# అనాహత్ సంచలన విక్టరీ

**న్యూఢిల్లీ:** కెనడియన్ మహిళల ఓపెన్-2025లో భారత్‌కు చెందిన టీనేజ్ సంచలనం అనహాత్ సింగ్ సంచలన విజయం సాధించింది. 2025 కెనడియన్ ఉమెన్స్ ఓపెన్‌లో అనాహత్ సింగ్ ప్రపంచ నం.7 బెల్జియంకు చెందిన టిన్నె గిలిస్‌ను ఓడించి మరో భారీ విజయాన్ని నమోదు చేసింది. 17 ఏళ్ల ఆమె డిఫెండింగ్ ఛాంపియన్ మరియు మాజీ ప్రపంచ క్రీడల ఛాంపియన్ బెల్జియన్ సూపర్ స్టార్‌ను వరుస గేమ్‌లలో 12-10, 11-9, 11-9 తేడాతో ఓడించి తన తొలి పిఎస్ఎ సిల్వర్ సెమీఫైనల్‌కు చేరుకుంది. ఇది అనాహత్ కెరీర్‌లో అతిపెద్ద విజయమే కాకుండా మొదటిసారిగా, ఆమె ప్రపంచంలోనే టాప్10 ర్యాంక్‌లో ఉన్న క్రీడాకారిణిని ఓడించింది. 16వ రౌండ్‌లో ఫ్రాన్స్‌కు చెందిన మెలిస్సా అల్వెస్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లో టాప్ 20లో ఉన్న క్రీడాకారిణిపై 3-1 తేడాతో విజయం సాధించిన తర్వాత ఈ టోర్నమెంట్‌లో అనాహత్ సాధించిన రెండవ ప్రధాన విజయం ఇది. ఇప్పుడు సెమీఫైనల్‌లో, అనహాత్ ఇంగ్లాండ్‌కు చెందిన 4వ సీడ్ గినా కెన్నెడీతో తలపడనుంది, ఆమె కెనడియన్ నంబర్ 1 హోలీ నాటన్‌పై విజయం తర్వాత ఇంటి ఆశలను తుడిచిపెట్టుకుంది.

# ఆసియా యూత్ గేమ్స్‌లో ఫైనల్స్‌కు ఆరుగురు బాక్సర్లు

**న్యూఢిల్లీ:** ఆసియా యూత్ గేమ్స్-2025లో భారత యువ బాక్సర్లు సత్తా చాటారు. ఐదుగురు బాలికలు మరియు ఒక బాలుడు సహా ఆరుగురు బాక్సర్లు ఫైనల్స్‌కు దూసుకెళ్లారు. అలాగే పురుషుల విభాగంలో అనంత్ దేశ్‌ముఖ్ బలమైన సెమీఫైనల్ పరుగు తర్వాత భారత్ ఒక కాంస్య పతకాన్ని కూడా నిర్ధారించింది. బహ్రెయిన్‌లోని మనామాలో జరిగిన బాలికల సెమీఫైనల్లో, ఖుషీ చంద్ (46 కిలోలు) మంగోలియాపై 5:0 తేడాతో విజయం సాధించి భారత ఆధిపత్య పరుగును ప్రారంభించింది. ఆ తర్వాత చంద్రిక భోరేషి పూజారి (54 కిలోలు) తన ప్రత్యర్థి కజకిస్తాన్‌పై 5:0 తేడాతో విజయం సాధించగా, హర్నూర్ కౌర్ (66 కిలోలు) అద్భుతమైన సంయమనం, ఎదురుదాడి ప్రదర్శించి చైనీస్ తైపీని (5:0) ఓడించగా, అన్షిక (+80 కిలోలు) మరో క్లీన్ స్వీప్‌లో చైనాను చిత్తు చేసింది. ఇక సెషన్ 2లో, అహానా (50 కిలోలు) ఉజ్బెకిస్తాన్ నుండి వచ్చిన కఠినమైన సవాలును అధిగమించి పట్టుదలను ప్రదర్శించి 3:2 తేడాతో గెలిచింది.



అలాగే బాలుర విభాగంలో లాంచెన్‌బా సింగ్ మోయిబుంగ్‌ఖోంగ్‌బామ్ (50 కిలోలు) పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ కొరియాపై 5:0 ఏకగ్రీవ విజయంతో తన అద్భుతమైన ఫామ్‌ను కొనసాగించి ఫైనల్స్‌లోకి ప్రవేశించాడు.

అలాగే అనంత్ దేశ్‌ముఖ్ (66 కిలోలు) కజకిస్తాన్‌కు చెందిన బలమైన ప్రత్యర్థిపై పోరాడినా సెమీఫైనల్‌లో ఓడి కాంస్య పతకంతో సరిపెట్టుకోవలసి వచ్చింది. దీంతో ఆరుగురు ఫైనలిస్టులతో పాటు, ఒక కాంస్య పతకంతో భారత్ అత్యంత విజయవంతమైన యూత్ బాక్సింగ్ ప్రచారంలో ఒకటిగా నమోదు చేసింది.

## వరుణుడి ఎఫెక్ట్

# ఆసీస్‌తో తొలి టి20 రద్దు

### భారత్ 9.4 ఓవర్ల 97 రన్స్ వద్ద బ్రేక్

**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియా, భారత్ మధ్య జరిగిన ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో తొలి మ్యాచ్ వర్షం కారణంగా అర్థంతరంగా రద్దు అయ్యింది. కాన్‌బెర్రాలోని మనుకా ఓవల్ వేది కగా బుధవారం జరిగిన తొలి టీ20 మ్యాచ్ వరుణుడు అడ్డుతగలడంతో, రెండు పవర్‌హౌస్ జట్ల మధ్య పోరు అర్థంతరంగా నిలిచిపోయింది. ఆస్ట్రేలియా కెప్టెన్ మిచెల్ మార్ష్ టాస్ గెలిచి ముందుగా బౌలింగ్ ఎంచుకున్నాడు. భారత జట్టు ఇన్నింగ్స్ ప్రారంభమైన కాసేపటికే వర్షం అంతరాయం కలిగించింది. కొంత విరామం తర్వాత ఆటను ఒక్కో జట్టుకు 18 ఓవర్లకు కుదించారు. బ్యాటింగ్‌కు దిగిన భారత్



ఓపెనర్ అభిషేక్ శర్మ (19 పరుగులు) త్వరగా ఔటైనా, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, శుభ్‌మన్ గిల్ అద్భుతమైన బ్యాటింగ్‌తో అలరించారు. వీరిద్దరూ దూకుడుగా ఆడుతూ ఆస్ట్రేలియా బౌలర్లను ఒత్తిడిలోకి నెట్టారు. ముఖ్యంగా సూర్యకుమార్ యాదవ్ (24 బంతుల్లో 39 పరుగులు) తనదైన శైలిలో సిక్సర్లు, బౌండరీలతో అభిమానులను ఉర్రూతలూగించాడు. గిల్ (20 బంతుల్లో 37 పరుగులు) కూడా అతనికి చక్కటి సహకారం అందించాడు. భారత జట్టు 9.4 ఓవర్లలో 1 వికెట్ నష్టానికి 97 పరుగులు చేసిన తరుణంలో, వర్షం మళ్లీ ప్రారంభమైంది.

ఈసారి వర్షం తీవ్రత ఎక్కువగా ఉండడంతో, ఆట నిలిచిపోయింది. వర్షం తగ్గుముఖం పడుతుందని ఎదురుచూసినప్పటికీ తగ్గకపోవడం అంపైర్లు మ్యాచ్‌ను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. కాగా ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో రెండవ టీ20 మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్‌లో ఈ నెల 31 న జరగనుంది.

# ఐపిఒకు సిద్ధమవుతున్న ఆకాశ ఎయిర్‌లైన్స్

**న్యూఢిల్లీ, అక్టోబరు 29:** దేశీయ విమానయాన సంస్థ ఆకాస ఎయిర్ వచ్చే ఐదేళ్లలో ఐపిఒకు రావాలనినిర్ణయించింది. వచ్చే ఏడాది రెండో అర్ధసంవత్సరంనుంచి కూడా పైలట్లను నియమించుకునేందుకు కసరత్తులు ప్రారంభించినట్లు సంస్థ సిఇఒ వెల్లడించారు. నష్టాల్లో నడుస్తున్న ఆకాశ భారత్‌లో మూడో అతిపెద్ద ఎయిర్‌లైన్‌గా నిలుస్తోంది. బోయింగ్‌నుంచి విమానాల డెలివరీలో ఉన్న జాప్యం కారణంగా పైలట్లకు సరిపడా విధుల్లేవు.

అంతేకాకుండా వారానికి ఏడురోజులప నిపై వర్క్‌ఫోర్స్ సమ్మెకూడా సంస్థకు కొంత సమస్యలు తెచ్చిపెట్టింది. బోయింగ్ జాప్యాలే తమకు ప్రధాన సమస్యగా ఉన్నట్లు సంస్థ ఎగ్జిక్యూటివ్‌లు చెపుతున్నారు. వచ్చే 60 రోజుల్లో పైలట్లు నూరుశాతం పనిగంటలు



నిర్వర్తిస్తారని, వారంతా కాక్‌పిట్‌లోకి రాగలరని ఆకాశ సిఇఒ వినయ్‌దూబే వెల్లడించారు. ఐపిఒకు ముందు మూలధన సేకరణ అవసరం లేదని ఇప్పటికే రహస్యమార్గంలో నిధులు కొంతమేర సేకరించినట్లు సిఇఒ వివరించారు. మాకు 30 విమానాలు రావాల్సి ఉందని చెప్పిన సిఇఒ ఈ ఏడాది ఆకాశ ఎన్ని విమానాలు రాబడుతుందనన్దఇ మాత్రం చెప్పలేదు. 2026 అక్టోబరునాటికి ఆకాశకు మొత్తం 54 విమానాలు ఉంటాయని తెలుస్తోంది. 2027 మార్చి నాటికి అయితే మొత్తం 72 విమానాలు తమ సంస్థపేరిట ఉంటాయన్న ధీమాతో ఉంది.

## వాణిజ్యం

# ఈక్విటీ సూచీలకు ఎనర్జీ, మెటల్ స్టాక్స్ మద్దతు

### లాభాల్లో ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీ

**ముంబయి, అక్టోబరు 29:** స్టాక్ మార్కెట్లు మరోసారి లాభాల్లోనే ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్‌దోరణులు, ఇన్వెస్టర్ సెంటిమెంట్లు బలపడటంతో కొనుగోళ్లుపెరిగాయి. అంతేకాకుండా అమెరికా ఫెడ్‌రిజర్వు నిర్ణయాలపైనా ఇన్వెస్టర్లు ఆసక్తిచూపించారు. వీటితోపాటుగానే అమెరికా చైనా వాణిజ్య ఒప్పందం వంటివి కీలకం అయ్యాయి. నిఫ్టీ 26,050 స్థాయిని దాటింది. ఇంధనం, మెటల్‌స్టాక్స్ లాభాలకు మద్దతిచ్చాయి. బిఎస్ఇ సెన్సెక్స్ 368.97 పాయింట్లుపెరిగి 84,997.13 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 50 సూచీ 117.70 పాయింట్లుపెరిగి 26,053.90 పాయింట్లవద్ద నిలిచింది. ఆదాని పోర్ట్స్ అండ్ సెజ్ 2.78శాతం, ఆదాని



ఎ ంటర్‌ప్రైజెస్ 1.65శాతం, రిలయన్స్ 1.14శాతం పెరిగి సూచీలకు మద్దతుగా నిలిచాయి. బిఎస్ఇలో మిడ్‌క్యాప్‌సూచీ 0.68శాతం, స్మాల్‌క్యాప్‌సూచీ 0.56శాతం పెరిగింది. బిఎస్ఇలో 2446 స్టాక్స్ పెరిగితే 1727 స్టాక్స్ దిగజారాయి. 162 కంపెనీలు యధాతథంగా నిలిచాయి. విదేశీ కరెన్సీ మార్కెట్‌లో డాలరుతో రూపాయి మారకం విలువలు 88.29గా నడిచింది. ఎంసిఎక్స్‌లో పసిడి ఫ్యూచర్లు 1.55శాతంపెరిగి 1,21,530కి చేరాయి. అలాగే అమెరికా పదేళ్ల బాండ్లు 0.18శాతంపెరిగి 3.990గా నిలిచాయి. కమోడిటీ మార్కెట్లపరంగా బ్రెంట్ ముడిచమురు డిసెంబరు కాంనరటాక్టుల్లో 11 సెంట్లు లాభపడి 17శాతంపెరిగి బ్యారెల్‌కు 63.94 డాలర్లుగా నడిచింది. వరుణ్ బేవరేజెస్ 9.31శాతం పెరిగితే టాటాక్యాపిటల్ 1.37 శాతం క్షీణించింది. శ్రీసిమెంట్ 2.16శాతం, ఆదాని గ్రీన్ ఎనర్జీ 10.80 శాతం, ఆదాని టోటల్ గ్యాస్ 2.15శాతం, గో డిజిటల్‌జనరల్ ఇన్సూరెన్స్ 1.23శాతం, మహీంద్ర ఫైనాన్షియల్ సర్వీసెస్ 6.07శాతం పెరిగాయి. ఫిషర్ మెడికల్ వెంచర్స్ 7.24శాతం దూసుకువెళ్లింది. డిసిఎం శ్రీరామ్ కూడా 2.17శాతం, పిఎన్‌జిఎస్ గార్గి ఫ్యాషన్ జ్యూవెలరీ 20శాతం ఒక్కసారిగాపెరిగాయి. ఐపిఒలపరంగా ఓర్క్లా ఇండియా 1,24,14,260 షేర్లకు బిడ్లు సాధించింది. ఆఫర్‌లో 1,59,99,104 షేర్లను ప్రకటించింది. ఇష్యూలో 0.78రెట్లు కొనుగోళ్లు జరిగాయి.




# డిజిటల్ చెల్లింపుల్లో 'యుపిఐ' రికార్డు

**న్యూఢిల్లీ, అక్టోబరు 29:** భారత డిజిటల్ చెల్లింపుల రంగంలో యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్‌యూపీఐ తన రికార్డులు సృష్టిస్తోంది. 2025 మొదటి అర్ధభాగంలో యూపీఐ లావాదేవీల సంఖ్య గతేడాదితో పోలిస్తే 35 శాతం పెరిగి 106.36 బిలియన్లకు చేరింది. ఈ లావాదేవీల మొత్తం విలువ రూ. 143.34 లక్షల కోట్లుగా నమోదైంది.

దేశంలో డిజిటల్ చెల్లింపులు ప్రజల దైనందిన జీవితంలో ఎంతగా భాగమయ్యాయో ఈ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ఈ వివరాలను వరల్డ్‌లైన్ సంస్థ తన ఇండియా డిజిటల్ పేమెంట్స్ రిపోర్ట్ (బీ1 2025)ఖిలో బుధవారం వెల్లడించింది. యూపీఐ ద్వారా జరిగే సగటు లావాదేవీ విలువ తగ్గడం గమనార్హం.

2024 ప్రథమార్థంలో సగటున రూ. 1,478గా ఉన్న లావాదేవీ విలువ, 2025 ఇదే కాలంలో రూ. 1,348కి తగ్గింది. టీ కొట్టు, కిరాణా దుకాణం నుంచి ఆన్‌లైన్ షాపింగ్ వరకు చిన్న చిన్న, రోజువారీ కొనుగోళ్లకు ప్రజలు యూపీఐని ఎక్కువగా ఉపయోగిస్తున్నారని ఇది సూచిస్తోంది. ముఖ్యంగా వ్యక్తి నుంచి వ్యాపారికి (పి2బి) చేసే లావాదేవీలు 37 శాతం వృద్ధితో 67.01 బిలియన్లకు చేరాయి. దేశంలోని చిన్న, సూక్ష్మ వ్యాపారాలు డిజిటల్ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా మారాయని నివేదిక తెలిపింది. ప్రభుత్వ ప్రోత్సాహకాలతో భారత్‌లో ఇప్పుడు ప్రపంచంలోనే అతిపెద్ద మర్చంట్ నెట్‌వర్క్ ఏర్పడింది. ఈ వృద్ధికి అనుగుణంగా చెల్లింపుల మౌలిక సదుపాయాలు కూడా భారీగా పెరిగాయి. దేశంలో క్యూఆర్ కోడ్‌ల సంఖ్య 2024 జనవరితో పోలిస్తే 111 శాతం పెరిగి 2025 జూన్ నాటికి 678 మిలియన్లకు చేరింది.

అలాగే, పాయింట్‌ఆఫ్‌సేల్ (పీఓఎస్) టెర్మినళ్ల సంఖ్య 29 శాతం వృద్ధితో 11.2 మిలియన్లకు చేరుకుంది. మరోవైపు క్రెడిట్ కార్డుల వాడకం ప్రీమియం ఖర్చులకు సాధనంగా మారుతోంది. యాక్టివ్ క్రెడిట్ కార్డుల సంఖ్య 23 శాతం పెరిగింది.

అయితే, చిన్న చెల్లింపులు యూపీఐ వైపు మళ్లడంతో పీఓఎస్ వద్ద డెబిట్ కార్డుల వాడకం దాదాపు 8 శాతం తగ్గింది. మొత్తం మీద మొబైల్ చెల్లింపులు 30 శాతం వృద్ధితో 98.9 బిలియన్ల లావాదేవీలను నమోదు చేశాయి. వీటి విలువ రూ. 209.7 ట్రిలియన్లుగా ఉంది.

# విదేశీ పసిడినిల్వలను భారత్‌కు తరలిస్తున్న ఆర్బీఐ



**ముంబయి, అక్టోబరు 29:** భారత రిజర్వ్ బ్యాంక్ తన బంగారు నిల్వలను భారీగా స్వదేశానికి తరలిస్తోంది. విదేశీ ఖజానాల్లో దాచిన పసిడిని తిరిగి భారత్‌కు తీసుకు రావడంపై దృష్టి సారించింది. అంతర్జాతీయంగా పెరుగుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల నేపథ్యంలో ఇతర దేశాలు విధిస్తున్న ఆర్థిక ఆంక్షల నుంచి తమ ఆస్తులను కాపాడుకునేందుకే ఆర్‌బీఐ ఈ వ్యూహాత్మక నిర్ణయం తీసుకుంది. అధికారిక గణాంకాల ప్రకారం ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి ఆరు నెలల్లోనే ఆర్‌బీఐ సుమారు 64 టన్నుల బంగారాన్ని భారత్‌కు తరలించింది. సెప్టెంబర్ చివరి నాటికి భారత్ వద్ద మొత్తం 880.8 టన్నుల బంగారం నిల్వలు ఉండగా, అందులో 575.8 టన్నులు ఇప్పుడు దేశీయ ఖజానాల్లోనే భద్రంగా ఉన్నాయి. మిగిలిన 290.3 టన్నుల పసిడిని బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్, బ్యాంక్ ఫర్ ఇంటర్నేషనల్ సెటిల్‌మెంట్స్ వద్ద ఉంచారు. మరో 14 టన్నులు గోల్డ్ డిపాజిట్ స్కీమ్‌లలో ఉన్నాయి. రష్యాఉక్రెయిన్ యుద్ధం, ఆఫ్ఘనిస్థాన్‌ను తాలిబన్లు స్వాధీనం చేసుకున్న తర్వాత జీ7 దేశాలు ఆయా దేశాల విదేశీ మారక నిల్వలను స్తంభింపజేసిన విషయం తెలిసిందే. ఈ పరిణామాల తర్వాత 2023 మార్చి నుంచి ఆర్‌బీఐ విదేశాల నుంచి ఏకంగా 274 టన్నుల బంగారాన్ని స్వదేశానికి తీసుకొచ్చింది. విదేశాల్లోని ఆస్తుల భద్రతపై ఆందోళనల కారణంగానే ఆర్‌బీఐ ఈ చర్యలు చేపట్టింది. బుధవారం భారత మార్కెట్లలో బంగారం ధరలు పెరిగాయి. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లపై నిర్ణయం వెలువరించనున్న నేపథ్యంలో అంతర్జాతీయ మార్కెట్లలో పసిడి ధరలు పెరగడం దేశీయ మార్కెట్లపై ప్రభావం చూపింది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ లో 10 గ్రాముల బంగారం ధర ఫ్లాట్‌గా రూ.1,19,647 వద్ద ప్రారంభమై, ఆ తర్వాత 0.34 శాతం (రూ.401) పెరిగి రూ.1,20,047 వద్ద ట్రేడ్ అయింది. వెండి ధర కూడా కిలోకు 0.69 శాతం (రూ.989) పెరిగి రూ.1,45,331కి చేరింది. అంతర్జాతీయ మార్కెట్‌లో స్పాట్ గోల్డ్ ఔన్సుపై 0.2 శాతం పెరిగి 3,957.42 డాలర్ల వద్ద ఉంది. ఈ ఏడాదిలో ఇప్పటివరకు బంగారం ధరలు దాదాపు 52 శాతం పెరిగాయి. అక్టోబర్ 20న ఔన్సుకు 4,381.21 డాలర్ల ఆల్‌టైమ్ గరిష్ఠాన్ని తాకింది. ప్రపంచవ్యాప్త అనిశ్చితి, వడ్డీ రేట్ల కోతపై అంచనాలు, ఆర్‌బీఐ వంటి కేంద్ర బ్యాంకులు కొనుగోళ్లు కొనసాగించడమే ఈ పెరుగుదలకు ప్రధాన కారణాలుగా నిలుస్తున్నాయి.

# రూ.1500 కోట్ల ఐపిఒకు బోట్ సిద్ధం!

**ముంబయి, అక్టోబరు 29:** దేశీయ ఎలక్ట్రానిక్స్ కంపెనీ బోట్ రూ.1500 కోట్ల పబ్లిక్ ఆఫరింగ్‌కు సెబీ ఆమోదం సాధించింది. ఐపిఒ తాజా ఇష్యూగారూ.500 కోట్లు సమీకరించేందుకు నిర్ణయించింది. అలాగే ఆఫర్ ఫర్‌సేల్ ద్వారా రూ.1000 కోట్లు ప్రస్తుత ఇన్వెస్టర్లనుంచి సమీకరించనున్నట్లు కంపెనీ ప్రకటించింది. ఒఎఫ్ఎస్ విభాగంలో సమీర్ అశోక్ మెహతా రూ.75 కోట్లవిలువైన షేర్లను విక్రయిస్తారు.



అలాగే అమన్ గుప్తా రూ.225 కోట్లు, సౌత్‌లేక్ ఇన్వెస్ట్‌మెంట్ రూ.500 కోట్లు షేర్లను విక్రయిస్తుండగా రూ.150 కోట్లు ఫైర్‌సైడ్ వెంచర్స్ ఇన్వెస్ట్‌మెంట్స్ ఫండ్-1, మరో 50 కోట్లు క్వాల్‌కామ్ వెంచర్స్ ఐపిఒలో విక్రయించనున్నాయి. 2013లో గురుగ్రామ్‌లో స్థాపించిన బోట్ ఆడియోగేర్లు, స్మార్ట్ వేరబుల్స్, వ్యక్తిగత గ్రూమింగ్ ఉత్పత్తులతోపాటు మొబైల్ యాక్సెసరీస్‌ను కూడా తయారీ విక్రయాలుచేపట్టింది. గతంలో రూ.2వేల కోట్ల ఐపిఒకు దరఖాస్తుఉచేసింది. ఇందులో 900 కోట్లు తాజా ఇష్యూగాను, ఒఎఫ్ఎస్ 1100 కోట్లుగాను ప్రకటించింది. అయితే బోట్ 2025లో లాభదాయకత సంస్థగా మారింది. నష్టాలను తగ్గించుకుంటూ వస్తోంది. రూ.60 కోట్లనుంచి తగ్గుగత వస్తోంది. రాబడులు 3098 కోట్లకు పెరిగాయి. ఆడియోవిభాగంలోనే అమ్మకాలు పెరగడంతో విపరీతమైన రాబడులు సాధించగలిగింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.



# మొంథా 'తుఫాన్' సహాయక చర్యలు భేష్

**ఇళ్ల మరమ్మతులకు ఆర్థిక సహాయం, పశుదాణాపై 50శాతం సబ్సిడీ : ఏపీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు**

(ప్రభాతవార్త- విశాఖపట్నం)

మొంథా తుఫాను నష్టం భగవంతుని దయవల్ల తక్కువతో బయట పడ్డామని ఏపీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు వివరించారు. బుధవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ముందుగానే తీవ్రతను అంచనా వేసి ప్రభుత్వ 10వ పేజీలో

## అనంతగిరి మండలంలో పొంగి పొర్లుతున్న గెడ్డలు

**కొట్టుకుపోయిన తాడిగుడ జలపాతంకు వెళ్లే రహదారిలో కల్వర్టు -పులుసు మామిడి దగ్గర రైగండువా ప్రాంతంలో రహదారికి అడ్డంగా బండరాళ్లు -దాదాపు 110 గ్రామాలకు రాకపోకలు బంద్**





అనంతగిరి(అల్లూరి జిల్లా), అక్టోబర్ 29, ప్రభాతవార్త

మొంథా తుఫాన్ బీభత్సానికి అనంతగిరి మండలంలో గెడ్డలు పొంగి పొర్లు తుండడంతో.. దాదాపు 110 గ్రామాలకు రాకపోకలు బంద్ అయ్యాయి. తాడి గుడ జలపాతంకు వెళ్లే రహదారిలో కల్వర్టు పూర్తిగా కొట్టుకుపోయింది. మారు మూల గ్రామాల గిరిజనుల జనజీవనం స్తంభించింది. అరకులోయ చోంపికి వెళ్లే మార్గంలో వరద నీటి ఉధృత అధికమవడంతో..అటువైపు రాక పోకలను రెవె న్యూ, పోలీసు అధికారులు నిషేధించారు. దీంతో.. 45 గ్రామాలకు రాకపోక లు బంద్ అయ్యాయి. కాగా, మరోపక్క లుంగుపార్తి పంచాయతీ పులుసు మామిడి దగ్గర రైగండువా ప్రాంతంలో కొండచరియలు విరిగి పెద్ద పెద్ద బండ రాళ్లు రహదారికి అడ్డంగా పడడంతో.. సమీపంలోని 5 పంచాయతీ పరిధిలో వున్న 73గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో గిరిజనులు పడుతున్నారు.

# చిరుజల్లులతో ఉపశమనం



**కూలిన వృక్షాలు తొలగింపు.. విద్యుత్ పున:రుద్ధరణ చర్యల విధుల్లో యంత్రాంగం ఎగసిపడుతున్న సముద్రపు అలలు-నష్ట అంచనాలో రెవెన్యూ, 'గ్రేటర్' అధికారులు నిమగ్నం**

10లో

## విద్యుత్ పునరుద్ధరణ కార్యక్రమాల్లో ఏపీఎస్పీడీసీఎల్ సీఎండీ



10లో

## మెంథా తుఫాన్ బాధితులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది

**ముంపు ప్రాంతాలను పరిశీలించిన ఎమ్మెల్యే పల్లా**

గాజువాక,అక్టోబర్ 29,ప్రభాతవార్త :

మెంథా తుఫాన్ బాధితులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని,వారికితగినసహాయం అందించేందుకు అన్నీ రకాలచర్యలుతీసుకుంటున్నట్లు ఏపీ టీడీపీ అధ్యక్షులు,గాజువాకఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు. బుధవారం పశ్చిమ మధ్య బంగాళఖాతం లో ఏర్పడ్డ మోంథా తుఫాను ప్రభావంతో గత రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాలు కారణంగా గాజువాకలో ముంపుకు గురైన ప్రాంతాలను రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు సందర్శించారు. జీవీఎంసీ 86వ వార్డు రాసాలమ్మ కాలనీ, రజక వీధిలో తుఫానుకు ముంపుకు గురైన ప్రదేశాలను పరిశీలించారు. స్థానిక ప్రజల నుండి సమస్యలను అడిగి తెలుసు కున్నారు. రాసాలమ్మ కాలనీలో వర్షపు నీరు ప్రభావం వలన దెబ్బతిన్న రోడ్లు, కాలువలు వెంటనే మరమ్మతులు చేయాలని అధికారులకు ఆదేశించారు. అలాగే రజక వీధిలో పార్క్ లో వున్న వర్షపు నీరు నిల్వను తోడించాలని అన్నారు. అలాగే స్థానికులు తమకు 10వ పేజీలో



## ముంపు ప్రాంతంలో 'గంటా' బోటు ప్రయాణం

**నష్టం వాటిల్లకుండా చూడాలి -బాధితులను ఆదుకోవాలంటూ అధికారులకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే ఆదేశం**



భీమిలి, అక్టోబర్ 29, ప్రభాతవార్త:

మొంథా తుపాను ప్రభావిత ప్రాంతాల్లో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు బోటులో ప్రయాణించి బాధితులను కలుసుకున్నారు. తాటిపూడి రిజర్వాయర్ డ్యామ్ గేట్లు తెరవడంతో మండలంలోని పెద నాగమయ్యపాలెం గ్రామం ముంపునకు గురైంది. దీంతో గ్రామంలో 32 కుటుంబాలను సమీపంలోని తుపాను రక్షణ కేంద్రానికి తరలించారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తున్న గంటా విషయం తెలుసుకుని బుధవారం కొంత దూరం బోటు ప్రయాణం చేసి బాధిత కుటుంబాలను పరామర్శించారు. వారందరికీ నిత్యావసరాలను పంపిణీ చేశారు. రక్షణ కేంద్రాల్లో తల దాచుకుంటున్న బాధితులకు ఆహారం, మంచినీరు తదితర సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా గంటా శ్రీనివాసరావు విలేకర్లతో మాట్లాడుతూ, తుపాను నష్ట నివారణ చర్యలను ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షిస్తుందని.. అధికారులను అప్రమత్తం చేస్తోందని వెల్లడించారు. హుద్ హుద్ తుపాను సమయంలో సీఎం చంద్రబాబు అండగా నిలబడిన తీరును విశాఖ ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరని పేర్కొన్నారు. మొంథా తుపాన్ సమయంలో కూడా సీఎం చంద్రబాబు, విద్యా శాఖ మంత్రి లోకేష్ ఎప్పటికప్పుడు ఆరా తీస్తూ.. సూచనలు ఇస్తున్నారన్నారు. తుపాను వల్ల కలిగిన ఆస్తి.. పంట నష్టాలను అంచనా వేసి, ప్రభుత్వానికి పంపాలని ఆర్డీఓ సంగీత్ మాధుర్, 10వ పేజీలో

## విద్యుత్తు పునరుద్ధరణ త్వరితగతిన పూర్తి చేస్తున్నాం

**ఏపీఈపీడీసీఎల్ సీఎండీ పృధ్వీతేజ్ ఇమ్మడి**

**ఏపీఈపీడీసీఎల్‌కు 10 కోట్ల 47 లక్షల నష్టం -పునరుద్ధరణ చర్యల్లో 7,973 మంది సిబ్బంది -సీఎంకి పునరుద్ధరణ పురోగతిని వివరించిన సీఎండీ**



10లో

## ఎలక్ట్రిక్ లోకో షెడ్, పాత స్టేషన్ టెర్మినల్‌ను తనిఖీ చేసిన డిఆర్ఎం



విశాఖపట్నం, అక్టోబర్ 29 ప్రభాతవార్త

ఎలక్ట్రిక్ లోకో షెడ్‌తో పాటు ఓల్డ్ స్టేషన్ టెర్మినల్ ను డివిజనల్ రైల్వే మేనేజర్ లలిత్ బోహ్రా బుధవారం తునిఖీ చేశారు. ప్రస్తుత మౌలిక సదుపాయాలను సమీ క్షించి, సామర్థ్యం పెంపు రవాణా సౌకర్యాల మెరుగు దలకు అవకాశాలను అడిగి తెలుసుకున్నారు. తనిఖీ సందర్భంగా, ఈ ప్రాంతం పెరుగుతున్న రవాణా డిమాండ్లను తీర్చడానికి కార్యాచరణ సామర్థ్యాన్ని బలోపేతం చేయడం నిర్వహణ సౌకర్యాలను పెంచడం యొక్క ప్రాముఖ్యతను డిఆర్ఎం చెప్పారు. ఆయనతో పాటు సీనియర్ డివిజనల్ ఆపరేషన్స్ మేనేజర్ తన్మయ్ ముఖోపాధ్యాయ, సీనియర్ డివిజనల్ ఇంజనీర్ (సౌత్) నవీన్ రాజు ఆపరేషన్స్, ఇంజనీరింగ్ ఎలక్ట్రికల్ విభాగాలకు చెందిన 10వ పేజీలో

## ఇన్సిడెంట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌తో.. సరికొత్త విధానానికి నాంది



గాజువాక, అక్టోబర్ 29, ప్రభాతవార్త:

ప్రజా సమస్యల పరిష్కారంలో వేగం, సమన్వ యం, పారదర్శకత తీసుకురావడమే సాంకేతికత యొక్క అసలైన అర్థమని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పేర్కొ న్నారు. ఆ దిశగా సీఎం నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన రియల్ టైమ్ ఇన్సిడెంట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (ఐఎంఎస్) ఆంధ్రప్రదేశ్ పాలనలో కొత్త యుగానికి నాంది పలుకుతుందని ఆయన అన్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో విప్లవాత్మక మార్పు ప్రజల సమస్యల పరిష్కారంలో కొత్త దిశగా అడుగులు వేస్తూ, పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టమ్ (పీజీఆర్ ఎస్) ను 10వ పేజీలో

**ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో విప్లవాత్మక మార్పు తీసుకొచ్చిన విజనరీ సీఎం చంద్రబాబు -టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు**

## మొంథా 'తుఫాన్' సహాయక చర్యలు భేష్

9వ పేజీ తరువాయి ..

యంత్రాంగాన్ని, ప్రజలను అప్రమత్తం చేయడం వల్లే నష్టం తగ్గిందని ప్రశంసించారు. ప్రభుత్వ ఆదేశాలతో అధికారులు తక్షణం స్పందించి, లోతట్టు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించడం, వారికి భోజన ఏర్పాట్లు చేయడం అభినందనీయమన్నారు. పార్టీలకు అతీతంగా నాయకులు, క్షేత్రస్థాయి సిబ్బంది నుంచి ఉన్నతాధికారులు, స్వచ్ఛంద వరకు ప్రతి ఒక్కరూ సమష్టిగా పనిచేసి ప్రాణనష్టాన్ని నివారించగలిగారని కొనియాడారు. రోడ్లపై చెట్లను తొలగించి రవాణాకు అంతరాయం కలగకుండా చూసిన అధికారుల పనితీరు అద్భుత మన్నారు. వర్షాలకు ఇళ్లు కూలిన వారికి ప్యాకేజీలు దెబ్బతిన్న, బాధితులు వెంటనే తమ మండల ఎమ్మార్వో కార్యాలయంలో వివరాలు తెలియజేయాలని స్పీకర్ సూచించారు. ఆ ఇళ్ల మరమ్మతుల కోసం ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం అందించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. అదేవిధంగా, పశువుల గడ్డి తడిసిపోయి మేతకు ఇబ్బంది పడుతున్న రైతులను ఆదుకునేందుకు, 50శాతం సబ్సిడీపై పశువుల దాణాను, పచ్చి గడ్డిని ప్రభుత్వ సరఫరా చేస్తుందని ప్రకటించారు. రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## విద్యుత్ పునరుద్ధరణ కార్యక్రమాల్లో ఏపీఎస్పీడీసీఎల్ సీఎండీ

**విశాఖపట్నం, అక్టోబర్ 29, ప్రభాతవార్త**

మొంథా తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న విద్యుత్ సరఫరా పునరుద్ధరణ చర్యల్లో భాగంగా తిరుపతి నుంచి ఏపీఎస్పీడీసీఎల్ సీఎండీ లోతేటి శివశంకర్ బుధవారం ఏపీఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయానికి విచ్చేశారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో పునరుద్ధరణ కార్యక్రమాలను ఏపీఈపీడీసీఎల్ సీఎండీ ఇమ్మడి పృథ్వీతేజ్ స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తున్న నేపథ్యంలో, కార్పొరేట్ కార్యాలయం నుండి అవసరమైన సమన్వయ సహకారం అందించేందుకు చీఫ్ సెక్రటరీ కె. విజయానంద్ ఆదేశాల మేరకు శివశంకర్ విశాఖపట్నం చేరుకున్నారు. ఇప్పటికే ఏపీఎస్పీడీసీఎల్ నుంచి సుమారు 1,500 మంది అధికారులు, సిబ్బంది తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో పునరుద్ధరణ పనుల్లో నిమగ్నమయ్యారు. సీఎండీ శివశంకర్, ఏపీఈపీడీసీఎల్ డైరెక్టర్లు డి. చంద్రం, టి. వనజ, సీజీఎం వి. విజయలలిత, ఎస్ఈ సురేఖ తదితరులతో సమావేశమై క్షేత్రస్థాయి సిబ్బందికి అవసరమైన మెటీరియల్ సరఫరా, మద్దతు చర్యలపై సమీక్షించారు.

## మొంథా తుఫాన్ బాధితులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది

**విశాఖపట్నం, అక్టోబర్ 29, ప్రభాతవార్త**

దోబీఖానా, సామజిక భవనం కావాలని కోరడంతో త్వరలోనే ఆ పనులు పూర్తయ్యేలా కృషి చేస్తానని పల్లా శ్రీనివాసరావు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జోన్ 6 జెడ్సీ శేషాద్రి,మండల అధికారులు,రెవెన్యూ సిబ్బంది,గాజువాక నియోజక వర్గ సమన్వయకర్త, ఏపీఐఐసీ డైరెక్టర్ ప్రసాదుల శ్రీనివాసరావు,వార్డు టీడీపి అధ్యక్షులు నల్లూరు సూర్యనారాయణ, క్లస్టర్ ఇంచార్జ్ వేగుంట శ్రీనివాస్, జనసేన అధ్యక్షులు కాదా శ్రీను, కార్యదర్శి త్రినాద్, టీడీపి వార్డు ప్రధాన కార్యదర్శి బొడ్డేడ జగదీష్, ఉపాధ్యక్షులు కొర్లన రమేష్, వార్డు బీసీ సెల్ అధ్యక్షులు కోటపాటి సుబ్బయ్య, వార్డు నాయకులు నాగార్జున, బండారు అప్పలనాయుడు, గోవింద్, బాలకృష్ణ,రమణ,సత్య, సచివాలయం,సానిటరీ సిబ్బంది స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## పెందుర్తి లో పునరావాస కేంద్రాన్ని పరిశీలించిన నగర మేయర్

**విశాఖపట్నం, అక్టోబర్ 29, ప్రభాతవార్త:**



మొంథా తుఫాన్ కారణంగా జివిఎంసి ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంలోని నివసిస్తున్న వారికి అన్ని సదుపాయాలు కల్పించాలని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు జీవీఎంసీ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన పెందుర్తి జంక్షన్ లో తాండ్రపాపారాయుడు కళ్యాణ్ మండపంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని జివిఎంసి అధికారులతో కలసి సందర్శించారు. పెందుర్తి ఏకలవ్య కాలనీ ముంపు ప్రాంతం అయినందున వర్షపు నీరు చేరి కాలనీ లోనికి వర్షపు నీరు చేరిందని, అక్కడ నివసిస్తున్న 92 మంది ప్రజలను పెందుర్తి జంక్షన్‌లో ఉన్న తాండ్ర పాపారాయుడు కళ్యాణ్ మండపంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి తరలించామని, వారికి వసతితో పాటు ఆహారం, తాగునీరు, మందులు అందించడం జరిగిందని మేయర్ తెలిపారు. ఏకలవ్య కాలనీ నివాస్తులతో మాట్లాడుతూ పరిస్థితులను బట్టి అత్యవసర పరిస్థితిలో అందరూ పునరావాస కేంద్రాలకి రావాలని ఏక వ్య కాలనీ ప్రజలకు మేయర్ విజ్ఞప్తి చేశారు. అసిస్టెంట్ సిటీ ప్లానర్ రామలింగేశ్వర రెడ్డి, ఏపీడి చిరంజీవి, ఇతర జివిఎంసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
RACPC-1, పరిపాలన కార్యాలయం,బాలాజీనగర్, సిరిపురం జంక్షన్, విశాఖపట్నం - 530003

**స్వాధీనత ప్రకటన U/S 13(4)**
(రూల్-8(1) ప్రకారం) (చర & స్థిరాస్తుల కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, RACPC-1, విశాఖపట్నం జిల్లా** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్13(12)కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీతలు: 1. శ్రీ రామ్ శంకర్ సదాశివుని,** తండ్రి: శ్రీ నాగభూషణ రావు సదాశివుని, డోర్ నెం.9-28-6/5, వసంత నిలయం, టైకూన్ హోటల్ దగ్గర, బాలాజీ నగర్, సిరిపురం, ధనలక్ష్మీ బ్యాంకుకు ఎదురు వీధి, విశాఖపట్నం. **2. శ్రీమతి బాల శంకర్ సదాశివుని,** భర్త : శ్రీ రామ్ శంకర్ సదాశివుని, డోర్ నెం.9-28-6/5, వసంత నిలయం, టైకూన్ హోటల్ దగ్గర, బాలాజీ నగర్, సిరిపురం, ధనలక్ష్మీ బ్యాంకుకు ఎదురు వీధి, విశాఖపట్నం **(HOME LOAN A/C NO: 37052627051)** వారు **తేది.11-08-2025** నాటికి **రూ.1,20,25,629/-** (అక్షరాల ఒక కోటి ఇరవై లక్షల ఇరవై ఐదు వేల ఆరు వందల ఇరవై తొమ్మిది రూపాయలు మాత్రమే) + **తేది.12-08-2025** నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం భవిష్య వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులతో కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.11-08-2025న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది.

ఋణగ్రహీత సదరు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూలు 8 ప్రకారము దిగువ పేర్కొన్న ఆస్తిని **తేది.29-10-2025న స్వాధీనత** తీసుకోవడమైనదని ఋణగ్రహీతకు ప్రత్యేకంగా మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తుల విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా **తేది.11-08-2025** నాటికి **రూ.1,20,25,629/-** (అక్షరాల ఒక కోటి ఇరవై లక్షల ఇరవై ఐదు వేల ఆరు వందల ఇరవై తొమ్మిది రూపాయలు మాత్రమే) + **తేది. 12-08-2025** నుండి భవిష్య వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు (ఏవైనా చెల్లింపులు ఉన్నచో మినహాయించబడును) **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, RACPC-1, విశాఖపట్నం జిల్లా** వారి ఛార్జీకి లోబడి వుండునని ప్రత్యేకించి ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతల తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

స్థిరాస్తి వివరములు

**ఐటమ్ నెం.1:** గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ మరియు విశాఖపట్నం రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్ పరిధిలో, వాల్తేరు వార్డు, టి.ఎస్.నెం.5/2, బ్లాక్ నెం.1, టి.పి.నెం.30/48 ప్రకారం టౌన్ ప్లానింగ్ మద్రాస్ యొక్క జాయింట్ డైరెక్టర్ ద్వారా ఆమోదించబడిన లే అవుట్ ప్లాట్ నెం.25లోని 740 చ॥గ॥లు మొత్తం విస్తీర్ణంలో 370 చ॥గ॥లలోని 74 చ॥గ॥లు లేదా 61.87 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా స్థల విస్తీర్ణంతో గల ప్రశాంతి ధామ్ నాల్గవ అంతస్తు నందు 1668 చ॥అ॥లు (కామన్ ఏరియాతో సహా) మరియు స్టిల్ట్ ఫ్లోర్ నందు 100 చ॥అ॥ల కార్ పార్కింగ్ విస్తీర్ణంతో, ఎలక్ట్రిసిటీ కనెక్షన్, మున్సిపల్ అసెస్మెంట్ నెం. 100002/71985, డోర్ నెం.9-28-1/1(7) 4ఎఫ్-501తో గల ఫ్లాట్ నెం.501. **మొత్తం ఆస్తికి హద్దులు: తూర్పు** : స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క ఖాళీ భూమి, **దక్షిణం** : బ్లాక్ నెం.7 లోని టి.ఎస్.నెం.68/2 కోసం గల లే అవుట్ ప్లాన్ లోని ప్లాట్ నెం.లు 10 & 11, **పడమర** : బ్లాక్ నెం.1 లోని టి.ఎస్.నెం.5 కోసం గల సంబంధిత లే అవుట్ లోని ప్లాట్ నెం.24, **ఉత్తరం** : 40 అ॥ల వెడల్పు రోడ్డు. **కొలతలు : తూర్పు వైపు** : 90 ½ అ॥లు లేదా 27.58 మీ॥లు, **దక్షిణం వైపు** : 78 అ॥లు లేదా 23.77 మీ॥లు, **పడమర వైపు** : 90 అ॥లు లేదా 27.43 మీ॥లు, **ఉత్తరం వైపు** : 70 అ॥లు లేదా 21.34 మీ॥లు., **నాల్గవ అంతస్తులోని ఫ్లాట్ నెం.501కు హద్దులు: తూర్పు** : మెట్లు మరియు కామన్ కారిడార్, **దక్షిణం** : ఓపెన్ సెట్ బ్యాక్ స్పేస్, **పడమర** : ఓపెన్ సెట్ బ్యాక్ స్పేస్, **ఉత్తరం** : లిఫ్ట్ మరియు ఓపెన్ స్పేస్.

**ఐటమ్ నెం.2:** గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ మరియు విశాఖపట్నం రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్ పరిధిలో, వాల్తేరు వార్డు, టి.ఎస్.నెం.5/2, బ్లాక్ నెం.1, టి.పి.నెం.30/48 ప్రకారం టౌన్ ప్లానింగ్ మద్రాస్ యొక్క జాయింట్ డైరెక్టర్ ద్వారా ఆమోదించబడిన లే అవుట్ ప్లాట్ నెం.25లోని 740 చ॥గ॥లు మొత్తం విస్తీర్ణంలో 370 చ॥గ॥లలోని 74 చ॥గ॥లు లేదా 61.87 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా స్థల విస్తీర్ణంతో గల ప్రశాంతి ధామ్ నాల్గవ అంతస్తు నందు 1668 చ॥అ॥లు (కామన్ ఏరియాతో సహా) మరియు స్టిల్ట్ ఫ్లోర్ నందు 100 చ॥అ॥ల కార్ పార్కింగ్ విస్తీర్ణంతో, ఎలక్ట్రిసిటీ కనెక్షన్, మున్సిపల్ అసెస్మెంట్ నెం. 100002/71986, డోర్ నెం.9-28-1/1(8) 4ఎఫ్-502తో గల ఫ్లాట్ నెం.502. **మొత్తం ఆస్తికి హద్దులు: తూర్పు** : స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క ఖాళీ భూమి, **దక్షిణం** : బ్లాక్ నెం.7 లోని టి.ఎస్.నెం.68/2 కోసం గల లే అవుట్ ప్లాన్ లోని ప్లాట్ నెం.లు 10 & 11, **పడమర** : బ్లాక్ నెం.1 లోని టి.ఎస్.నెం.5 కోసం గల సంబంధిత లే అవుట్ లోని ప్లాట్ నెం.24, **ఉత్తరం** : 40 అ॥ల వెడల్పు రోడ్డు. **కొలతలు: తూర్పు వైపు:** 90 ½ అ॥లు లేదా 27.58 మీ॥లు, **దక్షిణం వైపు** : 78 అ॥లు లేదా 23.77 మీ॥లు. **పడమర వైపు** : 90 అ॥లు లేదా 27.43 మీ॥లు, **ఉత్తరం వైపు** : 70 అ॥లు లేదా 21.34 మీ॥లు., **నాల్గవ అంతస్తులోని ఫ్లాట్ నెం.502కు హద్దులు: తూర్పు** : కామన్ కారిడార్, **దక్షిణం** : లిఫ్ట్, ఓపెన్ స్పేస్ మరియు ఫ్లాట్ నెం.501, **పడమర** : ఓపెన్ సెట్ బ్యాక్ స్పేస్, **ఉత్తరం** : రోడ్డుకు ఎదురుగా లిఫ్ట్ మరియు ఓపెన్ స్పేస్.

**(సేల్ డీడ్ నెం.5028/2017, తేది.02.08.2017, విశాఖపట్నం ఎస్ఆర్ఓ ప్రకారం)**

తేది : 29-10-2025 — సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విశాఖపట్నం — స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా


## ముంపు ప్రాంతంలో 'గంటా' బోటు ప్రయాణం

9వ పేజీ తరువాయి ..

ఎమ్మార్వో రామారావులను ఆదేశించారు. బాధితులను ఆదుకోవడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని వివరించారు. జీవీఎంసీ 2వ వార్డులోని చిల్లపేట చెరువును ఎమ్మెల్యే పరిశీలించారు. అనధికారిక ఆక్రమణలు అడ్డంగా పెట్టడం వల్ల చెరువు నిండిపోవడంతో వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను తెలిపారు. 3వ వార్డు భీమిలి బీచ్ రోడ్ లో కోతకు గురైన బీచ్ను.. ఆ ప్రాంతంలోని నివాసాలను సందర్శించారు. మత్స్యకార కుటుంబాలను పరామర్శించి, వారికి జరిగిన నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ ఉండడానికి ఇబ్బంది పడుతున్న వారిని రక్షిత కేంద్రానికి తరలించాలని జోనల్ కమిషనర్ అయ్యప్ప నాయుడును ఆదేశించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ గాడు చిన్ని కుమారి లక్ష్మి, జెడ్పీటీసీ గాడు వెంకటప్పడు, నాయకులు చిక్కాల విజయ్ బాబు, సరగడ అప్పారావు, గంటా నూకరాజు, డి.ఏ.ఎన్. రాజు, గొలగాని నరేంద్ర, కొప్పల రమేష్, గాడు అప్పలనాయుడు, వై.అనిల్ ప్రసాద్, తమ్మిన సూరిబాబు, కొప్పల కృష్ణ, జీరు సత్యనారాయణ, పాసి త్రినాధ్, పొట్నూరు రాము, పరశురామ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్తు పునరుద్ధరణ త్వరితగతిన పూర్తి చేస్తున్నాం

**విశాఖపట్నం, అక్టోబర్ 29, ప్రభాతవార్త:**

మొంథా తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న విద్యుత్ సరఫరా వ్యవస్థను యుద్ధప్రాతిపదికన పునరుద్ధరిస్తున్నామని ఏపీఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి పేర్కొన్నారు. బుధవారం కోనసీమ జిల్లాలో పర్యటించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి పృథ్వీతేజ్ ఇమ్మడి విద్యుత్ పునరుద్ధరణ చర్యల పురోగతిని వివరించారు. అన్ని సెక్షన్ కార్యాలయాలకు జనరేటర్లు, పోల్ డ్రిల్లింగ్ యంత్రాలు, పవర్ సాలు, స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు వంటి అవసరమైన సామగ్రి, సిబ్బందిని ముందస్తుగా అందుబాటులో ఉంచడం వలన పునరుద్ధరణ పనులు వేగంగా సాగుతున్నాయని ఆయన తెలిపారు.విద్యుత్ సరఫరా పునరుద్ధరణ పనులను ఏపిఈపిడిసిఎల్ సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి స్వయంగా పరిశీలిస్తూ, తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న ప్రాంతాలన్నిటిలో పర్యటించి త్వరితగతిన విద్యుత్ పునరుద్ధరణ పూర్తిచేసేందుకు సిబ్బందికి అవసరమైన సూచనలు చేస్తున్నారు. అమలాపురం డివిజన్ పరిధిలోని ఉప్పలగుప్తం, ఐనవోలు, అమలాపురం సబ్‌స్టేషన్లను సందర్శించి, జరుగుతున్న పునరుద్ధరణ పనులను సమీక్షించారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయాలపై కోనసీమ జిల్లా కలెక్టరేట్ లో వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు నిర్వహించిన సమీక్షా సమావేశంలో సీఎండీ పాల్గొని పునరుద్ధరణ చర్యల స్థితిని తెలియచేసారు.మొంథా తుఫాన్ ప్రభావానికి సంస్థ పరిధిలోని 11 సర్కిళ్లలో 10 కోట్ల 47లక్షల నష్టం సంభవించిందని సీఎండీ పృథ్వీతేజ్ తెలిపారు.7,973 మంది విద్యుత్ సిబ్బంది 523 బృందాలుగా నిరంతరం శ్రమిస్తున్నారని తెలిపారు. ఇందులో ప్రధానంగా ఎక్కువ నష్టం జరిగిన కోనసీమ, కాకినాడ, పశ్చిమ గోదావరి సర్కిళ్లలో ఇప్పటివరకు గుర్తించిన సమాచారం మేరకు 13 టౌన్లకు 13, 67 మండలాలకు 67, 1,234 గ్రామాలకు 1,059, 13,56,415 సర్వీసు కనెక్షన్లకు 13,02,948, 33కెవి సబ్ స్టేషన్లు 255 కు 255, 33కెవి ఫీడర్లు 192 కి 192, 11కెవి ఫీడర్లు 1,147 కి 1,125, 33కెవి లైన్లు 5.43 కిలోమీటర్లకు 4.43, 11కెవి లైన్లు 76.1 కిలోమీటర్లకు 43.7, ఎల్ టి లైన్లు 45.6 కిలోమీటర్లు 29.8, 33కెవి స్తంభాలు 47 కి 46, 11కెవి స్తంభాలు 1,128 కి 806, ఎల్ టి స్తంభాలు 1,226 కి 703, డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు 25,719 కి 9,367, వ్యవసాయ సర్వీసు కనెక్షన్లు 17,700 కు 16,822 సర్వీసులను పునరుద్ధరించినట్లు వెల్లడించారు.



## 85 వార్డు సుడిగాలి పర్యటన చేసిన గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

**అగనంపూడి ప్రభాత వార్త.**

జీవీఎంసీ 85 వార్డు లో తుఫాను ప్రభావానికి అగనంపూడి ప్రాంతంలో ప్రజలు ఇబ్బందు పడుతున్న అగనంపూడి సిగ్నల్ పాయింట్ నుండి దువ్వాడ వెళ్లే రోడ్డు అమ్మ అపార్ట్మెంట్ దగ్గర గెడ్డ దిబ్బపాలెం నుండి వచ్చే మురికి నీరు రోడ్డు మీద పొర్లు తున్నందున ప్రయాణికులు రాకపోకలకు ఇబ్బంది గురవుతున్నారని అది చూడడం జరిగినది. కొండయ్యవలస దానబోయినపాలెం మధ్యలో ఉన్న బొర్రమ్మ గడ్డ దగ్గర చూసి గెడ్డ భూకబ్జాలు కాకుండా విస్తరణ చేయాలని అన్నారు. అనంతరం పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ మన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మొంథా తుఫాను వచ్చిందని తుఫానులపై అనుభవం కలిగిన సీఎం నారా చంద్రబాబు నాయుడు 10 రోజుల ముందు నుండి మంత్రులు ,చీఫ్ సెక్రటరీలు, కలెక్టర్లు, వాతావరణ శాఖ అధికారులతో సమావేశాలు ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు అందరూ 24/7 ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి పునరావాస కేంద్రాలు, విద్యుత్తు, మంచినీరుకి ఇబ్బంది లేకుండా చూడాలని ఆదేశాలు ఇవ్వడం జరిగిందని అన్నారు. అమ్మ అపార్ట్మెంట్స్ వద్ద తాత్కాలికంగా రోడ్డు కటింగ్ చేసి పైపులు వేసి నీరు నిలవ లేకుండా పోవుటకు తగిన ఆదేశాలు జెడ్సి బి శేషాద్రికి, ఈ ఈ ఎం అప్పారావుకి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. పర్యటనలో 85 వార్డు ఇంచార్జ్ కార్పొరేటర్ ఇల్లపు ప్రసాద్ 85 వ వార్డు టిడిపి అధ్యక్షులు కర్రి దశంద్ర, ఏ డి సి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ, టిడిపి నాయకులు కత్తి ముత్యాలు, బండారు చందు రమేష్, డొక్కా రమేష్, తలారి శ్రీనివాస్ ,తిలక్ జనసేన పార్టీ నాయకులు పామల వసంతరావు, బైలపూడి విజయ్ కూటమి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇన్సిడెంట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌తో..

9వ పేజీ తరువాయి ..

ఆధునికీకరించి ఐఎఎస్ రూపంలో ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చిందని పల్లా తెలిపారు. ప్రజల ఫిర్యాదులు, ఫీల్డ్‌లో తలెత్తే సమస్యలు ఇకపై రియల్ టైమ్‌లో ప్రభుత్వానికి చేరుతాయి. సంబంధిత శాఖలు వెంటనే స్పందించి, సమస్య పరిష్కారం అయ్యే వరకు పర్యవేక్షిస్తాయి అని ఆయన అన్నారు.

### వేగవంతమైన పరిష్కారం

రాష్ట్రవ్యాప్తంగా విభిన్న విభాగాల్లో, జిల్లాల్లో తలెత్తే సమస్యలను ఆర్టీజీఎస్ ఆధ్వర్యంలో ఐఎంఎస్ వ్యవస్థ పర్యవేక్షిస్తుంది. ప్రతి ఫిర్యాదు, ప్రతి ఘటనపై సంబంధిత శాఖ మంత్రి, సెక్రటరీ, కలెక్టర్, ఎస్పీ వంటి అధికారులను ఐఎంఎస్ వాట్సాప్ గ్రూప్‌లో చేర్చుతారు. సమస్య పరిష్కారం అయ్యే వరకు ఆ గ్రూప్ యాక్టివ్‌గా ఉంటుంది. ప్రజలు తమ ఫిర్యాదు స్థితిని ఐఎంఎస్ డాష్‌బోర్డ్‌లో రియల్ టైమ్‌గా ట్రాక్ చేసుకోవచ్చు. ఇకపై ప్రజా సమస్య %-% ప్రభుత్వ స్పందన మధ్య ఎలాంటి గ్యాప్ ఉండదు. ఇది ఒక గవర్నెన్స్ రివల్యూషన్ అని పల్లా గారు అన్నారు.

### చంద్రబాబు విజన్ - లోకేష్ టెక్ లీడర్‌షిప్ ఫలితం

ఐఎంఎస్ వ్యవస్థ సీఎం చంద్రబాబు నాయుడు దూరదృష్టి,మంత్రి నారా లోకేష్ సాంకేతిక విజన్ కలయికతో పుట్టిన ఆధునిక పరిపాలన వ్యవస్థ అని పల్లా పేర్కొన్నారు. చంద్రబాబు ఎప్పుడూ సాంకేతికతను ప్రజా సేవలో ఉపయోగిస్తుంటారు. రియల్ టైమ్ గవర్నెన్స్ నుంచి ఐఎంఎస్ వరకు ఆయన నాయకత్వం వల్లే ఆంధ్రప్రదేశ్ డిజిటల్ గవర్నెన్స్‌లో దేశానికి ఆదర్శంగా నిలిచిందని అన్నారు. లోకేష్ సాంకేతిక నాయకత్వం వల్ల ప్రభుత్వ విభాగాల మధ్య సమన్వయం మరింత బలోపేతం అయిందని చెప్పారు. ప్రతి సమస్యకు సమయపరిమితి, బాధ్యత, ఫాలోఅప్ ఇవన్నీ ఒకే వేదికపై కనిపిస్తున్నాయి. ఇదే సుపరిపాలన అని అన్నారు.

### డిజిటల్ గవర్నెన్స్‌లో ఏపీ - దేశానికి ఆదర్శం

ఆర్టీజీఎస్ ఐఎంఎస్ వంటి వ్యవస్థల ద్వారా ఆంధ్రప్రదేశ్ పరిపాలన కొత్త దశలోకి అడుగుపెట్టిందని పల్లా అన్నారు. ప్రజలకు సమయానుకూల సేవలు అందించడమే కాదు, సమస్యలు విస్తరించకముందే పరిష్కరించడమే ఈ వ్యవస్థ ఉద్దేశ్యం. ఇది చంద్రబాబు దూరదృష్టి, లోకేష్ సాంకేతిక నైపుణ్యం కలయికతో సాధ్యమైంది అని పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు.

## ఎలక్ట్రిక్ లోకో షెడ్, పాత స్టేషన్ టెర్మినల్‌ను ..

9వ పేజీ తరువాయి ..

ఇతర సీనియర్ అధికారులు ఉన్నారు. అదనపు లైన్ల నిర్మాణం, నిర్వహణ సామర్థ్యాన్ని పెంచడం, మెరుగైన కార్యాచరణ ఫలితాల కోసం రవాణా సౌకర్యాల మెరుగుదలతో సహా మౌలిక సదుపాయాల సమీక్షించారు.

## పాఠశాలలకు, అంగన్వాడీలకు నేడు సెలవు

**విశాఖపట్నం, అక్టోబర్ 29, ప్రభాతవార్త**

మొంథా తుఫాను నేపథ్యంలో వాతావరణ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని జిల్లాలో అన్ని పాఠశాలలకు (పదవ తరగతి వరకు), అంగన్వాడీలకు గురువారం సెలవుగా జిల్లా కలెక్టర్ హరేందిర ప్రసాద్ ప్రకటించారు.

# చిరుజల్లులతో ఉపశమనం

**(విశాఖపట్నం-ప్రభాతవార్త)**


రాష్ట్రాన్ని అతులాకుతలం చేసిన 'మొంథా' తుఫాన్ విశాఖలో దారి మళ్లింది. మంగళవారం అర్ధరాత్రి కాకినాడ సమీపంలోని చతుర్వేది వద్ద తుఫాన్ దారి మళ్లి.. బలహీన పడడంతో ఉత్తరాంధ్ర ప్రజలు ఉపశమనం పొందారు. బుధవారం తెల్లారు జామునుంచి చెదురుమదురుగా వర్షం కురిసింది. మరోపక్క కడలి సోయగాలు ఎగిసిపడ్డాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకూ పెద్ద ఎత్తు దాదాపు పది అడుగుల మేర అలలు ఎగిసిపడుతూనే వున్నాయి. కాగా... ఆకాశం మెగావృతం తో ఉండడం వలన పగటిపూట అక్కడక్కడ ఓ మోస్తారు వర్షం పడిరది. మరో వైపు సముద్రం ఉగ్రరూపం తో ఉంది. కడలి సోమగాలు మరింత విరుచుకుపడ్డాయి. మంగళవారం వీచిన గాలులు.. పడిన వర్షంతో విశాఖ జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున వృక్షాలు కూలడంతో పాటు... పూరాతన గోడలు సైతం పడిపోయాయి. దీంతో.. పలువురు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పలు ప్రాంతాల్లో విద్యుత్ స్తంభాలు.. వైర్లు రోడ్డును తాకాయి. బుధవారం కాస్త వర్షం, గాలి తక్కువగా వుండడంతో.. దిద్దు బాటు చర్యలు రెవెన్యూ, జీవీఎంసీ, ఏపీఈపీడీసీఎల్ అధికారులు చేపట్టారు. ఎక్కడికక్కడ రోడ్లపై కూలిన వృక్షాలను తొలగించే ప్రక్రియ చేపట్టారు. జిల్లా యంత్రాంగం ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ.. పౌర జీవనానికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టారు. మరో పక్క బుధవారం ఎడతెరిపిలేకుండా చిరుజల్లుల్లోనే రెవెన్యూ, జీవీఎంసీ, విద్యుత్ సిబ్బంది విధులు చేపట్టారు. విశాఖ జిల్లా వ్యాప్తంగా కింద స్థాయి అధికారులను అప్రమత్తం చేసిన జిల్లా కలెక్టర్ హరేంధీరప్రసాద్ .. ముంపునకు.. ఇబ్బందులు కలిగిన పలు ప్రాంతాల్లో పర్యటించారు. మరోపక్క ఆయా నియోజకవర్గాల్లో ప్రజాప్రతినిధులందరూ కూడా ముంపునకు గురైనా పర్యటించి.. బాధితులకు అభయ హస్తమిచ్చారు. కాగా.. బుధవారం ఉదయం నుండి పడిన చిరుజల్లులకు అక్కడ ప్రజలు కొంతమేర ఇబ్బందులు పడిన తమ పనులు తాము చేసుకుంటూ విధులకు కూడా హాజరయ్యారు. ప్రభుత్వం ముందునుండే పాఠశాలలకు సెలవులు ప్రకటించడంతో ఎక్కడా కూడా విద్యార్థులు బయటకు రాలేదు. కొండవాలు ప్రాంతాల్లో ఉన్న ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించిన అధికారులు.. తుఫాన్‌తో ఇబ్బందులు కలగని ప్రజలను తిరిగి వారిని వారి ఇంటికి పంపించారు. విద్యుత్ అధికారులు సైతం తుఫాను వల్ల ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకున్నారు. ఎప్పుడు ఎక్కడ నుండి ఫిర్యాదులు వచ్చిన తక్షణమే అక్కడకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నారు.

### నష్ట అంచనాలో రెవెన్యూ, జీవీఎంసీ అధికారులు

'మొంథా' తుఫాన్ బీభత్సవంతో ఏర్పడిన నష్టాన్ని అంచనాలో పనిలో రెవెన్యూ, జీవీఎంసీ నిమత్నమైంది. ఎక్కడికక్కడ రోడ్లు పెద్ద ఎత్తున మరమ్మతులకు గురయ్యాయి. మరోపక్క విద్యుత్ నష్టాలు కూడా అధికంగానే వున్నట్టు ఓ అంచానాకు వచ్చారు. విశాఖ జిల్లాలో దాదాపు రూ.200 కోట్లకు పైగానే నష్టం వాటిల్లే అవకాశమున్నట్టు ఓ అంచనాకు వచ్చినట్టు తెలుస్తోంది. ఇదే విషయాన్ని ప్రభుత్వానికి సైతం యంత్రాంగం తెలియజేసినట్టు తెలుస్తోంది.

## మొంథా తుఫాన్ నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి : డీఐజీ గోపీనాథ్ జట్టి

**(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)**




విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టి, ఐపీఎస్ గారు, మొంథా తుఫాన్ ప్రభావం నేపథ్యంలో రేంజ్ పరిధిలోని అన్ని జిల్లాల అధికారులను అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. డీఐజీ ఈ సందర్భంగా అనకాపల్లి జిల్లా దేవరపల్లి మండలం, రైవాడ జలాశయం పరిసర ప్రాంతాలు, శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం మండలంలోని బహుదా నది పరివాహక గ్రామాలు, అలాగే అల్లూరి సీతారామరాజు జిల్లా ఏజెన్సీ ప్రాంతాలు ముంపు, కొండచరియలు విరిగిపడే ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు.వర్షాల తీవ్రత పెరిగే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండి, తుఫాన్ హెచ్చరికలు, వాతావరణ సూచనలు గమనించాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలు అవసరమైతే సురక్షిత ప్రదేశాలకు తరలించాలన్నారు.డీఐజీ సంబంధిత జిల్లా పోలీస్ అధికారులు, రెవెన్యూ, అగ్నిమాపక, పంచాయతీ మరియు విద్యుత్ శాఖలతో సమన్వయం చేసుకుని ప్రజల భద్రత, రక్షణ చర్యలు పటిష్టంగా అమలు చేయాలని ఆదేశించారు.రైవాడ జలాశయంలో నీటి మట్టం పెరుగుతున్న నేపథ్యంలో స్థానిక అధికారులు, పోలీసులు నిత్యం పర్యవేక్షణ చేయాలని సూచించారు.బహుదా నది పరివాహక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

### అల్లూరి సీతారామరాజు జిల్లా ఏజెన్సీ ప్రాంతాలు:

కొండచరియలు విరిగిపడే అవకాశం ఉన్నందున ముఖ్యంగా చత్రపల్లి గ్రామం (జి.కె. వీధి మండలం),పులుసు మామిడి గ్రామం (అనంతగిరి పంచాయతీ పరిధి),మాధిగమల్లు గ్రామం (గుమ్మరేవుల పంచాయతీ %-% సీలేరు పోలీస్ స్టేషన్ పరిధి) ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.డీఐజీ ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ %-% "ప్రజలు వాతావరణ పరిస్థితులను గమనిస్తూ భద్రతా సూచనలు పాటించాలి. అవసరం లేకుండా బయటకు వెళ్లరాదు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో పోలీసులు, ప్రభుత్వ యంత్రాంగం ఎప్పటికప్పుడు ప్రజల సేవలో సిద్ధంగా ఉంది" అని పేర్కొన్నారు.


**ఇండియన్ బ్యాంక్ | సరస్వతి పార్క్ శాఖ**
డోర్ నెం.30-15-175, సరస్వతీ పార్క్ జంక్షన్, దాబాగార్డెన్స్, విశాఖపట్నం-530020. ఫోన్: 0891-2732511

**డిమాండ్ నోటీసు**
(సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 యొక్క సెక్షన్ 13(2) ప్రకారం నోటీసు)

టు : శ్రీ ఐమ్మిడి తిరుమలరావు (ఋణగ్రహీత), తండ్రి: శ్రీ శ్రీరామమూర్తి (లేటు), సర్వే నెం.113/8, యల్లపువానిపాలెం, విశాఖపట్నం.
డియర్ సర్ / మేడమ్
విషయం : మీ లోన్ అక్కౌంట్ నెంలు. Home లోన్ ఖాతా నెం.50489882164 మరియు 7033104795 ఇండియన్ బ్యాంక్, సరస్వతీ పార్క్ బ్రాంచ్ - గురించి.

| వ. నెం. | సౌకర్యం యొక్క స్వభావం | అక్కౌంట్ నెం | పరిమితి (రూ.లక్షలలో) | తేది:13-10-2025 నాటికి బకాయి |
|---|---|---|---|---|
| 1 | HOME LOAN & IND KAVACH | 50489882164 మరియు 7033104795 | రూ.18.60 రూ.3.30 | రూ.14,49,344/- |

మీలో చెల్లించవలసిన బకాయి **తేది:13-10-2025 నాటికి రూ.14,49,344/-** (అక్షరాల పద్నాలుగు లక్షల నలభై తొమ్మిది వేల మూడు వందల నలభై నాలుగు రూపాయలు మాత్రమే) సదరు సొమ్ము పై **తేది:13-10-2025** నుండి ఒప్పందం చేసుకొనిన రేటు ప్రకారం తదుపరి జమకూడు వడ్డీతో సహా చెల్లించుటలో విఫలమైనారు.

ఇందుమూలంగా **తేది:13-10-2025** నోటీసు ద్వారా చెల్లించవలసిన బకాయి మొత్తం **తేది:13-10-2025 నాటికి రూ.14,49,344/-** (అక్షరాల పద్నాలుగు లక్షల నలభై తొమ్మిది వేల మూడు వందల నలభై నాలుగు రూపాయలు మాత్రమే) చెల్లించవలెనని ఈ నోటీసు **తేది.22.10.2025న** రిజిస్టర్డ్ పోస్టు ద్వారా మీకు పంపిననూ మాకు తిరిగి వచ్చినది. **తేది:13.10.2025** నుండి అంగీకరించబడిన వడ్డీ మరియు ఇతర ఖర్చులు నోటీసు తేదీ నుండి 60 రోజులలో **తేది.13.10.2025** నాటికి చెల్లించవలసిన **రూ.14,49,344/-** (అక్షరాల పద్నాలుగు లక్షల నలభై తొమ్మిది వేల మూడు వందల నలభై నాలుగు రూపాయలు మాత్రమే) బకాయి చెల్లించుటలో విఫలమైన యెడల బ్యాంక్ వారు ఎన్‌ఫోర్స్‌మెంట్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం ప్రకారం తమ అధికారములను ఉపయోగించి క్రింద ఇవ్వబడిన షెడ్యూలులోని వివరముల ప్రకారం స్వాధీనం చేసుకొను అధికారం కల్గియున్నారు.

సదరు చట్టంలో సెక్షన్ 13(8) ప్రకారం ఋణగ్రహీతలు తనఖా ఆస్తిని గడువులోపల విడిపించుకొనుటకు గాను దృష్టిసారించవలసియున్నది.

ఈ నోటీసు బ్యాంకు వారికి ప్రస్తుతము అమలులో వున్న ఇతర చట్టబద్ధమైన హక్కులకు భంగం వాటిల్లకుండా జారీచేయడమైనది.

స్థిరాస్తి యొక్క వివరములు

**తనఖా ఆస్తులు :** విశాఖపట్నం, గోపాలపట్నం, యల్లపువానిపాలెం గ్రామం, సర్వే నెం.113/8లోని మొత్తం 166.1/3 చ॥గ॥లు లేదా 139.75 చ॥మీ॥లు (1/3 వంతు అవిభాజ్య మరియు అనిర్దేశపు వాటా)లో 55.6 చ॥గ॥లు లేదా 46.48 చ॥మీ॥ల అవిభాజ్య మరియు అనిర్దేశపు వాటాతో గల స్థలం అందు స్టిల్ట్ ఫ్లోర్ నందు 300 చ॥అ॥ల కార్‌పార్కింగ్ మరియు రెండవ అంతస్తుతో గల "సి" భవనం. **హద్దులు: తూర్పు** : బాజుల వెంకాయమ్మ గారి స్థలం, **దక్షిణం** : 15 అ॥ల వెడల్పు రోడ్డు, **పడమర** : గమరౌతు శివప్రసాద రావు గారి ఆస్తి., **ఉత్తరం** : శిల్పారశెట్టి కన్నయ్య గారి స్థలం.

తేది : 14-10-2025 — సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విశాఖపట్నం — ఇండియన్ బ్యాంక్



**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
హోమ్‌లోన్ సెంటర్-1, పరిపాలన కార్యాలయం,బాలాజీనగర్, సిరిపురం జంక్షన్, విశాఖపట్నం - 530003

**స్వాధీనత ప్రకటన U/S 13(4)**
(రూల్-8(1) ప్రకారం) (చర & స్థిరాస్తుల కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (నెం.3 ఆఫ్ 2002) ప్రకారము **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హోమ్‌లోన్ సెంటర్-1, విశాఖపట్నం** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్13(12)కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత: శ్రీ మంతిన రోహిత్ రామ్ కుమార్,** తండ్రి : ఎమ్. కమలాకర్ రావు, డి.నెం.52-13-22/5, రేసపువానిపాలెం, స్వర్ణ భారతి స్టేడియం దగ్గర, విశాఖపట్నం - 530013. **వేరొక చిరునామా: శ్రీ మంతిన రోహిత్ రామ్ కుమార్,** తండ్రి : ఎమ్. కమలాకర్ రావు, ఫ్లాట్ నెం.501, 4వ అంతస్తు, భూలోకమాత టెంపుల్ దగ్గర, శ్రీ సంపత్ ఎన్‌క్లేవ్, భాస్కర్ నగర్ లే అవుట్, మధురవాడ, విశాఖపట్నం - 530041. **వేరొక చిరునామా: శ్రీ మంతిన రోహిత్ రామ్ కుమార్,** తండ్రి : ఎమ్. కమలాకర్ రావు, ఫ్లాట్ నెం.301, 4వ అంతస్తు, సాయిభాను నరసింహా రెసిడెన్సీ, బ్యాంక్ ఆఫ్ ఇండియా బిల్డింగ్, మిథిలపూరి వుడా కాలనీ, మధురవాడ, విశాఖపట్నం - 530041. **(SBI Home Loan A/c No.43149168251, SBI SURAKSHA Loan A/c No. 43167175993)** వారు **తేది.11-08-2025** నాటికి **రూ.49,64,643/-** (అక్షరాల నలభై తొమ్మిది లక్షల అరవై నాలుగు వేల ఆరు వందల నలభై మూడు రూపాయలు మాత్రమే)+ **తేది.12-08-2025** నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం భవిష్య వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులతో కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.11-08-2025న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది మరియు సదరు నోటీసు తేది. **27.08.2025న వార్త మరియు ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్ దినపత్రికలలో ప్రచురించబడినది.**

ఋణగ్రహీత సదరు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూలు 8 ప్రకారము దిగువ పేర్కొన్న ఆస్తిని **తేది.28-10-2025న లాంఛనాత్మక స్వాధీనత** తీసుకోవడమైనదని ఋణగ్రహీతకు ప్రత్యేకంగా మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తుల విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా **తేది.11-08-2025** నాటికి **రూ.49,64,643/-** (అక్షరాల నలభై తొమ్మిది లక్షల అరవై నాలుగు వేల ఆరు వందల నలభై మూడు రూపాయలు మాత్రమే) + **తేది. 12-08-2025** నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం భవిష్య వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారి ఛార్జీకి లోబడి వుండునని ప్రత్యేకించి ఋణగ్రహీతలు/హామీదారులు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు/హామీదారులు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

స్థిరాస్తి వివరములు

విశాఖపట్నం రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, మధురవాడ రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, సమీప డి.నెం.7-44, భాస్కర్ నగర్ లే అవుట్, మధురవాడ గ్రామం, సర్వే నెం.221/10, పట్టా నెం.142, తేది.12-06-81న మధురవాడ పంచాయితీ ద్వారా ఆమోదం పొందిన లే అవుట్ ప్లాట్ నెం.81 లోని 358 చ॥గ॥లు మొత్తం విస్తీర్ణంలో 35.8 చ॥గ॥లు లేదా 29.928 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా స్థల విస్తీర్ణంతో గల "శ్రీ సంపత్ ఎన్‌క్లేవ్" నాల్గవ అంతస్తు నందు 1330 చ॥అ॥లు (కామన్ ఏరియాలు మరియు బాల్కానీలతో సహా) విస్తీర్ణంతో మరియు స్టిల్ట్ ఫ్లోర్ నందు 80 చ॥అ॥ల కార్ పార్కింగ్‌తో గల ఫ్లాట్ నెం.501 యావత్తు ఆస్తి. **హద్దులు: తూర్పు** : ప్లాట్ నెం.16, **పడమర** : 30 అ॥ల వెడల్పు రోడ్డు, **ఉత్తరం** : ప్లాట్ నెం.82, **దక్షిణం** : 30 అ॥ల వెడల్పు రోడ్డు. **కొలతలు : తూర్పు వైపు** : 43 అ॥లు లేదా 13.10 మీ॥లు, **పడమర వైపు** : 43 అ॥లు లేదా 13.10 మీ॥లు, **ఉత్తరం వైపు** : 75 అ॥లు లేదా 22.87 మీ॥లు, **దక్షిణం వైపు** : 75 అ॥లు లేదా 22.87 మీ॥లు. **నాల్గవ అంతస్తు నందు గల ఫ్లాట్ నెం.501 హద్దులు: తూర్పు** : ఓపెన్ టు స్కై, **పడమర** : వరండా, లిఫ్ట్ & మెట్లు, **ఉత్తరం** : ఓపెన్ టు స్కై, **దక్షిణం** : ఓపెన్ టు స్కై.

**(విశాఖపట్నం రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్ మరియు మధురవాడ రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సేల్ డీడ్ నెం.8034/2024, తేది.16.07.2024 ప్రకారం కలదు).**

తేది : 28-10-2025 — సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విశాఖపట్నం — స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
హోమ్‌లోన్ సెంటర్-1, పరిపాలన కార్యాలయం,బాలాజీనగర్, సిరిపురం జంక్షన్, విశాఖపట్నం - 530003

**స్వాధీనత ప్రకటన U/S 13(4)**
(రూల్-8(1) ప్రకారం) (చర & స్థిరాస్తుల కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (నెం.3 ఆఫ్ 2002) ప్రకారము **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హోమ్‌లోన్ సెంటర్-1, విశాఖపట్నం** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్13(12)కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత: శ్రీమతి గోవింద్ అనిత రెడ్డి,** భర్త: సతీష్ రెడ్డి గోపాల్, ఎల్ఐజి - 127, సెక్టార్-5, ఎమ్‌విపి కాలనీ, ఎల్‌బి కాలనీ, విశాఖపట్నం - 530017. **వేరొక చిరునామా: శ్రీమతి గోవింద్ అనిత రెడ్డి,** భర్త : సతీష్ రెడ్డి గోపాల్, ఫ్లాట్ నెం.డి, మొదటి అంతస్తు, ప్లాట్ నెం.65, రామ్స్ ఆర్కేడ్, సి.బి.ఎమ్. కాంపౌండ్ ఏరియా, వాల్తేరు, విశాఖపట్నం - 530017. **శ్రీ సతీష్ రెడ్డి గోపాల్,** తండ్రి : గోపాల్ రెడ్డి, ఎల్ఐజి - 127, సెక్టార్-5, ఎమ్‌విపి కాలనీ, ఎల్‌బి కాలనీ, విశాఖపట్నం - 530017. **వేరొక చిరునామా: శ్రీ సతీష్ రెడ్డి గోపాల్,** తండ్రి : గోపాల్ రెడ్డి, ఫ్లాట్ నెం.డి, మొదటి అంతస్తు, ప్లాట్ నెం.65, రామ్స్ ఆర్కేడ్, సి.బి.ఎమ్. కాంపౌండ్ ఏరియా, వాల్తేరు, విశాఖపట్నం - 530017. **(SBI Home Loan A/c No.35785630508)** వారు **తేది.11-08-2025** నాటికి **రూ.23,42,154/-** (అక్షరాల ఇరవై మూడు లక్షల నలభై రెండు వేల నూట యాభై నాలుగు రూపాయలు మాత్రమే) + **తేది.12-08-2025** నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం భవిష్య వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులతో కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.11-08-2025న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది మరియు సదరు నోటీసు తేది. **27.08.2025న వార్త మరియు ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్ దినపత్రికలలో ప్రచురించబడినది.**

ఋణగ్రహీత సదరు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూలు 8 ప్రకారము దిగువ పేర్కొన్న ఆస్తిని **తేది.28-10-2025న లాంఛనాత్మక స్వాధీనత** తీసుకోవడమైనదని ఋణగ్రహీతకు ప్రత్యేకంగా మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తుల విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా **తేది.11-08-2025** నాటికి **రూ.23,42,154/-** (అక్షరాల ఇరవై మూడు లక్షల నలభై రెండు వేల నూట యాభై నాలుగు రూపాయలు మాత్రమే) + **తేది. 12-08-2025** నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం భవిష్య వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారి ఛార్జీకి లోబడి వుండునని ప్రత్యేకించి ఋణగ్రహీతలు/హామీదారులు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు/హామీదారులు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

స్థిరాస్తి వివరములు

విశాఖపట్నం రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్ మరియు గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, వాల్తేరు వార్డు యొక్క టి.ఎస్.నెం.1036, బ్లాక్ నెం.46, ఆమోదపు లే అవుట్ నెం.16/1961 లోని ప్లాట్ నెం.65, సి.బి.ఎమ్. కాంపౌండ్ ఏరియా వద్ద 570 చ॥గ॥లు లేదా 476.59 చ॥మీ॥ల మొత్తం విస్తీర్ణంలో 40.7 చ॥గ॥లు లేదా 33.09 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా స్థల విస్తీర్ణంతో గల "రామ్స్ ఆర్కేడ్" మొదటి అంతస్తు నందు ఎలక్ట్రికల్ సర్వీస్ కనెక్షన్ నెం.103867, అసెస్మెంట్ నెం.41000/626, డి.నెం.9-16-36/4తో గల ఫ్లాట్ నెం.డి యావత్తు ఆస్తి. **హద్దులు: తూర్పు** : ప్లాట్ నెం.65 సి ఆమోదపు లే అవుట్ 16/61, **దక్షిణం:** 30 అ॥ల వెడల్పు రోడ్డు, **పడమర** : ప్లాట్ నెం.59, **ఉత్తరం** : ప్లాట్స్ 64 మరియు 58ల యొక్క పార్ట్. **కొలతలు: తూర్పు** : 27.43 మీ॥లు, **దక్షిణం** : 18.28 మీ॥లు, **పడమర:** 24.99 మీ॥లు, **ఉత్తరం** : 19.812 మీ॥లు., **మొదటి అంతస్తు నందు గల ఫ్లాట్ నెం.డి హద్దులు: తూర్పు** : కామన్ కారిడార్ మరియు మెట్లు, **దక్షిణం** : ఎమ్.వెంకటేశ్వరరావు గారి ఫ్లాట్ నెం.ఎ & బి, **పడమర** : ఓపెన్ స్పేస్, **ఉత్తరం** : ఫ్లాట్ నెం.సి.

**(విశాఖపట్నం రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్ మరియు గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సేల్ డీడ్ నెం.3710/2016, తేది.28.05.2016 ప్రకారం కలదు).**

తేది : 28-10-2025 — సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విశాఖపట్నం — స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

## గుడిలోవ దేవస్థానం భూముల ఫల సాయం కోసం వేలంపాట

### మూడేళ్లకు రూ.16 లక్షల ఆదాయం



ఆనందపురం, అక్టోబర్ 29, ప్రభాతవార్త:

ఆనందపురం మండలంలోని గుడిలోవలో ఉన్న శ్రీ రంగనాథ స్వామి వారి దేవస్థానం భూముల ఫలసాయం వేలంపాటను బుధవారం ఆలయం ప్రాంగణంలో నిర్వహించగా అనూహ్య స్పందన లభించింది. దీంతో మూడేళ్ల కాలానికి రూ.16 లక్షల ఆదాయం సమ కూరింది. దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధీనంలో ఉన్న గుడిలోవ రంగనాథ స్వామి వారి దేవస్థానానికి ఆనందపురం మండలంలోని వేములవలస గ్రామంలో సర్వే నెంబరు 39/2లో 4.45 ఎకరాలు, సర్వే నంబరు 25/3 లో 1.33 ఎకరాలు, గుడిలో సర్వే నంబరు 69లో 25.26 ఎకరాలు, సర్వే నెంబరు 63/1లో 3.65 ఎకరాలు చొప్పున భూముల కలవు. ఆ భూములపై వచ్చే ఆదాయంతో దేవాదాయ శాఖ ఆలయ నిర్వహణను చేపడుతోంది. కాగా దేవస్థానం ఇన్ చార్జి ఈవో పిఎల్ఎన్ రాజు ఆధ్వర్యంలో బుధవారం భూములను సాగు చేసుకుని మూడేళ్లపాటు వలసాయం అనుభ వించడానికి బహిరంగంగా వేలంపాట నిర్వహించారు. అయితే వేములవలస సర్వే నంబరు 39/2లో గల భూమి కోసం వేలంపాటకు ఎవరు ముందుకు రాకపోవడంతో విడిచిపెట్టారు. మిగతా మూడు ప్రతులకు వేర్వేరుగా వేలంపాట నిర్వహించగా హెచ్చు పాట పాడుకున్న ముగ్గురు రైతులకు పాటను ఖరారు చేశారు. వేలంపాట ద్వారా ఏడాదికి రూ 5,36,600 ఆదాయం రాగా మూడేళ్లకు రూ.16 లక్షల ఆదాయం సమ కూరనుంది. ఒక ఏడాది వేలంపాట సొమ్మును ముందుగానే రైతుల వద్ద నుంచి కట్టించుకున్నారు. పోర్టు వెంకటేశ్వర స్వామి ఆలయం ఈవో కె.శ్రీనివాస్ వేలం ఆఫీసర్ గా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ డైరెక్టర్ ధనియాల సూరిబాబు, మాజీ చైర్మన్ బంక కృష్ణ నాయుడు పాల్గొన్నారు.

## గ్రామాల్లో ఉద్యాన వన అధికారుల పర్యటన

ఆనందపురం, అక్టోబర్ 29, ప్రభాతవార్త



ఆనందపురం మండలంలో బీపీ కల్లాలు, తర్లువాడ గ్రామాల్లో జిల్లా ఉద్యాన అధికారి బి. శ్యామల ఉద్యాన పంటలను పరిశీలించారు. తుఫాను అనంతరం చేపట్టవలసిన చర్యలలో భాగంగా పొలాల్లో నిలిచి ఉన్న నీటిని కాలువుల ద్వారా బయటకు పంపించి కాపర్ ఆక్సి క్లోరైడ్ మందుని మొదలలో పిచికారి చేయాలని సూచించారు. ఇంకా ఇబ్బంపులు ఎదురైతే అధికారులను సంప్రదించి సలహాలు తీసుకోవాలని చెప్పారు. ప్రభుత్వ ఆదేశాలతో పంట నష్టాలను అంచనా వేస్తామని చెప్పారు. మండల ఉద్యాన అధికారి జి.సోని రైతులు పాల్గొన్నారు.

## వ్యవసాయ శాస్త్రవేత్తలు తుఫాన్ ప్రభావిత ప్రాంతాలలో పర్యటన

ఆనందపురం, అక్టోబర్ 29, ప్రభాతవార్త:



ఆనందపురం మండలంలో అనకాపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు తుఫాన్ ప్రభావిత ప్రాంతాలైన గొట్టిపల్లి, పొదుగు పాలెం తదితర గ్రామాల పంట పొలాల్లో విస్తృతంగా పర్యటించారు. పిలక దశలో ముంపుకు గురైనట్లయితే నీటిని పూర్తిగా బయటకు తీసివేసిన తరువాత ఎకరాకు 20 కిలోల యూరియా, 20 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ వేసుకుంటే ముంపు ప్రభావం నుండి పంట త్వరగా కోలుకుంటుందని చెప్పారు. అలానే పిగులు పొట్ట, పూత దశలో పైరు రెండు రోజుల కంటే ఎక్కువ రోజులు నీట మునిగితే కంకి పూర్తిగా బయటకు రాకపోవడం, పుష్పాలలో నీరు చేరడం వలన ఫలదీకరణ శక్తి కోల్పోయి తాలు గింజలు ఏర్పడతాయన్నారు. గింజ రంగు మారకుండా ఉండటానికి లీటరు నీటికి 2 గ్రాముల కార్బండెజిమ్, మాంకోజెబ్ లేదా 1 మిల్లి లీటర్ ప్రొపికొనజోల్ మందును పిచికారి చేయాలని రైతులకు తగు సూచనలు అందించారు. ఈ పర్యటనలో ప్రధాన శాస్త్రవేత్తలు ఎం.విశాలాక్షి, ఆర్.సరిత, వి గౌరి, సిహెచ్ రామలక్ష్మి, ఎ.శిరీషా, మండల వ్యవసాయ అధికారి సి.హెచ్ సంధ్య రత్నప్రభ పాల్గొన్నారు.

## నారాయణేశ్వరస్వామి, పార్వతీ అమ్మవారి దేవాలయానికి ఉత్సవ కమిటీ నియామకం

ఆనందపురం, అక్టోబర్ 29, ప్రభాతవార్త:



ఆనందపురం గ్రామంలో ఉన్న నారాయణేశ్వర స్వామి, పార్వతి అమ్మవార్ల దేవాలయానికి భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆదేశాలతో నూతన ఉత్సవ కమిటీని ఏర్పాటు చేశారు. నూతన కార్యవర్గాన్ని అయన సత్కరించి అభినందించారు. అధ్యక్షులుగా కుప్ప రామలక్ష్మి, ఉపాధ్యక్షులుగా లంకలపల్లి నరసింహమూర్తి, కార్యదర్శిగా కుప్ప పోతయ్య, సంయుక్త కార్యదర్శులుగా లంకలపల్లి సంతోష్, ముడసల శ్రీను కోశాధికారిగా ఇమంది వెంకట శ్రీనివాసరావు, సహాయ కోశాధికారిగా లంకలపల్లి సాయి చంద్ర ప్రసాద్, సహాయ కోశాధికారిగా పుట్ట నానాజీ, ఆర్గనైజర్గా మేడిశెట్టి గౌరీ శంకర్, బుర్ల గౌరీ శంకర్, ప్రచార కార్యదర్శిగా కుప్ప సంతోష్లను నియమించారు.

## తప్పిపోయిన బాలుడిని తల్లిదండ్రులకు అప్పగించిన వన్ టౌన్ సిఐ పూడి వరప్రసాద్

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



తుఫాన్ సమయంలో ఇంటి నుండి బయటకు వచ్చి తప్పిపోయిన ఐదేళ్ల బాలుడిని వన్ టౌన్ పోలీసులు తల్లిదండ్రుల చెంతకు చేర్చారు. వివరాల్లోకి వెళ్తే మంగళవారం మధ్యాహ్నం పప్పులవీధికి చెందిన 5 ఏళ్ల షేక్ సోహైల్ మొంథా తుఫాన్ సమయంలో ఇంటి నుండి బయటకు వచ్చి తప్పిపోయాడు. ఈ మేరకు రోడ్డుపై ఒంటరిగా ఉన్న బాలుడిని గుర్తించిన స్థానికులు వన్ టౌన్ పోలీసులకు సమాచారం అందించారు. వన్ టౌన్ సిఐ పూడి వరప్రసాద్ ఆదేశాల మేరకు వెంటనే అక్కడికి వెళ్లి బాలుడిని పోలీస్ స్టేషన్ కు తీసుకొచ్చారు. బాలుడు పప్పుల వీధికి చెందినట్టు తీసుకొని తల్లిదండ్రులకు సమాచారం అందించారు.. సిఐ వరప్రసాద్ బాలుడిని తల్లిదండ్రులకు అప్పగించారు.తమ కుమారుడు కనిపించకపోవడంతో ఉదయం నుండి వెతుకుతున్నాము అని బాలుని తల్లిదండ్రులు పోలీసులకు చెప్పారు. వేగవంతమైన చర్యతో క్షేమంగా తమ బిడ్డను అప్పగించిన వన్ టౌన్ సిఐ వరప్రసాద్ అతని బృందానికి బాలుని తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఇద్దరు ఈవోలకు పదోన్నతి

విశాఖపట్నం, అక్టోబర్ 29, ప్రభాతవార్త

దేవదాయ ధర్మాదాయశాఖలో పనిచేస్తున్న ఇద్దరు గ్రేడ్ -2ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లకు పదోన్నతి లభించింది. వారిలో ఒకరు టర్నర్ చౌల్ట్రీ ఈఓ అల్లు జగన్నాథరావు కాగా మరొకరు విజయ నగరం జిల్లా ఎస్.కోట సమీపం, కొట్టం గ్రామంలోని శ్రీ కోటమ్మ అమ్మవారి దేవస్థానం ఈఓ జి.శ్రీనివాసరావు. వీరిద్దరినీ గ్రేడ్-1 ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లుగా పదోన్నతి కల్పిస్తూ దేవదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ రామచంద్రమోహన్ ఆదేశాలు జారీ చేశారు వారిలో అల్లు జగన్నాథరావు డిసెంబర్ 31న పదవీ విరమణ చేయనున్నారు.

## రొమ్ము క్యాన్సర్ పట్ల మహిళలు అప్రమత్తంగా ఉండాలి

విశాఖపట్నం, అక్టోబర్ 29, ప్రభాతవార్త

ప్రాణాంతకమైన రొమ్ము క్యాన్సర్ పట్ల మహిళలు అప్రమత్తంగా ఉండాలని చైతన్య స్రవంతి స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు డాక్టర్ షిరీన్ రహమాన్ హెచ్చరించారు. ప్రతి ఏటా అక్టోబర్లో రొమ్ము క్యాన్సర్ మాసోత్సవాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో బుధవారం ఏవీఎన్ కళాశాల ఎదురుగా ఉన్న చైతన్య స్రవంతి కార్యాలయంలో రొమ్ము క్యాన్సర్ పై అవగాహన శిబిరం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ షిరీన్ రహమాన్ మాట్లాడుతూ రొమ్ముల్లో వస్తున్న మార్పులు, కణితలు,రక్తస్రావం జరుగుతున్న సందర్భంలో మహిళలు అశ్రద్ధ చేయకుండా వైద్యులను సంప్రదించాలని కోరారు. మొదటి రెండు దశల్లో రొమ్ము క్యాన్సర్ ను నివారించవచ్చని ఆ తర్వాత రెండు దశల్లో ప్రాణాల మీదకు తెచ్చుకోవల్సి ఉంటుందని అన్నారు. ఇతర దేశాలతో పోల్చి చూస్తే భారతదేశంలో రొమ్ము క్యాన్సర్ తో మహిళలు పెద్ద సంఖ్యలో మృత్యువాత పడుతున్నారని ఆందోళన వ్యక్తపరిచారు. ఈ నేపథ్యంలోనే రొమ్ము క్యాన్సర్ పై మహిళల్లో చైతన్యం కలిగిస్తున్నామని తెలిపారు. 35ఏళ్ళు దాటిన మహిళలు ప్రతీ నెల రొమ్ములను పరీక్షించుకోవాలని ఏమాత్రం అనుమానం వచ్చినా వైద్యుల వద్దకు వెళ్లి పరీక్షలు జరుపుకోవాలని సూచించారు. రొమ్ము క్యాన్సర్ పట్ల చైతన్య స్రవంతి నిత్యం మహిళల్లో అవగాహన కల్పిస్తూనే ఉందని షిరీన్ రహమాన్ తెలిపారు.ఈ శిబిరానికి మహిళలు పింకు చీరలు ధరించి హాజరు కావడం గమనార్హం.



## తర్లువాడలో తహశీల్దార్ పర్యటన



ఆనందపురం, అక్టోబర్ 29, ప్రభాతవార్త:

ఆనందపురం మండలం తర్లువాడలో బుధవారం తహసీల్దార్ శ్రీనుబాబు, సర్పంచ్ బి ఆర్ బి నాయుడు పర్యటించి తుఫాన్ నష్టాలను అంచనా వేశారు. భారీగా కురిసిన వర్షాలకు దెబ్బతిన్న ఇళ్లు, కొట్టుకుపోయిన గెడ్డను పరిశీలించారు. తుఫాన్ బాధితులకు సర్పంచ్ బి ఆర్ బి నాయుడు తహసీల్దార్ శ్రీనుబాబు, మండల టీడీపీ అధ్యక్షుడు తాట్రాజు అప్పారావు, జనసేన జిల్లా సెక్రటరీ మజ్జి శ్రీను, బంకు రాజు చేతుల మీదుగా నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కమిటీ చైర్మన్ రాంబాబు, వార్డు సభ్యుడు కోరాడ సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక మాసంలో నెయ్యి దీపం శ్రేష్టమైనది

ఆనందపురం, అక్టోబర్ 29, ప్రభాతవార్త:



కార్తీక మాసంలో నెయ్యి దీపంతో కృష్ణుడిని ఆరాధించడం ఎంతో శ్రేష్టమని హరే కృష్ణ మూవ్ మెంట్ ప్రతినిధి శ్రీ యదురాజా దాస చెప్పారు. మండలంలోని గంభీరంలో ఉన్న హరే కృష్ణ వైకుంఠ మందిరంలో బుధవారం ఆయన దామోదర మాసం ప్రాముఖ్యతను భక్తులకు వివరించారు. నెయ్యి దీపంతో శ్రీకృష్ణుని ఆరాధించుట కార్తీక మాసంలో అత్యంత ముఖ్యమైనదిగా శాస్త్రాలలో చెప్పబడిందని అన్ని బహుమానాలలో, కృష్ణునికి నెయ్యి దీప బహుమానం కార్తీక మాసం లో ఉత్తమమైనదని ఎవరైతే శ్రీహరి ఆలయంలో కార్తీక మాసంలో కొద్దిసేపైన దీపారాధన చేస్తారో అతను అనేక కల్పముల (ఒక కల్పము అనగా 1000 యుగాలు) పాప ఫలితము నుంచి విముక్తి పొందుతారని వివరించారు.

## తుఫాన్ నేపథ్యంలో పెందుర్తి పోలీసుల జాగ్రత్త చర్యలు

### ఏకలవ్య కాలనీలోని ప్రజలను తాండ్రపరాయుడు కళ్యాణ మండపం సైక్లోన్ షెల్టర్ కు తరలింపు



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

వాతావరణ విపత్తు హెచ్చరికల నేపథ్యంలో జాగ్రత్త చర్యలలో భాగంగా పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి సూచనల మేరకు రెవెన్యూ సిబ్బంది సహకారంతో బుధవారం పెందుర్తి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కె.వి.సతీష్ కుమార్ తన సిబ్బందిచేత ఎకలవ్య కాలనీలోని ప్రజలను వారి ప్రాంతం నుండి తాండ్రపరాయుడు కళ్యాణ మండపం సైక్లోన్ షెల్టర్కు పోలీసు వాహనాల ద్వారా సురక్షితంగా తరలించారు. ప్రజల భద్రత కోసం అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ, అవసరమైన సహాయ చర్యలు అందించారు. ఎటువంటి అనూహ్య ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు అప్రమత్తంగా విధులు నిర్వర్తించారు.

## అధికారుల సమన్వయంతో మంథా తుపాన్ను సమర్ధవంతంగా ఎదుర్కొన్నాం..

పద్మనాభం, అక్టోబరు 29, ప్రభాతవార్త



పద్మనాభం మండలంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయడం వల్ల మంథా తుఫాను వల్ల ప్రజలకు ఎటువంటి నష్టం వాటిల్లికుండా చర్యలు తీసుకున్నారని మండల ప్రత్యేక అధికారి వి.జ్ఞానవేణి అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో తుఫాను ప్రభావంపై ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గత ముడు రోజుల నుండి అన్ని శాఖల అధికారులు గ్రామాలలో ప్రజలకు అందుబాటులో తుఫాను తీవ్రతపై అప్రమత్తం చేయడంతో మండలంలో ఎటువంటి ప్రాణ,పంట నష్టాలు జరగలేదని ఆమె అన్నారు.తహాశీల్దారు ఆనందరావు, ఎండిఒ రూపేష్ పర్యవేక్షణలో రాత్రి, పగలు తేడాలేకుండా అధికారులు, సిబ్బంది గ్రామాలలో ప్రజలకు సేవలందించారన్నారు. గోస్తనీ నదీ పరివాహక పాంత్రాలలో పోలీసులు, అధికారులు పహారా కాసారని అన్నారు. అయితే మండలంలో తుఫానుకి దెబ్బతిన్న రోడ్ల మరమ్మత్తులకి 25 లక్షల రూపాయల ప్రతిపాదనలు పంపినట్లు చెప్పారు.

## గవర్నమెంట్ పిడి ఉద్యోగం సాధించిన డాక్టర్ షహనాజ్కు అభినందనలు



గాజువాక,అక్టోబర్29,ప్రభాతవార్త:

గవర్నమెంట్ పిడి ఉద్యోగం సాధించిన డాక్టర్ షహనాజ్కు గాజువాక బీజేపీ సమన్వయ కర్త, రాష్ట్ర మీడియా పేనలిస్ట్ డాక్టర్ కరణంరెడ్డి నరసింగరావు సాలువాతో సత్కరించి ఘణంగా అభినందించారు. గాజువాక బీజేపీ క్యాంపు కార్యాలయంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో కేఎన్ఆర్ మాట్లాడుతూ విశాఖ జిల్లా మర్రిపాలెంకి చెందిన ఒక ఆటో డ్రైవర్ యసీన్ కుమార్తె షహనాజ్ చదువుతో పాటు సామాజిక సేవ కూడా చేస్తూ ఉండేదని అన్నారు. కూటమి ప్రభుత్వం నిర్వహించిన మెగా డీఎస్సీలో ఒకేసారి మూడు ఉద్యోగాలకు ఎంపికయ్యారని తెలిపారు. వివాహమై ఇద్దరు పిల్లలు ఉన్న ఏకైక ముస్లిం మహిళగా నిలిచారని అన్నారు. ఇటీవలే జెడ్.పి హైస్కూలు చిన్నదొడ్డిగల్లు,నక్కపల్లి మండలం అనకాపల్లి జిల్లాలో వ్యాయమ ఉపాధ్యాయురాలిగా (పిడి) ఉద్యోగంలో చేరారని చెప్పారు. తన సేవలను గుర్తించి, ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ వాళ్ళు ఆమెని ఏ.పి.టి.ఫ్ కౌన్సెలర్గా అనకాపల్లి జిల్లాకి నియమించడం జరిగిందని అన్నారు. డాక్టర్ షహనాజ్ నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. డాక్టర్ షహనాజ్ మాట్లాడుతూ తన తల్లి తండ్రులు ఫాతిమా, యసీన్,తన భర్త వంశీ ప్రోత్సాహంతో తాను అనుకున్న లక్ష్యాన్ని సాధించానని తెలిపారు. తనను మోరల్ సపోర్ట్ చేస్తూ తనను సత్కరించిన బిజేపి నాయకులు కేఎన్ఆర్ కి శంకరరావులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గూటూరు శంకరరావు,సిరసపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పంజాబ్ నేషనల్ బ్యాంక్ సిబ్బంది రక్తదాన శిబిరం

మాధవధార, అక్టోబర్29,ప్రభాతవార్త:



విజిలెన్స్ అవేర్నెస్ వీక్ 2025 సందర్భంగా విశాఖలో పంజాబ్ నేషనల్ బ్యాంక్ సర్కిల్ ఆఫీస్ ఆధ్వర్యంలో బుధవారం నాడు పిన్నాకిల్ హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్ సహకారంతో ఆరోగ్య పరీక్షలు మరియు రక్తదాన శిబిరంను బ్యాంకు సర్కిల్ ఆఫీస్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంజాబ్ నేషనల్ బ్యాంక్ సర్కిల్ హెడ్ ఆనంద్ కుమార్,డిప్యూటీ సర్కిల్ హెడ్ మనోజ్ సేథ్ పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరంలో సిబ్బంది స్వచ్ఛందంగా పాల్గొని రక్త దానం చేశారు. శిబిరాన్ని ఉద్దేశించి బ్యాంకు ప్రతినిధులు మాట్లాడుతూ బ్యాంకు సిబ్బంది సామాజిక బాధ్యత పట్ల ఇటువంటి రక్తదానం నిర్వహించడం జరిగిందని, తరచూ రక్తదానం చేయడం వల్ల మనిషి ఆరోగ్యంగా ఉంటారని,రక్తదానం ప్రాణదానంతో సమానమన్నారు. పంజాబ్ నేషనల్ బ్యాంక్ ఎల్లప్పుడూ సామాజిక అభివృద్ధికి,ఆరోగ్య అవగాహనకు, విజిలెన్స్ విలువల ప్రోత్సాహానికి కట్టుబడి ఉంటుందని సర్కిల్ హెడ్ ఆనంద్ కుమార్ పేర్కొన్నారు. బ్యాంకింగ్ లావాదేవీలపై ప్రతి ఒక్కరూ అవగాహనా కలిగి ఉండాలని సూచించారు. ఎం సి సి హెడ్ ప్రదీప్ జాంబాలా మాట్లాడుతూ ఉద్యోగులను తరచూ ఇటువంటి సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొవాలన్నారు.

## మొంథా తుఫాను బాధితులకు అండగా లోకేష్ ప్రజాశక్తి ఫౌండేషన్

గాజువాక,అక్టోబర్ 29,ప్రభాతవార్త :



తుఫాను ప్రభావం వల్ల లోతట్టు ప్రాంతాల్లో నివసిస్తున్నటువంటి ప్రజల్ని బుధవారం సందర్శించి వారి యొక్క ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. లోకేష్ ప్రజాశక్తి ఫౌండేషన్ అధ్యక్షులు చదరం తులసి రామ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్షం కారణంగా బాధితులకు ఆహారం గాని, ఆరోగ్య సంబంధించినటువంటి సహాయ సహకారాలను ప్రతీ క్షణం అందించడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు, రాష్ట్ర అధ్యక్షురాలు పద్మ, విశాఖ జిల్లా అధ్యక్షురాలు శ్వేత మాట్లాడుతూ స్థానికంగా పరిస్థితిని తెలుసుకొని తప్పకుండా రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ దృష్టి తీసుకెళ్లి ఆ సమస్యల్ని మా లొకేష ప్రజాశక్తి ఫౌండేషన్ ద్వారా పరిష్కరిస్తామని చెప్పారు. వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాసరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చాలా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్న కారణంగా ఎక్కడ అవాంఛనీయ సంఘటనలో జరగకుండా జాగ్రత్తలు తీసుకుమన్నారు. ఈ కార్యక్రమంలో శేఖర్ లోకేశ్ ప్రజాశక్తి ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## పారిశ్రామిక ప్రాంతంలో పర్యటించిన విశాఖ జిల్లా కలెక్టర్ ఎంఎన్ హరేందర ప్రసాద్

గాజువాక,అక్టోబర్ 29,ప్రభాతవార్త



పశ్చిమ నియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతం మల్కాపురం ఏకేసీ కాలనీలో కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ బుధవారం పర్య టించారు. రెండు రోజులుగా కురిసిన వర్షాలకు డ్రైన్లో చేరిన పూడికలు తొలగింపు ప్రక్రియను కలెక్టర్ పరిశీలించి పలు సూచనలు చేశారు. స్థానిక ప్రజలతో మాట్లాడి ప్రస్తుతం తుఫాను ప్రభావిత ప్రాంతాలలో పునరుద్ధరణ చర్యలు చేపడుతున్నామన్నారు. త్వరలో మిగతా సమస్యలకు కూడా పరిష్కారం చూపుతామని వెల్లడించారు. బాధితులకు అన్నీ సహాయ సహకారాలు అందిస్తామని,అధైర్యం పడవద్దని ప్రజలకు సూచించారు. కలెక్టర్ వెంట మల్కాపురం సి ఐ గొలగాని అప్పారావు,ఎస్సై, పోలీస్ సిబ్బంది, జీవీఎంసీ అధికారులు,సిబ్బంది,సచివాలయం సిబ్బంది ఉన్నారు.

## గంభీరం... ఉగ్రరూపం..! పొంగి పొర్లుతున్న వరద

ఆనందపురం, అక్టోబర్ 29, ప్రభాతవార్త:



ఆనందపురం మండలంలోని గంభీరం రిజర్వాయర్ వరద నీటితో పూర్తి స్థాయిలో నిండిపోవడంతో ఉగ్రరూపం దాల్చింది. తుఫాన్ ముప్పు తప్పినా రిజర్వాయర్ లోకి వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో రిజర్వాయర్ నుంచి భారీ ఎత్తున వరద నీరు కిందకి ప్రవహిస్తోంది. దీంతో ఆ మనోహర దృశ్యాలు సందర్శకులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. రిజర్వాయర్ వద్దకు పర్యాటకులు తండోప తండాలుగా వస్తున్నారు. కాగా అక్కడ రిజర్వాయర్ వద్ద ఎంత ఆహ్లాదకర వాతావరణం ఉందో ఆ ఆహ్లాదం వెంట అంతే ప్రమాదం పొంచి ఉందని సందర్శకులు జాగ్రత్తలు వహించాలని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

## మెంథా తుఫాన్కి కూలిన భారీ వృక్షం -విద్యుత్కు అంతరాయం




గాజువాక,అక్టోబర్ 29,ప్రభాతవార్త

మెంథా తుఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షానికి బుధవారం శ్రీహరి పురం వుడా కాలనీ క్రీడా మైదానం వద్ద భారీ వృక్షం కూలింది. వృక్షం విద్యుత్ వైర్ పై పడడం తో హెచ్ టి ట్రాన్సఫార్మర్ పేలిపోవడంతో విద్యుత్కు అంతరాయం జరిగింది. దింతో ఈ సమాచా రాన్ని టీడీపీ అధ్యక్షులు మాతా శ్రీనివాసరావు, వైకాపా నాయకుడు పూడి భాస్కరరావు లు విద్యుత్ అధికారులకు చేరవేయడంతో సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని చక్క దిద్దారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేసారు.

## ఇద్దరు ఈవోలకు పదోన్నతి

విశాఖపట్నం, అక్టోబర్ 29 ప్రభాతవార్త

దేవదాయ ధర్మాదాయశాఖలో పనిచేస్తున్న ఇద్దరు గ్రేడ్-2ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లకు పదో పదోన్నతి లభించింది. వారిలో ఒకరు టర్నర్ చౌల్ట్రీ ఈఓ అల్లు జగన్నాథరావు కాగా మరొకరు విజయనగరం జిల్లా ఎస్. కోట సమీపం, కొట్టం గ్రామంలోని శ్రీ కోటమ్మ అమ్మవారి దేవస్థానం ఈఓ జి.శ్రీనివాసరావు. వీరిద్దరినీ గ్రేడ్-1 ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లుగా పదోన్నతి కల్పిస్తూ దేవదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ రామచంద్రమోహన్ ఆదేశాలు జారీ చేశారు వారిలో అల్లు జగన్నాథరావు డిసెంబర్ 31న పదవీ విరమణ చేయనున్నారు.

## తుఫాను తదుపరి చర్యలపై దృష్టి సారించండి..

### తుఫాను నష్టాలను జాగ్రత్తగా అంచనా వేయండి - జిల్లా కలెక్టర్ ఎంఎన్ హరేందిర ప్రసాద్

విశాఖపట్నం, అక్టోబర్ 29 ప్రభాతవార్త

మొంథా తుఫాను నష్టాలను జాగ్రత్తగా అంచనా వేయాలని జిల్లా కలెక్టర్ ఎంఎన్ హరేందిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం టెలికాన్ఫరెన్స్ ద్వారా తుఫాను అనంతరం తీసుకోవలసిన చర్యలపై జిల్లా అధికారులు, ప్రత్యేక అధికారులు, జోనల్ అధికారులు, రెవెన్యూ అధికారులతో కలెక్టర్ ఎంఎన్ హరేందిర ప్రసాద్ ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తుఫాను అనంతరం తీసుకోవలసిన చర్యలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. జిల్లాలో సాధారణ పరిస్థితులు తీసుకురావాలని,పారిశుధ్యం, నీటి వనరుల క్లోరినేషన్, దెబ్బతిన్న రోడ్లపై గుంతలు పూడ్చడం, ల్యాండ్ స్లయిడింగ్ జరిగిన చోట రోడ్ ల పునరుద్ధరణ పై జోనల్ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ చెప్పారు. తుఫాను నష్టాలను జాగ్రత్తగా అంచనా వేయాలని, పూర్తిగా, పాక్షికంగా దెబ్బతిన్న గృహాలను నమోదు చేయాలన్నారు. పంట, పశు నష్టం, బోట్లు నష్టం అంచనాలను తయారు చేయాలన్నారు. దెబ్బతిన్న పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి, మైనర్ ఇరిగేషన్, పాఠశాలల భవనాలు అంచనాలు తయారు చేయాలని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిరాశ్రయులైన వారికి, తుఫాను వల్ల ఉపాధి కోల్పోయిన మత్స్యకారులను గుర్తించి పరిహారం అందించడానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. నష్టం అంచనాలను గురువారం సాయంత్రానికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఎలాంటి సంఘటనలు జరగకుండా క్షేత్ర స్థాయిలో టీంగా పని చేసిన అధికారులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందించారని చెప్పారు. జిల్లాలో విద్యుత్ సరఫరా లో అంతరాయం కలుగ కుండా వెంటనే పునరుద్ధరించిన అధికారులను, ప్రత్యేక అధికారులను కలెక్టర్ అభినందించారు. తుఫాను వల్ల నిరాశ్రయులైన వారికి ప్రభుత్వం 25 కేజీ ల బియ్యం,ఒక కిలో కందిపప్పు,ఒక లీటర్ ఆయిల్, కేజీ ఉల్లిపాయలు,కేజీ బంగాళ దుంపలు,కేజీ పంచదార ఇవ్వాలని, అలాగే తుఫాను వల్ల వేటకు వెళ్ళక పోవడం వల్ల భృతిని కోల్పోయిన మత్స్యకారుల కుటుంబాలకు 50 కేజీ ల బియ్యం అందించాలని ఆదేశాలు ఇచ్చిందన్నారు. నిరాశ్రయులై రిలీఫ్ కేంద్రాలకు వచ్చిన వారికి ,వారు తిరిగి వెళ్ళే టపుడు ఒక్కరికి వెయ్యి రూపాయలు,ఒక కుటుంబంలో గరిష్టంగా 3 వేలు ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసిందన్నారు. కనుక అధికార యంత్రాంగం వాస్తవమైన లబ్ధి దారుల జాబితా తయారు చేయాలన్నారు.

## తుఫాను కారణంగా మునిగిన బోటు

విశాఖపట్నం, అక్టోబర్ 29 ప్రభాతవార్త

తుఫాను కారణంగా షిప్పింగ్ ఆర్బర్లో ఒక బోటు మునిగిపోయింది. సముద్రంలో వచ్చిన అలల తాకిడికి లంగర్ వేసిన బోట్లు ఎగసి పడ్డాయి దీంతో తాళ్లతో కట్టిన బోట్లు తెగిపడిపోయాయి. అందులో ఒక బోటు లోకి నీరు చేరుకొని సముద్రంలో మునిగిపోయింది.

## తుఫానుపై వైసిపి జిల్లా నాయకులు సమీక్ష

విశాఖపట్నం, అక్టోబర్ 29 ప్రభాతవార్త

వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఉత్తరాంధ్ర జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ కురసాల కన్నబాబు విశాఖపట్నం జిల్లాలో మొంథా తుఫాన్ వరద ప్రభావిత ప్రాంతాల తోపాటు పార్టీ కమిటీల నిర్మాణం గురించి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా అధ్యక్షులు గుడివాడ అమర్నాథ్ జిల్లా పార్టీ అధ్యక్షులు కె.కె రాజు ,విజయనగరం జిల్లా అధ్యక్షులు చిన్న శ్రీను ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి నియోజవర్గ సమన్వయకర్తలు వాసుపల్లి గణేష్ కుమార్ ,తిప్పల శ్రీనివాస్ దేవన్ రెడ్డి ,మొల్లి అప్పారావు,డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్,ఎస్.ఇ .సి సభ్యులు సతీష్ వర్మ,పీలా వెంకట లక్ష్మీ,హెచ్.ఐ ఫారుకి,రాష్ట్ర అధికార ప్రతినిధి కొండా రాజీవ్ గాంధీ, రాష్ట్ర అనుబంధ విభాగాల అధ్యక్షులు పేర్ల విజయ్ చందర్,ద్రోణంరాజు శ్రీనివాస్,చెన్న జానకిరామ్,కార్పొరేటర్లు బర్కత్ అలీ,కె.వి.యన్ శశికళ, మహమ్మద్ ఇమ్రాన్,బిపిన్ కుమార్,జోనల్ యువజన విభాగం ప్రెసిడెంట్ అంబటి శైలేష్, జిల్లా పార్టీ కమిటీ అధికార ప్రతినిధులు ఆల్ఫా కృష్ణ,పళ్ళ దుర్గ,మంచ నాగమల్లేశ్వరి,హరి కిరణ్ రెడ్డి,జిల్లా అనుబంధ కమిటీ అధ్యక్షులు బోణీ శివ రామ కృష్ణ,నీలి రవి సనపల రవీందర్ భరత్,శ్రీదేవి వర్మ,శంకర్ బత్తుల ప్రసాదు, మార్కెన్డేయులు, బొండా ఉమామహేశ్,సకలబత్తుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



Main tab page 12_Main tab page 12.qxd 10/30/2025 12:23 AM Page 1






## తుఫాను సహాయక చర్యలుపై దృష్టి సారించండి

- తుఫాను కారణంగా తలెత్తిన నష్టాన్ని అంచనాలు సిద్ధం చేయండి
- తుఫాన్ లో సమర్థవంతంగా పనిచేసిన ప్రభుత్వ యంత్రాంగానికి అభినందనలు
- జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్

**పాడేరు, అక్టోబర్ 29, ప్రభాతవార్త**

తుఫాను కారణంగా తలెత్తిన నష్టాన్ని అంచనా వేయడం, సహాయక చర్యలను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ అన్నారు. తుఫాన్ లో సమర్థవంతంగా పని చేసిన ప్రభుత్వ యంత్రాంగానికి అభినందనలు తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తుఫాన్ లో నిరంతరంగా క్షేత్ర స్థాయి లో తిరుగుతూ, సమర్థవంతంగా జిల్లా అధికారులు, సచివాలయ సిబ్బంది 24/7 పని చేసారని, వారి సేవలు ఆమోఘమని, వారందరినీ జిల్లా కలెక్టర్ అభినందించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా మన సేవల పట్ల సంతృప్తి చెంది అభినందించారని కలెక్టర్ తెలిపారు. ఇదే స్ఫూర్తి తో ఇంకో రెండు రోజులు పని చేయవలసి ఉంటుందన్నారు. అలాగే గ్రామ స్థాయిలో నాయకులు, యువత ముందుకు వచ్చి ఈ విపత్తు సమయంలో అండ గానిలిచిన ప్రతీ ఒక్కరికి అభినందించారు. విద్యుత్ పునరుద్ధరణ, పంట నష్టం అంచనా, గృహ నష్టం సర్వే మరియు సహాయ కేంద్రాల నిర్వహణపై దిశానిర్దేశం చేశారు. తక్షణమే విద్యుత్ సరఫరా పునరుద్ధరణ పనులపై దృష్టి సారించాలని అధికారులు ఆదేశించారు. రాబోయే 23 గంటలలో గరిష్ఠంగా ఎంతవరకు విద్యుత్‌ను పునరుద్ధరించగలరో అంచనా వేసి ఆ దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. వ్యవసాయ శాఖ మొదట 150 ఎకరాల వరకు మాత్రమే పంట నష్టం ఉందని నివేదించినప్పటికీ, ఈ సంఖ్య ఎక్కువయ్యే అవకాశం ఉన్నందున సెన్సిటివ్‌గా వ్యవహరించాలని ఆదేశించారు. నష్టాన్ని అంచనా వేసేటప్పుడు ఫోటోలు, వీడియోలు, పూర్తి డాక్యుమెంటేషన్‌తో కూడిన ప్రిలిమినరీ ఎస్టిమేట్ పంపాలన్నారు, దీని ఆధారంగా పోస్ట్ సైక్లోన్ ఎన్యూమరేషన్ బృందాలను నియమిస్తామన్నారు. విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్, మండల్ అగ్రికల్చర్ అసిస్టెంట్ మరియు ఏడీలు రైతుల వద్దకు వెళ్లి, నీట మునిగిన పంటలకు ఏం చేస్తే బతికే అవకాశం ఉంటుందో సలహాలు ఇచ్చి దగ్గరుండి పనులు చేయించాలని సూచించారు. వ్యవసాయ, ఉద్యానవన శాఖలు కలిసి పనిచేస్తూ, తుఫాను వల్ల ఎంత ప్రాథమిక నష్టం జరిగిందో, ఎన్యూమరేషన్ ఎప్పుడు ప్రారంభించాలో తెలియజేస్తూ కంట్రోల్ రూమ్‌కు రియల్ టైమ్ డేటా పంపాలన్నారు. తుఫాను కారణంగా పాక్షికంగా, పూర్తిగా దెబ్బతిన్న గృహాలు 106 కాగా ప్రతి దెబ్బతిన్న ఇంటికి సంబంధించి, వీఆర్‌ఓలు మరియు ఇంజనీరింగ్ అసిస్టెంట్ కనీసం నాలుగైదు ఫోటోలతో పాటు రిపోర్ట్ పంపాలని ఆదేశించారు. నష్టం తాజాగా తుఫాను వల్లనే జరిగిందా, లేక గతంలోనే ఉందా అనే విషయాన్ని తప్పనిసరిగా ధృవీకరించాలి అన్నారు. నష్టం ఎ స్థాయిలో ఉందో చూసి ధ్రువీకరించి, ఇంటి యజమాని పేరు, ఆధార్ నంబర్, బ్యాంక్ అకౌంట్, ఫోటోలతో కూడిన పూర్తి వివరాలను పంపాలన్నారు. మండల ప్రత్యేక అధికారి స్పెషల్ ఆఫీసర్లు ఈ నివేదికలను ధృవీకరించి, కౌంటర్‌సైన్ చేసి పంపాలన్నారు. సోషల్ మీడియాలో సర్క్యులేట్ అవుతున్న పాత నష్టపు ఫోటోల పట్ల అప్రమత్తంగా ఉండాలని, నిజమైన బాధితులకు మాత్రమే న్యాయం జరిగేలా దృష్టి సారించాలన్నారు. ప్రస్తుతం 13 పునరావాస కేంద్రాల్లో 774 మందిని తరలించి భోజనం వంటి సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. పునరావాస కేంద్రాల్లో ఉన్నవారి ఫోటోతో కూడిన పూర్తి వివరాలు అందజేయాలన్నారు. పునరావాస కేంద్రాల్లో కు తరలించబడి వారు కనీసం 24 నుండి 48 గంటలు పునరావాస కేంద్రాల్లోనే ఉన్నారా లేదా అని నిర్ధారించుకోవాలని, లేదంటే నిజమైన బాధితులకు నష్టం జరుగుతుందని హెచ్చరించారు.



ఎక్స్ గ్రేషియా: రిలీఫ్ సెంటర్లలో 48 గంటలకు పైగా ఉన్నవారికి ప్రభుత్వ జీవో ప్రకారం ఎక్స్ గ్రేషియా చెల్లించడం జరుగుతుందని తెలిపారు.

ఒక్కరు ఉంటే: రూ 1,000,

ఇద్దరు ఉంటే: రూ 2,000,

ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ ఉంటే: గరిష్ఠంగా 3వేలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రైమరీ స్కూల్స్కు గురువారం సెలవు ప్రకటించారు. అప్పర్ ప్రైమరీ హై స్కూల్స్ యధావిధిగా నడవాలని చెప్పారు. పునరావాస కేంద్రాలకు తరలించిన కుటుంబాలకు ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి కుటుంబానికి 25 కేజీలు బియ్యం, రెడ్ గ్రామ్ పప్పు 1 కేజీ, నూనె 1కేజీ ఉల్లిపాయలు 1, బంగాళదుంపలు 1 కేజీ, పంచదార 1 కేజీ అందిస్తున్నామని కలెక్టర్ దినేష్ కుమార్ తెలిపారు.

## తుఫాన్ బాధిత కుటుంబాలను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలి

**అరకు రూరల్, అక్టోబర్ 29, ప్రభాతవార్త :**



మొంథా తుఫాన్ ప్రభావం కారణంగా అరకులోయ మండలంలో నష్టపోయిన బాధ్యత కుటుంబాలను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కిండంగి రామారావు డిమాండ్ చేశారు. సందర్భంగా రామారావు విలేకరులతో మాట్లాడుతూ తుఫాన్ వలన అరకులోయ మండలంలోని మాడగడ, బస్కి పంచాయితీ జాకరవలస గ్రామాం లో పాంగి ప్రహ్లాద్, బురిడీ అర్జున్, కిండంగి హరి లకు చెందిన నివాస గృహాలు దెబ్బతిన్నాయన్నారు. మాడ గడ, పంచాయతీలో కూడా పలు గృహాలు వర్షానికి దెబ్బతిన్నాయని చెప్పారు. నివాస గృహాల తో పాటు, వరి, చోడి, ఎర్ర రాజ్ మా వంటి పంటలు తీవ్రంగా నష్టపోయాయని, తక్షణమే ప్రభుత్వం స్పందించి నష్టపోయిన ఇల్లులకు లక్ష రూపాయలు చొప్పున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. మొంథా తుఫాని కి పంటలు నష్టపోయిన ప్రతి ఒక్క కుటుంబానికి 50 కేజీలు బియ్యం, ఐదు కేజీల పప్పు, కేజీ నూనె ఇచ్చి ఆ కుటుంబాలను ఆదుకోవాలని ఈ సందర్భంగా కిండంగి రామారావు డిమాండ్ చేసారు. మాడగడ, బస్కి పంచాయతీ పర్యటన లో భాగంగా మొంథా తుఫాన్ తో నష్టపోయిన కుటుంబాలను సిపిఎం పార్టీ నాయకులు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కొత్తపల్లి వాగు వద్ద పోలీసులు పహారా

**రాజవొమ్మంగి, అక్టోబరు 29, ప్రభాతవార్త**



తుపాన్ ప్రభావం వల్ల ఉప్పొంగి ప్రవహిస్తున్న జి. కొత్తపల్లి వాగు వద్ద జడ్డంగి ఎస్.ఐ చిన్నబాబు ఆధ్వర్యంలో హెచ్. సి లు సుబ్బారావు, శాస్త్రి, సచివాలయ ఉద్యోగులు బుధవారం కాపలా కాసా రు. వంచంగి పంచాయితీ జి. కొత్తపల్లి గ్రామ సమీప రహదారి మధ్యలో కాలువ పొంగిప్రవహించింది. ఈ గ్రామంలో 61 గిరిజన కుటుంబాలకు చెందిన 280 మంది ఉన్నారు. వర్షం వాగు తగ్గే వరకూ వేరొక రహదారి లేక గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడుతుంటారు. ఈ పంచాయితీ సర్పంచ్ పద్మావతి కూడా జి. కొత్తపల్లి గ్రామం కావడం విశేషం. తుపాన్ గాలులతో చికిలింత దుర్గానగర్ సమీపంలో ఆర్ అండ్ బి రహదారి ఇరుప్రక్కల ఉన్న 10 చెట్లు అడ్డంగా పడిపోయి రాకపోకలు నిలిచాయి. ఈ రహదారి ఆదారంగా చికిలింత, వంచంగి, మారేడుబాక పంచాయతీల్లో గల 15 గ్రామాలకు వారు నిత్యం ప్రధాన రహదారికి రావాలంటే ఈ మార్గంపై ప్రయానించాలి. జడ్డంగి పోలీస్ స్టేషన్ హెచ్. సి సుబ్బారావు, సిబ్బంది, స్థానికులు చెట్లను తొలగించారు. కార్యక్రమంలో ఎస్. ఐ చినబాబు, హెడ్ కానిస్టేబుల్స్ సుబ్బారావు, శాస్త్రి, కానిస్టేబుల్ ప్రసాద్ రెడ్డి, పంచాయితీ కార్యదర్శి శ్యామ్ కుమార్,మహిళా పోలీసు జోష్న,ఇంజనీరింగ్ అసిస్టెంట్ వెంకటరెడ్డి పాల్గొన్నారు.

## నిరాశ్రయులు, యాచకులకు ఏఎస్‌పి అధ్యక్షుడు చట్టు మోహన్ వితరణ

**అరకులోయ, అక్టోబర్ 29, ప్రభాతవార్త**



మొంథా తుఫాన్ ప్రభావంతో జనజీవనం అస్తవ్యస్తమైన వేళ, ఆదివాసి మన్యం లోని నిరాశ్రయులు, యాచకులకు బుధవారం ఆదివాసి పరిరక్షణ సమితి అండగా నిలిచింది. ఈ నేపథ్యంలో తుఫాన్ కారణంగా కురుస్తున్న వర్షాలకు, చలికి తలదాచుకునే చోటు లేక ఇబ్బందులు పడుతూ అలమటిస్తున్న వారి ఆకలిని తీర్చేందుకు ఆదివాసి పరిరక్షణ సమితి అల్లూరి సీతారామరాజు జిల్లా అధ్యక్షుడు చట్టు మోహన్, ..సమర్ధి నరేష్, ఆనంద్,శెట్టి వైకుంతమ్, కిల్లో ప్రసాద్, బీమూడి బుజ్జిబాబు ,కిల్లో తరుణ్ ముందుకొచ్చి తమ సహాయ, సహకారాలు అందజేశారు. తినేందుకు ఆహార పొట్లాలను పంపిణీ చేశారు. అలాగే వారి ఆకలి తీర్చేందుకు రొట్టెలును కూడా అందజేసి తమ వితరణను చాటుకున్నారు.

## సర్పంచ్ చొరవతో కూలిన చెట్ల తొలగింపు

**గూడెం కొత్తవీధి, అక్టోబర్ 29 (ప్రభాతవార్త**



"మొంథా" తుఫాన్ ప్రభావంతో మంగళవారం రాత్రి గూడెం కొత్తవీధి మండలంలోని దామనపల్లి పంచాయతీ పరిధిలోని దొడ్డికొండ గ్రామంలో బలమైన గాలుల ప్రభావంతో గ్రామంలో ఉన్న ఒక భారీ చింత చెట్టు నేలకూలి రహదారిపై పడిపోయింది.విషయం తెలుసుకున్న దామనపల్లి సర్పంచ్ కుందేరి రామకృష్ణ వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చెట్టును తొలగించేందుకు స్థానిక గ్రామస్తుల తో కలిసి స్వయంగా పర్యవేక్షిస్తూ చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో పేసా ఉపాధ్యక్షులు మాదిరి చంటిబాబు, రాజేష్, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొని సహకరించారు. తుఫాన్ కారణంగా విద్యుత్ సరఫరా నిలిచిపోయిన నేపథ్యంలో ప్రజలు మంచినీటి కొరతను ఎదుర్కోకుండా ఉండేందుకు సర్పంచ్ రామకృష్ణ ప్రత్యేక చర్యలు చేపట్టారు. జనరేటర్ల సాయంతో మోటార్లకు విద్యుత్ సరఫరా చేసి పంచాయతీలోని గ్రామాలకు తాగునీటిని అందించారు.ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ డీఈ కరుణ, ఏఈ కళ్యాణ్ బాబు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## శిరగాం పంచాయతీలో పొంగి ప్రవహించిన వాగులు, గెడ్డలు

**అరకులోయ అక్టోబర్ 29 ప్రభాతవార్త**



మొంథా తుఫాన్ ప్రభావంతో అరకులోయ మండలం లోని గిరిజన గ్రామాల్లో భారీ వర్షాలు కురిసాయి. ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు మండలంలోని శిరగాం పంచాయతీ పరిధిలో ఉన్న గెడ్డలు వాగులు ఉధృతంగా పొంగి ప్రవహించాయి. ఈ నేపథ్యంలో పరిస్థితిని పరిశీలించేందుకు సిరిగాం పంచాయతీ వై సి పి నాయకుడు జగన్ పంచాయతీ పరిధిలో ఉన్న కప్పల గొంది, నడిపివలస, వర్రా, వి తోకవలస తదితర గ్రామాలను సందర్శించారు. ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు,గెడ్డలు కారణంగా ఇబ్బందులు పడుతున్న ఆదివాసీలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు. సహాయ చర్యలను అందించాలన్నారు. అలాగే తుఫాన్ కారణంగా నష్టపోయిన గిరిజన రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భనలో పంచాయతీకి చెందిన కే అప్పారావు, కే సద్దు ఉన్నారు.

## తుఫాన్ బాధిత ప్రాంతాలకు ఉచిత మంచినీటి సరఫరా

**పాడేరు,అక్టోబర్29, ప్రభాతవార్త**



అల్లూరి జిల్లా కేంద్రం పాడేరు పట్టణంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొట్టగుల్లి సుబ్బారావు అధ్యక్షతన లోచలి పుట్టు,రామాలయం వీధి, గవర్నమెంట్ హాస్పిటల్, సుండ్రు పుట్టు కాలనీ, గుడివాడ, పీఎంఆర్సి కాలనీ, గడ్డి కాలనీ, బక్కల పనుకు, సినిమా హాల్ సెంటర్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు తుఫాన్ బాధిత ప్రాంతాలకి ఉచిత మంచినీటి సరఫరా చేసారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బూరెడ్డి రాము నాయుడు, పంచాయితీ ఈవో రమేష్ వార్డ్ మెంబర్ పాంగి నరసమ్మ సచివాలయం సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది మరియు గ్రామ ఆడపడుచులు పాల్గొన్నారు.

## తుఫాను బాధితులకు రెడ్ క్రాస్ సొసైటీ సహాయక చర్యలు

**పాడేరు,అక్టోబర్29, ప్రభాతవార్త**




అల్లూరి సీతారామరాజు జిల్లాలో మొంథా తుఫాను ప్రభావంతో కచ్చా ఇల్లులు జారిపోవడంతో వాటిని గుర్తించి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బాధితులకు పలు సామాగ్రిని అందజేసింది. జిల్లా కలెక్టర్, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షులు ఏఎస్ దినేష్ కుమార్ ఆదేశాల మేరకు ఎక్కడైతే ఇల్లులు కూలిపోయిన బాధితులున్నారో వారిని గుర్తించి జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ బృందం పలు వంటసామాగ్రి టార్పాల్ తో పాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొర్రా నాగరాజు సొంత నిధులతో బస్తా బియ్యం, కూరగాయలు మంచి నూనె అందజేశారు. జిల్లాలో విపత్తుకర పరిస్థితులలో పునరావాసం ఉండేందుకు రెడ్ క్రాస్ సొసైటీ తరఫున తమ వద్ద నిలువ ఉన్న పలు సామాగ్రిని అందజేయడం జరుగుతుందని అన్నారు. జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో జిల్లాలోని తుఫాను బాధితులకు సహాయం చేసేందుకు రెడ్ క్రాస్ బృందం సంసిద్ధంగా ఉందని అన్నారు. పాడేరు మండలం మినుములూరు, కందమామిడి గ్రామాలలో మట్టి ఇల్లులు కూలిపోయిన వారికి తమ వంతు సహకారాన్ని అందజేశారు. కందమామిడి ఆశ్రమ పాఠశాలలో ఏర్పాటుచేసిన పునరావేశ కేంద్రాన్ని పరిశీలించి వారికి అందుతున్న సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొర్రా నాగరాజు,ప్రతినిధి ఎస్.గంగరాజు, ప్రధాన కార్యదర్శి జి.గౌరీ శంకర్రావు, కోశాధికారి సూర్యారావు, కార్యవర్గ సభ్యులు టి.ప్రసాద్ నాయుడు, మినుములూరు మాజీ ఎంపీటీసీ రమణ తదితరులు పాల్గొన్నారు.

## తుఫాన్‌తో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి: పొద్దు బాలదేవ్

**అరకులోయ, అక్టోబర్ 29, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లాలో మొంథా తుఫాన్ కారణంగా నష్టపోయిన రైతులకు నష్టపరిహారం తక్షణమే చెల్లించాలని ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ డిమాండ్ చేశారు. బుధవారం అరకులోయ మండలం లోని చినలబుడు పంచాయితీ దొరవలస, గొందివలస, తుడుం గ్రామాల్లో తుఫాన్ కారణంగా నష్టపోయిన పంట పొలాలను ఆదివాసి గిరిజన సంఘం నాయకులు ముక్వల రాజు,వంతాల దస్మత్,గొల్లూరి సొన్ను లు పరిశీలించారు. ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ మాట్లాడుతూ భీకరమైన మొంథా తుఫాన్ ప్రభావం అల్లూరి సీతారామరాజు జిల్లాలో తీవ్రమైన ప్రభావం చూపిందని వరి, చోడి, రాజ్మా పంటలుకు తీవ్రంగా నష్టం వాటిల్లిందన్నారు. కూలిపోయిన పాఠశాల భవనాలను యుద్ధ ప్రాతిపదికన మంజూరు చేసి నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం చినలబుడు పంచాయతీ నాయకులు పెసా కార్యదర్శి ముసిరి మల్లన్న, కొర్రా సుబ్బారావు , కొర్రా రాజు, ముసిరి అప్పన్న, అప్పారావు ,ముక్వల రాజు, మామిడి రాంబాబు, గెమ్మెల దాసు పాల్గొన్నారు.

## రైతుల కోసం అండగా నిలిచిన కూటమి ప్రభుత్వం

- నష్టపరిహారం చర్యలు వేగవంతం చేయాలన్ని అధికారులకు ఆదేశాలు జారీ
- రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్

**పాడేరు, అక్టోబర్ 29, ప్రభాతవార్త**



అల్లూరి జిల్లా హుకుంపేట మండలం కొట్నాపల్లి పంచాయతీ పరిధిలోని మాసాడ గ్రామంలో మొంథా తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాలు కురవడంతో పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఈ పరిస్థితిని స్వయంగా పరిశీలించడానికి రాష్ట్ర గిరిజన సహకార సంస్థ (జీసీసీ) చైర్మన్, మాజీ మంత్రి, అరకు పార్లమెంట్ అధ్యక్షులు శ్రీ కిడారి శ్రావణ్ కుమార్ భారీ వర్షాన్ని లెక్కచేయకుండా గ్రామానికి చేరుకుని, వరదలో కొట్టుకుపోయిన పంట పొలాలను సందర్శించారు. తదనంతరం పంట నష్టపోయిన రైతులతో మాట్లాడి వారి సమస్యలను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం హుకుంపేట నుండి చీడిపుట్టు మార్గంలోని అడ్డుమండ బ్రిడ్జి పై నుండి ప్రవహిస్తున్న వరద నీటిని పరిశీలించారు. ఈ సందర్భంగా కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూమొంథా తుఫాన్ కారణంగా ప్రాణ నష్టం జరగకుండా రాష్ట్ర కూటమి ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకుంది. అయితే పంట నష్టం జరిగిన రైతులు ఇబ్బంది పడకుండా తక్షణ నష్టపరిహారం అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. అందుకోసం సంబంధిత అధికారులు వెంటనే నష్టపోయిన రైతుల వివరాలను సేకరించి నివేదికను ప్రభుత్వానికి పంపాలి," అని ఆదేశించారు. అలాగే ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమం పట్ల అత్యంత కట్టుబాటుగా ఉందని, ప్రతి రైతు కుటుంబం భరోసా కలిగేలా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి, ఎస్ఐ, మండల అధ్యక్షులు శతక బొంజుబాబు, బాకూరు సర్పంచ్ బాకూరు వెంకటరమణ రాజు, మాజీ జడ్పీటీసీ సాగర సుబ్బారావు, దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి, మండల ప్రధాన కార్యదర్శి సిర్గం సూర్యకాంతం, మాజీ సర్పంచ్ కొర్ర వాసుదేవ రావు, మాజీ బ్యాంకు డైరెక్టర్ టమికె నూకరాజు, వార్డు సభ్యులు నాగరాజు, లక్ష్మణ్, మోహన్ రావు, క్లస్టర్ ఇంచార్జి త్రినాధ్, బూత్ ఇంచార్జి చిట్టిబాబు, అరకు అసెంబ్లీ కోకన్వీనర్ గడుతుల మురరి, టీడీపీ యువ నాయకులు ఉబ్బటి శివసాగర్, తాంగుల మహేష్, స్వామి రాజు తదితరులు పాల్గొన్నారు.

## పాడేరు ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో అన్ని వార్డులు ఆకస్మిక తనిఖీలు

**పాడేరు,అక్టోబర్29, ప్రభాతవార్త**



పాడేరు ప్రభుత్వ సర్వ జన ఆసుపత్రి ముఖ్య పర్యవేక్షక అధికారిణి, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి. హేమలత దేవి బుదవారం ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న అన్ని వార్డులను పరిశీలించారు. ప్రసూతి విభాగంలో ఉన్న గర్భిణీలను, బాలింతలును పరామర్శించారు.వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. అలాగే జనరల్ మెడిసిన్, సర్జరీ, పిల్లలు, ఇలా అన్ని వార్డులు పరిశీలించారు. రోగులుకు అందుతున్న సౌకర్యాలు గూర్చి వాకబు చేశారు. రోగులు వాడుతున్న మందులు, వారికి అందుతున్న ఆహారం గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. సిబ్బందికి తగు సూచనలు చేశారు. తుఫాను దృష్టా ఏమైనా ప్రత్యేక ఇబ్బందులు ఏర్పడ్డాయా? అని పరిశీలన చేశారు. రోగులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని, ఏ ఇబ్బంది కలిగినా తక్షణం పరిష్కరించాలని దిగువ స్థాయి సిబ్బందిని ఆదేశించారు. విధులు పట్ల నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై నిఘా ఉంచి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఆమె వెంట డాక్టర్ సృజన, డాక్టర్ జి.వెంకట్, ఇతర నర్సింగ్ సిబ్బంది ఉన్నారు.

## అరకు ఘాట్‌రోడ్‌లో పర్యవేక్షించిన ఎస్‌పి అమిత్ బర్దర్

**అరకు రూరల్, అక్టోబర్ 29, ప్రభాతవార్త**



మొంథా తుఫాన్ ప్రభావం కారణంగా అరకు ఘాట్ రోడ్డులో నెలకొన్న పరిస్థితిని అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్ పి అమిత్ బద్దర్, అరకులోయ సర్కిల్ ఇన్స్పెక్టర్ హిమగిరి, సబ్ ఇన్స్పెక్టర్ గోపాలరావు లతో కలిసి పర్యవేక్షించారు. తుఫాన్ కారణంగా గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఘాట్ రోడ్డు వర్షం నీటితో నిండిపోయింది. పలుచోట్ల మోకాళ్ళ లోతు వర్షం నీరు నిల్వ ఉండిపోవడంతో వాహన రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడ్డాయి. దీంతో స్పందించిన ఎస్పీ అమిత్ బర్జర్ ఘాట్ రోడ్డును సందర్శించి, పరిస్థితిని సమీక్షించారు. అలాగే నీటిని తొలగించేందుకు తక్షణ చర్యలు చేపట్టారు. ముందస్తు చర్యల భాగంగా మంగళవారం రాత్రి నుండి బుధవారం సాయంత్రం వరకు అరకు ఘాట్ రోడ్ లో వాహన రాకపోకలను నిలిపివేశారు. మొంథా తుఫాన్ కారణంగా అరకు ఘాట్ రోడ్డు అల్లకల్లోలంగా మారినప్పటికీ జిల్లా అధికారులు తక్షణమే స్పందించడంతో పరిస్థితి యథాస్థితికి వచ్చింది. ఘాట్ లో ఎటువంటి ప్రమాద సంఘటనలు చోటు చేసుకోకపోవడంతో అటు ప్రజలు ఇటు అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

## మొంథా తుఫాన్‌తో నీట మునిగిన 163 ఎకరాల వరి పంట

**అరకులోయ, అక్టోబర్ 29, ప్రభాతవార్త**



మొంథా తుఫాన్ ప్రభావంతో అరకు వ్యవసాయ శాఖ పరిధిలోని నాలుగు మండలాల్లో 163 ఎకరాల్లో వరి పంట నీట మునిగింది. అరకులోయ, అనంతగిరి, డుంబ్రి గుడ, హుకుంపేట మండలాల్లో కురిసిన భారీ వర్షాలకు 163 ఎకరాల వరి పంట నీట మునిగినట్లు ఈ సందర్భంగా అరకు వ్యవసాయ శాఖ అధికారి మోహన్ రావు తెలిపారు. అరకులోయ మండలంలో 48 ఎకరాల్లో వరి పంట నీట మునగగా, అనంతగిరి 28 , డుంబ్రిగూడ 3 , హుకుంపేట మండలం లో అత్యధికంగా 70 ఎకరాల్లో వరి పంట నీట మునిగిందని ఈ మేరకు పరిస్థితిని సమీక్షించడం జరిగిందని వ్యవసాయ శాఖ అధికారి తెలియజేశారు. పంట నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి ప్రతిపాదించనునట్లు తెలిపారు. తుఫాన్ కారణంగా నష్టపోయిన పంటను పరిశీలించిన వారిలో ఏఓ ఫణి, వ్యవసాయ శాఖ సిబ్బంది ఉన్నారు.

## మొంథా తుఫాన్‌తో గర్భిణి స్త్రీలు అప్రమత్తంగా ఉండాలి

- డిఐఓ డాక్టర్ కమల కుమారి

**అరకు రూరల్, అక్టోబర్ 29, ప్రభాతవార్త**



అల్లూరిసితరామారాజు జిల్లా లోని అరకులోయ, డుంబ్రిగుడ మండలాలకు చెందిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను బుధవారం జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ చట్టు కమలకుమారి సందర్శించారు . సందర్శనల్లో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు, సిబ్బంది కి ఆమె ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారు. కాగా సందర్శన సమయంలో గర్భిణి స్త్రీ ల ఆరోగ్యపరిస్థితిని ఆమె అడిగి తెలుసు కున్నారు. అనంతరం గర్భిణీ స్త్రీల వసతి గృహాన్ని తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో పి హెచ్ ఎన్ జానకమ్మ, ఏఎన్ఎం, ఎం ఎల్ హెచ్ పి పాల్గొన్నారు.

## ప్రత్తిపంటను స్పెషల్ డిప్యూటీ కలెక్టర్,అధికారులు పరిశీలన

**రాజవొమ్మంగి, అక్టోబరు 29, ప్రభాతవార్త**



తుపాన్ ప్రభావంతో కింద్ర కాలనీ గ్రామంలో ముగ్గురు గిరిజన రైతులు సాగు చేసిన 8 ఎకరాల ప్రత్తి పంట పడిపోవడంపై బుధవారం మండల ప్రత్యేక అధికారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అంబేద్కర్, మండల వ్యవసాయాధికారి చక్రధర్ వెళ్లి పరిశీలించారు. రైతులు దేవుడమ్మ, దేవుడు, అప్పారావు వారు సాగు చేసిన ప్రత్తి పంట వివరాలను నమోదు చేసుకొన్నట్లు ఏ. ఓ తెలిపారు. ఉన్నతస్థాయి అధికారులకు పంపుతామని ఏ. ఓ అన్నారు. వర్షం తగ్గిన తరువాత ప్రత్తి పంట సంరక్షణ కు చేయాల్సిన పద్దతులను ఏ. ఓ చక్రధర్ రైతులకు తెలిపారు. నీరు పంట పొలాలనుండి బయటికి పోయే విధంగా కాలవలు తీసుకోవాలన్నారు, నీరు బయటకి పోయాక, 20కిలోల యూరియా మరియు 1015 కిలోల పొటాష్ ఒక ఎకరం పొలం కు వేయాలన్నారు. పూత, పింధే, కాయ రాలుట నివారణానికి నాఫ్థలిన్ అసిటిక్ యం. ఎల్ మందును 4.5 లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలని సూచించారు. అధిక వర్షాలు వలన పైరులో మెగ్నిష్నియ లోపం వల్ల ఆకులు యెర్రబడి యెండి రాలిపోతాయి, నివారణకై మేగ్నిషియం సల్ఫేట్ 10గ్రాములు ఒక లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. కాటన్ పంటలో కాయ కుళ్ళి తెగులు మరియు ఆకు మచ్చ తెగులు నివారణ కు 3 గ్రాముల కాపర్ ఆక్సీ క్లోరైడ్ ను ఒక లీటర్ నీటి వంతున కలిపి పిచికారి చేయాలన్నారు. వ్యవసాయ అధికారులకు తుపాన్ తగ్గిన తరువాత పంట చూపించి పిచికారీలు చేయాలన్నారు. ఈకార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అంబేద్కర్, ఏ. ఓ చక్రధర్, ఎంపిడిఓ యాదగిరేశ్వరరావు, కార్యదర్శిరవికుమార్, వ్యవసాయ సహాయకులు భరద్వాజ్, సాయి, రైతులు పాల్గొన్నారు

## వరదలను పరిశీలించిన రాష్ట్ర ఎస్టి కమిషన్ సభ్యుడు కిలో సాయిరాం

**అరకులోయ, అక్టోబర్ 28, ప్రభాతవార్త**



మొంథా తుఫాన్ కారణంగా అరకులోయ మండలంలో నెలకొన్న పరిస్థితిని బుధవారం రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడు కిల్లో సాయిరాం పరిశీలించారు. దీనిలో భాగంగా మండలంలోని పద్మాపురం మేజర్ పంచాయతీ పరిధిలో ని బొందాం గుడ, రణజిల్లెడ, మడగడ పంచాయతీ కేంద్రం, సుంకరమెట్ట పంచాయతీ పరిధిలోని పిలువంద గ్రామాల్లో పర్యటించి తుఫాన్ కారణంగా నష్టపోయిన ఇళ్లను , కోతకు గురైన రహదారులను పరిశీలించారు. అలాగే మడగడ గ్రామంలో పునరావస కేంద్రాన్ని స్థానిక తహసిల్దార్ కుమారస్వామి , ఆర్ ఐ పట్టాసి శంకర్రావు లతో కలిసి సందర్శించి ఏర్పాట్లను పర్యవేక్షించారు. మొంథా తుఫాన్ బాధితులను ఆదుకునేందుకు తన వంతు కృషి జరుపుతానని చెప్పారు. తుఫాన్ వలన నష్టపోయిన రహదారులకు పునరుద్ధరణ పనులు వేగవంతంగా జరిగేలా అధికారులతో మాట్లాడుతానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకుడు రమేష్, చినలబుడు పంచాయతీ మాజీ సర్పంచ్ పూర్ణ, టిడిపి నాయకులు డేవిడ్, అప్పలస్వామి తదితరులు పాల్గొన్నారు.




## పంచాయితీల్లో క్లోరినేషన్..శానిటేషన్

**- కంఠవరం పంచాయతీలో మూడు మేకలు మృతి**



**గొలుగొండ అక్టోబర్ 29, (ప్రభాతవార్త**

పంచాయతీల్లో ముమ్మరంగా క్లోరినేషన్ శానిటేషన్ పనులు కార్యదర్శులు ముమ్మరంగా నిర్వహిస్తున్నారని ఇన్చార్జ్ ఎంపీడీవో ఉలబాల శ్రీనివాసరావు తెలిపారు. మండలంలో ఇప్పటివరకు ఎటువంటి నష్టాలు నమోదు కాలేదని కంఠవరం పంచాయతీలో మూడు మేకలు మృతి చెందినట్లుగా స్థానిక వెటర్నరీ సిబ్బంది తెలియజేశారన్నారు. 27 గ్రామపంచాయతీలో పంచాయతీ కార్యదర్శులు తుఫాను ప్రభావం తో ప్రజలకు అసౌకర్యాలు కలగకుండా క్లోరినేషన్ శానిటేషన్ పనులు ముమ్మరంగా సాగుతున్నట్లు అన్నారు. తుఫాన్ ప్రభావంతో గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు నీటి నిల్వలు లేకుండా కాలువలను శుభ్రపరుస్తున్నారు. . నీటి ప్రవాహానికి ఇటువంటి అడ్డంకులు లేకుండా శానిటేషన్ సిబ్బందితో తొలగిస్తున్నారు. కంఠవరం, పప్పుశెట్టిపాలెం పంచాయతీల్లో కార్యదర్శులు జగదీశ్వరి, రమ పంచాయతీల్లో పూర్తిస్థాయిలో పారిశుద్ధం పనులు నిర్వహిస్తున్నారు. ఇంటింటికి తిరుగుతూ తుఫాన్ వల్ల ఏటువంటి అసౌకర్యాలు పరిస్థితులపై ఆరా తీస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో తప్ప బయట తిరగరాదని సూచిస్తున్నారు. మంచినీటి ట్యాంకుల్లో క్లోరినేషన్ నిర్వహిస్తున్నారు. గ్రామాల్లో పరిస్థితులపై ఎప్పటికప్పుడు ఆరాధిస్తూ ప్రజలతో మమేకమవుతున్నారు.

## 46వ రోజుకు చేరిన బల్క్ డ్రగ్స్ పార్క్ వ్యతిరేక ఉద్యమం.!



**నక్కపల్లి,ప్రభాతవార్త**

బల్క్ పార్క్ వ్యతిరేకంగా రాజయ్యపేటలో మత్స్యకారులు చేపట్టిన శాంతియుత ఆందోళన బుధవారం నాటికి 46 వ రోజుకి చేరుకుంది తుఫాను పరిస్థితులు ఉన్నప్పటికీ ఉద్యమస్ఫూర్తితో ముందుకు కొనసాగుతున్నారు బల్క్ డ్రగ్స్ పార్క్ వద్దంటూ దీక్ష శిబిరంలో నినాదాలు చేస్తున్నారు. ఈ సందర్భంగా మత్స్యకారులు మాట్లాడుతూ సముద్రం మత్స్యకారులకు ప్రాణమని అలాంటి ప్రాణమైన సముద్రాన్ని కలుషితం చేసే దానికి ఇలాంటి బల్క్ డ్రగ్స్ పార్కు ఏర్పాటు నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని, ఇలాంటి ఫ్యాక్టరీల వలన పూర్తిగా మత్స్యకారుల మనుగడ కనుమరుగవుతుందని, దీనివలన రాష్ట్రవ్యాప్తంగా మత్స్య సంపద నాశనం అవుతుందని మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేశారు . ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు బి.బాబ్జి, మత్యకార నాయకులు గోశల సోము, తాతీలు, సూరిబాబు , జి.స్వామి, కాశి, నానాజీ, కోదండ, రమణ తదితరులు పాల్గొన్నారు.

## చేనేత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి: వైకాపా రాష్ట్ర నేత "వీసం"



**నక్కపల్లి, ప్రభాతవార్త**

తుఫాను కారణంగా నష్టపోయిన చేనేత కార్మికులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని రాష్ట్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వీసం రామకృష్ణ ప్రభుత్వాన్ని కోరారు. మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు నీట మునిగిన మగ్గాలను బుధవారం ఉదయం రామకృష్ణ పట్నంలోని చేనేత కాలనీలో పర్యటించి మునిగిన మగ్గాల పరిస్థితులను చేనేత కార్మికుల నుంచి అడిగి తెలుసుకున్నారు. నేరుగా మునిగిన మగ్గాలు చూసినా ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. చేనేత కాలనీ పరిస్థితులను కార్మికుల స్థితిగతులను రామకృష్ణ స్థానిక చేనేత కార్మికులను అడిగి తెలుసుకున్నారు. నీట మునిగిన మగ్గాలు వివరాలు పూర్తిస్థాయిలో తెలుసుకున్న ఆయన చేనేత కార్మికుల ఆదుకునేందుకు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని, న్యాయం చేసేందుకు ఆయన హామీ ఇచ్చారు. నీట మునిగిన మగ్గాల వలన జీవనోపాధి కోల్పోయిన చేనేత కార్మికులకు తక్షణమే జీవనోపాధికి నిత్యవసర సరుకులు అందజేయాలని కోరారు. భారీ వర్షాల కారణంగా ఎటువంటి అంటువ్యాధులు ప్రబలకుండా ఉండేటట్లు తక్షణమే కాలనీ అంతా క్లోరినేషన్ చేయాలని కార్యదర్శి పివిపి రాజశేఖర్ కు రామకృష్ణ సూచించారు.

## బాధితులకు అల్పాహారం అందజేసిన పట్టణ టిడిపి నేత వరహాలు



**పాయకరావుపేట, అక్టోబర్ 29, ప్రభాతవార్త**

తీరంలో తాజాగా తలెత్తిన మొంథా తుఫాన్ ముంపు బాధితులకు టిడిపి పట్టణ శాఖ అధ్యక్షులు యాళ్ల వరహాలు బాబు అల్పాహారం అంద చేశారు.రాష్ట్ర హోం,విపత్తు నిర్వహణ శాఖల మంత్రి వంగలపూడి అనిత ఆదేశాల మేరకు బుధవారం ఆయన టిడిపి శ్రేణులతో కలిసి మొంథా తూఫాన్ ప్రభావిత పట్టణంలోని తాండవ పరివాహక ప్రాంతంలో గల శ్రీపాండురంగ స్వామి వారి దేవస్థానం వెనక వైపున వున్న చాకలి వీధి,తోకల వారి వీధులలో వరద తాకిడికి గురైన నివాసితులకు ఉదయం టిఫిన్,టీ వసతి సౌకర్యం కల్పించారు.టిడిపి పట్టణశాఖ అధ్యక్షులు యాల్ల వరహాలుబాబు వరద బాధిత నిర్వాసితులకు కల్పించిన అల్పాహార ఏర్పాట్లను స్థాని కఎమ్మార్వో ఎస్ఏ మహేశ్వరరావు,ఆర్ ఐ త్రినాథ్, యంఇఓ రమేష్ బాబులు పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ పల్లా విలియం కేరి,టిడిపి సీనియర్ నాయకులు మజ్జూరి నారాయణరావు,పెద్దిరెడ్డి శ్రీను,జూరెడ్డి ప్రసాద్,మండల తెలుగు యువత అధ్యక్షులు గొల్లపల్లి నాగు, ఎంపీటీసీ వేములపూడి అప్పారావు సహ కూటమి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పెద్దారు నది గట్టురాకపోకలపై రైతులు ఆందోళన



**చోడవరం, అక్టోబర్ 29, ప్రభాతవార్త**

గత రెండు రోజులుగా కురుస్తున్న తుఫాన్ మూలంగా చోడవరం మండలం భోగాపురం ప్రాంతంలో గల పెద్దేరు అన్నది ఉధృతంగా ప్రవహిస్తుంది. ఈ నేపథ్యంలో భోగాపురం పొలాల్లో పెద్దేరు నది తాకిడికి భోగాపురం చాకిపల్లి కట్టు వద్ద రాపెట్టి వారి కల్లలు దగ్గర గట్టు కోతకు గురవుతుంది. దీంతో నిత్యం ఈ గట్టు మీదుగా పొలాలకు రాకపోకలు సాగించే పిఎస్ పేట బంగారమ్మ పాలెం చాకిపల్లి రామ జోగిపాలెం తదితర గ్రామాల రైతులు ఆందోళన ప్రతిసారి వచ్చే వరదలకు నీటి, విద్యుత్కు ఈ గట్టు కోతకు గురవుతున్న ఉందని శాశ్వత ప్రణాళిక లేకపోవడంతో ఎప్పటికప్పుడు ఇబ్బందులు పడుతున్నామని రైతుల ఆందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలో ఈ గట్టు స్థానంలో శాశ్వతమైన కాంక్రీట్ గట్టు నిర్మిస్తే భవిష్యత్తులో ఎటువంటి వరద జాకిడికి ఇబ్బందులు ఉండవని చెబుతున్నారు. కాబట్టి అధికారులు చర్య చేపట్టాలని రైతాంగం కోరుతుంది.

## తుఫాను బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ.!



**నక్కపల్లి, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం మొంథా తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో పునరావాస కేంద్రాల్లో ఉన్నవారికి నిత్యావసర సరుకుల పంపిణీ పంపిణీ చేసేందుకు సిద్ధం చేసిందని రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ బోడపాటి శివ దత్ చెప్పారు. భారత ప్రధాని మోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, సివిల్ సప్లై కార్పొరేషన్ మంత్రి నాదెండ్ల మనోహర్ ల ఆధ్వర్యంలో పునరావాస కేంద్రాల్లో ఉన్న ప్రతి 25 కేజీల బియ్యం ,కేజీ కందిపప్పు ,ఒక లీటర్ పామ్ ఆయిల్, కేజీ ఉల్లిపాయలు, కేజీ బంగాళాదుంపలు, కేజీ పంచదార పంపిణీ చేసేందుకు ఆదేశాలు జారీ చేశారని చెప్పారు. ప్రాణ నష్టం కలుగకుండా తగిన చర్యలు తీసుకుని సఫలీకృతం అయిన కూటమి ప్రభుత్వం ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేసిందని శివ దత్ అన్నారు. పాయకరావుపేట నియోజకవర్గంలో రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ఆధ్వర్యంలో కూటమి నాయకత్వంతో అన్నిచోట్ల సహాయక చర్యలో పాల్గొన్నందుకు ధన్యవాదాలు తెలిపారు.

# తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన కలెక్టర్ విజయకృష్ణన్

**చోడవరం,అక్టోబర్ 29, (ప్రభాతవార్త**





అనకాపల్లి జిల్లా చోడవరంలో "మొంథా" తుఫాను ప్రభావంతో ముంపునకు గురైన ప్రాంతాల్లో జిల్లా విజయకృష్ణ బుధవారం పర్యటించారు. తుఫాను ప్రభావంతో చోటుచేసుకున్న భారీ వర్షాలు, గాలుల కారణంగా తుఫాను అనంతర పరిణామాలను క్షేత్ర స్థాయిలో కలెక్టర్ పరిశీలన చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ బుధవారం చోడవరం మండలంలోని తుఫాను ప్రభావిత ప్రాంతాలు పునరావాస శిబిరాలను పరిశీలించారు. స్థానిక ద్వారకానగర్, బాలాజీ నగర్, బాలయ్య కోనేరు, రెల్లి వీధి ప్రాంతాలను సందర్శించి, ముంపునకు గురైన ప్రభావిత ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడారు. వారి సమస్యలు, అవసరాలను అడిగి తెలుసుకొని, తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. లోతట్టు ప్రాంతాలు జలమయం అవకుండా శాశ్వత పనులు చేపట్టేందుకు ప్రభుత్వానికి సూచిస్తామని తెలిపారు. ప్రజలకు తాగునీరు, విద్యుత్, వైద్య సేవలు, ఆహార పంపిణీ వంటి చర్యలు త్వరితగతిన చేపట్టాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడవలసిందిగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పునరావాస కేంద్రాల్లో సరిపడ మౌలిక సదుపాయాలు కల్పించి, ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అధికారులు నిరంతర పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఈ పర్యటన లో కలెక్టర్ వెంట ప్రత్యేకతహసీల్దార్ రామారావు, ఎంపీడీవో అంజనేయులు పంచాయతీ ఈ.ఓ. శ్రీనివాసరావు, సర్కిల్ ఇన్స్పెక్టర్ అప్పలరాజు, ఎస్సై జోగారావు, డాక్టర్ ప్రదీప్, డాక్టర్ మేఘన, ఎంపీహెచ్ఓ రవికుమార్, హెల్త్ సూపర్వైజర్ మూర్తి, హెల్త్ అసిస్టెంట్ నానాజీ, ఆశా కార్యకర్తలు ద్వారపురెడ్డి అరుణ శ్రీనివాస్, సాయి, లక్ష్మి, తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లు నాయుడు, మాజీ ఎంపీపీ గూనూరు వెంకట సత్యనారాయణ (పెదబాబు), టిడిపి పట్టణ అధ్యక్షుడు చిన్న, టిడిపి యువసేన నకురు కోటేశ్వరరావు, ఎం.పీ.పీ గాడి కాసమ్మ, సర్పంచ్ బండి నూకాలమ్మ, ఎంపీటీసీ కొట్నాల రూపా దేవి చిన్న, గోవాడ కనకమహాలక్ష్మి, బాలి బోయిన దేవుడు, ద్వారపురెడ్డి శ్రీనివాసరావు, కోటి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రవీణ్, వీఆర్వో వెంకటలక్ష్మి, నేమాలహరి, మాజీ ఎంపీటీసీ పొట్నూరు మనితల్లి అప్పలరాజు, ప్రజా ప్రతినిధులు, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## మొంథా తుఫాన్‌లో రైతులు పంటలపై జాగ్రత్త వహించాలి

**మాకవరపాలెం అక్టోబర్ 28 ప్రభాతవార్త**



తుఫాన్ ప్రభావంతో వరి పంట విషయంలో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి డి.అప్పారావు సూచించారు. ఈ మేరకు బుధవారం మండలంలోని పలు గ్రామాలకు సంబంధించి రైతులతో సహా క్షేత్రస్థాయిలో వరి పంటను పరిశీలించారు. పైడిపాల రైతులతో కలిసి క్షేత్రస్థాయిలో వరి పంటను పరిశీలించిన వ్యవసాయ అధికారి రైతులకు పలు సూచనలు చేశారు. ప్రస్తుతం తుఫాను ప్రభావంతో భారీ వర్షాలు పడుతున్న తరుణంలో వరి పొలంలో నిల్వనీరు అవకాశాన్ని బట్టి బయటికి పంపాలన్నారు. నేలపై పడిపోయిన వరి పంటను పైకి లేపి కట్టలు, కట్టలుగా కట్టాలన్నారు. శ్రీకాకుళం సన్నాలు రకంలో వర్షాలు తగ్గి ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నట్లయితే ఎండు తెగులు, మానిపండు తెగులు, ఆకు ముడత, రామ పోటు పెరిగే అవకాశం ఉందన్నారు. వరి పంటలో తెగుళ్లను రైతులు గుర్తించిన వెంటనే ప్లాంటో మైసిన్ 1ఎం ఎల్, లేదా కొసైన్ 2 గ్రాములు, లీటరు నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. మానిపండు తెగులు ఆశించినట్లయితే ప్రొపి కొనజోల్ 200 ఎం ఎల్ లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. ప్రస్తుత వరి పంట పొట్ట దశలో ఉన్నందున తుఫాను ప్రభావంతో పడే వర్షాలకు ఎటువంటి నష్టం ఉండదని రైతులు ఆందోళన చందవలసిన అవసరం లేదని వ్యవసాయ అధికారి తెలిపారు. వర్షాల అనంతరం పంటలో వచ్చే తెగుళ్లను రైతులు తక్షణం గుర్తించి వ్యవసాయ సిబ్బందికి తెలియచేసినట్లయితే తగిన సలహాలు సూచనలు అందజేయడం జరుగుతుందన్నారు. రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండే వ్యవసాయ సిబ్బందిని వినియోగించుకొని వరి పంటకు నష్టం కాకుండా రైతు జాగ్రత్త వహించాలని వ్యవసాయ అధికారి డి.అప్పారావు సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి శేషు నాయుడు, పైడిపాల సచివాలయ అగ్రికల్చర్ అసిస్టెంట్ ఈశ్వరరావు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## రావణాపల్లి రిజర్వాయర్ తప్పిన ముప్పు జారిన యాప్రాన్

**గొలుగొండ అక్టోబర్ 29, ప్రభాతవార్త**



రావణాపెల్లి రిజర్వాయర్‌కు త్రుటిలో పెను ప్రమాదం తప్పిందని చెప్పవచ్చు. రిజర్వాయర్ యాప్రాన్ రాయి పేర్పు కృంగి గట్టుపై భాగంలో స్వల్పంగా కృంగింది. మొందా తుఫాన్ ప్రభావంతో అధికారులు పర్యవేక్షించడంతో ఈ ప్రమాదాన్ని ముందుగా గుర్తించారు. గట్టుకు కృంగుతుందని గుర్తించి తక్షణం ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వడంతో నర్సీపట్నం ఆర్డిఓ వివి రమణ, ఇ ఈ బాలశౌరి రిజర్వాయర్ వద్దకు చేరుకొని పరిశీలించి పరిస్థితులను సమీక్షించి తక్షణ చర్యలకు ఆదేశించారు. కృంగిన ప్రదేశం లో పూడ్చే పని చేపట్టారు. గట్టుకు యాప్రాన్ రాయి పేర్పు కృంగడంతోనే గట్టు మధ్యలో రంధ్రంగా మారిందని గుర్తించామన్నారు. ముందు గట్టెక్కేందుకు ఇసుక బస్తాలను గట్టు లోపల వైపు అమర్చిస్తున్నారు. కృంగిన గట్టుపై జెసిబి తో లూజ్ మట్టిని తొలగించి మరల మట్టితో పూడ్చే పని చేస్తున్నామని తెలిపారు. ప్రస్తుతానికి ఎటువంటి ప్రమాదం లేదని పూర్తిస్థాయిలో పర్యవేక్షణ చేసి ప్రతిష్టమైన చర్యలు తీసుకుంటామని ఆర్డిఓ అన్నారు. కృంగిని ప్రదేశం గేటుకు కొద్ది దూరంలోనే ఉండడం తో తక్షణమే గుర్తించి గట్టు కు ఎటువంటి ప్రమాదం లేకుండా చర్యలు చేపట్టామన్నారు. ఇంచార్జ్ తాసిల్దార్ రామారావు, రిజర్వాయర్ చైర్మన్ రాజేశ్వరరావు, కొమిర, రావణాపల్లి స్థానిక నాయకులు కర్రీ నాయుడు, కొల్లి సత్యనారాయణ, పాత్రుడు సహాయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు. గత ఏడాది మధుం వద్ద కృంగిపోయి రంధ్రం ఏర్పడింది. అప్పటిక పుడు నివారణచర్యలు చేపట్టారు. గట్టు ప్రతి ఏడాది కృం కృంగుతున్నట్టు కృంగుతున్నట్లుగా రైతులు చెబుతున్నారు.

## కరక పునరావాస కేంద్రంలో.. బాధితులకు అన్ని వసతులు

**గొలుగొండ అక్టోబర్ 29, ప్రభాతవార్త**



మొందా తుఫాన్ ప్రభావంతో గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండలంలో కొత్త యల్లవరం పంచాయతీ శివారు డెంకాడ గిరిజనులకు కరకలో పునరావస్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. కేంద్రంలో సుమారు 50 మందికి వసతి సౌకర్యాలను రెవెన్యూ పోలీస్ ఆధ్వర్యంలో సమకూరుస్తున్నారు. బుధవారం నర్సీపట్నం రూరల్ సీఐ రేవతమ్మ పునరావాస కేంద్రాన్ని సర్పంచ్ కొల్లు రాంబాబు తో కలిసి సందర్శించారు. పునరావస్ కేంద్రంలో ఉన్న పిల్లలకు పెద్దలకు మహిళలకు మూడు పుట్ల అల్పాహారం భోజనం, పిల్లలకు పాలు, స్నాక్స్ ఏర్పాటు చేస్తున్నారు. తుఫాన్ ప్రభావం పూర్తిగా తగ్గుముఖం పట్టి రాకపోకలకు అనువుగా ఉండే వరకు శిబిరం కొనసాగుతుందని తెలిపారు. శిబిరంలో ఏటువంటి అసౌకర్యం కలగకుండా పోలీస్ శాఖ సిబ్బంది పూర్తిస్థాయిలో పర్యవేక్షిస్తున్నారని సిఐ తెలిపారు. సిఐ వెంట ఎస్ ఐ రామారావు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## లోతట్టు ప్రాంతాల ప్రజలను తరలింపు

**అనకాపల్లి, అక్టోబర్ 29, ప్రభాతవార్త**



మొంథా తుఫాన్ కారణంగా గత మూడు రోజులు గా కురుస్తున్న వర్షాలు పడటం వలన లోతట్టు ప్రాంతాల్లో నివశిస్తున్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. బుధవారం 82 వ వార్డు శారదా నది గట్టుకు అనుకొని ఉన్న శ్రీరాంనగర్, అంజయ్య కాలనీ సందర్శించి అక్కడ వరదకు గురికాకుండా శారదా నది పక్కనున్న కుటుంబాల్ని సురక్షితమైన ప్రాంతాలకి వెళ్లడానికి అవగాహన కల్పించి అక్కడ ఏర్పాట్లు వివరించి తరలించడం జరిగినదని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుబ్బలక్ష్మి, జోనల్ కమిషనర్ చక్రవర్తి, ఎన్టీఆర్ ఏరియా ఆసుపత్రి డైరెక్టర్ ఆళ్ల రామచంద్రరావు తెలిపారు. రైవాడ జలాశయం నుండి తుఫాను వల్ల కురిసిన వర్షాలకి భారీగా నీరు చేరడంతో మూడు గేట్లు ఎత్తు వేయడం వల్ల భారీగా నీరు శారదా నదిలో ప్రవాహం పెరగడంతో లోతట్టు ప్రాంతాల్లో ముందు జాగ్రత్త చర్యగా తరలించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి డిఎస్పి శ్రావణి, తహసిల్దార్ శాంతిభూషణ్, కూటమి నాయకులు అప్పికొండ గణేష్, బర్నికాన రాము, కసిరెడ్డి వాసు, ఆరుగుళ్ళ అర్జున్, ఈతలపాక మంగరాజు, పెద్దాడ దుర్గారావు, ముప్పిడి మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## నేడు జిల్లాలో విద్యాసంస్థలకు సెలవు

**- జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్**



**అనకాపల్లి, అక్టోబర్ 29, ప్రభాతవార్త**

జిల్లా లో గల విద్యాసంస్థలలో మొంథా తుఫాను పునరావాస కేంద్రాలు ఏర్పాటుచేసి, నిర్వాసితులకు వసతి కల్పించిన కారణంగా జిల్లాలో గల అన్ని విద్యాసంస్థలకు 30వ తేది గురువారం సెలవు ప్రకటించడం జరిగిందని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ఒక ప్రకటనలో తెలిపారు.

## రైవాడ జలాశయాన్ని సందర్శించిన కలెక్టర్

**అనకాపల్లి, అక్టోబర్ 29, ప్రభాతవార్త**



మొంత తుఫాన్ రీత్యా సంభవించిన అకాల వర్షాలు, వరదలు పురస్కరించు కొని దేవరాపల్లి మండలం లో రైవాడ జలాశయాన్ని బుధవారం స్థానిక శాసనసభ్యులు బండారు సత్యనారాయణ మూర్తితో కలిసి జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ సందర్శించారు. రైవాడ జలాశయానికి సంబంధించి ప్రస్తుతం జలాశయానికి వచ్చి చేరుతున్న నీటి ప్రవాహాన్ని మరియు దిగువ శారదా నదిలో కి విడిచి పెడుతున్న నీటి పరిమాణం గురించి నీటిపారుదల శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అనంతగిరి, అరకు హుకుంపేట మండలంలో కురుస్తున్న వర్షపాత పరిమాణాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకొని జలాశయానికి వచ్చే నీటిని అంచనా వేస్తూ శారదా నది దిగువకు నీటి విడుదలకు తగు చర్యలు తీసుకోవాలని నీటి పారుదల శాఖ అధికారులను ఆదేశించారు. అనకాపల్లి, కశింకోట, మునగపాక , అచ్యుతాపురం , రాంబిల్లి, యలమంచిలి, మండలాలలో గల శారదా నది పరివాహక ప్రాంతాల లోతట్టు గ్రామ ప్రజలను అప్రమత్తం చేయుట కొరకు రెవెన్యు మరియు పోలీస్ అధికారులు నీటి విడుదల సమాచారము ప్రజలకు ఎప్పటికప్పుడు అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మిగిలిన శాఖ అధికారులను కూడా తుఫాను సమయంలో వారి శాఖలలో తీసుకున్న చర్యలపై సమీక్ష చేసారు. అనంతరం దేవరాపల్లి ఇరిగేషన్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో స్థానిక శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తితో కలిసి జిల్లా కలెక్టర్"మొంత" తుఫాన్ యొక్క పరిస్థితి పై సమీక్షా సమావేశం నిర్వహించి ఈ క్రింది సూచనలు చేసారు. పంచాయతీ రాజ్ శాఖ అధికారులను ఉద్దేశించి, తుఫాన్ ప్రభావిత ప్రాంతాలలో డ్రైనేజ్ క్లియరెన్స్ పనులను తక్షణమే పూర్తి చేసి, అవసరమైన చోట బ్లీచింగ్ పౌడర్ వేయించే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీటి సరఫరాకు ఎటువంటి అంతరాయం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖాధికారులను సూచించారు. మండల విద్యా శాఖ అధికారులను ఉద్దేశించి, తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ఉన్న పాఠశాల భవనాల పరిస్థితిని పరిశీలించి, విద్యార్థుల భద్రతకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో దెబ్బతిన్న రహదారులను తక్షణమే మరమ్మతు చేసి, గుంతలు పూడ్చే చర్యలను వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో నీటి పారుదల శాఖ కార్యనిర్వహక, ఉప కార్య నిర్వహక ఇంజనీర్లు ఎ.త్రినాథ్ జి.సత్యం నాయుడు, అనకాపల్లి ఇంచార్జ్ ఆర్డీఓ శ్రీనివాస్, మండల ప్రత్యేక అధికారి మంజుల వాణి, తహసీల్దార్ పి. లక్ష్మి దేవి, ఎమ్.పి.డి.ఓ సువర్ణరాజు పాల్గొన్నారు.

## ముంపు పరివాహక ప్రాంతాలను, పునరావాస శిబిరాలను పరిశీలించిన.. ప్రగడ నాగేశ్వరరావు

**ఎలమంచిలి, అక్టోబర్ 29, ప్రభాతవార్త**



నియోజకవర్గం రాంబిల్లి మండలం దిమిలి, మురకాడ, మర్రిపాలెం, రాజాల గ్రామాలలో తుఫాను ముంపు పరివాహక ప్రాంతాలను, పునరావాస శిబిరాలను రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, నియోజవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం అక్కడ ఉన్న ప్రజలతో మాట్లాడుతూ పునరావాస కేంద్రాలలో సౌకర్యాలు కల్పన ఎలా ఉందంటూ అడిగి తెలుసుకున్నారు. రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం తుఫాన్ బాధితులను ఆదుకోవడం కోసం ముందుందని, నష్టపోయిన ప్రతి ఒక్కరిని ఆదుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి, యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ ధూళి రంగనాయకులు, మండల అధ్యక్షులు లాలం శ్రీ భరత్, క్లస్టర్ ఇంచార్జ్ సేనాపతి నాగేశ్వరరావు, కాంద్రేగుల వెంకటరమణ, గ్రామ శాఖ అధ్యక్షులు మల్లప్ప దొర, అచ్చిబాబు, బద్ది సత్యరావు, తోట మోహన్ రావు, దిమిలి పిఏసిఎస్ డైరెక్టర్ కొండబాబు పాల్గొన్నారు.

## వరద ప్రాంతాల్లో పర్యటించిన ఎమ్మెల్యే విజయకుమార్

**- 8 కిలోమీటర్ల నడక మార్గంలో పర్యవేక్షించిన ఎమ్మెల్యే**

**ఎలమంచిలి,అక్టోబర్ 29, ప్రభాతవార్త**



నియోజకవర్గం రాంబిల్లి మండలం నారాయణపురం, మామిడివాడ పరిధిలో గల శారదా నది పరివాహక ప్రాంతాలలో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ బుధవారం పరిశీలించారు. సుమారు ఎనిమిది కిలోమీటర్లు నడక మార్గంలోనే పరిశీలించారు. పరివాహ ప్రాంతాలలో గల ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు అధికారులతో పర్యటించారు. తుఫాను



ప్రభావంతో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలను నియోజకవర్గం శారదా నది ఒడ్డున నారాయణపురం మామిడివాడ తదితర గ్రామాల పరిధిలోగల ఏడుముల డ్యామ్ ఏడ వేలు క్యూబిక్ మీటర్లు నీటిని మంగళవారం రాత్రి గేట్లు తెరిచి వదలడంతో దగ్గరలో ఉన్న పొలాలు నీటి మునిగిపోకుండా గట్లు మరింత పరిశ్రమగా కట్టాలని సూచించారు. అనంతరం ఆనకట్టలను సందర్శిస్తూ, వర్షాలకు ఎగు నుండి నీటి ప్రవాహం పరిస్థితులను ఎప్పటికప్పుడు అధికారుల బృందంతో కలిసి సమీక్షించి పరిస్థితులను అంచనా వేస్తూ దగ్గరలో ఉన్న పొలాలు గట్లు కొట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు సూచించారు. అవసరమైతే నా సహాయం కూడా మీకు రైతులకు అందిస్తానంటూ భరోసా ఇస్తూ ముందుకు వెళ్లారు. రిజర్వాయర్ని కూడా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాలుగు మండలాల ప్రభుత్వ అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## నేలకొరిగిన చెట్లను తొలగింపు

**ఎలమంచిలి, అక్టోబర్ 29, ప్రభాతవార్త**



మున్సిపాలిటీ పరిధిలోని రాంనగర్ జాతీయ రహదారి టిడ్కో గృహాల సముదాయం వద్ద తుపాను కారణంగా నేలకొరిగిన చెట్లను బుధవారం మున్సిపల్ ఏఈ నానాజీ, జనసేన నాయకుడు కోటారు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో చెట్లను తొలగించే కార్యక్రమాన్ని చేపట్టారు. గత మూడు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలు తుఫాను కారణంగా మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు ఉండకుండా పడిన చెట్లను వెంటనే తొలగించడం చేయడం పట్ల మున్సిపాలిటీ అధికారులను పట్టణ ప్రజలు అభినందిస్తున్నారు. విద్యుత్ శాఖ అధికారులు కూడా విద్యుత్ అంతరాయం లేకుండా భారీ వర్షంలో సైతం ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు తమ వంతు కృషి చేస్తున్నారు.

## ముందస్తు యాజమాన్య చర్యలతో మేలు..

నక్కపల్లి, ప్రభాతవార్త

ప్రస్తుతం కురిసిన భారీ వర్షానికి వరి పంటలు చాలా వరకు నక్కపల్లి, పాయకరావుపేట మండలాలలో ఆరోగ్యంగా ఉన్నాయని, ఆకు ముడత పురుగు ఉధృతి తగ్గిందని బీసీటీ కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ శైలజ కుర్రా అన్నారు. ప్రస్తుతం పిలక, అడుగుపోట్ట దశ లో ఉన్న వరి పంటలో కొన్నిచోట్ల పొటాషియం లోపం గమనించామని అన్నారు. నక్కపల్లి మండలంలో కాగిత, గుల్లేపల్లి, ఉద్దండపురం, గోడిచెర్ల గ్రామాల్లో శాస్త్రవేత్తల బృందం, వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి పర్యటించింది. క్షేత్ర సందర్శనలో సస్యరక్షణ శాస్త్రవేత్త బండి నాగేంద్రప్రసాద్, నక్కపల్లి మండల వ్యవసాయ అధికారి (ఇంచార్జి) సుర శ్రీనివాస్, వ్యవసాయ విస్తరణాధికారిణి జి. సాయి కుమారి, సత్యనారాయణ, రైతు సేవా కేంద్రం సిబ్బంది ప్రశాంతి, ప్రసన్న, గ్రామ పెద్దలు వెంకటరమణ, సూరిబాబు, బుజ్జి, అభ్యుదయ రైతులు రాము, గోవింద్, రమేష్ లు పాల్గొని సూచనలు చేశారు.

## చంటి గురుస్వామి సీతారామరాజులకు ఘనసత్కారం

నక్కపల్లి, ప్రభాతవార్త




అఖిలభారత అయ్యప్ప చిన్ముద్ర సేవా ట్రస్ట్ జాతీయ అధ్యక్షునిగా ఎంపికైన పాయకరావుపేటకు చెందిన చంటి గురు స్వామి ని కోటవురట్ల గ్రామంలో జరిగిన అంబలం పూజ కార్యక్రమం సందర్భంగా పోలిశెట్టి సత్తిబాబు (మీసాల స్వామి) ఆధ్వర్యంలో జాతీయ ట్రస్ట్ అధ్యక్షుడిగా ఎన్నికైనందుకు ఆయన్ని గురు స్వామి దెందుకూరు సీతారామరాజు ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. పంచాయతీ పరిధిలో అయ్యప్ప దీక్షాపరులు సత్కరించి మెమెంటో ను బహుకరించారు. ఈ సందర్భంగా మీసాల సత్తిబాబు ఆధ్వర్యంలో గురుస్వామి దెందుకూరు సీతారామరాజును సత్కరించారు 1300 మంది స్వాములు పాల్గొన్న అంబలం పూజలో చంటి గురుస్వామి మాట్లాడుతూ దీక్షలు చేపట్టే భక్తులంతా ఆయా గ్రామాలలో పలు రకాల సామూహిక ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.

## అమలాపురంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం

నర్సీపట్నం,అక్టోబర్ 29,ప్రభాతవార్త



నర్సీ పట్నం మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ ఆధ్వర్యంలో బుధవారం నర్సీపట్నం మండలం అమలాపురం గ్రామంలో మెడికల్ కళాశాలలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికల్ కళాశాలలు ప్రైవేటీకరణ చేయడం వల్ల కలిగే నష్టాలను వివరిస్తూ సంతకాలను సేకరించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే గణేష్ మాట్లాడుతూ నర్సీపట్నం మెడికల్ కాలేజ్ను కూటమి ప్రభుత్వం అన్యాయంగా ప్రైవేటీకరణ చేస్తుందన్నారు. ఈ ప్రాంత ప్రజలకు కూటమి ప్రభుత్వం అన్యాయం చేస్తుందని వివరించారు. ప్రైవేటీకరణ చేయడం వల్ల ఈ ప్రాంతంలో ఉన్న పేద ప్రజలకు ఉచిత వైద్యం పూర్తిగా అందకుండా చేయడమే కూటమి లక్ష్యమని ఎద్దేవా చేశారు. అంతే కాకుండా పేద విద్యార్థులకు ఉచిత విద్య కూడా దూరం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి భక్తులకు అన్న ప్రసాదం ఏర్పాటు.!

నక్కపల్లి, ప్రభాతవార్త



అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రతి ఏడాది అయ్యప్ప స్వామి మాల ధారణ ధరించిన భక్తులకు అయ్యప్ప సేవా సంఘం తరపున ఉచితంగా అన్న ప్రసాదం ఏర్పాటు చేస్తున్నారు. ఈ మేరకు బుధవారం ఎస్. రాయవరం మండలం అడ్డు రోడ్డు తిమ్మాపురం వద్ద నిర్వహిస్తున్న ఈ అన్న ప్రసాదం కార్యక్రమం సందర్భంగా పిఎసిఎస్ అధ్యక్షులు గుర్రం రామకృష్ణస్వామి మాట్లాడుతూ 2015 నుంచి అయ్యప్ప భక్తులకు అన్న ప్రసాదం ఉచితంగా అందించేందుకు ముందుకు రావడం ఎంతో సంతోషదాయకమని అన్నారు. పది సంవత్సరాలు నుంచి ఈ విధంగా ముందుకు వస్తున్న వారిని సంఘం తరపున సత్కరించారు. అయ్యప్ప కృప వలన గ్రామ పెద్దలు.వర్తకులు భక్తుల సహాయ సహకారాలతో రోజుకు 300 మంది వరకు ప్రతి ఏటా అన్న ప్రసాదం అందించడం స్వామి అనుగ్రహం వారికుంటుందని రామకృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షుడు పప్పల శివ,బదిరెడ్డి లోవరాజు. పృథ్వీ ,సూర్యం.అశోక్.వాసు.సత్తిబాబు పినపాత్రుని గణేష్ తదితరులు పాల్గొన్నారు

## పేటలో తుఫాను ప్రభావిత ప్రాంతాలను పరిశీలించి టిడిపి పట్టణ అధ్యక్షులు

పాయకరావుపేట అక్టోబర్ 29 ప్రభాతవార్త



తుఫాను ప్రభావంతో పేట పరివాహకప్రాంతాలను, టిడిపి పట్టణ శాఖ అధ్యక్షులు యాళ్ల వరహాలు బాబు పరిశీలించి. రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ఆదేశాల మేరకు బుధవారం ఆయన ఆపార్టీ శ్రేణులతో కలిసి పట్టణంలోని తాండవ పరివాహక ప్రాంతంలో గల శ్రీపాండురంగ స్వామి వారి దేవస్థానం వెనక వైపున వున్న లోతట్టు ప్రాంతాలను పరిశీలించారు.ఇందులో భాగంగా పట్టణ టిడిపి చీఫ్ వరహాలు బాబు ఆ పార్టీ శ్రేణులతో కలిసి అక్కడ గల చాకలి వీధి,తోకల వారి వీధులలో నివాసి తవరద బాధితులను పరామర్శించిన మీదట వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ పల్లా విలియం కేరి,టిడిపి సీనియర్ నాయకులు మజ్జూరి నారాయణరావు,పెద్దిరెడ్డి శ్రీను,జూరెడ్డి ప్రసాద్,మండల తెలుగు యువత అధ్యక్షులు గొల్లపల్లి నాగు, ఎంపీటీసీ వేములపూడి అప్పారావు సహ కూటమి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మెడికల్ క్యాంప్ ఏర్పాటు.!

నక్కపల్లి, ప్రభాతవార్త



మండలంలోని పెద్దతీనార్ల శివారుదొండవాక గ్రామంలో తుఫాను పరిస్థితులు నేపథ్యంలో ఎటువంటి అనారోగ్యాలు సంభవించకుండా ఉండేందుకు ముందస్తు చర్యల్లో భాగంగా మెడికల్ క్యాంపును ఏర్పాటు చేశారు. అవసరమైన మందులను అందజేశారు. ఇదే కాకుండా తాటాకు ఇల్లు లో ఉన్న వారి వివరాలను సేకరించారు. ఈ మెడికల్ క్యాంపును ఎంపీటీసీ మెరుగు నాగేశ్వరరావు సందర్శించారు. దేవుడు పలువురు మత్స్యకార నాయకులు, వీఆర్వో కొప్పిశెట్టి చిట్టిబాబు ఉన్నారు.

## తమలపాకులు రైతులపై మొంథా తూఫాన్ ప్రభావం

*- 150 ఎకరాలలో తమలపాకుల తోటలు నేలమట్టం*

*- 91 ఎకరాలలో తమలపాకుల తోటలో అతలాకుతలం రూ.కోటిపైన నష్టం*

పాయకరావుపేట అక్టోబర్ 29, ప్రభాతవార్త



పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో అంతర్జాతీయ స్థాయిలో ఎంతో పేరున్న కిళ్ళీ (ఫాను) ప్రియుల నోరును పండించే అనకాపల్లి జిల్లా పాయకరావుపేట మండలంలోని ఏడు గ్రామాల తమలపాకుల రైతులను మొంథా తూఫాన్ గట్టిగా మొత్తి రైతులకు తీరని నష్టాన్ని మిగిల్చింది. తుఫాన్ ప్రభావంతో గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలకు మండలంలోని ఏడు గ్రామాల్లో 741 ఎకరాల వేసిన తమలపాకుల తోటలు గజగజ వనికిపోయాయి. మొంథా తుఫాను ధాటికి భారీగా వీచిన గాలులు సహ భారీ వర్షాలకు మండలంలోని సత్యవరం, మాసాహెబుపేట, శ్రీరాంపురం, పెద్ద రామభద్రపురం, గోపాలపట్నం గ్రామాలు తీరానికి చాలా దగ్గరలో ఉండడంతో 150 ఎకరాలలో తమలపాకుల తోటలు అతలాకుతలం కాగా 91 ఎకరాలలో తమలపాకుల తోటలు పూర్తిగా నేలమట్టమయ్యాయి. మొత్తానికి కోస్తాలో తాజాగా ఏర్పడిన మొంథా తుఫాను దాటికి ఐదు గ్రామాల్లోని బాధిత రైతులు రూ.కోటి పైనే నష్టాన్ని మూట కట్టుకోగా, 233 మంది రైతులు మొంథా దెబ్బకు దిక్కుతోచని స్థితిలో రోదిన్న పడ్డారు. మండలంలో గత కొన్నేళ్లుగా 7 గ్రామాల్లో 741 ఎకరాల్లో 1728 మంది రైతులు తమలపాకుల తోటలను సాగు చేస్తున్నట్లు మండల ఉద్యానవన విభాగం (హార్టికల్చర్) అధికారిని సాయి ప్రియ తెలిపారు. తమలపాకుల తోటలో తుఫాను తాకిడికి గురైనట్లు బాధిత రైతుల నుంచి ఫిర్యాదులు అందినట్లు మండల ఉద్యానవన శాఖ అధికారిని సాయి ప్రియ తెలిపారు. తుఫాను తాకిడికి ధ్వంసమైన తమలపాకుల తోటలను సాధ్యమైనంత తొందరగా నష్టాన్ని అంచనా వేసిన మీదట పంట నష్టపోయిన రైతులను గుర్తించి బాధిత రైతుల వివరాలను ప్రభుత్వానికి నివేదించనున్నట్లు మండల ఉద్యానవన విభాగం అధికారిని సాయి ప్రియ తెలిపారు.

## పాడేరు ఘాట్‌రోడ్లుఓ వర్ష బీభత్సం

పాడేరు,అక్టోబర్ 29, ప్రభాతవార్త



మ్యొధా తుఫాన్ నేపథ్యంలో అల్లూరి జిల్లా పాడేరు ఘాట్ నుండి వంట్లమామిడి మొదలు కొని 12 మైలు రాయి పాడేరు ఘాట్ మార్గంలో అమ్మవారి పాదాలు వరకు ఘాట్ లో అన్ని రకాల వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. అదేవిధంగా ప్రతి ఒక్కరు కూడా ఈ తుఫాను ప్రభావం ఎక్కువ అవుతుండగా గరికిబంద, వంట్లమామిడి,12 మైలు రాయి, అమ్మవారి పాదాలు వరకు కూడా ఘాట్ ఉన్నటువంటి చుట్టూ ప్రక్కల కొండ చరియలు విరిగి పడుతున్నాయి. కొండ చర్యలనుంచి నీటి ప్రవాహం కొండ చర్యల వలన ప్రయాణికులు జాగ్రత్త వహించాల్సి ఉంది. అదేవిధంగా ప్రయాణం చేస్తూ మార్గమధ్యలో ఇబ్బందిగా కలగ కూడదని అల్లూరి జిల్లా వాసులు అందరు కూడా జాగ్రత్త వహిచాలి. ఘాట్‌లో చెట్టు కొమ్మలు రోడ్డుపై పడటంతో వాటిని తొలగిస్తూ రహదారి మార్గాన్ని క్లియర్ చేస్తున్నారు.

## దూసరపాము ఆర్‌అండ్‌బి రోడ్డుపై వృక్షం తొలగింపు

రాజవొమ్మంగి, అక్టోబరు 29, ప్రభాతవార్త



తుపాన్ నేపథ్యంలో దూసరపాము .. లబ్బర్తి గ్రామం వైపు వెళ్లే ఆర్ అండ్ బి రహదారిపై బుధవారం ఉదయం భారీ వృక్షం పడటంతో ఐదు పంచాయితీలకు చెందిన 20 గ్రామాల రాకపోకలు ఆగిపోయాయి. దూసరపాము సర్పంచ్ చీడి శివ, ఎంపిటిసి నల్లా సత్యనారాయణ, పోలీసులు, మండల అధికారులు పర్యవేక్షణలో చెట్టును తొలగించారు. రాకపోకలు తిరిగి ప్రారంభమయ్యాయి.. ఈకార్యక్రమంలో సర్పంచ్ చీడి శివ, ఎంపిటిసి నల్లా సత్యనారాయణ, ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు, తహసీల్దారు అల్లు సత్యనారాయణ, సి.ఐ గౌరీశంకర్, ఎస్. ఐ శివకుమార్, స్థానికులు పాల్గొన్నారు.

## వాగులు వద్ద విధులు పట్ల అప్రమత్తంగా ఉండాలి..

### - డిఎస్పీ సాయి ప్రశాంత్

రాజవొమ్మంగి, అక్టోబరు 29, ప్రభాతవార్త



తుపాన్‌లో ప్రమాధకర వాగులు వద్ద ప్రజలు వాగులు ధాటకుండా విధుల పట్ల అప్రమత్తంగా ఉండేలా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని రాజవొమ్మంగి ఎస్.ఐ శివకుమార్‌కు రంప చోడవరం డిఎస్పీ సాయిప్రశాంత్ సూచించారు. ఎర్రంపాడు వాగును డిఎస్పీ బుధవారం పరిశీలించారు. మండలంలో ఇంకా ప్రమాధకర వాగులు వద్ద మిగతా శాఖల సమన్వయంతో విధుల నిర్వహణ సాగాలన్నారు. రాజవొమ్మంగి పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారు. జడ్డంగి పోలీస్ స్టేషన్ కూడా డిఎస్పీ తనిఖీలను నిర్వహించారు. ఈకార్యక్రమంలో సి. ఐ. గౌరీశంకర్, ఎస్. ఐ లు శివకుమార్, చిన్నబాబు పాల్గొన్నారు.

## తుఫాన్ ప్రభావంతో పాడేరు ఆర్టీసీ బస్సు సర్వీసులన్నీ రద్దు

### - పాడేరు ఆర్టీసీ డిపో మేనేజర్ పీ.శ్రీనివాసరావు

పాడేరు,అక్టోబర్ 29, ప్రభాతవార్త




మ్యొంథా తుఫాన్ ప్రభావంతో అల్లురిసీతారామరాజు జిల్లా జిల్లా కేంద్రం పాడేరు ఆర్టీసీ డిపో కు చెందిన 44 ఆర్టీసీ బస్సు సర్వీసులను అన్నిటినీ ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా రద్దు చేసినట్టు పాడేరు ఆర్టీసీ డిపో మేనేజర్ పీ.శ్రీనివాసరావు పేర్కొన్నారు.తుఫాన్ ప్రభావంతో జిల్లాలో ఈదురుగాలులు, కొండచరియలు,చెట్లు,విద్యుత్ స్తంభాలు పడిపోయే ప్రమాదాలు ఉన్న దృష్ట్యా ముందస్తు చర్యల్లో భాగంగా జిల్లా కలక్టర్ పోలీస్ శాఖ జిల్లా యంత్రాంగం, సూచనలు మేరకు పాడేరు డిపోకు చెందిన అన్ని బస్సు సర్వీసులను రద్దు చేసి డిపోక్ బస్సులను పరిమితం చేశామన్నారు.గురువారం వాతావరణం పరిస్థితులను బట్టి రూట్ సర్వీసులను నడపడానికి ప్రయత్నిస్తామని డి ఏం శ్రీనివాసరావు తెలిపారు. తుఫాన్ కారణంగా పాడేరు ఆర్టీసీ డిపోకు 7 లక్షలు రూపాయలు ఆదాయం పోయిందన్నారు.తుఫాన్ కారణంగా ప్రయాణికులు లేక నిర్మానుష్యంగా మారిన పాడేరు ఆర్టీసీ కాంప్లెక్స్ మారింది.

## తాళ్లపాలెంలో సంచార చికిత్స వైద్య శిబిరం

రాజవొమ్మంగి, అక్టోబరు 29, ప్రభాతవార్త



తాళ్లపాలెం గ్రామంలో బుధవారం సంచార చికిత్స వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిభిరంలో యం. ఎల్. హెచ్. పి భాగ్యలక్ష్మి 36 మందికి బి. పి., సుగరు, అన్ని వైద్య పరీక్షలను చేసి మందులను ఇచ్చారు. వర్షాలు తీవ్రంగా కురుస్తున్న రీత్యా ప్రతీ ఒక్కరూ కాచి చల్లార్చిన నీటిని త్రాగాలని భాగ్యలక్ష్మి అవగాహనను కల్పించారు. గర్భిణీలు ప్రసవానికి. ముందే పి. హెచ్. సి లకు చేరి వైద్య సేవలను పొందాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి లో ప్రసవం తల్లి బిడ్డ సురక్షితమని అన్నారు. ఈకార్యక్రమంలో ఏ. ఎన్. యం. నూకాలమ్మ, హెల్త్ అసిస్టెంట్ రామిరెడ్డి, 104 డి. ఇ. ఓ శ్రీనివాస్, పైలట్ శివకనకరాజు, ఆశ వర్కర్స్ పాల్గొన్నారు.

## శిదిలావస్థ భవనాల నివేదికలు పంపండి

### - పునరావాస కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్

పాడేరు/అరకులోయ అక్టోబర్ 29: ప్రభాతవార్త



శిదిలావస్థ భవనాల నివేదికలు పంపండి, పిల్లల పట్ల అజాగ్రత వహిస్తే ఊక్షించేది లేదని జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్ అన్నారు. తుఫాన్ నేపథ్యంలో బుధవారం జిల్లా కలెక్టర్ ఆర్ డి ఓ లోకేశ్వరరావుతో కలసి అరుకు, డుంబ్రిగూడ మండలాల్లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలు పర్యటించి ఏర్పాట్లపై ఆరా తీశారు. గ్రామాల్లో తుఫాన్ ప్రభావిత ప్రాంతాలను పరిశీలించారు. డుంబ్రిగూడ మండలంలో వంతరాడ గ్రామంలో సిద్ధిలావస్థలో ఉండి వర్షాల కారణంగా కూలిపోయిన పాఠశాల భవనాన్ని పరిశీలించారు. మండలంలో ఎన్ని పాఠశాల భావనలు సిద్ధిలావస్థత స్థితిలో ఉన్నాయో పూర్తిగా వివరాలు సేకరించి అ పాఠశాలలు పాడగొట్టి వాటి స్థానంలో కొత్త భవనాల నిర్మాణం చేపట్టడానికి కావాల్సిన నిధులతో కూడిన వివరాలతో నివేదికలు తయారుచేసి ఎంపిడిఓల ఐటిడిఎ ద్వారా అందజేయాలన్నారు. అలాగే పిల్లల విషయంలో అజాగ్రత్తగా ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం ఆర్ డి ఓ లోకేశ్వరరావు అరకు పర్యటించి పారిశుద్యం పై అవగాహనా కల్పించారు. ఈ పర్యటనలో జిల్లా వ్యవసాయాధికారి ఎస్ బి ఎస్ నందా, డుంబ్రిగుడ తహసీల్దార్ త్రివేణి, వివిధ శాఖల అధికారులు సచివాలయ సిబ్బంది ఉన్నారు.

## తుఫాను ప్రాంతాల్లో పర్యటించిన మండల స్థాయి అధికారులు

నక్కపల్లి, ప్రభాతవార్త



తుఫాను కారణంగా రెండు రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని గ్రామాల వారీగా ఎటువంటి పరిస్థితులు నెలకొన్నాయి అనే దానిపై మండల స్థాయి అధికారుల బృందం పెద్ద ఎత్తున పర్యటిస్తున్నారు. మంగళవారం రాత్రికి తుఫాన్ కొంతమేరకు ప్రభావం తగ్గడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నప్పటికీ ఏ క్షణం మళ్లీ ఎటువంటి పరిస్థితులు ఎదురవుతాయి అనే ఉద్దేశంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత సూచనలు మేరకు గ్రామాల్లో పంచాయతీ అధికారులతో పాటు సచివాలయ సిబ్బంది, రెవిన్యూ ఉద్యోగులు, ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తూ మండల స్థాయి అధికారులకు సమాచారం అందజేస్తున్నారు. ఈ మేరకు బుధవారం ఉదయం ఎంపీడీవో దెందుకూరు సీతారామరాజు, తాసిల్దార్ ఆర్. నరసింహమూర్తి, డిప్యూటీ ఎంపీడీవో కే. చలపతిరావు, పలువురు పంచాయతీ కార్యదర్శులు కలిసి నక్కపల్లి పట్టణంలోని ఎస్సీ కాలనీతో పాటు జి. జగన్నాధపురం, దోసలపాడు, ఎంఆర్ పేట, డొంకాడ ,గుడిచర్ల, రేబాకా ,రమణయ్యపేట, గుల్లిపాడు తదితర గ్రామాల్లో పర్యటించి పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించారు. గుల్లిపాడు గ్రామంలో కాలువల్లో నిలిచిపోయిన నీరును బయటకు పోయేటట్లు చర్యలు తీసుకున్నారు.వారితోపాటు కార్యదర్శులు పివిపి రాజశేఖర్, సత్యనారాయణ,మజ్జి శ్రీనివాసరావు, నర్సింగరావు, కిరణ్,చిన్నమ్మా నాయుడు ఉన్నారు.



## అనంతగిరిలో మొంథా తుఫాన్ తీవ్ర ప్రభావం

అనంతగిరి అక్టోబర్ 29 ప్రభాతవార్త



అనంతగిరి మండలంపై మొంథా తుఫాన్ ప్రభావం తీవ్రంగా ఉంది.పలు చోట్లల గృహాలు కూలిపోతున్నాయి, బ్రిడ్జీలు కొట్టుకుపోతున్నాయి. మండలంలో గల గోస్తాని, శారద, చంపావతి నదులు ఉగ్రరూపం దాల్చాయి. అనేక గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. అరకు ఘాట్ రోడ్డులో ఎక్కడికి అక్కడ చెరువులు లా నీరు నిలిచిపోవడంతో ఘాట్ రోడ్ ను పోలీస్ లు మూసివేశారు. అరకు ఘాట్ రోడ్ లో వాహన రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. కిరోండోల్ కొత్తవలస కేకే లైన్లో కొండ చర్యలు విరిగిపడడంతో రైలు రాకపోకలు నిలిపివేశారు. అనేక చోట్ల రైల్వే ట్రాక్ పై నీరు మట్టి అధికంగా ప్రవహించడంతో పూర్తిగా దెబ్బతింది. దీంతో రైల్వే అధికారులు పునరుద్ధరణ పనులు చేపడుతున్నారు. అనంతగిరి జెడ్పీటీసీ గంగరాజు, తహశీల్దార్ వీరభద్రచారి హుటాహుటిన తాడిగుడ, మాలింగవలస గ్రామాలను పరిశీలించారు.ప్రమాదస్థాయిని అంచనా వేసారు. ఆయా గ్రామస్తులకు పలు సూచనలు చేశారు. తుఫాను ప్రభావిత గ్రామాలకు అనంతగిరి పోలీసులు ఎస్ ఐ శ్రీనివాసరావు రెవెన్యూ శాఖ అధికారులు ,మండల పరిషత్ అధికారులు, ఏటిడబ్ల్యుఓ వెంకటరమణ ,మండల విద్యాశాఖ అధికారులు, బాలాజీ బిబి నగేష్ సచివాలయం సిబ్బంది ,ఐసిడిఎస్ అధికారులు అందుబాటులో ఉండి సేవలు అందించడంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## సుప్రీం కోర్టు తీర్పు పట్ల హర్షం

పాడేరు, అక్టోబర్ 29, ప్రభాతవార్త



వైద్య ఆరోగ్య శాఖ లో తొలగించిన హెల్త్ అసిస్టెంట్ లను తిరిగి విధులలోనికి తీసుకోవాలని సుప్రీం కోర్ట్ తీర్పు పట్ల ఎ. పి. హెల్త్ అసిస్టెంట్స్ యూనియన్ ఉమ్మడి విశాఖపట్నం జిల్లా కన్వీనర్ బి. ఎలీషా రావు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం అయన మాట్లాడుతూ 2003 సంవత్సరంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్యాశాఖలో అర్హత పరీక్ష, రూల్ ఆఫ్ రిజర్వేషన్, జిల్లా సెలక్షన్ కమిటీ ద్వారా ఎంపికైన హెల్త్ అసిస్టెంట్లను తెలంగాణ హై కోర్ట్ తుది తీర్పు అనుసరించి ఆంధ్రప్రదేశ్ లో 920 మందిని డిసెంబర్ నెలలో తొలగించగా తెలంగాణ లో మాత్రం 280 మందిని కొనసాగించారని వివరించారు. రాష్ట్రంలోని తొలగించిన హెల్త్ అసిస్టెంట్లు సుప్రీం కోర్ట్ ను ఆశ్రయించగా ఈ నెల 28న జస్టిస్ అరవింద్ కుమార్, జస్టిస్ అంజరియా లతో కూడిన ధర్మాసనం హైకోర్ట్ తీర్పును కొట్టివేసి 920 మందిని కొనసాగించాలని ఆదేశాలు జారీ చేసిందని అయన చెప్పారు. తమ సర్వీస్ ను గుర్తించి అనుకూలంగా అఫిడవిట్ వేయడంలో సహకరించిన వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వై. సత్యకుమార్ యాదవ్, ప్రిన్సిపల్ సెక్రటరీ సౌరబ్ గౌర్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్, రాష్ట్ర మంత్రి అచ్చంనాయుడు, చీఫ్ విప్ కూన రవికుమార్, ఎన్. జి. జి. ఓ. రాష్ట్ర అధ్యక్షులు విద్యా సాగర్, టి.ఎన్.టి.యు. సి. నాయకులు శ్రీనివాసాచార్యులు, రాష్ట్ర ఉద్యోగ జె.ఎ. సి. నాయకులకు బి. ఎలీషారావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## నేడు పాడేరు జూనియర్ కాలేజీ గ్రౌండ్‌లో శ్రీనివాస కళ్యాణ మహోత్సవం

పాడేరు,అక్టోబర్29, ప్రభాతవార్త




తిరుమల తిరుపతి దేవస్థానాల (టిటిడి) ఆధ్వర్యంలో శ్రీనివాస కళ్యాణ మహోత్సవం అల్లూరి సీతారామ రాజు జిల్లా, పాడేరు పట్టణంలోని జూనియర్ కళాశాల మైదానంలో ఈ నెల 30వ తేదీ (గురువారం) ఉదయం 10:30 గంటలకు ఘనంగా నిర్వహించబడుతుంది. తిరుమలలో శ్రీవారి కళ్యాణాన్ని నిర్వహించే అర్చక బృందం స్వయంగా పాల్గొని సంప్రదాయ పద్ధతిలో ఈ మహోత్సవాన్ని నిర్వహిస్తారు. తిరుమలలో కళ్యాణానికి హాజరు కాలేని మారుమూల ప్రాంత భక్తుల కోసం దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న కార్యక్రమాల భాగంగా ఈ పాడేరు కళ్యాణం ఏర్పాటు చేయబడింది. ఈ సందర్భంగా భక్తులందరికీ తి.తి.దే. తరఫున లడ్డులు, కంకణాలు, కుంకుమ, పుస్తక ప్రసాదంతో పాటు, రెండు రకాల అన్నప్రసాదాలు అందజేయబడతాయి. ఈ మహోత్సవం విజయవంతం కావడానికి అల్లూరి సీతారామ రాజు జిల్లా కలెక్టర్, స్థానిక ప్రజా ప్రతినిధులు, ఆధ్యాత్మిక సంస్థలు, భక్త బృందం ఎంతో కృషి చేస్తున్నారు. అందువల్ల పాడేరు ప్రాంత ప్రజలు, చుట్టుపక్కల భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని, ఈ పవిత్ర సదవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, శ్రీ వేంకటేశ్వర స్వామి కృపాకటాక్షం పొందవలసిందిగా తిరుమల తిరుపతి దేవస్థానం భక్తిపూర్వక విజ్ఞప్తి చేస్తోంది.

## పంట దెబ్బతిన రైతులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది

హుకుంపేట, అక్టోబరు 29,ప్రభాతవార్త



మొంథా తుఫానులో నష్టపోయిన రైతులకు అండగా ఉంటామని రాష్ట్ర జిసిసి చైర్మన్,అరుకు పార్లమెంట్ అధ్యక్షులు అరుకు కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు. బుధవారం జోరు వానలో తడుస్తూ కొట్నపల్లి పంచాయతీ పరిధిలో మాసాడ గ్రామంలో బుధవారం మొంథాతుఫాను ప్రభావంతో దెబ్బతిన్న పంటలను పరిశీలించి నష్టపోయిన రైతులతో మాట్లాడి వారి సమస్యలను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోఅన్నదాతలు సుభిక్షంగా ఉంటేనే ఆకాలి కేకలు ఉండవని అటువంటి రైతులకు కష్టం కలిగితే ఆదుకోవడానికి కూటమి ప్రభుత్వం ఉందన్నారు. రాష్ట్రంలో ఇటువంటి విపత్కర సమయాల్లో ప్రజలకు కష్టాల నుంచి గట్టెక్కించే మంచి నాయకుడు మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని ముందుగా తుపాను తీవ్రతను ప్రజలకు వివరించి అప్రమత్తం చేశారని కొనియాడారు. కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారులు, మరియు ఎస్సై సూర్యనారాయణ, మండల అధ్యక్షులు శతక బొంజు బాబు సర్పంచ్ బాకురు వెంకటరమణ రాజు, మాజీ జెడ్పిటిసి సాగర సుబ్బారావు, దారుల సర్పంచ్ పాండురంగ స్వామి, మండల ప్రధాన కార్యదర్శి సరిగం సూర్యకాంతం, మాజీ సర్పంచ్ కొర్ర వాసుదేవరావు తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీం కోర్టు తీర్పు సంతోషకరం: శెట్టి నాగరాజు:



పాడేరు,అక్టోబర్29, ప్రభాతవార్త

వైద్య ఆరోగ్యశాఖలో క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న హెల్త్ అసిస్టెంట్లను పది నెలల క్రితం తొలగించడంతో ఉద్యోగులు హైకోర్టును ఆశ్రయించగా విచారణ చేపట్టిన హైకోర్టు హెల్త్ అసిస్టెంట్స్ ను తిరిగి ఉద్యోగాల్లో చేర్చుకోవాలని రాష్ట్ర హైకోర్టు తీర్పు ఇచ్చినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగస్తుల్ని తిరిగి విధులకు చేర్చుకోకపోవడంతో గత్యంతరం లేని పరిస్థితుల్లో తొలగించబడిన హెల్త్ అసిస్టెంట్స్ అందరు కూడా సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో పది నెలల తర్వాత సుప్రీంకోర్టు హైకోర్టు ఉత్తర్వులను కొనసాగిస్తూ తొలగించిన ఉద్యోగస్తులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని తీర్పు ఇవ్వడం చాలా ్నసతోషంగా ఆనందంగా ఉందని గిరిజన ప్రాంత గిరిజనవైద్యారోగ్య సంఘం అధ్యక్షుడు శెట్టి నాగరాజు పేర్కొన్నారు. ప్రస్తుతం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మూలంగా ఉద్యోగాలు కోల్పోయిన హెల్త్ అసిస్టెంట్లకు తిరిగి ఉద్యోగాలు వచ్చిందని అలాగే క్షేత్రస్థాయిలో ప్రజానీకానికి వైద్యసేవలు అందించడానికి అవకాశం ఏర్పడిందని, సుప్రీంకోర్టు వారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నామని శెట్టి నాగరాజు అన్నారు..

## విద్యార్థినులను బయటకు పంపవద్దు: ఎమ్మెల్యే శిరీషాదేవి

రాజవొమ్మంగి, ప్రభాతవార్త




రాజవొమ్మంగి ఏ. పి. గిరిజన సంక్షేమ గురుకుల బాలికల కళాశాల ప్రిన్సిపాల్ షీలాకు ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి సూచించారు. బుధవారం రాజవొమ్మంగిలో ఎమ్మెల్యే పర్యటించారు. ఏ. పి. ఆర్ కళాశాలను సందర్శించి విద్యార్థినులను బోధన, మెనో అమలుపై అడిగి తెలుసుకొన్నారు. మాథ్స్, ఫిజిక్స్ బోధనకు అధ్యాపకులు లేరని ఎమ్మెల్యేకు విద్యార్థినులు తెలిపారు. సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తానని అన్నారు. ఏకలవ్య ఇంగ్లిష్ మీడియం మోడల్ స్కూల్ ను కూడా సందర్శించి విద్యార్థులతో మాట్లాడటం జరిగింది. రాజవొమ్మంగి కి చెందిన రాజ్ కుమార్ అనే వ్యక్తికి సి. యం. రిలీఫ్ ఫండ్ నుండి రూ. 1.50 చెక్ ను ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం అప్పలరాజుపేట సమీపంలో గల వట్టిగడ్డ రిజర్వాయర్ ను చూసారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు మఠం విజయ్ భాస్కర్, మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు, ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు, తహసీల్దారు ఏ. సత్యనారాయణ, మండల జనసేన అధ్యక్షులు బొదిరెడ్డి త్రిమూర్తులు, మార్కెట్ కమిటీ చైర్మన్ లోతా లక్ష్మణరావు, ఎంపిటిసి నల్లా సత్యనారాయణ, మాజీ సొసైటీ అధ్యక్షులు గణజాల తాతారావు, పెదిరెడ్ల సత్తిబాబు, ఎస్. ఐ శివకుమార్, ఎస్. బి హెడ్ కానిస్టేబుల్ దుర్గారావు, కూటమి పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## ప్రతి కుటుంబానికి వంద రోజులు పని కల్పించాలి : ఏపిడి చంద్ర కుమారి

తెర్లాం, అక్టోబర్ 29, ప్రభాతవార్త



జాబ్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి 100 రోజులు పని కల్పించాలని రాజాం క్లస్టర్ ఏపిడి చంద్ర కుమారి ఆదేశించారు. బుధవారం ఆమె స్థానిక ఉపాధి కార్యాలయంలో ఉపాది హామీ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరంలో ఉపాధి పనికి హాజరయ్యే ప్రతి కుటుంబానికి 100రోజులు పని కల్పించేటట్లు పనులు గుర్తించి పనులు కల్పించాలన్నారు. అగ్రి అలైడ్ వర్క్స్ చేయించాలన్నారు. అలాగే ప్రతి ఒక్క వేతనదారునికి ఈకెవైసి చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ కె.సుశీల, ఇంజనీరింగ్ అసిస్టెంట్ బుజ్జి, సాంకేతిక సహాయకులు, క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

## గొర్లిమ్మ గ్రామంలో కూలిన గోడ

కొమరాడ అక్టోబర్ 28 ప్రభాతవార్త



మండలంలో కొంతెసు పంచాయితీ గొర్లిమ్మ గ్రామంలో తుఫాను కారణంగా కురిసిన వర్షాలకు ఇంటి గోడ కూలిపోయింది. మంగళ వారం రాత్రి కురిసిన భారీ వర్షానికి చోడి ధర్మారావు కుటుంబం ఇంటిలో నిద్రిస్తుండగా అకస్మాత్తుగా వర్షానికి నానిన గోడ కూలింది. అయితే ఆ గోడ ఇంటి లోపలికి కాకుండా బయట పక్కకు కూలడంతో పెను ప్రమాదం తప్పిందని ధర్మారావు తెలిపారు. తనకు పక్కా గృహం మంజూరు చేసి ప్రభుత్వం ఆదుకోవాలన్నారు.

## వరద ప్రభావిత ప్రాంతాన్ని సందర్శించిన ఎమ్మెల్యే

తెర్లాం, అక్టోబర్ 29, ప్రభాతవార్త



బొబ్బిలి నియోజకవర్గంలో "మొంథా తుఫాను" ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన శాసనసభ్యులు ఆర్.వీ.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన).. తెర్లాం మండలం, గంగన్నపాడు గ్రామం చుట్టు పక్కన ఉన్న చెరువులు నిండిపోవడం వలన గ్రామంలోకి నీరు చేరడం జరిగింది ఎమ్మెల్యే బేబీనాయన బుధవారం గంగన్నపాడు గ్రామంలో ముంపు ప్రాంతాన్ని సందర్శించి, వారికి కావలసిన సహాయాన్ని అందించాలని అధికారులను ఆదేశించారు. అలాగే, అధిక వర్షాలు కారణంగా ముంపుకి గురైన పంట పొలాలను కూడా పరిశీలించడం జరిగింది. ఎమ్మెల్యేతో పాటు ఏఎంసీ చైర్మన్ నర్సుపల్లి వెంకటనాయుడు తెర్లాం మండలం టీడీపీ అధ్యక్షులు నర్సుపల్లి వెంకటేష్ మర్రాపు శంకర్రావు, కరణం రమేష్,మాజీ ఎంపీటీసీ తాడి పోలి నాయుడు ఉన్నారు.

## ఆపద సమయాల్లో ఆరోపణలు విడనాడండి...

చీపురుపల్లి, అక్టోబర్ 29, ప్రభాతవార్త

శాసనసభ్యులు కిమిడి కళా వెంకటరావు.. చీపురుపల్లి అక్టోబర్ 29 ప్రభాతవార్త.. ప్రకృతి వైపరీత్యాల కారణంగా ప్రజలకు ఆపద వాటిల్లే సమయములో రాజకీయాలను విడనాడి ప్రజలను రక్షించడానికి అందరం కలిసికట్టుగా పని చేయాలని చీపురుపల్లి శాసనసభ్యులు కిమిడి కళా వెంకట్రావు అన్నారు. బుధవారం నాడు చీపురుపల్లి పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం పార్టీ పరంగా కాకుండా ప్రజల రక్షణార్థం అవసరమైన అత్యవసర సేవలను ముందస్తుగా ఏర్పాటు చేసిందన్నారు. విజన్ ఉన్న నాయకుడిగా చంద్రబాబు నాయుడు తీసుకున్న నిర్ణయాలు కారణంగా రాష్ట్రంలో ఎటువంటి ప్రాణ నష్టం వాటిల్ల లేదని ఆయన గుర్తు చేశారు. మొంతా తుఫాన్ కారణంగా ఎటువంటి నష్టం వాటిల్లకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీసుకున్న ముందస్తు చర్య కారణంగా ఎటువంటి ప్రాణం నష్టం వాటిల్ల లేదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు ముందుచూపు కారణంగా తుఫాను ఘటన నుండి సురక్షితంగా బయట పడ్డామన్నారు. చీపురుపల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు రౌతు కాము నాయుడు, కనకమాలక్ష్మి ఆలయ కమిటీ చైర్మన్ గవిడి నాగరాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగాన రామారావు, బీసీ సెల్ అధ్యక్షులు ముల్లు రమణ, గరివిడి మండలం నాయకులు పైల బలరాం, సురేష్, చీపురుపల్లి గరివిడి మండలాల నాయకులు పాల్గొన్నారు.

## తూకాలలో మోసాలు. నష్టపోతున్న పట్టించుకోని అధికారులు..

చీపురుపల్లి, అక్టోబర్ 29, ప్రభాతవార్త



చీపురుపల్లి పౌరసరఫరాల గోడౌన్ ద్వారా డీలర్లకు సరఫరా జరుగుతున్న నిత్యవసర సరుకులలో ప్రత్యేకించి బియ్యం బస్తాలలో నాలుగు నుండి మూడు కేజీలు వరకు తరుగుదల జరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు ఎందుకు పట్టించుకోవడంలేదని మేరకు మూడు దాం మండలం బుదరవలస గ్రామానికి చెందిన బూర్ల వెంకట అప్పల నాయుడు అనే డీలర్ బుధవారం ఆవేదన వ్యక్తం చేశారు. చీపురుపల్లి పట్టణ పరిధిలోని గోడౌన్ ద్వారా సరఫరా అవుతున్న బియ్యం బస్తాలలో బియ్యం తరుగుదల మూడు నుంచి నాలుగు కేజీల వరకు ఉంటున్న ప్పటికీ అధికారులు పట్టించుకోకుండా డీలర్ల పైన పెత్తనం జరుగుతున్నారని ఆయన ఆరోపించారు. తరుగు దల కోసం ప్రశ్నిస్తే నచ్చితే తీసుకువెళ్లండి లేకుంటే మానేయండి అంటూ సంబంధిత అధికారులు డీలర్లను బెదిరిస్తున్నారు అంటూ ఆయన వాపోయారు. వాస్తవంగా ప్రభుత్వం నిర్దేశించిన సమయం మేరకు ఎమ్మెల్యే పాయింట్లు నుండి డీలర్లకు అవసరమైన బియ్యాన్ని ప్రభుత్వం నిర్దేశించిన కాటాల ద్వారా తూకం వేసుకొని తీసుకు వెళ్ళవలసిన పరిస్థితి ఉన్నప్పటికీ దానికి భిన్నంగా చీపురుపల్లి ఎమ్మెల్యే పాయింట్లు అధికారు లు వివరిస్తున్నారు అంటూ ఆయన ఆరోపించారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజలకు సకాలంలో నిత్యవసర సరుకులు అందజేయుటకు ప్రైవేటు తూనికే యంత్రాలు ద్వారా సరుకులను పంపిణీ చేస్తున్నామని ఎటువంటి అక్రమాలకు పాల్పడడం లేదంటూ ఆయన వివరించారు.

## పాత బొబ్బిలి- బొబ్బిలి గ్రామస్తుల వరద నివారణ

బొబ్బిలి అక్టోబర్ 29 ప్రభాతవార్త



పట్టణంలో పాత బొబ్బిలి బొబ్బిలి మధ్యలో వరద వస్తే ప్రయాణికులు వెళ్లకుండా రోడ్డుమీద రెండు అడుగుల ఎత్తులో నీరు ప్రవహించేది దీనిని వార్డు కౌన్సిలర్ వారి సొంత మనుషులను ఉపయోగించి ఆ నీరు పోయే మార్గం చూపించి సమాధానంతో నీరును పూర్తిగా రోడ్డుపై లేకుండా మళ్లించారు దీంతో ప్రతి సంవత్సరం వస్తున్న ఈ ఇబ్బంది నేటితో తొలగిపోయింది అని కౌన్సిలర్ చోడిగంజి రమేష్ నాయుడు కోట పెదరాములు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేశారు. మున్సిపల్ కమిషనర్ విజయలక్ష్మి తన బృందంతో ప్రతి వార్డు తిరిగి ఎక్కడైనా ఏ విధమైన నీటి ఎద్దుడి జరిగిందని తుఫాను విపత్తులు గురవుతున్న రోడ్లను ఎప్పటికప్పుడే వాటిపై చర్యలు తీసుకొని ఏ విధమైన ప్రజలకు అపాయం జరగకుండా పక్క ప్రణాళికతో ఆమె ఇంతవరకు తుఫాన్ నుంచి వచ్చే ఇబ్బందిని తొలగింప చేశారు.

## శిథిలావస్థ పాఠశాలలకు డేంజర్ జోన్స్ ఏర్పాటు

మెరకముడిదాం, అక్టోబర్ 29, ప్రభాతవార్త



మొంథా తుఫాన్ నేపథ్యంలో అత్యంత ప్రమాదకరంగా మారిన శిధిలావస్థ, పాడుపడిన, బలహీనమైన పాఠశాల లకు మండల విద్యాశాఖ అధికారులు ఎం.చంద్రశేఖర్, టి ధర్మశ్రీ ఆధ్వర్యంలో పాఠశాలల చుట్టూ రెడ్ రిబ్బన్ కట్టి డేంజర్ జోన్స్‌గా ఏర్పాటు చేశారు. ఉపాధ్యాయులు విద్యార్థుల భద్రత కోసం ఈ డేంజర్ జోన్స్‌ని ఏర్పాటు చేసినట్లు మండల విద్యాశాఖ అధికారులు తెలిపారు. ఈ డేంజర్ జోన్స్‌లో ఉన్న పాఠశాలల్లో ఉపాధ్యాయులు తగు భద్రత తీసుకోవాల్సిందిగా సూచించడం జరిగిందని అన్నారు. సంబంధిత ప్రధానోపాధ్యాయులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడం జరిగిందని కూడా తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఆర్ఎంటి రెడ్డి శంకర్రావు, మెసెంజర్ ఉగాది పాల్గొన్నారు.

## తుఫాన్ వల్ల వరద ఉధృతంగా రావడం ఎమ్మెల్యే పరిశీలన

బొబ్బిలి అక్టోబర్ 29 ప్రభాతవార్త



నియోజకవర్గంలో తెర్లాం మండలం గంగన పాడు గ్రామంలో తుఫాన్‌కు చెరువులన్నీ నిండిపోవడంతో గ్రామంలో నీరు ప్రవహిస్తుందని స్థానిక ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కె రంగారావు. రూరల్ సీఐ గ్రామానికి వెళ్లి పరిశీలించి వారికి ఏ విధమైన హాని జరగకుండా అధికారులు చూడాలని ఆదేశించి వచ్చారు అలాగే పారాది వేగావతి నది ఉధృతంగా ప్రవహించడంతో కాజ్వే పూర్తిగా దెబ్బతినడం చూసి ఆయన పెద్ద వాహనాలను బొబ్బిలిలో రాజాం వైపు మళ్లించమని చిన్న చిన్న వాహనాలు పాత బ్రిడ్జిపై మళ్లించాలని అధికారులకు సూచించారు ఎప్పటికప్పుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఈ కాజ్వే వద్ద జాగ్రత్తలు పాటించాలని అధికారులు సూచించారు. ఆర్ అండ్ బి ఏ ఈ రాజు పోలీస్ సిబ్బంది సచివాలయ సిబ్బంది ఆయన వెంట ఉన్నారు. మీరందరికి తగు చర్యలు తీసుకుని జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

## రక్షణ గోడ నిర్మించాలి

దత్తరాజేరు, అక్టోబర్ 29, ప్రభాతవార్త



మండలంలోని.దత్తి గ్రామంలోదళిత కాలనీ ముంపుకు గురకాకుండా ఉండాలంటే తక్షణమే రోడ్డు రక్షణ గోడ నిర్మించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి లక్ష్మి శ్రీనివాస్ నాయుడు తెలిపారు తుఫాను కారణంగా ముంపుకు గురైన దళిత కాలనీలో నివాసముంటున్న కుటుంబాల వారిని బుధవారం పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ కాలనీ లో నీరు చేరడంతో నివాసానికి పనికి రాకుండా ఉందని ప్రభుత్వం శాశ్వత పరిష్కారానికి ఇల్లు స్థలాలు ఇచ్చి ఇల్లు నిర్మించాలన్నారు కాలనీ ముంపు ప్రభావంతో పునరావాస కేంద్రంలో తలదాచుకుంటున్న మన్నారు. ఐదేళ్లుగా పోరాడుతున్న దళితులకు అన్యాయం జరిగిందని శాశ్వత పరిష్కారానికి చొరవ చూపకుండా తాత్కా లికంగా మట్టి గోడనీ ఎత్తి చేశారు రక్షణ కూడా నిర్మిస్తే గాని శాశ్వత పరిష్కార మార్గం కాలనీవాసులకు ఉండదని అన్నారు అధికారులు ప్రభుత్వం వీరు పట్ల నిర్లక్ష్యం వివక్ష చూపుతున్నాయని మండల అధికారులు జిల్లా కలెక్టర్ అధికారుల వద్ద అనేకమార్లు ధర్నాలు చేసి నిర్ణయించుకున్న పట్టించుకున్న పాపాన లేదన్నారు ఆ గ్రామానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఇచ్చిన వినతి కూడా దిక్కు లేదన్నారు వెంటనే ఇరిగేషన్ అయితే ఇరిగేషన్ ఏ ఈ తో ఫోన్లో మాట్లాడి రిటర్నింగ్ వాళ్లు రోడ్డును నిర్మించాలని డిమాండ్ చేశారు

## పొంగి ప్రవహిస్తున్న తుమ్మలపేట గెడ్డవాగు

### మూడు మండలాల ప్రజలకు రాకపోకలు బంద్ -గెడ్డవాగును పరిశీలించిన టిడిపి నేత రవిశేఖర్

నెల్లిమర్ల, అక్టోబర్ 29, ప్రభాతవార్త



నెల్లిమర్ల మండలం చంద్రంపేట పంచాయతీ పరిధిలోని తుమ్మలపేట గెడ్డవాగు ఉధృతంగా ప్రవహిస్తున్నది. మొంతా తుఫాన్ కారణంగా గత రెండు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు ఈ గెడ్డ వాగు ఉప్పొంగి ప్రవహిస్తున్నది. తుమ్మలపేట సమీపంలో విజయనగరం – పారసాం రోడ్డుపై ఉన్న చపటా పై నుంచి ఈ గెడ్డ పొంగి ప్రవహిస్తుండడంతో ఆ మార్గంలో గెడ్డకు ఆవల వైపు ఉన్న గ్రామాల ప్రజల రాకపోకలు బంద్ అయ్యాయి. నెల్లిమర్ల మండలం పరిధిలో ఉన్న తుమ్మల పేట గెడ్డకు అవతల నెల్లిమర్ల మండలం చిన్న బూరాడ పేట, పెద్ద బూరాడ పేట, పారసాం గ్రామాలు ఉన్నాయి. గ్రామాలు ప్రజలతోపాటు ఇదే మార్గంలో గుర్ల మండలం నడుపూరు, భూపాలపురం, కొత్తపేట ఆనందపురం, గజపతినగరం మండలం సీతారాంపురం, పిడిశీల, కాలంరాజుపేట గ్రామస్తులు, బొండపల్లి మండలం తమటాడ, ముద్దూరు, గెద్దపేట, కెరటాం గ్రామాల ప్రజలు ఈ మార్గంలోనే ప్రయాణించి విజయనగరం చేరుకుంటారు. తుమ్మలపేట గ్రామం వద్ద ఉన్న గెడ్డ ఉధృతంగా ప్రవహించడంతో మంగళవారం రాత్రి నుంచి ఆయా గ్రామాల ప్రజలు రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో అధికారులు, ఉద్యోగులు సైతం ఆయా గ్రామాలకు చేరేందుకు తీవ్ర అవస్థలు పడుతున్నారు. గెడ్డ ప్రవాహాన్ని పరిశీలించిన టిడిపి నేత రవిశేఖర్ మండలంలోని పారసాం, చిన్న బూరడపేట పెద్ద బూరడ పేట గ్రామస్తుల సమస్యలు తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, విశాఖ ఉత్తర నియోజకవర్గం పరిశీలకుడు సువ్వాడ రవిశేఖర్ పార్టీ నాయకులతో కలిసి తుమ్మల పేట గెడ్డను సందర్శించారు. రవి శేఖర్ వెంట టిడిపి మండల కమిటీ అధ్యక్షుడు కడగల ఆనంద్ కుమార్, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు, అవనాపు సత్యనారాయణ, ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి పోతల రాజప్పన్న, గొలజాన నారాయణరావు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ విద్యార్థినులకు ఎంఎల్సి గాదె పరామర్శ

నెల్లిమర్ల, అక్టోబర్ 29, ప్రభాతవార్త



మండల కేంద్రం గుర్ల కేజీబీవీలో షార్ట్ సర్క్యూట్ అయి షాక్‌కు గురయిన విద్యార్థినులను ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎంఎల్‌సి డాక్టర్ గాదె శ్రీనివాసులు నాయుడు నెల్లిమర్ల సిహెచ్సి ఆసుపత్రిలో బుధవారం పరామర్శ చేశారు. మంగళవారం రాత్రి గుర్ల కేజీబీవీ లో షార్ట్ సర్క్యూట్ అయ్యి పరుపులు తగలబడి పొగ వ్యాపించి ఐదుగురు విద్యార్థినులు అస్వస్థకు గురయి నెల్లిమర్ల ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.ఆ విద్యార్థినులను ఎమ్మెల్సీ గాదె పరామర్శ చేశారు. వైద్యుల తో మాట్లాడి పరిస్థితిని సమీక్షించారు. గాదె మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ అన్ని విద్యా సంస్థలకు సెలవు లు ప్రకటించినప్పటికీ విద్యా శాఖ అధికారులు కేజీబివి లకు, గురుకుల పాఠశాలలలకు సెలవులు ప్రకటించక పోవడం శోచనీయం అని అన్నారు. గుర్ల కేజీబివి లో షార్ట్ సర్క్యూట్ సంఘటన, మెంటాడ కేజీబివిలో రివర్ వాటర్ తో ముంపుకు గురి కావడం పట్ల కూడా ఆయన విద్యా శాఖ అధికారుల వైఖరిని తప్పు బట్టారు.ఈ కార్యక్రమం లో ఆయన వెంట ఆర్జేడి విజయభాస్కర్, పిఆర్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి డి. శ్రీనివాసరావు, జిల్లా ఉపాధ్యక్షులు తాలాడ మహేష్, నెల్లిమర్ల మండల ప్రధాన కార్యదర్శి కడలి సత్యసాయి గణేష్, గుర్ల మండల భాద్యులు సుంకర మోహన రావు, పాల్గొన్నారు. కాగా తెలుగుదేశం పార్టీ నాయకురాలు, రాష్ట్ర విద్యా మౌలిక వసతుల కార్పొరేషన్ డైరెక్టర్ చీకటి సుహాసిని వేరుగా ఆసుపత్రిని సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు.

## పంట నష్ట పోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది

### క్షేత్రస్థాయిలో పంట పొలాలను పరిశీలించిన ఎమ్మెల్యే కిమిడి

గరివిడి అక్టోబర్,29 ప్రభాతవార్త


తుఫాన్ ప్రభావంతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకు%శీ%టుందని చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళా వెంకట రావు అన్నారు. బుధవారం మండలం లోని అప్పన్నవలస లో వర్షం ప్రభావంతో నష్ట పోయిన వరి పంటను ఆయన పరిశీలించారు. వరి పొలాల్లో కి వెళ్ళి ఆయన రైతు లతో మాట్లాడారు. తుఫాను ప్రభావంతో పంట నష్ట పోవడం బాధాకరం అన్నారు. నష్ట పోయిన ప్రతీ రైతుకి ప్రభుత్వం ఆదుకుంటుందని ఆయన భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట గరివిడి మాజీ ఎంపిపి పైల బలరాం, మండల టిడిపి అధ్యక్షుడు ఎస్.సురేష్, చీపురుపల్లి ఏ ఎంసీ చైర్మన్ రేగాన రామారావు, డైరెక్టర్ గొట్టిముక్కల సత్తిరాజు,జనసేన చీపురుపల్లి నియోజకవర్గ ఇంచార్జి విసినిగిరి శ్రీనివాసరావు, చీపురుపల్లి నియోజకవర్గ బీజేపీ కో కన్వీనర్ మన్నెపురి శ్రీను, గెడ్డపువలస సర్పంచ్ తుమ్మగుంట సూరినాయుడు,డి.రమేష్, ఉన్నారు.

## 50 ఎకరాల్లో వరికి నష్టం

గరివిడి మండలంలో తుఫాన్ ప్రభావంతో 50 ఎకరాల్లో వరి పంటకు నష్టం వాటిల్లిందని మండల తహశీల్దార్ చింత బంగార్రాజు తెలిపారు. ప్రాథమిక అంచనా ప్రకారం 50 ఎకరాల్లో నష్టం కలిగి%శీ%దన్నారు. కాగా మండల లోని అప్పన్న వలస,కాపు శంబాం, బి.జి.పాలెం తదితర గ్రామాల్లో తహశీల్దార్ తో పాటు మండల ప్రత్యేక అధికారి మురళి, ఎంపిడిఓ సుబ్రహ్మణ్యం తదితర అధికారులు బృందం పంట నష్టపోయిన పొలాలను పరిశీలించారు.

## నేల కొరిగిన వృక్షాలు... నీట మునిగిన వరి కంకులు -రైతు కంట ఒలికిన కన్నీరు

గరివిడి అక్టోబర్,29 ప్రభాత వార్త



ప్రకృతి కన్నెర్ర తో రైతు కంట కన్నీరు ఒలికింది. చేతుకందే పంట నీటి పాలవడం తో రైతు బ్రతుకు ఛిద్రమైంది.అప్పులు చేసి పండించుకున్న పంట ఒక్కసారిగా నేల పాలవడంతో అన్నదాత గుండెలు బరువెక్కాయి.అప్పులు ఎలా తీర్చాలని వారు మధనపడే పరిస్థితి ఉత్పన్నమైంది. పెనుగాలులు కి చెట్లు, భారీ వృక్షాలు నేల కొరగగా, వరి కంకులు నీటిపాలయ్యాయి. కళ్లెదుటే పంట పొలాలు చెరువుని తలపించే విధంగా జలమయం అవడంతో అన్నదాతలు ఆక్రందనలు మిన్నునంటాయి. ప్రభుత్వం ఆదుకోకపోతే తమ బతుకులు దయనీయంగా మారే పరిస్థితి నెలకొంటుందని వారు ఆవేదన చెందుతున్నారు. మండలం లోని 32 పంచాయితీ ల్లో వరికి అపార నష్టం వాటిల్లింది. బొండపల్లి లో ఎన్నోఏళ్ల చరిత్ర కలిగిన భారీ వృక్షం నేలకొరగడం తో గ్రామస్థులు మదన పడ్డారు. నీడనిచ్చే చెట్టు ,సేద తీర్చే వృక్షం తుఫాన్ లో కొట్టుకుపోవడం బాధాకరమని గ్రామస్తులు వేదన చెందారు. తుఫాను ప్రభావంతో నష్ట పోయే రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాల్సిన అవసరం,అవశ్యం ఎంతైనా ఉంది.

## తాటిపూడి మూడవ గేటు ఎత్తివేత.. 5408క్యూసెక్కుల నీరు విడుదల..

శృంగవరపుకోట,అక్టోబర్28,ప్రభాతవార్త



మండలంలోని తాటిపూడి జలాశయంకు సంభందించి మూడవ గేటును ఎత్తివేసి 5408క్యూసెక్కుల నీటిని విడుదల చేశామని తాటిపూడి ఇరిగేషన్ ఏఈ శంకర్ రావు తెలిపారు. జలాశయం పూర్తి స్థాయి నీటిమట్టం 297అడుగులు కాగా ప్రస్తుతం 294.10అడుగులు ఉండడంతో మూడవ గేటును తెరిచామన్నారు. మూడవ గేటును తెరిచి నీటిని విడుదల చేశామని ఏఈ శంకర్ రావు తెలిపారు.

## విజయనగరం పోస్టల్ సూపరింటెండెంట్‌కు 3 ఎక్సలెన్స్ అవార్డులు

నెల్లిమర్ల, అక్టోబర్ 29, ప్రభాతవార్త



విజయనగరం పోస్టల్ సూపరింటెండెంట్ కొల్లూరు శ్రీనివాసు అందించిన ఉత్తమ సేవలకు గాను మూడు రాష్ట్రస్థాయి ఎక్స్ లెన్స్ అవార్డులు లభించాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం సంబంధించి ప్రథమ అర్థ భాగానికి గాను పోస్టల్ శాఖ ఆంధ్రప్రదేశ్ సర్కిల్లో సేవింగ్ అకౌంట్లు ప్రారంభం, భీమా పాలసీల నమోదు, పార్సిల్ సేవలు విభాగా లలో విజయనగరం డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ శ్రీనివాసు మూడు అవార్డులను అందుకున్నారు. విజయవాడలో జరిగిన కార్యక్రమంలో పోస్టల్ శాఖ ఏపీ సర్కిల్ చీఫ్ పోస్ట్ మాస్టర్ జనరల్ బి.పి శ్రీదేవి చేతుల మీదుగా అవార్డులను, ప్రశంస పత్రాలను శ్రీనివాస్ అందుకున్నారు. పోస్టల్ సూపరింటెండెంట్ శ్రీనివాసును నెల్లిమర్ల సబ్ పోస్ట్ మాస్టర్ జి.ఎర్రయ్యతోపాటు సిబ్బంది అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## 10 మంది పేకాట రాయుళ్లు అరెస్ట్...

గజపతినగరం, అక్టోబర్ 29, ప్రభాతవార్త

మండలంలోని లింగాలవలస గ్రామ సమీపన ఒక బహిరంగ ప్రదేశంలో పేకాట ఆడుతున్న పదిమందిని అరెస్ట్ చేసినట్లు ఎస్సై కిరణ్ కుమార్ నాయుడు బుధవారం తెలిపారు. ముందస్తు సమాచారం మేరకు లింగాలవలస గ్రామం శివారు చెరువు దగ్గర కమ్మలపాకలో వేరువేరుగా పేకాట ఆడుతున్న శిబిరాలపై దాడి చేసి ఆరుగురు వ్యక్తులు అరెస్టు చేసి వారి వద్ద నుంచి 11300/- రూపాయల పేకాట సొత్తు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు.అలాగే మరో ప్రదేశంలో పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి 10060/-రూపాయలు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసామన్నారు.

## నూకలవాడలో కరెంట్ షాక్ గురైన కన్నారావు

బలిజిపేట అక్టోబర్ 29 ప్రభాతవార్త

మండలంలో నోట్ల వాడ మోకలవాడ గ్రామంలో బుధవారం వేగవతి నది సమీపంలో పొలములో విద్యుత్ మోటార్ ఉండగా ముంపుకు గురవుతుందని తెలుసుకొని మోటార్ బయటకి తీయడానికి ప్రయత్నిస్తుండగా విద్యుత్ సరఫరా జరిగి షాక్ గురైనట్లు స్థానిక బలిజిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్మయి తెలిపారు నూకలవాడ గ్రామానికి చెందిన కన్నారావు బలిజిపేట పిహెచ్ నందు సాయంత్రం వరకు వైద్య సేవలు అందిస్తూ కన్నారావుకు మెరుగైన వైద్యం కోసం పార్వతీపురం ఏరియా ఆసుపత్రులకు తరలించారు మండల పరిషత్ అధికారిని కూడా ఉన్నారు

## రోడ్డుపై పడిన కొండచరియలు

కురుపాం, అక్టోబర్29 ప్రభాతవార్త

కురుపాం మండలం, జి శివడ పంచాయతీ, కోటకొండ గ్రామంల మొందా తుపాను నేపథ్యంలో కొండ చరియలు విరిగి రోడ్డు మార్గంలో పడి ప్రయాణికులకు అంతరాయం ఏర్పడింది. బుధవారం పడిన కొండచరియలు ఉన్న పెద్ద పెద్ద బండరాళ్లను గ్రామస్తులు,సచివాలయం సిబ్బంది తొలగించారు. దీనితో గ్రామస్తులు రాక పోకలు పునరుద్ధరించారు.

విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25 Glorious years

## వరి పంటకు అపార నష్టం

### మండలంలో 29 గ్రామాల్లో, 117 మంది రైతుల 160.7 ఎకరాల వరి పంట నేలమట్టం

మెరకముడిదాం, అక్టోబర్ 29, ప్రభాతవార్త

ఇటీవల రెండు రోజుల నుండి మొంథాన్ తుఫాను ప్రభావంతో ఎడ తెరిపిలేని వర్షాలు, గాలుల ప్రభావంతో వరి పంట నేలమట్టమయింది. మండల రెవెన్యూ తహసిల్దార్ ఆకుల సులోచన రాణి,మండల వ్యవసాయ అధికారిని ఎ.శ్రావణి ఇచ్చిన వివరాల ప్రాప్తికి వారి ప్రాథమిక అంచనా ప్రకారం మండలంలో 29 గ్రామాల్లో 117 మంది రైతులకు సంబంధించిన 152.7 ఎకరాల వరి పంట నేలకొరిగింది. వ్యవసాయ అధికారిని శ్రావణి తేజ, మండల రెవెన్యూ తాసిల్దార్ ఆకుల సులోచన రాణి ఇచ్చిన వివరాల ప్రకారం సంబంధిత ఆర్.బి.కె పరిధిలో విఏఏలు ఇచ్చిన సమాచార ప్రాప్తికి మండలంలో 29గ్రామాల్లో వరి పంటకు అపారమైన నష్టం వాటిల్లినట్టు ఆమె వెల్లడించారు. ఆమె చెప్పిన వివరాలు ప్రకారం మెరకముడిదాంలో 4 ఎకరాలు, బుధ రాయవలస 5, గర్భాం 17, గొల్లలవలస 8, గాతాడ 28, గరుగుబిల్లి 9, చిన్న బంటుపల్లి 3.5, వాసుదేవపురం 1.5, సింగవరం 0.4, శివంద్ర వలస మరియు జి మర్రి వలస 2 ఎకరాలు, భీమవరం 9, శాతం వలస 5, రాచ గుమడాం 5, ఊటపిల్లి 5, పూతికి వలస 4.2, దశమంతపురం 0.8, శ్యామయ్య వలస 2 ఎకరాలు, గొ ట్టిపల్లి 2, ఇప్పలవలస 0.3, బిలల వలస 4.4, కొండ లావేరు 5, బాదాం 8, భగీరథపురం 8, యాడికి 6, సిరిదేవపురం 5, ఎంరా ఇవలస 7 ఎకరాల విస్తీర్ణంలో మొత్తం 152.7 ఎకరాల వరి పంటకు నష్టం వాటిల్లినట్లు మండల వ్యవసాయ అధికారినిఏ. శ్రావణి తేజ తెలిపారు.

## ఏజెన్సీ గిరిజన గ్రామాల్లో వర్షానికి బండరాళ్లు బీటీ రోడ్డుపై పడడంతో స్తంభించిన రాకపోకలు

పాచిపెంట, అక్టోబర్ 29, ప్రభాతవార్త

గత రెండు రోజులుగా కురుస్తునా మొంథా తుపాను కారణంగా కొండపై నుండి బండ రాళ్లు బండ రాళు బీటి రోడ్లపై పడడంతో గొట్టూరు, పంచాయతీలో ఎగువ గొట్టూరు, గ్రామాలలో మరియు బొర్రమామిడి పంచాయతీ, బొడ్డపాడు, ముటకూడు గిరి శిఖరాల్లో ప్రాంతాలలో గ్రామాల్లో రాకపోకలు స్తంభించాయి. కార ణంగా గిరిజనులు అత్యవసర సమయాలైనప్పటికీ మైదాన ప్రాంతాలకు వెళ్లడానికి ఇబ్బందులు పడుతున్నాయని గిరిజనలు వాపోయారు. ఈ విషయం తెలుసుకున్న గొట్టూరు సర్పంచ్ మాదల సింహాచలంపై గ్రాములు సందర్శించారు. సంబంధిత కార్యదర్శి ఉన్నతాధికారులకు సమాచారం అందించారు.

## తుఫాన్‌పై అప్రమత్తం

### కంట్రోల్ రూమ్‌లో ఎరిస్థితిని సమీక్షించిన ఎంపీడీవో పైడితల్లి -అధికార యంత్రాంగం అప్రమత్తం ఎంపీడీవో జిపైడితల్లి వెల్లడి

గరుగుబిల్లి, అక్టోబర్ 29, ప్రభాతవార్త



ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన మొందా తుఫాన్ తీవ్ర రూపం దాల్చిన కారణంగా ఈదురు గాలులతో పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో మండల యంత్రాంగం అప్రమత్తమయింది. తుఫాను హెచ్చరికల నేపథ్యంలో పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ఎన్ ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌లో బుధవారం రాత్రి మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి పరిస్థితి ని సమీక్షించారు. మండల పరిధిలోని ఆయా గ్రామ పంచాయతీలకు చెందిన గ్రామ పంచాయతీ కార్య దర్శులను అప్రమత్తం చేయడం జరిగిందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి వెల్లడించారు.

## పలు గ్రామాల్లో పర్యటించిన ఎంపీడీవో పైడితల్లి

గరుగుబిల్లి, అక్టోబర్ 29, ప్రభాతవార్త

ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన మొందా తుఫాన్ కారణంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో బుధవారం మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో మండల ఇంజనీరింగ్ అధికారి గోపి గౌరీశంకర్రావు, మండల విద్యాశాఖ అధికారి (2) కె కొండలరావుతో కలిసి పర్యటించారు. తుఫాన్ కారణంగా ఆయా గ్రామాల గ్రామపంచాయతీ కార్యదర్శులు అప్రమత్తంగా ఉండాలని తెలియజేయడం జరిగిందని ఎంపీడీవో జి పైడి తల్లి వెల్లడించారు. తుఫాన్ కారణంగా మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ సిబ్బంది పాండ్రంకి శ్రీనివాసరావు, బెంకిలి శ్రీనివాసరావు, ఎన్.కులశేఖర్, గుంట్రెడ్డి కృష్ణ ప్రసాద్, అలజంగి శ్రీకాంత్, డాకోజు సూర్యప్రభాకర్, గంట రామినాయుడు సిబ్బందికి ఆయా గ్రామాల గ్రామ పంచాయతీ కార్యదర్శులు, గ్రామ రెవిన్యూ అధికారులు తుఫాన్‌కు సంబంధించిన సమాచారమును ఎప్పటికప్పుడు తెలియజేయాలని ఎంపీడీవో పైడితల్లి తెలియజేశారు. తుఫాను హెచ్చరికల నేపథ్యంలో పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ఎన్ ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు మండల పరి షత్ అభివృద్ధి కార్యాల యంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడంతో మండల పరిధిలోని ఆయా గ్రామ పంచాయతీలకు చెందిన గ్రామ పంచాయతీ కార్యదర్శులను అప్రమత్తం చేశామని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి వెల్లడించారు.

## గంగన్న పాడు గ్రామాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్

తెర్లాం, అక్టోబర్ 29, ప్రభాతవార్త



మండలంలో బుధవారం గంగన్నపాడులో మంతా తుఫాన్ కారణంగా గ్రామం వీధులలోకి నీరు రావడంతో జిల్లా కలెక్టర్ రామ సుందర్ రెడ్డి సందర్శించారు. తాసిల్దార్ జి హేమంత్ కుమార్‌ను నీటి ప్రభావం పై వివరాలు అడిగి సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామం నుండి నీరు పారే గడ్డవాగు పరిశీలించారు. అధికారులకు పలుసూచనలుచేశారు. ఈయనతో ఎంపీడీవో రేగి రాంబాబు, ఇరిగేషన్ ఏఈ, డిప్యూటీ ఎంపీడీవో ఆర్ నీలిమ, పంచాయతీ కార్యదర్శులు వి.వినోద్, జి ఇందిరా, పావని, లావణ్య, సత్యనారాయణ, ఏ ఎస్ ఐ భాస్కర రావు, గ్రామ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

కొమరాడ అక్టోబర్ 29 ప్రభాతవార్త



మొక్కజొన్న,పత్తి కొనుగోలు కేంద్రాలను తక్షణమే కొమరాడ ప్రాంతంలో ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు సాంబమూర్తి డిమాండ్ చేశారు. బుధవారం తుఫాన్ కారణంగా నష్టపోయిన పత్తి,మొక్కజొన్న పంటలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణమే రైతులు వద్ద నుంచి ప్రతి మొక్కజొన్న పంటలను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకురాలు ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

## ఆందోళన చెందవద్దు..నేను అండగా ఉంటాను : ఎమ్మెల్యే కోళ్ల భరోసా

శృంగవరపుకోట,అక్టోబర్29,ప్రభాతవార్త

ఆందోళన చెందవద్దని నేను అండగా ఉంటానని ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి తెలిపారు.బుధవారం మండలంలోని మూల బొడ్డవర, మెట్టపాలెం, కాపుసోంపురం,పోతనాపల్లి,సంతగౌరమ్మపేట గ్రామాల్లో ఏర్పాటు చేసిన పునరావాస శిబిరాలను ఎమ్మెల్యే కోళ్ల సందర్శించారు.తన సొంత నిధులతో చీరలు,రొట్టెలు పాలు శిబిరంలో ఉన్న కుటుంభాలకు ఆమె అందజేశారు.శిబిరంలో ఉన్న వారందరికీ తగిన సౌకర్యాలు కల్పించాలని ఆమె అధికారులను ఆదేశించారు.ముఖ్యంగా వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని తెలిపారు.ఎవరూ అందోళన చెందవద్దని కూటమి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తుందని ఆమె బరోసా కల్పించారు.ఈకార్యక్రమంలో ఎస్.కోట సొసైటీ చైర్మన్ జీఎస్ నాయుడు,టీడీపీ నాయకులు ఇందుకూరి శ్రీనురాజు,సూరప్పారావు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## అధికారులందరు అప్రమత్తంగా ఉండాలి : మంత్రి సంధ్యారాణి

సాలూరు అక్టోబర్ 29 ప్రభాతవార్త



సాలూరు మండల అధికారులతో మొంథా తుఫాన్ దృష్ట్యా రాష్ట్రమంత్రి సంధ్యాణి బుధవారం పట్టణ ఎమ్మార్వో కార్యాలయం లో సమిక్షా సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతు లోతట్టు ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు ప్రజల్ని అప్రమత్తం చేయాలని, నదీ తీరప్రాంతంలో జాగ్రత్తలు పాటించాలని స్పష్టం చేశారు. అలాగే పేదవారికి బియ్యం కావాలంటే ఇవ్వాలని అవసరమైతే తనసొంత నిధులు ఇచ్చి వారి ఆకలి తీరుస్తానన్నారు. అంతేకాకుండా పునరావాస కేంద్రాల్లో ఉన్న వారికి ధైర్యం చెప్పి మంచి భోజనం ఏర్పాటు చేయాలని ఇంకా వైటీసి భవణంలో ఉన్న గర్భిణులకు వైద్యం, పౌష్టికాహారం సమయానికి అందించాలన్నారు. పంట నష్టపోయిన రైతులందరికి ప్రభుత్వం న్యాయం చేసే విధంగా కృషి చేస్తానని భరోసా కల్పించారు.ప్రజలకు తుఫాను కష్టం తీరేవరకు అధికారులు అంతా అందుబాటులో ఉండాలని ఆదేశించారు.ఎమ్మార్వో నీలకంఠరావు,ఎంపీడీవో పార్వతి, టౌన్ సీఐ అప్పల నాయుడు, రూరల్ ఎస్సై నరసింహమూర్తి,ఏఓ శిరీషా అలాగే మండల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## గిరిజనులకు నిత్యావసర సరుకులు అందజేసిన ఎమ్మెల్సీ..

శృంగవరపుకోట,అక్టోబర్29,ప్రభాతవార్త



మండలంలోని మూల బొడ్డవర పంచాయతీలోన పలు గిరిజన గ్రామాల్లో ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు పర్యటించారు. బొడ్డపాడు, సెనగపాడు, లక్ష్మీపురం,గాదిల్లోవ గ్రామాల్లో ఉన్న గిరిజన కుటుంబాలకు ఆయన నిత్యవసర సరుకులను అందజేశారు. అలాగే మెట్టపాలెం ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస శిబిరాన్ని ఆయన సందర్శించారు. ఇందుకూరి శ్రీనురాజు, బి.మురళీ రాజు,వార్డు మెంబర్ డి.శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## పలాసలో అర్ధరాత్రి దొంగల బీభత్సం

**నాలుగు షాపుల్లో లూటీ...మెడికల్ షాపులే టార్గెట్‌గా దొంగతనం -పోలీసులకు ఫిర్యాదు చేసిన వ్యాపారులు**



**పలాస, అక్టోబర్ 29 ప్రభాతవార్త:** పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీలో మంగళవారం అర్ధరాత్రి దొంగలు రెచ్చిపోయారు. మెడికల్ షాపులే టార్గెట్‌గా దొంగతనానికి పాల్పడ్డారు. మూడు మందుల దుకాణాలతో పాటు ఓ ట్రావెల్ ఏజెన్సీలో దొంగతనం చేశారు. శ్రీనివాస లాడ్జి సమీపంలోని తంగుడు సాంబమూర్తి మందుల షాపులో 3 లక్షల 65 వేల రూపాయలు, రామకృష్ణ మెడికల్స్‌లో 40 వేలు, లక్ష్మీ మెడికల్స్ మరికొంత సొమ్ము ఎత్తుకెళ్లిన దొంగలు, పెట్రోల్ బంక్ సమీపంలోని ఇంటర్నెట్ సెంటర్లో దోపిడీకి పాల్పడ్డారు. షాపు తాళాలు తెరిచి షాపులో నగదును ఎత్తుకు వెళ్లారు. ఈ ఘటనపై వ్యాపారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. మొంథా తుఫాన్ కారణంగా పోలీస్ రౌండ్స్ లేకపోవడం దొంగతనానికి కారణమని పలువురు భావిస్తున్నారు.

**సీసీ కెమెరాలు అవసరం..**

పోలీస్ స్టేషన్ పరిధిలో నైట్ బీట్స్ ఉన్నాయి. కానీ తుఫాన్ వల్ల పోలీస్ గస్తీ ఉండదని దొంగలు భావించి ఉండవచ్చు. ఇప్పుడు ఆ రాత్రిపూట పోలీసులు విధులతో పాటు ప్రధానంగా కేటీ రోడ్ మరియు ప్రధాన కూడళ్లలో సీసీ కెమెరాలు అవసరం ఎంతైనా ఉందని మనం భావించవచ్చు. కొన్నిచోట్ల ఉన్నా అవి పనిచేయడం లేదు. ఇదే దొంగలకు వరంగా మారిందని, సమయం చూసి దొంగతనానికి పాల్పడ్డారంటూ మున్సిపాలిటీలో గుసగుసలు వినిపిస్తున్నాయి.

## బాధిత కుటుంబానికి రూ.3 వేలు, నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఎంజీఆర్

**ఆర్.కె.పురం పునరావాస కేంద్రాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే ఎంజీఆర్, టెక్కలి ఆర్డీవో ..తుఫాన్ బాధిత కుటుంబాలకు ప్రభుత్వ సాయం అందించిన ఎమ్మెల్యే 'ఎంజీఆర్'**



**కొత్తూరు, అక్టోబర్ 29 ప్రభాతవార్త :** పాతపట్నం నియోజకవర్గం పరిధిలోని కొత్తూరు మండలం రామకృష్ణాపురం గ్రామంలో మొంథా తుఫాన్ బాధిత కుటుంబాలకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని బుధవారం టెక్కలి ఆర్డీఓతో కలిసి పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు పరిశీలించారు. ఈ మేరకు తుఫాన్ బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తరఫున ఒక్కొక్క కుటుంబానికి రూ.3 వేల రూపాయల ఆర్థిక సాయంతో పాటు నిత్యావసర సరుకులను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిస్థితులు చక్కబడే వరకు పునరావాస కేంద్రాలలో ఉండే ప్రతి ఒక్కరికీ సకాలంలో భోజనం, మందులు, నిత్యావసర వస్తువులు అందించాలని ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. అదే విధంగా పునరావాస కేంద్రంలో ఉండే వారంతా ధైర్యంగా ఉండవచ్చన్నారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలా అవసరమైన సౌకర్యాలతో ఆదుకుంటుందన్నారు. కార్యక్రమంలో పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు, టెక్కలి ఆర్డీఓ, మండల తెదేపా అధ్యక్షులు అగతముడి మాధవరావు, తహశీల్దార్ కొప్పల బాలకృష్ణ, అగతముడి అరుణ్ కుమార్, సీఏ చింతాడ ప్రసాద్, మండల పరిషత్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ బి.వి.ఆర్.ప్రసాదరావులతో పాటు పలువురు మండలస్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, ఎన్డీఏ కూటమి నేతలు, ఆర్ కె పురం గ్రామస్తులు, బాధిత కుటుంబాలు, తెదేపా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాలలో కూలిన ప్రహరీ గోడ -విద్యార్థులకు తప్పిన ప్రమాదం?



**సీతంపేట, అక్టోబర్ 29 ప్రభాతవార్త:** మొంథా తుఫాన్ ప్రభావంతో సీతంపేట మన్యంలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు ఈదురు గాలులకు ఒండ్ర జోల గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో ప్రహరీ గోడ కూలి పోయింది. టాయిలెట్లకు సమీపంలో ఉన్న ఈ గోడ ఒకసారి కూలిపోవడంతో పెద్ద శబ్దం రావడంతో విద్యార్థులు భయాందోళన చెందారు. ఆ సమయంలో వర్షం కురుస్తుండడంతో విద్యార్థులు బయటికి రాకపోవడంతో ప్రమాదం తప్పింది. లాడ గ్రామంలో ఆరిక రమేష్ ఇంటి రేకులు విరిగి పడిపోవడంతో తృటిలో వృద్ధుడు ప్రమాదం నుంచి తప్పించుకున్నాడు. తుంబలి వెళ్లే మార్గంలో చెట్టుకొమ్మలు విరిగిపడిపోవడంతో రాకపోకలు అంతరాయం ఏర్పడింది. మీనకోట జంపరకోట వెళ్లే రహదారి కోతకు గురి కావడంతో ప్రయాణీకులు ఇబ్బందులు పడుతున్నారు. మండలంలో తుఫాన్ వలన నష్టపోయిన వివరాలను అంచనా వేయడానికి మండల తహసీల్దార్ శ్రీకన్య, ఆర్‌ఐ విజయగణేష్, పంచాయతీ రాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కిరణ్, వివిధ సచివాలయాలకు చెందిన సిబ్బంది వివరాల సేకరించి నష్టం అంచనా వేసే పనిలో నిమగ్నమయ్యారు.

## వర్షాలకు అర్ధరాత్రి కూలిన ఇంటి గోడ



**కంచిలి, అక్టోబర్ 29 ప్రభాతవార్త:** సాలినపుట్టుగలో గ్రామంలో మంగళవారం అర్ధరాత్రి సాలిన డిల్లీరావు కుటుంబమంతా నిద్రిస్తున్న సమయంలో ఇంటి గోడ కూలిపోవడంతో ఆ ఇంట్లో సాలిన డిల్లీరావు, భార్య శేషమ్మ కుమారుడు సాగర్ తన కుమార్తె కాంచన (8 నెలలు గర్భిణి) నిద్రిస్తున్నారు. ఈ ప్రమాదం జరిగిన సమయంలో వారెవరికి ఎటువంటి ప్రాణహాని జరగకపోవడం అంత మంది ఊపిరి పీల్చుకున్నారు. మొంథా తుఫాన్‌కి గోడ కూలిపోవడం అర్ధరాత్రి వారంతా పక్కింటిల్లో తల దాచుకున్నారు. బుధవారం ఉదయం ఈ విషయం తెలుసుకొని మఖరాంపురం సచివాలయం విఆర్వో హర్ష, సెక్రటరీ మరియు డిజిటల్ అసిస్టెంట్ వారింటికి వెళ్లి వారితో మాట్లాడి ప్రభుత్వపరంగా రిపోర్టు పంపిస్తామని తెలియజేశారు.

## తుఫాన్ ప్రభావంతో నేలకొరిగిన వరి పంట



**మెళియాపుట్టి, అక్టోబర్ 29 ప్రభాతవార్త** మెళియాపుట్టి మండలం పెద్ద పద్మాపురం గ్రామపంచాయతీ రైతు సేవా కేంద్రం పరిధిలోగల పంట పొలాలు మొంథా తుఫాన్ ప్రభావంతో వరి చేను నేలకొరగడంతో పంట నష్టం జరిగినట్లు తెలుసుకొన్న రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు సూచన మేరకు వ్యవసాయ శాఖ అధికారులు పెద్దపద్మాపురంలో పెద్ద పద్మాపురం రైతు సేవా కేంద్రం వ్యవసాయ శాఖ అధికారి ప్రేమ్ కుమార్ మరియు గ్రామ రైతులతో కలిసి వెళ్లి నష్టపోయిన పంట పొలాలను పరిశీలించారు. విస్తృతమైన వర్షాల వల్ల నేలకొరిగిన పొలాల్లో పడిపోయిన పంటను కొంతమేరకు నష్టపోకుండా ఎలా సంరక్షించాలో రైతులకు సూచనలు సలహాలు తెలియజేశారు. పంట పొలాల్లో స్టోరేజ్ అయిన నీరును బయటకు పంపించేలా రైతులకు తెలియజేస్తూ అధికారుల సమక్షంలో జరిగిన నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక అందిస్తామని రైతులకు తెలిపారు.

## నష్టపోయిన రైతు కుటుంబాలకు అండగా ఉంటాం

**-మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు ఉదయ భాస్కర్**



**వీరఘట్టం, అక్టోబర్ 29 ప్రభాతవార్త:** మండలంలో మొంథా తుఫాన్ కారణంగా నష్టపోయిన ప్రతి రైతు కుటుంబాన్ని కూటమి ప్రభుత్వం ఆదుకుంటుందని, ఈ విషయంలో రైతులు దిగులు చెందవలసిన అవసరం లేదని వీరఘట్టం మండలం టిడిపి పార్టీ అధ్యక్షులు ఉదయాన ఉదయభాస్కర్ రైతులకు భరోసా ఇచ్చారు. పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ ఆదేశాలతో బుధవారం మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో వీరఘట్టం టిడిపి పట్టణ శాఖ అధ్యక్షులు జామి లక్ష్మీనారాయణతో కలిసి పర్యటించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ముందు చూపుతో వ్యవహరించడంతో ప్రాణనష్టంగాని, ఆస్తి నష్టం గాని జరగకుండా ఉండడం గొప్ప విశేషమేనని అన్నారు. ఆరుగాలం పాటు పండించే రైతన్నలు ఎట్టి పరిస్థితుల్లోనూ నష్టపోకూడదని, ఆ దిశలోనే కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతుందని ఆయన చెబుతూ, మండలంలో తాను బృందం పర్యటించి పంట నష్టాలను ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణతో పాటు అధికారులకు కూడా నివేదిస్తామని ఆయన అన్నారు. మొంథా తుఫాన్ కారణంగా మండలంలోని వివిధ గ్రామాల్లోని నష్టపోయిన ఉద్యానవన, వరి రైతుల పంట పొలాలను ఉద్యానవన, వ్యవసాయ అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో పర్యటించి నష్టపోయిన పంటలను పరిశీలించారు. ముఖ్యంగా మండల కేంద్రం వీరఘట్టంలో కూరగాయల పంటలు అత్యధికంగా పండిస్తారని అయితే ఈ మొంథా తుఫాను పుణ్యమా అంటూ చాలా వరకు పంట నష్టం జరిగిందని వారన్నారు. ఈ సందర్భంగా నష్టపోయిన రైతులకు శాసనసభ్యులు నిమ్మక జయకృష్ణ తరుపున వారికి భరోసాను అందజేశారు. అలాగే ప్రభుత్వం తరుపున నష్ట పరిహారం ఇప్పించే దిశగా తాను చర్యలు తీసుకుంటామని ఆయన హామీఇచ్చారు. వీరితో పాటుగా కూటమి నాయకులు జంపు శేఖర్, సరిపల్లి అమృత్, నులకజోడు ఇషాక్, కర్నెన సాయి, శివ తదితరులు క్షేత్ర స్థాయిలో పర్యటించిన వారిలో వున్నారు.

## గురునాథ్‌రెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే ఎన్ఈఆర్

**రణస్థలం, అక్టోబర్ 29 ప్రభాతవార్త**



మండలంలోని నారువ పంచాయతీకి చెందిన బిజెపి సీనియర్ నాయకుడు జీరు గురునాథ రెడ్డి అనారోగ్యంతో బాధ పడుతున్న నేపథ్యంలో తన స్వగృహంలో బుధవారం ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదుటి ఈశ్వరరావు బుధవారం పరామర్శించారు. గురునాథ్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిని ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట కూటమి నాయకులు పిన్నింటి భానోజీ నాయుడు, పిసిని జగన్నాథం నాయుడు, నిద్రబంగి రామకృష్ణ తదితరులు ఉన్నారు.

## అయ్యప్ప స్వామి భక్తులకు మహాఅన్నప్రసాదం వితరణ



**ఆముదాలవలస, అక్టోబర్ 29,(ప్రభాతవార్త)** అయ్యప్పస్వామి మాలధారణ దీక్షలు చేసిన అయ్యప్ప స్వాములు గత పది సంవత్సరంల నుండి ప్రారంభించిన సంగతి తెలిసిందే. కార్తీక మాసం రెండో బుధవారం కణుగులవలస గ్రామానికి చెందిన బొడ్డేపల్లి సూర్యారావు కుటుంబ సభ్యులు తన మనుమడైన పార్థివ్ ఆర్యన్ రామ్ మొదటి పుట్టినరోజు సందర్భంగా ఆముదాలవలస పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అయ్యప్ప స్వామి మాలాధారణ వేసిన భక్తులకు 150 మంది అయ్యప్ప స్వాములకు మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తమ్మినేని గీత, ఆలయ కమిటీ సభ్యులు అన్నెపు సురేష్, యడ్ల రమణయ్య గురుస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దివానిపాలెంలో వైద్య శిబిరం



**కవిటి, అక్టోబర్ 29 ప్రభాతవార్త:** ఇద్దివానిపాలేం గ్రామంలో బుధవారం ఎమ్మెల్యే అశోక్ బాబు ఆదేశాల మేరకు మండల మెడికల్ ఆఫీసర్ సమక్షంలో వైద్య శిబిరం పెట్టడం జరిగింది. నిన్న మొంథా తుఫాన్ తీరం దాటిన తరువాత ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని స్థానిక ఆశ మరియు అంగన్వాడీ కార్యకర్తలచే నిర్వహించారు. వైద్యశిబిరం ద్వారా గ్రామ ప్రజలకు మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామప్రజలు, పెద్దలు, నాయకులు పురుషోత్తం, రామారావు, జోగారావు, శివ, కామేష్, కృష్ణారావు, సునీల్ తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

## నడుకూరు పాఠశాలలోకి చేరిన వర్షపు నీరు



**వీరఘట్టం, అక్టోబర్ 29 ప్రభాతవార్త:** మొంథా తుఫాన్ పుణ్యమా అంటూ మండలంలోని నడుకూరు గ్రామంలోని ఎంపీ యుపీ పాఠశాలలోకి వర్షపు నీరు చేరడంతో పాఠశాలంతా జలమయమైంది. మూడు రోజుల పాటు పాఠశాలలకు సెలవులు ప్రకటించటంతో ఉపాధ్యాయులు ఆ పాఠశాల వైపు కన్నెత్తి చూడలేదు. అయితే బుధవారం జలమయమైన పాఠశాల దృశ్యాలను కొందరు గ్రామస్తులు మీడియా దృష్టికి తీసుకురావడంతో బహిర్గతమైంది. ఇదే పాఠశాలలో గత 10 ఏళ్లుగా వర్షం కురిస్తే నీట మునుగుతూ ఉండటం ఆనవాయితీగా వస్తుంది. అయితే ఇదే విషయాన్ని గ్రామ సర్పంచ్, ఎంపీటీసీలకు విద్యార్థులు, గ్రామ ప్రజలకు సంబంధిత అధికారులకు అనేక పర్యాయాలు విన్నవించుకున్నా సమస్య పరిష్కారం జరగలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. మొంథా తుఫాన్ కారణంగా కురుస్తున్న వర్షాలకు పాఠశాల పూర్తిగా వర్షం నీటితో నిండిపోయింది. గతంలో అప్పటి జె.సి సుమిత్ కుమార్ వచ్చి పాఠశాలను సందర్శించారు. ప్రధాన రహదారి ప్రక్కన కాలువల నిర్మాణం చేపట్టాలని, ఆక్రమణలను తొలగించాలని ఆదేశించారు. అయినప్పటికీ గ్రామ సర్పంచ్ గాని అధికారులు గాని చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. అసౌకర్యాలతో కొట్టుమిట్టాడుతున్న ఇటువంటి పాఠశాలలు ఉంటే ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలని ఎలా పాఠశాలకు పంపిస్తామని ప్రజలు ఎదురు ప్రశ్నిస్తున్నారు. అయితే పాఠశాలల్లోకి నీరు చేరింది అన్న విషయం తెలుసుకున్న పంచాయతీ కార్యదర్శి బి.కోటేశ్వర రావు తక్షణమే స్పందించి జెసిబి సాయంతో కాలువను క్లియర్ చేయించి పాఠశాలలో నీరు బయటకు పోయే విధంగా ఏర్పాటు చేశారు. ఈయన తక్షణమే స్పందించిన తీరుకు నడుకూరు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## గోడ కూలిన ఇంటి వివరాలు సేకరించిన విఆర్వో, కార్యదర్శి



**కొత్తూరు, అక్టోబర్ 29 ప్రభాతవార్త:** తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు మొంథా తుఫాన్ కారణంగా రాష్ట్ర నలుమూలలో ఎక్కడైనా తుఫాను కారణంగా ఇల్లు గానీ ఆస్తి నష్టం గానీ జరిగినట్లయితే, వెంటనే రెవెన్యూ శాఖకు తెలియజేయాలన్న సందేశం గురించి పాఠకులకు తెలిసిన విషయమే. మండలంలోని కడుము గ్రామానికి చెందిన ఓ నిరుపేద వృద్ధుడు పల్లి చిన్నయ్య ఇల్లు తుఫాను తాకిడికి తూర్పుగోడ కూలిపోయింది. అయితే విషయాన్ని తెలుసుకున్న స్థానిక తెలుగుదేశం కార్యకర్తలు ముఖ్యనాయకులు ఘటనా స్థలం వద్దకు వెళ్లి పూర్తి వివరాలు తెలుసుకొని తక్షణమే సంబంధిత రెవెన్యూ అధికారుల దృష్టికి సమాచారం చేరవేశారు. విషయాన్ని తెలుసుకున్న రెవెన్యూశాఖ విఆర్వో, పంచాయతీ కార్యదర్శి ఘటనా స్థలం వదకు చేరుకొని జరిగిన విషయాలను అడిగి తెలుసుకొని నష్టపరిహారం కోసం పూర్తివివరాలు సేకరించారు.

## 22 ఆశ్రమ పాఠశాలకు దోమతెరలు పంపిణీ



**సీతంపేట, అక్టోబర్ 29 ప్రభాతవార్త:** సీతంపేట సహాయ గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో ఉన్న ఆశ్రమ పాఠశాలలు పోస్ట్మెట్రిక్ వసతి గృహాలు మినీ గురుకులాలు గురుకుల రెసిడెన్షియల్ పాఠశాలకు చెందిన జ్వరంతో బాధపడుతూ సిక్కు రూములో ఉంటున్న విద్యార్థులకు దోమతెరలను పంపిణీ చేయడం జరిగిందని మలేరియా సబ్ యూనిట్ అధికారి జె.మోహనరావు తెలిపారు. కలెక్టర్ ఐటీడీఏ పీవో ఆదేశాల మేరకు ఒక్కొక్క వసతి గృహానికి మొదటి విడతగా రెండు దోమతెరలు అందజేయడం జరిగిందన్నారు.

## మొంథా మిగిల్చిన గాయం



**ఇచ్ఛాపురం, అక్టోబర్ 29 ప్రభాతవార్త:** మొంథా తుఫాన్ ప్రభావం ఇచ్ఛాపురం మండలంపై ఎక్కువగా పడింది. బుధవారం నాటికి 114 ఎంఎంల వర్షపాతం నమోదైంది. బుధవారం మధ్యాహ్నానికి వరదనీటి ప్రవాహం తగ్గుముఖం పట్టి 40వేల క్యూసెక్‌లకు చేరింది. గురువారం ఉదయం నాటికి మరికాస్త తగ్గుముఖం పడుతుందని అంచనా వేశారు. జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ జేసీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, పలాస ఆర్డీఓ వెంకటేష్ తుఫాన్ తీవ్రతను పరిశీలించారు. జగన్నాధపురం, భిర్లంగి గ్రామాలను పరిశీలించారు. బాహుదానది నీటి ప్రవాహాన్ని పరిశీలించారు.



పంట పొలాలను పరిశీలించారు. వ్యవసాయ శాఖ శాస్త్రవేత్తలు భాగ్యమతి, ఉదయభాను, శ్రీనివాసరావులు, వ్యవసాయశాఖ ఏడీ భవానీశంకర్, ఏఓ అజయ్‌కుమార్‌లతో కలిసి పంట పొలాలను పరిశీలించారు. నీరు తగ్గుముఖం పట్టిన తర్వాత పంట నష్టం అంచనా వేస్తామని అన్నారు. 1118 హెక్టార్ల వరి పంటలు నీట మునిగాయని, తులసిగాం, డొంకూరు,ఈదుపురం, జగన్నాధపురం, రత్తకన్న, బెల్లుపడలో ముంపునకు గురైనట్లు అంచనా వేశారు. ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్యే బెందాళం అశోక్ ఢిల్లీ నుంచి భువనేశ్వర్‌కు విమానంలో చేరుకుని అక్కడనుంచి నేరుగా ముంపు ప్రాంతాల్లో పర్యటించారు. డొంకూరు కాజ్‌వేను పరిశీలించారు. బెల్లుపడ, ఈదుపురం రోడ్డులో నీరు తగ్గుముఖం పట్టకపోవడంతో రాకపోకలను నిలిపి వేశారు. బాహుదానదిపై కూడా రాకపోకలు నిలిపివేశారు. ఒడిశా ఆర్.సువాని మీదుగా వాహనాల రాకపోకలకు అవకాశం కల్పించారు. తహశీల్దార్ కార్యాలయంలో స్పెషలాఫీసర్ శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. మూడు ఇళ్లు దెబ్బ తిన్నట్లు గుర్తించారు. ఇళ్లు నష్టపోయిన వారికి పూర్తిగా పరిహారం అందేలా చూడాలని ఆదేశించారు. 33 శాతం కంటే ఎక్కువ పంట నష్టం జరిగితే పూర్తి నష్టపరిహారం ఇవ్వాలని ఆదేశించారు. మత్స్యశాఖ అధికారులు గైర్హాజరు కావడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ, ఏంపీపీ బోర పుష్ప, రాష్ట్ర బీసీ సెల్‌కార్యదర్శి నర్తు నరేంద్రయాదవ్ తదితరులు ముంపు ప్రాంతాల్లో పర్యటించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి తుఫాన్ ప్రభావంపై పార్టీ నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ దాసరి శేఖర్ బాహుదానదిని పరిశీలించారు. బాలికోన్నత పాఠశాలలో పునరావాస కేంద్రంలో ఉన్న బాధితులను ఎమ్మెల్యే అశోక్ పరామర్శించి ప్రభుత్వ సాయాన్ని అందజేశారు. ఇన్‌చార్జ్ కాశీబుగ్గ డిఎస్పీ లక్ష్మణరావు, సీఐ చిన్నంనాయుడు, పోలీస్ సిబ్బంది తుపాన్ సహాయక చర్యలు పర్యవేక్షించారు. బాహుదా నది నుంచి అక్రమ ఇసుక రవాణా వల్ల 30కోట్ల మేర నిధులు మంజూరు దశలో ఉన్న బాహుదా ఓపెన్‌హెడ్ ఛానల్, వరదగట్టు నిర్మాణ పనులు చేపట్టలేకపోతున్నామని అన్నారు. అరకభద్ర అప్రోచ్‌రోడ్డుకు గండి పడడంతో వెంటనే మరమ్మతులు చేయాలని చెప్పారు.

## మార్కెట్ కమిటీ మాజీ వైస్‌చైర్మన్ ఉప్పాడ చినబాబురెడ్డి కన్నుమూత



**ఇచ్ఛాపురం, అక్టోబర్ 29 ప్రభాతవార్త:** ఇచ్ఛాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్‌చైర్మన్ ఉప్పాడ చినబాబురెడ్డి (56) గుండెపోటుతో కన్నుమూసారు. ఆయన రెండుసార్లు మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ పని చేశారు. ఉప్పాడవీధి గ్రామ పెద్దగా, స్వేచ్ఛావతి ఆలయ అభివృద్ధి కమిటీ మెంబర్‌గా సేవలందిస్తున్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా పని చేశారు. బుధవారం మధ్యాహ్నం గుండెపోటు రావడంతో స్థానిక ఆసుపత్రిలో చికిత్స అందించి విశాఖపట్నం తరలిస్తుండగా మార్గమధ్యంలో పలాస వద్ద గుండెపోటుతో మృతి చెందారు. ఆయనకు భార్య దమయంతి, కుమారులు విజయ్‌కుమార్, వెంకటేష్, కుమార్తె కరుణ ఉన్నారు. మృతదేహానికి గురువారం ఉదయం అంత్యక్రియలు నిర్వహిస్తారని కుటుంబ సభ్యులు తెలిపారు. చినబాబు మృతి పట్ల పలువురు సంతాపం తెలిపారు.

# శ్రీకాకుళం వార్త



## బాధితులను పరామర్శించిన జిల్లా పరిషత్ చైర్మన్



**కంచిలి, అక్టోబర్ 29 ప్రభాతవార్త:** నువాగడ పంచాయతీ, క్రాంతినగర్‌లో మొంథా తుఫాన్ వలన రెండు ఇళ్ల మధ్యలో ప్రధాన గోడలు కోల్పోయిన నిరాశ్రయులను జిల్లా పరిషత్ చైర్మన్ పిరియా విజయ పరామర్శించారు. ఆమె చేతుల మీదుగా స్థానిక జడ్పీటీసీ లోలాక్షి కృష్ణారావు మరియు మాజీ సొసైటీ బ్యాంకు చైర్మన్ గుమ్మడి రామదాసులు చెరో 1500 రూపాయలు చొప్పున, 3000 రూపాయలు తక్షణ సహాయం క్రింద బాధితులకు అందించారు. అంతే కాకుండా జడ్పీటీసీ దుప్పట్లు, చీరలు, వంట సామాగ్రి అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సబితా, ఎస్ఆర్‌సి పురం సర్పంచ్ దొక్కరి బలరాం, సీనియర్ నేత ఋషి, పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నీటి ప్రవాహంతో నిలిచిపోయిన రాకపోకలు

**సంతకవిటి, అక్టోబర్ 29 ప్రభాతవార్త**

మొంథా తుఫాన్ ప్రభావం వల్ల రెల్లిగడ్డ నుండి పొందూరు వెళ్లే తారు రోడ్డుపై రాకపోకలు నిలిచిపోయాయి. ఈ ప్రాంతంలో ఎక్కువగా వర్షం పడటం వల్ల చెరువు నుంచి నీరు బయటకు వచ్చి రోడ్డుపై ప్రవహించడంతో రాకపోకలకు ఇబ్బంది పడ్డారు. దీంతో రోడ్డు మూసి వేశారు. అలాగే రహదారి రోడ్డు అంతా నీరుతో నిండిపోవడంతో రాకపోకలు నిలిపివేశారు. అక్కడక్కడ పంట నష్టాలు కూడా జరిగాయి. వరి పంట అంతా నేలమట్టం అయింది. రైతులకు బాగా నష్టం వాటిల్లింది. మండలానికి ప్రత్యేక అధికారి వచ్చి తనిఖీ చేశారు.

## తుఫాను బాధితులకు ఆర్థిక సాయం



**సంతబొమ్మాళి, అక్టోబర్ 29 ప్రభాతవార్త** మండలంలోని నౌపడ పంచాయతీ సీతానగరం తుఫాను పునరావాస కేంద్రంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశాలు మేరకు బుధవారం టిడిపి నాయకులు సుగ్గు శాంతి స్వరూపరెడ్డి, వాడరేవు కృష్ణారావు ఆధ్వర్యంలో తుఫాను బాధితులకు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తుఫాను వలన నష్టపోయిన బాధితులకు ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని, త్వరలోనే నష్ట పరిహార అంచనాలు వేసి పంటలకు కూడా నష్టపరహారం అందించే ప్రక్రియ ప్రభుత్వం ఆలోచిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కారిపోతున్న వీరఘట్టం పోలీస్ స్టేషన్



**వీరఘట్టం, అక్టోబర్ 29 ప్రభాతవార్త:** అందరికీ రక్షణ కల్పించే రక్షక భటులకే పోలీస్ స్టేషన్లో కాసింత ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడ్డాయి. మూడు రోజులు పాటు సంభవించిన మొంథా తుపాన్ కారణంగా వీరఘట్టం పోలీస్ స్టేషన్ స్లాబ్ లీకులమయమై కారిపోతుంది. దీంతో పోలీస్ స్టేషన్లో ఉన్న సిబ్బంది అసహానానికి గురవుతున్నారు. స్లాబు పెచ్చులూడి ఎప్పుడు ఎక్కడ పడిపోతుందని సిబ్బంది తీవ్ర భయభ్రాంతుల కు గురవుతున్నారు. అందరికి రక్షణ కల్పిస్తున్న పోలీస్ సిబ్బందికే పోలీస్ స్టేషన్లో రక్షణ కరువుగా నిలిచింది. ఈ విషయంలో ఉన్నతాధికారులు కల్పించుకొని భవన నిర్మాణానికి మరమ్మత్తులు చేపట్టాల ని కోరుతున్నారు.

## మత్యకార కుటుంబానికి బాధితునికి ఆర్థిక సహాయం



**సంతబొమ్మాళి, అక్టోబర్ 29 ప్రభాతవార్త:** మొంథా తుఫాను కారణంగా సంతబొమ్మాళి మండలం, మరువాడ పంచాయతీ, డి.మరువాడ గ్రామ ప్రాథమిక పాఠశాల పునరావాస కేంద్రంలో గత మూడు రోజులుగా నివాసముంటున్న తై.వెంకటేష్ కుటుంబానికి కూటమి ప్రభుత్వం తరఫున 3000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంతబొమ్మాళి మండల రెవెన్యూ అధికారి హేమసుందర్, మరువాడ పంచాయతీ సర్పంచ్ సూరాడ ధనలక్ష్మి దాసురాజు, కోటబొమ్మాళి ఏఎంసి డైరెక్టర్ సురాడ ధనరాజు, ఉపతహశీల్దార్ హరిబాబు, గ్రామరెవెన్యూ అధికారి సాయికుమార్, మరువాడ మత్స్యకార సొసైటీ ప్రెసిడెంట్ గంట లోకేశ్వరరావు, వంశధార నీటి సంఘం వైస్ ప్రెసిడెంట్ మెరుగు నూకయ్య, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## తుఫాన్ ప్రభావంతో నేలకొరిగిన పంట పొలాలు



**ఆమదాలవలస, అక్టోబర్ 29 (ప్రభాతవార్త)** తుఫాన్ ప్రభావంతో వీచిన గాలులకు వరిపంట నేలకొరిగింది. దీంతో రైతులు ఉసురుమంటున్నారు. చేతికి అందుతుందన్న పంట నేలకొరకడంతో దెబ్బ తింటుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో దాదాపుగా 5 హెక్టర్లల్లో వరి సాగు చేస్తున్నట్టు గణాంకాలు చెబుతున్నాయి. ఈ ఏడాది ఖరీఫ్ ప్రారంభంలో వర్షాలు అనుకూలించడంతో రైతులు ముందుగానే వరి సాగుకు సిద్ధమయ్యారు. మునుపెన్నడూ లేని విధంగా ఈ ఏడాది జూన్ రెండో వారం నుండే రైతులు వరి విత్తనాలు జల్లే పనిలో పడ్డారు. మండలంలో 30 పంచాయితీల్లో అన్ని గ్రామాల్లో వరిచేలు నేలకు ఒరిగినప్పటికీ 17 గ్రామాల్లో ప్రభావం ఎక్కువగా ఉన్నట్టు అధికారులు లెక్కలు కడుతున్నారు. తుఫాన్ ప్రభావంతో గాలులతో వీచిన వర్షపు జల్లులకు పంటలు నేలకొరిగాయి. ఈ ఏడాది కొత్తవలస, చీమలవలస, తురకపేట కట్టాచార్యులుపేట, వెదుర్లవలస, కొర్లకోట రామచంద్రాపురం, శ్రీనివాసచార్యులుపేట, ఆక్కులపేట, మండాది, ఈసర్లపేట, జీకేవలస నిమ్మతొర్లాడ గ్రామాల్లో ముందస్తుగానే వరి నాట్లు వేయడంతో ప్రభావం ఎక్కువగా కనిపిస్తుంది. మరికొన్ని గ్రామాల్లో వెన్ను బయటకు వచ్చి గింజ కట్టె దశలో ఉంది. ఈ సమయంలో వరిచేను నేలకు వరగడంతో పంట దెబ్బ తింటాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. పంట ముదిరిన తర్వాత నేలకొరిగినా అంత ప్రభావం ఉండదని ఈ దశలో నేలకు ఒరిగితే గింజలు వచ్చే అవకాశం ఉందని ఆందోళన చెందుతున్నారు. వంశధార నాగావళి నదులకు వరద ముప్పు తప్పింది. నదుల్లో నీరు తక్కువగా ఉండటంతో పంట కాలువల్లో నీరు కిందకు తొందరగా వెళ్లేందుకు అవకాశం ఏర్పడింది. మండలంలో దాదాపుగా 15 వందల ఎకరాలు నేలకు ఒరిగిపోగా, దాదాపుగా 500 వందల ఎకరాలు పంట నీట ములుగునట్టు ప్రాథమిక అంచనాగా తెలుస్తుంది. స్థానిక వ్యవసాయ అధికారులు మాత్రం తక్కువ పంట నీట మునిగి దెబ్బతిన్నట్టు జిల్లా అధికారులకు నివేదించినట్టు తెలుస్తుంది. అధికారులు పూర్తిస్థాయిలో పరిశీలన చేస్తే తప్ప పంటలు ఏ మేర నీట మునిగాయన్నది తెలిసే పరిస్థితి కానరాదు. ఈ విషయంపై మండల వ్యవసాయ అధికారి మెట్ట మోహనరావు వద్ద ప్రస్తావించగా మండలంలో కొత్తవలస గ్రామంలో ముందస్తుగా విత్తనాలు చల్లడం మూలాన ఎక్కువ శాతం పంటలు నేలకొరిగాయని చెప్పారు. 17 గ్రామాల్లో తుఫాను ప్రభావం ఎక్కువగా కనిపిస్తుందని చెప్పారు. 220 ఎకరాలు పంటలు నీటి మునిగినట్టు ప్రాథమికంగా గుర్తించి అధికారులకు నివేదించామని తెలిపారు. బుధవారం వ్యవసాయ అధికారి మెట్ట మోహన్ రావు, వ్యవసాయ సిబ్బంది పంట పొలాలను పరిశీలించి రైతులకు తగు సూచనలు, సలహాలు ఇచ్చారు.

## రథయాత్రలో ఎమ్మెల్యే ఎన్ఈఆర్, ఎంపీ కలిశెటి



**రణస్థలం, అక్టోబర్ 29 ప్రభాతవార్త** బుధవారం గోపాష్టమి సందర్భంగా శ్రీశ్రీశ్రీ రాధా గోవింద మందిరం(గోశాల) శ్రీకృష్ణ చైతన్య మఠం కోష్ట వారి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీవెంకటేశ్వరస్వామి రథయాత్రలో ఎచెర్ల ఎమ్మెల్యే నడుకుదుటి ఈశ్వరరావు, విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు పిషిని జగన్నాధం నాయుడు, భారీ సంఖ్యలో భక్తులు పాల్గున్నారు.

## తుఫాన్ బాధితులకు అన్ని విధాల ఆదుకుంటాం



**కంచిలి, అక్టోబర్ 29 ప్రభాతవార్త:** మొంథా తుఫాను కారణంగా బాధితులకు తెలుగుదేశం పార్టీ అన్ని విధాల సహాయ సహకారాలు కంచిలి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాదిన రామారావు అన్నారు. బుధవారం ఆయన కంచిలి మండలం అంపురం పంచాయతీ పద్మతుల గ్రామంలో ఇల్లు కూలిపోయిన బాధితులను పరామర్శించ జరిగిన నష్టాన్ని ప్రభుత్వానికి తెలియజేస్తామని అన్నారు.